


THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
8.6.2018
సరసమైన పత్రిక
6 సెక్స్ ప్రాబ్లమ్స్


Reliance
Growth is Life
వాటి దొంగ చూపులు చెబుతున్నాయి
లక్షలాది పలుకని పలుకులను
Wedding
Collection
ఈ వివాహ ముహూర్తాల సమయంలో, మా అందమైన బంగారం మరియు
వజ్రాల నగలను కొనుగోలు చేయండి, మా రిలయన్స్ జ్యూవల్స్ మీకు అందిస్తుంది
పాత బంగారం మార్పిడిపై పూర్తి విలువను.*
మీ అమూల్యమైన పాత బంగారాన్ని అదిరిపోయే అమోఘమైన
నగలలోనికి రూపాంతరం చేసుకోవడానికి మా షోరూమును సందర్శించండి!
Reliance Jewels
BE THE MOMENT
77 Showrooms in 47 Cities
Agra | Ahmedabad | Allahabad | Aurangabad | Bareilly | Bengaluru | Bathinda | Bhavnagar | Bhopal | Bhubaneswar | Chandigarh | Chennai | Cuttack | Delhi | Dhanbad
Faridabad | Ghaziabad | Guntur | Gurugram | Guwahati | Hubli | Hyderabad | Jalandhar | Jamnagar | Jamshedpur | Kanpur | Kolhapur | Kolkata | Kota | Lucknow | Ludhiana
Mohali | Mumbai | Mysuru | Nashik | Pune | Raipur | Rajkot | Ranchi | Rohtak | Siliguri | Tirupati | Vadodara | Varanasi | Vijayawada | Vizag | Warangal


Others say they will
make you beautiful.
We know you already are.
Celebrate the real you.
Beyouty. An innerwear designed for the real me -
true comfort, soft fabric, perfect fit. So thoughtful,
it's as if it's designed by a friend.
Beyouty™
You deserve it
NEW YORK • LONDON • PARIS
BRANDIS INDIA
MARKETING TO INDIA
For enquiries call +91 9972399488 / 080 41170656 www.brandisindia.com

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
సపరివార పత్రిక
స్వాతి
FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

విజయ యాత్ర

ఈనాడు మానవ జీవన దయనీయ స్థితికి లభిస్తున్న సంతాపం, దుఃఖం, అపజయాలకు మూలకారణం ఈశ్వర విశ్వాసం లేకపోవడం, మరియు భౌతిక సాంసారిక ప్రాధాన్యత ఇవ్వడం. ఈశ్వర విశ్వాసానికి శ్రద్ధ అనివార్యం.

భౌతిక జీవనం మరియు శారీరక క్షేత్రంలో ప్రేమకు పరిమితి ఉంటుంది. ఈ ప్రేమ అంతరిక లేదా ఆత్మిక క్షేత్రంలో పనిచేయడం మొదలుపెడితే దానినే 'శ్రద్ధ' అంటారు. ఈ శ్రద్ధే ఈశ్వర విశ్వాసానికి మూలాధారం. శ్రద్ధ ద్వారానే ఆ విరాట్ అనుభూతి పొందగలం. శ్రద్ధ జీవన నౌకను భగవంతుని చేతిలో పెడుతుంది.

జీవితం భగవంతుని చేతిలో పడ్డాక వారికిక భయమెందుకు? భయం అనేది బలహీనమైన తమ కాళ్ళు, చేతులు మరియు సాంసారిక శక్తులను నమ్ముకున్నవారికే కలుగుతూ ఉంటుంది.

భగవంతుని కొంగుపట్టుకుని నడిచేవారికి భయం ఉండదు. వాళ్ళ జీవితమంతా భగవంతుని వెలుగుతో నిండిపోతుంది.

ఇదంతా శ్రద్ధతోనే సంభవం. పరమాత్మ శక్తి, కృపలమీద అచంచలమైన విశ్వాసం ఉండటమే శ్రద్ధ. ఏ విధంగా ఈ విశ్వాసం కలుగుతుందో అదేవిధంగా ప్రభువుయొక్క విరాట్ స్వరూపం సర్వత్రా ప్రకాశిస్తూ ఉంటుంది. స్థూలజగత్తులోని సమస్త కార్యాలూ ఈశ్వరేచ్ఛ మరియు విధానానికి అనుగుణంగానే జరుగుతూవుంటాయి.

మన జీవితం కూడా ఈశ్వరేచ్ఛారూపమే. కాబట్టి జీవితంలో ఈశ్వర విశ్వాసంతోపాటు సమస్త కార్యాలలో ఆయన ఇష్టానికే ప్రాధాన్యత ఇవ్వాలి. మనం చైతన్యవంతులమై జీవన రథాన్ని భగవంతుని చేతులలో పెట్టాలి. పరమపిత సంరక్షణలో విజయయాత్రకు సిద్ధం కావాలి.

యుగశక్తి గాయత్రి



పాఠక దేవుళ్ళకు నమస్కారం
ఎడిటర్
వేమూరి బలరామ్

ESTABLISHED 1984 | సంపుటి 34 | 8.6.2018 | సంచిక 49
అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002

Contentment is the best of riches



ముఖచిత్రం మాళవిక శర్మ

సీరియల్స్

కథలు

స్పెషల్ ఫీచర్స్

శీర్షికలు

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor: VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433

అనూస్ ట్రైకాలజీ ట్రీట్‌మెంట్



www.anoos.com

నా పేరు నిఖిత. నేను మెడికల్ స్టూడెంట్‌ను.

నేను ఎంసెట్‌కి ప్రిపేర్ అవుతున్నపుడు దానితో వచ్చిన ఒత్తిడితో నాకు విపరీతంగా జుట్టు రాలిపోయింది. ఎంత అంటే ఎవ్వరూ ఊహించలేనంత. నేను అనూస్ వారి ట్రైకాలజీ ట్రీట్‌మెంట్ గురించి తెలుసుకొని వారిని కలిశాను. నాకు మొదట ఎన్నో సందేహాలు, కాని కౌన్సిలింగ్ తరువాత చాల కుదుట -పడ్డాను. ముందు నేను ట్రీట్‌మెంట్‌కయ్యే ఖర్చు గురించి కొంచెం ఆలోచించిన మాట నిజమే, కాని ట్రీట్‌మెంట్‌లో జాయిన్ అయ్యాక తెలిసింది ఇది వర్త్ అని. ట్రీట్‌మెంట్ చాల బాగుంది, చాల బాగుండటమే కాదు, ది బెస్ట్ అని చెప్పవచ్చు. ఇంత మంచి రిజల్ట్ ఉంటుందని నేననుకోలేదు. నా జుట్టు రాలడం తగ్గి, జుట్టు పెరుగుతోంది కూడ. ఐ యామ్ రియల్లీ శాటిస్‌ఫైడ్ అండ్ వెరీ హ్యాపీ నౌ... 🙂 🙂 🙂 థాంక్స్ టు అనూస్ !




నిఖిత గురించి

మా క్లయింట్ నిఖితకు మేము ట్రీట్‌మెంట్ ఇవ్వడం మాకు సంతోషకరమైన విషయం. మా వద్దకు రాకముందు తను పడ్డ శ్రమ, తపన ఎంతో వర్త్. ఎందుకంటే మెడిసిన్‌లో 26th ర్యాంక్‌తో పాటు ఉస్మానియా యూనివర్సిటీలో ఫ్రీ సీటు తెచ్చుకొంది. అనూస్‌లో ట్రీట్‌మెంట్‌కి జాయిన్ అయిన తరువాత ఇక్కడ కూడ బెస్ట్ స్టూడెంట్. మేము సూచించిన డైట్ ఫాలో అవ్వడమే కాక మా డాక్టర్స్ పర్యవేక్షణలో, విటమిన్ డెఫిషియెన్సీకై సూచించిన సప్లిమెంట్స్ వాడుతూ రెగ్యులర్‌గా ట్రీట్‌మెంట్‌కు వచ్చింది. బాగా పాజిటివ్ నేచర్ గల అమ్మాయి. ఇప్పటికీ అప్పుడప్పుడు తన అవసరాలకు అనుగుణంగా మెయింటెనెన్స్ ప్రోగ్రాం తీసుకుంటూ ఉంటుంది.మాకు నిఖితలాగ కోఆపరేట్ చేసే క్లయింట్స్ ఉంటే అనూస్ కూడ బెస్ట్ రిజల్ట్స్ ఇస్తుంది మరి. బట్ క్రెడిట్ గోస్ టు నిఖిత. 👏👏👏👏

అనూస్ ఎల్ & డబ్ల్యు అన్ని వయసుల వారు, స్త్రీలు, పురుషులు, పిల్లలు మరియు అన్ని రకాల చర్మాలకు ఉపయోగించవచ్చు.

100% హెర్బల్ ఫార్ములా | కెమికల్స్, ప్రిజర్వేటివ్స్ లేవు | ఫేస్ మాస్క్ పౌడర్‌ను రోజ్ వాటర్‌లో కలిపి 15 ని॥లు ప్యాక్‌లా పెట్టుకోవాలి.



- కాంప్లెక్షన్‌ను ఇంప్రూవ్ చేస్తుంది.
- సన్ ట్యాన్‌ను, చర్మ వాపును తగ్గిస్తుంది.
- పిగ్మెంటేషన్‌ను కంట్రోల్ చేసి, మచ్చలనుతగ్గిస్తుంది.
- చర్మాన్ని మృదువుగా మరియు కాంతి వంతంగా చేస్తుంది.
- అండర్ ఐ డార్క్‌సర్కిల్స్‌ను తగ్గించి, స్కిన్ హైడ్రేషన్‌ను పెంచుతుంది.
- పింపుల్స్‌ను, ముడుతలను తగ్గిస్తుంది.
- అప్లై చేసిన మాస్క్‌ను రుద్ది కడిగినపుడు డెడ్ సెల్స్‌ను రిమూవ్ చేస్తుంది.
- బాడీలో ఏ పార్ట్‌కు ఈ మాస్క్‌ను అప్లై చేసినా ఇదే విధానాన్ని పాటించాలి.

మా సేవలకై మీ ప్రశ్నలను ఈ నంబరుపై 99596 16106 సంప్రదించండి – అనూస్ సిస్టర్స్

- అనూస్ హెర్బల్ ప్రొడక్ట్స్ మీ దగ్గరలోని సూపర్ మార్కెట్స్‌లోగాని, షాపులోగాని పొందాలంటే, పదే పదే అడిగి ఒత్తిడి పెంచండి.
- అనూస్ వీడియోస్‌కై మీ వాట్సప్ నంబరును ఈ **91000 34054** కు షేర్ చేయండి.
- అనూస్ బ్లాక్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్‌కై ఈ క్రింది లింక్‌ను క్లిక్ చేయండి : https://www.youtube.com/watch?v=JIuUHIbfGxk&t=29s

ANOO'S
SALON & CLINIC
TELANGANA | ANDHRAPRADESH
KARNATAKA | TAMILNADU | USA

Watch Anoo's Programme
Every Friday in TV'9 at 12.30 PM
Every Saturday in STAR MAA at 7.30 AM
Every Saturday in HMTV at 1.30 PM.

Services &
***Beauty Courses:* 99596 16106**
***Product Enquiries:* 9100034054**

అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక



25.5.2018

'గతకాల ప్రయాణం' కథ అద్భుతంగా ఉంది. 'వేట' 'మనిషిలో మనిషి', 'హృదయం ఎక్కడున్నదీ...?''సామ్రాట్ సముద్రగుప్త' సీరియల్స్ వారం వారం ఆసక్తికరంగా సాగుతున్నాయి.

ఎ.వి.సోమయాజులు కాకినాడ

'టెన్షన్ ప్రాబ్లమ్స్' స్పెషల్ ఫీచర్‌లో ఒత్తిడిని జయించేందుకు గల మార్గాలను తెలుసుకున్నాం.'రండి... రండి... దయచేయండి!'కథ చాలాబాగుంది.

'Whatsapp' శీర్షికలోని జోక్స్ నవ్విస్తున్నాయి. అన్ని సీరియల్స్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటున్నాయి.

ఎస్.కె.యాకుబ్‌పాషా ఖమ్మం

పరమాత్మ అనుగ్రహం పొందటానికి 'నిన్ను తెలుసుకో!' అన్న భగవాన్ శ్రీ రమణమహర్షి ఉద్బోధ సర్వులకు ఆచరణీయం.

అన్యోన్య దాంపత్యసుఖానికి 'పద్ధతిగా పడకగదిలో' వ్యాసం దోహదపడ గలదనటంలో సందేహం లేదు.

భారత స్త్రీల సౌందర్యాన్ని ఇనుమడింపచేసే 'చీర' కథ చాలా బాగుంది. 'బాపుబొమ్మ' అద్భుతంగా ఉంది. సీరియల్స్ ఉత్కంఠగా సాగుతున్నాయి.

సి.ఉమాదేవి సికింద్రాబాద్

'నిన్ను తెలుసుకో!' సంపాదకీయం చాలా బాగుంది. బింబం బింబంగా వుండడమే స్వరూపస్థితి అనీ, మనోరహితస్థితి, వృత్తి శూన్యస్థితి, స్వస్థితి అని అవగతం చేసింది.

'సత్యాన్వేషణ' శీర్షికలో మనకు తెలిసిన జ్ఞానాన్ని మరొకరికి పంచడమే జీవితానికి పరమార్థం' అన్నది అందరికీ శిరోధార్యం. 'అనిల్' పేజీలో అందించే అంశాలు పిల్లలందరికీ మేలుచేసేవే. 'Whats app' పేజీలో విజయం అంటే నిర్వచనాలు భళారే భళాగా ఉన్నాయనిపించింది.

ఎన్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

'నిన్ను తెలుసుకో!' రమణ మహర్షి గారి సందేశం బింబ ప్రతిబింబదర్శనం ఆధ్యాత్మికంగా అందరికీ ఉపయోగపడేదే. 'చందమామ రావే' కథలు పిల్లలకు, పెద్దలకు చాలా ఉపయోగకరంగా ఉంటున్నాయి. 'ఫర్ U' ప్రయోజనాలు తెలుసుకుంటున్నాము.

'సామ్రాట్ సముద్రగుప్త', 'వేట' సీరియల్స్ ఆసక్తిగా చదివిస్తున్నాయి.

'చీర' కథ చీరలోని చక్కదనాన్ని, భారతదేశ సంప్రదాయాన్ని తెలియజేసింది. 'గతకాల ప్రయాణం' కథ ఆదర్శంగా నిలిచింది. 'రండి... రండి... దయచేయండి!' కథ బాగుంది.

'సత్యాన్వేషణ' ప్రతివారం ప్రత్యేకతను సంతరించుకుంటోంది.

'చివరి రోజుల్లో...' షోయబుల్లాఖాన్ తన నిజాయితీని పణంగా పెట్టిన భారతీయుడిగా నిలిచాడు.

శ్రీమతి ఎ.పద్మావతి హైదరాబాద్

ఇది మంచి సమయం



31.5.2018 నుండి 6.6.2018 వరకు శ్రీ విలంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మఋతువు, అధిక జ్యేష్ఠం, కృష్ణపక్షం.

31.5.2018 గురువారం

తిథి: విదియ రా.11.25 వరకు
నక్షత్రం: మూల పూర్తి
వర్జ్యం:మ. 12.05 నుండి 1.52 వరకు తె.4.05ల
దుర్ముహూర్తం : ప. 9.52-10.43 వరకు. మ. 2.57-3.48 వరకు
రాహుకాలం: మ. 1.35-3.10 వరకు
మంచి సమయం : సా. 5.30 నుండి 7.25 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.30కి

1.6.2018 శుక్రవారం

తిథి: తదియ రా.1.45 వరకు
నక్షత్రం: మూల ఉ.5.52 వరకు
వర్జ్యం: ...ఉ. 5.52 వరకు, సా. 4.40 నుండి 6.28 వరకు
దుర్ముహూర్తం:ప.8.06 నుండి 8.58 వరకు. మ. 12.26-1.18 వరకు
రాహుకాలం: ప.10.24-12.01 వరకు
మంచి సమయం: మ.3.00 నుండి 5.00 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.31కి

2.6.2018 శనివారం

తిథి: చవితి తె.4.18 వరకు
నక్షత్రం:పూర్వాషాఢ ప.8.51 వరకు
వర్జ్యం: సా. 5.54-7.42 వరకు
దుర్ముహూర్తం:ఉ.5.30-7.14 వరకు
రాహుకాలం: ప. 8.47-10.24 వరకు
మంచిసమయం: మ.3.00-5.00 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.31కి

3.6.2018 ఆదివారం

తిథి: పంచమి పూర్తి
నక్షత్రం: ఉత్తరాషాఢ ప.11.59 వరకు
వర్జ్యం: సా.4.30-6.18 వరకు
దుర్ముహూర్తం: సా.4.47-5.39 వరకు
రాహుకాలం: సా. 4.53-6.31 వరకు
మంచిసమయం : ప.10.45 నుండి 11.55 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.32కి

4.6.2018 సోమవారం

తిథి: పంచమి ఉ.6.53 వరకు
నక్షత్రం: శ్రవణం మ.3.15 వరకు
వర్జ్యం: సా.7.34-9.22 వరకు
దుర్ముహూర్తం : మ. 12.27 నుండి 1.19 వరకు.మ. 3.03-3.55 వరకు
రాహుకాలం: ఉ. 7.09-8.47 వరకు
మంచిసమయం:మ.2.00-2.50 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.32కి

5.6.2018 మంగళవారం


తిథి: షష్ఠి ప.9.16 వరకు
నక్షత్రం:ధనిష్ఠ సా.5.57 వరకు
వర్జ్యం : రా.1.52-3.38 వరకు
దుర్ముహూర్తం: ప. 8.06 నుండి8.58 వరకు. రా.10.55-11.47 వరకు
రాహుకాలం: ప. 3.16-4.53 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.32కి

6.6.2018 బుధవారం

తిథి :సప్తమి ప.11.15 వరకు
నక్షత్రం: శతభిషం రా.8.20 వరకు
వర్జ్యం : రా. 3.12-4.55 వరకు
దుర్ముహూర్తం : ప. 11.35 నుండి 12.27 వరకు
రాహుకాలం: మ. 12.02-1.39 వరకు
మంచి సమయం : మ.3.00 నుండి 4.30 వరకు
సూర్యోదయం: 5.30కి
సూర్యాస్తమయం: 6.32కి

* మీది మంచి మనస్సు.

ఒక చిన్నమాట



డేవిడ్ గుడ్ ఆల్ అనే ఆస్ట్రేలియన్ 104 ఏళ్ళ వయస్సులో డాక్టర్ల సాయంతో ఆత్మహత్య చేసుకొన్నాడు. అంతా చట్టబద్ధమే.

ఆస్ట్రేలియాలో ఈ కారుణ్య మరణం లేనందున ఆయన స్విట్జర్లాండువరకు వెళ్ళవలసివచ్చింది.

'ఎక్సిట్ ఇంటర్నేషనల్' అనే సంస్థ ఆయనకు ఈ విషయమై సాయం చేసింది. ఈ సంస్థ స్థాపకుడు ఫిలిప్ నిట్‌స్చికె (Nitschike) "గుడ్ ఆల్ శాంతి యుతంగా మరణించాడ"ని ట్వీట్ చేశాడు.

ఇంతకూ డేవిడ్ గుడ్ ఆల్ మరణించాలని ఎందు కనుకొన్నాడు. అతను ఏమీ నయంకాని జబ్బుతో, ప్రాణాన్ని కబళించే జబ్బుతో బాధపడటంలేదు. కాని తన జీవితంలో, జీవించే విధానంలో నాణ్యత చాలా క్షీణించిందని, అటువంటి జీవితం కొనసాగించటం ఇష్టంలేక మరణించాలని అనుకొన్నాడు.

లైఫ్ సైకిల్ క్లినిక్‌లో నెంబూటల్ అనే మత్తు మందుద్వారా ఆయన మరణం ఏర్పాటుచేశారు.

మరణించటానికి ఒకరోజు ముందు ఆయన జర్నలిస్టులతో మాట్లాడారు-

"నా జీవితం ఇక కొనసాగించాలని లేదు. రేపు దానిని ముగించుకొనే అవకాశం వున్నందుకు సంతోషిస్తున్నాను" తన కేసు ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తించవచ్చునని తన దేశమైన ఆస్ట్రేలియాలో దీని ప్రభావంతో కారుణ్య మరణం విషయమై తగిన చట్టాలు చేస్తుందని, ఇతర దేశాలు కూడా తమ చట్టాలగురించి తిరిగి ఆలోచించవచ్చని ఆయన ఆశించాడు.

ఈ సంవత్సరం ప్రారంభంలో తాను ఆత్మహత్య చేసుకోవటానికి ప్రయత్నించి విఫలమయ్యాడట. దురదృష్టవశాత్తూ అది విఫలమైనా తనకు 'స్విస్ ఆప్షన్' లభించటం సంతోషదాయకమేనని చెప్పాడు.

ఆత్మహత్యకు సహాయం చేసి వీలు కల్పించటం చాలా దేశాలలో చట్టవిరుద్ధం. ఆస్ట్రేలియాలో విక్టోరియా స్టేట్ 2017లో దీనిని చట్టబద్ధం చేసినా జూన్ 2019 నుండే ఇది అమలులోకి వస్తుంది.

అదికూడా ఎన్నటికీ నయంకాని, చావుకు దారి తీసే జబ్బు మనుషులకే ఇది అన్వయిస్తుంది.

స్విస్ చట్టం ప్రకారం చక్కటి మానసిక ఆరోగ్యం ఉన్నవారు, కొంతకాలంగా పట్టువిడవకుండా చావాలని కోరుకుంటున్నవారు అర్థిస్తే స్వచ్ఛంద మరణానికి సాయపడే అవకాశముంటుంది.

డేవిడ్ గుడ్ ఆల్ కేసు ఆసక్తిదాయకంగానే కాక చాలామంది హృదయాల్లో ఆశ రేకెత్తించేటట్లు ఉంది. కాని అదంత సులభం కూడా కాకపోవచ్చు.

ఇప్పుడిప్పుడే అంటే ఇటీవలే వచ్చిన వార్త. మహారాష్ట్రలో ఇదివరకటి యాంటీ-టెర్రరిజమ్ స్క్వాడ్ చీఫ్ హిమాంశురాయ్ తననుతాను తుపాకితో కాల్చుకొని మరణించాడు. ఒక ఆత్మహత్యా పత్రాన్ని కూడా వదిలిపెట్టి వెళ్ళాడు. తన చావుకు ఎవరూ కారణం కాదన్నాడు.

1988 బ్యాచ్‌కి చెందిన ఇండియన్ పోలీస్ సర్వీస్ ఆఫీసర్ గత మూడేండ్లగా బోన్‌మారో క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. తను గుర్రంమీదనుండి పడి కాలికి దెబ్బతగిలించుకొన్నప్పుడే ఈ క్యాన్సర్‌గురించి గుర్తించారు. కాస్త కుదుటపడి తిరిగి ఉద్యోగంలో చేరాలనుకొన్న క్షణంలో ఇది తిరగబెట్టింది. దానితో ఆయన చాలా కుంగుబాటుకు గురయ్యాడు.



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

చివరకు ఆత్మహత్యకు దారి తీసింది. ఇలా ప్రాణాంతకమైన జబ్బుల వల్ల బాధపడుతూ కొన ఊపిరితో ఉన్న వారికి మెషీన్లద్వారా బలవంతాన ఆహారం అందించటం ద్వారా వారు శ్వాస తీసుకొనేటట్లు చేస్తూ పేరుకుమాత్రమే జీవిస్తున్నారనుకోవటం అటు రోగికి, ఇటు సేవ చేస్తున్నవారికీ దుఃఖదాయకమే. ఈ విధమయిన పొడిగింపు గౌరవప్రదమైన మరణానికి ఆటంకమవుతుంది.

దీనికి చట్టబద్ధంగా కారుణ్య మరణం కలిగించే వీలు కొన్ని దేశాలలో ఉంది. వీటిలో రెండు రకాలు: 1) యాక్టివ్ యుథనేషియా, 2) పాసివ్ యుథనేషియా. విషపూరితమైన మత్తుమందు సంబంధితమయిన మందులు ఇవ్వటంద్వారా నేరుగా రోగి మరణానికి వీలు కల్పించవచ్చు.

అలాగాక పరోక్షంగా వారికి సుఖవంతమయిన మరణం కల్పించటానికి వైద్యసేవలు, చికిత్సలు, ప్రాణవాయువునందించటం, ఆహారం అందించటం వంటి సదుపాయాలు లేకుండా చేయటం.

యాతనపడి యాతనపడి మరణించటంకంటె ఇక నమ్మకమే లేదన్నచోట గౌరవప్రదంగా, సుఖమయంగా మరణించటానికి వీలు కల్పించటం కారుణ్య మరణ లక్ష్యం అనుకోవచ్చు.

కారుణ్య మరణాన్ని అనుమతించే దేశాలలో కెనడా, అమెరికా (కొన్ని రాష్ట్రాలుమాత్రమే) ది నెదర్లాండ్స్, బెల్జియమ్‌లలో (తల్లిదండ్రుల అంగీకారంతో) 18 ఏండ్లలోపువారు కూడా కారుణ్య మరణాన్ని కోరవచ్చు, లక్సెమ్‌బర్గ్, స్విట్జర్లాండు ఉన్నాయి. అన్ని దేశాలలో రోగియొక్క 'లివింగ్ విల్' లేదా మరణానికి వీలునామా అవసరమవుతుంది.

కొన్ని మార్గదర్శకాలతో మన దేశంలో సుప్రీంకోర్టు కూడా కారుణ్య మరణానికి అనుమతించింది. మరణేచ్ఛపై ముందే వీలునామా అవసరమవుతుంది.

"ఇటువంటి వీలునామా అమలుకు ఈ రోగి అర్హుడుకాడు" అని మెడికల్ బోర్డు నిర్ధారిస్తే రోగి కుటుంబ సభ్యులు లేదా వైద్యుడయినా హైకోర్టును ఆశ్రయించవచ్చును. ఈ విషయమై ధర్మాసనం త్వరగా తీర్పు చెప్పవలసివుంటుంది.

ఈ కారుణ్య మరణాన్ని అమలుజరపటంలో చాలా ఇబ్బందులున్నాయి అని, ఆ ప్రక్రియలన్నీ చాలా సమయం వెచ్చిస్తాయని, బ్రతకటానికి ఎంత హక్కు వుందో చావటానికి కూడా అంతే హక్కు ఉండాలనే వాదనలు ఉన్నాయి.


కొన్ని సందర్భాల్లో చికిత్స చేయించుకొనే స్తోమత లేనందున కారుణ్య మరణానికి అనుమతి ఇయ్యవలసిందని కొందరు కోరుతున్నారు.

ఈ కేసులు కరుణతో పరిశీలించవలసివుంటుంది.

ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా ముందుకు రావాలి. "జీవించినంత కాలం జీవించాం. అన్నీ సవ్యంగా ఉండగానే సాగిపోవాలి. మంచాన పడి బాధలు పడకుండా" అని కోరుకుంటున్నవారూ ఉన్నారు. దీనిలో ఉన్న మంచిచెడ్డలు ఆ యా వ్యక్తులకు వదిలితే మేలు.

అందరూ స్విట్జర్లాండుదాకా వెళ్ళి డేవిడ్ గుడ్ ఆల్ లా "శాంతియుతంగా మరణించ"లేరుకదా!

ఈ ప్రతిపాదన వినేవాళ్ళకు కఠినంగా, క్రూరంగా అనిపించవచ్చు. పదిమంది ఉన్నా ఒంటరిగా జీవిస్తూ, సాధించవలసింది, పొందవలసింది ఏమీ లేదనుకొనేవారు గౌరవప్రదమైన, సుఖప్రదమైన మరణం కోరటం దురాశ అవుతుందా?


All are invited
18
YEARS
Annual Celebrations &
Celebrity
Awards - 2018
Please join us in celebrating
the outstanding achievements
on July 4th, 2018 at 5 pm.
Prasad Labs, Hyderabad
PRAJA
MEDIA9
follow us on

గడచిన నెలరోజులకాలంలో భారతదేశంలోని వాతావరణ అంశాలలో స్పష్టమైన మార్పు కనిపిస్తున్నది. దక్షిణాదిన అకాలవర్షాలు, వడగళ్ళ వాన కొన్ని ప్రాంతాలలో తీవ్రమైన నష్టం కలిగించాయి.

పిడుగుపాటుకు పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరభారతదేశంలో ఇసుకతుపాన్లు సాధారణ జీవితాన్ని అతలాకుతలం చేశాయి. వందలాదిమంది మరణించారు. భారీ ఆస్తి నష్టం జరిగింది. ఇటువంటి ఇసుక తుపాన్లు మరి కొన్ని రావచ్చునన్న హెచ్చరికలను వాతావరణశాఖ జారీచేసింది.

వాతావరణ మార్పుతో అనారోగ్యాలు

దక్షిణభారత తీరప్రాంతం మీద తుపాను దాడి చేసే వాతావరణం నెలకొన్నది. ఇదంతా ఆందోళన కలిగిస్తున్న వాతావరణ మార్పు.

ఉష్ణోగ్రతలు తీవ్రమవుతున్నాయి. వేసవిగాడ్పులు తీవ్రంగా వుంటాయంటున్నారు. ఏటికేడు వేసవి తీవ్రత అధికమవుతున్నది. భూతాపం పెరుగుతున్న దంటూ రెండున్నర దశాబ్దాలనుండే హెచ్చరికలు జారీ అవుతున్నాయి. ప్రపంచమంతా కలిసికట్టుగా చర్యలు తీసుకుంటే తప్పించి రాబోయే ముప్పును నివారించలేమన్నది నిపుణుల మాట.

అనేక కోట్ల సంవత్సరాల మార్పుల తర్వాత భూగోళంమీద ఒక తరహా వాతావరణం ఏర్పడింది. అది జీవపరిణామానికి, జీవజాతుల విస్తరణకు తోడ్పడింది. రసాయన,భౌతికపరంగా స్థిరపడినటువంటి ఈ వాతా వరణాన్ని మానవచర్యలు పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా ప్రభావితంచేసి, దీర్ఘకాల ప్రభావం చూపటం లేదా మార్చటం అనేది వాతావరణంలో మార్పుగా నిర్వచించటం జరిగింది.

ఇది 1992లో జరిగిన ఒక అంతర్జాతీయ సదస్సులో అంగీకరించినది.ఐతే పర్యావరణమార్పుసహజమని, అనివార్యమని భావించే వర్గాలు లేకపోలేదు.

ప్రకృతి నుండి వనరులు తీసుకుని, జీవితాన్ని సుఖమయం చేసుకోవడం మానవునికి సహజమన్న ఆలోచన కొన్ని సంస్కృతులది.

ప్రకృతి సంపదలకోసం ఇతర ప్రాంతాలమీద దండెత్తి, వలస పాలన స్థాపించి ఆ యా ప్రాంతాల లోని ప్రకృతి సంపదను యధేచ్ఛగా దోపిడీచేశారు.

పారిశ్రామికీకరణ మరోవైపు ప్రకృతివనరులమీద ఒత్తిడి పెంచింది. ఒకవైపు ప్రకృతివనరులను వినియోగిస్తూ మనిషి తనకు అనుకూలమైన వస్తువులను తయారుచేసుకుంటున్నాడు.

అదే సమయంలో వాతావరణంలోకి హానికర పదార్థాలను విడుదల చేస్తున్నాడు.

ఇది పలు దశాబ్దాలుగా సాగుతున్న కాలుష్యం. ఆ కాలుష్యకారకాలు వాతావరణంలో చేరి, పేరుకుపోయి వాటి ప్రభావాన్ని చూపుతున్నాయి.

వాతావరణంలో తాత్కాలికంగా వచ్చినమార్పులకే ప్రజలు అనారోగ్యాల పాలవుతుంటారు. ప్రకృతి సహజంగా ఏర్పడే తుపాన్లు విరుచుకుపడినపుడు, నదులు పొంగి వరదలు వచ్చినపుడు ప్రజల ఆరోగ్యం ఎలా దెబ్బతింటుందో అందరికీ తెలిసినదే. అంటురోగాలు ప్రబలుతాయి.

రోగకారక సూక్ష్మజీవుల ప్రభావం అధికంగా వుంటుంది. ఆ మారిన వాతావరణం నుండి బయటపడేందుకు కొంత సమయం పడుతుంటుంది.

వాతావరణం సాధారణ స్థితికి చేరితేకాని మానవ ఆరోగ్యం సర్దుబాటు అవదు. ఇది స్థానికంగా ఒక ప్రాంతంలోవచ్చిన వాతావరణ మార్పుకే మనుషులు పడుతున్న ఇబ్బంది. అటువంటిది ప్రపంచమంతటిని ప్రభావితం చెయ్యగలిగిన,ప్రపంచ ప్రజలందరి ఆరోగ్యాన్ని దెబ్బతీయగలిగిన స్థాయిలో వాతావరణంలో మార్పులు సంభవిస్తే పరిస్థితులు ఏ రకంగా వుంటాయో ఊహించుకోవచ్చు.

ఈ విషయాన్ని గుర్తించిన ప్రపంచ ఆరోగ్యసంస్థ 2009లోనే 'వాతావరణ మార్పులనుండి ప్రజారోగ్య రక్షణ' అనే అంశాన్ని 2009లో 'ప్రపంచ ఆరోగ్య దినోత్సవ థీమ్'గా ప్రకటించింది.

ప్రతి ఏటా ఏప్రిల్ 7ని ప్రపంచ ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రపంచం నేటివరకు పలు రకాల రోగాలకు గురయింది. ఆ యా రోగాల నివారణకు మార్గాలను కనుక్కున్నది. పలురకాల రోగాలను టీకామందుతో అంతం చేసింది.

గతంలో ప్రజాసమూహాలను వణికించిన వ్యాధులు ఇప్పుడు లేవు. ఐతే కొత్తరకం రోగాలు వస్తున్నాయి. ఇదివరలో కనీవినని వైరస్‌లు విజృంభిస్తున్నాయి. జికా వైరస్ ఒకసారి వణికిస్తే ఇప్పుడు కేరళలో 'నిపా' వైరస్ ప్రాణాలను హరిస్తున్నది.ఒక్కొక్కసారి ఒక్కోరకం సూక్ష్మజీవి దెబ్బకు మనుషులు బలవుతున్నారు.

ఇటువంటి వైరస్‌లన్నీ వాతావరణ మార్పులవల్ల వస్తున్నాయా! అనే విషయం ధృవీకరించలేదు. కాని వాతావరణంలో వస్తున్న మార్పులవల్ల తీవ్ర అనారోగ్యాలు తప్పవని మాత్రం అంగీకరిస్తున్నారు.

వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రజాఆరోగ్యం మీద రెండు రకాలుగా ప్రభావం చూపుతాయి. అందులో ఒకటి ప్రత్యక్షంగా చూపించేది. హఠాత్తుగా మారిన వాతావరణంలో వచ్చిన అతి వేడి,చలి వంటివి శరీరంమీద ప్రభావితం చూపుతాయి.

జీవనక్రియలను దెబ్బతీస్తాయి. ఋతుధర్మానికి అలవాటుపడిన శరీరంమీద ఋతుధర్మానికి విరుద్ధమైన వాతావరణం విరుచుకుపడినపుడు తిప్పలు తప్పవు. ఉష్ణోగ్రత తీవ్రతలు తట్టుకోవడం కష్టమవుతుంది.వడగాల్పులకు పిల్లలు,వృద్ధులు మరణిస్తారు. మధ్యవయసువారి ఆరోగ్యం దెబ్బతింటుంది.

ఉష్ణోగ్రత పెరుగుదల ప్రభావం నగరాలమీద మరింత అధికం. కాంక్రీట్ నిర్మాణాలతో నిండిన నగరాలలో వేడి బయటకుపోయే మార్గంలేక ఒకచోట కేంద్రీకృతమై కంటికి కనిపించని 'ఉష్ణ ద్వీపాలను' ఏర్పాటుచేస్తుంది. దీనికితోడు నగరాలలోని వాహన కాలుష్యం జోడవుతుంది.

వేసవిలో వుండే నీటిఎద్దడి తగినంత నీటి సరఫరా లేకపోవడం మరో పెద్ద సమస్య. ఉష్ణోగ్రత పెరుగుదల గాలి నాణ్యతను తగ్గిస్తుంది. శ్వాసకోశ సమస్యలు తలెత్తుతాయి.ప్రకృతిలో వచ్చిన మార్పులు అకాలవర్షాలు, వరదలు, కరువులు, తుపాన్లు వంటివి తెస్తాయి. వీటివలన మానవ ఆరోగ్యం

> భారతీయుల నరనరాలలో
> పేరుకుపోయిన అవినీతి జాడ్యాన్ని
> ఒక్కసారిగా తొలగించలేం.
> -ఓంప్రకాష్ రాజ్‌భర్, యు.పి. మంత్రి



దెబ్బతినటమేకాక మనుషులు తమ ప్రదేశాలను వీడి సమీప పట్టణ, నగరాలకు చేరతారు.

నగర జీవితం సుఖమనుకునే భ్రమతో చేరి కొత్త రకమైన ఇబ్బందులను అనుభవిస్తారు.

వాతావరణంలో వచ్చిన మార్పు ప్రభావాన, లోపించిన ప్రజాసౌకర్యాలవల్ల నగర జనాభా ముఖ్యంగా నగర ప్రజలు కలుషిత వాతావరణంలో జీవించాల్సివస్తున్నది. కలుషిత జలాలను వాడుతున్నారు, కాలుష్యం కలిగిస్తున్న కర్మాగారాల సమీపంలో జీవిస్తున్నారు. ఫలితంగా పలురకాల రోగాలు పేద ప్రజలను నిత్యం బాధిస్తున్నాయి.

కలరా, కామెర్లు, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు పేదల కాలనీల్లో నిత్యం ఉంటున్నాయి.

అంటురోగాలు అతిత్వరగా ప్రబలే వాతావరణం నిర్మితమవుతున్నది మురికివాడల్లో.

పెరిగిన ఉష్ణోగ్రతకు విరుగుడుగా ఫ్యాన్లస్థానంలో ఇప్పుడు కూలర్లు, ఎ.సి.ల వాడకం పెరిగింది. వీటి వాడకంవల్ల లోపలి గదుల్లో చల్లదనం తాత్కాలికంగా ఉపశమనం కలిగించవచ్చు. అయితే గది లోపల చల్లదనం ఇచ్చేందుకు పనిచేసే యంత్రాలు బయటి వాతావరణంలో ఉష్ణోగ్రతను పెంచుతాయి.

దీనివలన రాత్రిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి నగరాలలో. ఆర్థికంగా ఉన్నతస్థితిలో వున్నవారు తమ సుఖంకోసం వాడే యంత్రాలు సామాన్య ప్రజలజీవితాన్ని ఇబ్బందిలోకి నెడుతున్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పులు వృక్షాల మీద ప్రభావం చూపుతున్నాయి. వృక్షాలనుండి విడుదలయ్యే పుప్పొడి రేణువులు పెరుగుతున్నాయి.

గతితప్పి వాటి విడుదల జరుగుతోంది. పుప్పొడి రేణువులవల్ల ఎలర్జీలు అధికంగా కలుగుతున్నాయి. వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ పెరుగుదలకు మొక్కలనుండి పుప్పొడి విడుదల పెరుగుదలకు సంబంధం వుందని అంటున్నారు.

ఇవన్నీ వాతావరణంలో వచ్చిన మార్పులు. ప్రత్యక్షంగా ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేసేవి. ఇవి కాక పరోక్షంగా మానవ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి పర్యావరణ మార్పులు. వాతావరణంలో మార్పులు పంటలను దెబ్బతీస్తాయన్నది అంచనా.

ప్రపంచ జనాభా ఆధారపడిన ప్రధానధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం పోషకాహారాలమీద పడుతుంది. అభివృద్ధి చెందుతున్న, పేదదేశాలలో పోషకాహార లోపమున్నది. కొత్తగా ఇబ్బందులకు గురవబోతున్నది ఆ వర్గాలే.

అభివృద్ధిచెందిన దేశాల విలాసజీవితాలకు పేద దేశాలు బలవుతాయి. అదేవిధంగా మనదేశంలోని సంపన్నవర్గాల జీవనశైలి ప్రభావం పేదవర్గాలమీద వుంటుంది. వాతావరణంలో వస్తున్న మార్పులలో వర్షపాతంలోని హెచ్చుతగ్గులు వున్నాయి.

ఉష్ణోగ్రత పెరుగుదల, గాలిలో తేమలో మార్పు, మారుతున్న ఋతుపవన వర్షాలు వగైరాలు కలిపి రోగాలను వ్యాప్తిచేసే జీవుల సంఖ్యను పెంచుతాయి. కొన్నిరకాల రోగవ్యాప్తిజీవులు అంతరించవచ్చు.

కొన్ని జీవజాతులు పెరుగుతాయి. అంతేకాక గతంలో కనిపించని ప్రాంతంలోకి ఈ జీవజాతులు విస్తరించే అనుకూల వాతావరణం ఏర్పడుతుంది.

గతంలో కనిపించి కొంతకాలం తగ్గుముఖం పట్టిన మలేరియా జ్వరం తిరిగి పెరగటానికి వాతావరణంలో మార్పులకు సంబంధముంది. చికున్‌గునియా, డెంగ్యూజ్వరాలు ఇతర ప్రదేశాలతో పాటు భారతదేశంలోనూ అధికంగా కనిపిస్తున్నాయి.

ఒకనాడు ఆసియాఖండవాతావరణంలో కనిపించే రోగాలు, జ్వరాలు ఐరోపా, అమెరికా ఖండదేశాలలో కన్పించటానికి కారణం అక్కడ పెరిగిన ఉష్ణోగ్రతలే. కీటకాలవల్ల వ్యాప్తిచెందే పలురకాల రోగాలు రాబోయేకాలంలో మరింత తీవ్రమవుతాయి. జంతువులను ఆశించి జీవించే గోమార్లు, పేలు వంటివి పెరిగితేవాటితోపాటే రోగాలూ పెరుగుతాయి.

- ఋతువులు గతి తప్పుతున్నాయి
- వాతావరణమార్పులు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి
- అంటురోగాలు అధికమవనున్నాయి
- ప్రపంచదేశాలు కలిసి పనిచేస్తేనే రక్షణ

దాదాపు పది రకాల రోగాలు వాతావరణంలో వచ్చిన మార్పులవల్ల విజృంభించగలవని నాలుగు సంవత్సరాల క్రితమే వివరించటం జరిగింది.

ప్రపంచవ్యాప్తంగాఇబ్బందులు తెస్తాయని గుర్తించిన ఆ జ్వరాలు, రోగాలలో కీటకాలు, ఇతర జీవుల ద్వారా వ్యాప్తిచెందేవే. నీటి నాణ్యత తగ్గటంతో నీటి ద్వారా వ్యాప్తిచెందే రోగాలైన టైఫాయిడ్, కలరా వంటివి పెరుగుతాయి.

డయేరియా ఇప్పటికే రాజ్యమేలుతున్నది. పరాన్నజీవులు నీటిద్వారా వ్యాప్తిచెందుతాయి. ఇటీవలి కాలంలో పెరుగుతున్న మూత్రపిండాల సమస్యలకు వాతావరణంలో పెరిగిన ఉష్ణోగ్రతకు సంబంధం ఉందంటున్నారు.మూత్రపిండాలలో రాళ్ళుఏర్పడటం అనేది అధిక ఉష్ణోగ్రతల ప్రభావమే అనేది అంచనా. అంతుపట్టని పలురోగాలు వాతావరణప్రభావాన వస్తున్నవేమోననే భయం నేడు కలుగుతున్నది.

పరిశుభ్రతను పాటించని ప్రదేశాలలో మల మూత్ర విసర్జన బహిరంగప్రదేశాలలో జరిగే చోట రోగకారక జీవులు త్వరగా విస్తరిస్తున్నాయి. మలం ద్వారా వెలువడిన సూక్ష్మజీవులు వర్షాకాలం రాగానే మంచినీటి వనరులలోకి చేరతాయి. ఆ కలుషిత నీటి ప్రభావాన రోగాలు వస్తాయి.

పెరిగిన ఉష్ణోగ్రతతో అడుగంటిన భూగర్భజలాల మీదే ఆధారపడిన గ్రామాలలో అనారోగ్యాలు తప్పటంలేదు. ఒకనాడు వేసవికి మాత్రమే పరిమితమైన నీటిఎద్దడి వాతావరణమార్పులతో సంవత్సర కాలమంతా కనిపిస్తున్నది కొన్ని ప్రాంతాలలో.

మౌలిక సదుపాయాల లేమి దీనికితోడవుతోంది. గ్రామాలన్నింటికీ రక్షిత నీటిసరఫరా లేదు.

అసలు సరఫరాకి తగినంత నీరు నదులలో రావటంలేదు. వర్షపునీటిని ఆదా చేయుటం, మొక్కలను పెంచి వాతావరణ మార్పులను అడ్డుకోవటమేకాక ఆరోగ్యకర జీవనవిధానంపై ప్రజలలో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా వుంది.

ఏదో ఒకచోట అంటురోగాలు ప్రబలి, వింత రోగాల బారినపడి ప్రజలు భయభ్రాంతులైన సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించటం నేడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం.

అలాకాక శాశ్వత ప్రాతిపదికన నీరు, గాలి పరిశుభ్రత అంశంపై శ్రద్ధపెట్టాలి. ప్రభుత్వాలకు పథకాల ప్రచారం, దాని ద్వారావచ్చే రాజకీయలబ్ధిమీదున్న ఆసక్తి వాస్తవ అమలులో కనిపించటంలేదు.

ప్రభుత్వపరంగా భారీనిధులు ఖర్చు చేసినట్టు లెక్కలు కనిపిస్తున్నాయి. కాని క్షేత్రస్థాయిలో వాటివల్ల మార్పు బహు తక్కువగా కనిపిస్తోంది.

వాతావరణమార్పులతో మానసికసమస్యలు పెరుగుతున్నాయి.

ప్రజలలో పెరుగుతున్న కోపం, నిరాశ, నిస్పృహలు, ఆదుర్దా, కుంగుబాటువంటి ప్రవర్తనా లోపాలు, తమచుట్టూ జరుగుతున్నవాటిమీద పట్టనితనం, ఏమీ చేయలేమన్న ఒకరకపు నిరాశావాదం, ఏ అంశం మీదా దృష్టి కేంద్రీకరించలేని పరిస్థితులు వగైరాలు వాతావరణ ప్రభావాన వస్తున్నవేనా!

చదువు,ఆర్థికసంపద,నైపుణ్యాలు కలిగినవారు సరైన సౌకర్యాలు, విలాసజీవితం అందించే కొత్త ప్రదేశాలకు వెళ్ళిపోతున్నారు. తాము పుట్టి పెరిగిన ప్రాంతంలో సంబంధాలు తెంచుకునేందుకు వెనుకాడటంలేదు. మానవసంబంధాలు దెబ్బతినటం వెనుక ఈ వాతావరణ మార్పు వుంది.

ఇటువంటి పరిస్థితినుండి బయటపడాలన్నది అంతర్జాతీయ సంస్థల పిలుపు. అమెరికా వంటి అగ్రరాజ్యాలు తమ సంపదను మిగిలిన దేశాలతో పంచుకునేందుకు సిద్ధంగా లేవు. పర్యావరణ పరిరక్షణ ఒప్పందాల నుండి వెనక్కివెళుతున్నామంటున్నారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.

అది తన దేశాన్ని రక్షించుకునే చర్య అనుకుంటున్నాడు. కాని వాతావరణ మార్పు అనేది ఒక ప్రాంతానికి పరిమితమైనది కాదు.ఎటునుండి ఎటువెళ్ళి ఎవరిని కబళిస్తుందో అంచనాకు అందని స్థితిలో,ప్రపంచ దేశాల సమిష్టి కృషి మాత్రమే వాతావరణ మార్పులను ఆపగలుగుతుంది. అది సాధ్యంకాకుంటే మానవాళికి ముప్పు తప్పదు.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు

నవలా లోకపు రారాణి

నవలా లోకానికి అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ ఆమె 'నవ' రారాణి. ఆమే యద్దనపూడి సులోచనారాణి. ఆమెలోని సాహితీసుమం స్కూలు రోజుల్లో తొలిసారిగా వ్యాసం రూపంలో పరిమళించింది. మాస్టారి ప్రోత్సాహంతో 'గోమాత'పై వ్యాసం రాసి, క్లాసులో క్లాపులుకొట్టించుకున్న విద్యార్థిని.

యద్దనపూడి సులోచనారాణి



ఇందుకు తానేమీ కష్టపడలేదని, ఇంట్లో అమ్మ ఆవును చూసుకునే తీరు చూసిన అనుభవమే అంటూ తనలోని సహజత్వ ధోరణిని ఆనాడే తన మాటలతో ప్రస్ఫుటంచేసింది. వాస్తవికతకు అతి దగ్గరగా ఆమె నవలలు ఉండేవికాబట్టే, ఆమె నవలా మహారాణి అయ్యారు.

అదే మాస్టారు కథ రాయమని ప్రోత్సహిస్తే పదహారేళ్ళ వయస్సులో 'చిత్రనళినీయం' కథయితే రాసింది. కాని,దాన్ని పంపే మార్గంమాత్రం సులభం కాలేదు. బరువైన కవరును పంపడానికి అవసరం అయిన అర్ధరూపాయిని నాన్ననుంచి తీసుకున్నా, ఆయన కష్టార్జితాన్ని వృథాచేయడానికి సుతరామూ మనస్సు అంగీకరించలేదు.

మొత్తానికి కళ్ళులేని అక్కకు నవలలు, కథలుచదివిపెడతానన్న షరతుతో అర్ధరూపాయి అప్పుచేసి ఎవ్వరికీ తెలియకుండా అక్క కొడుకుల సాయంతో పోస్ట్ చేసేసింది.

కథపడిందన్న కబురు ఓ పక్కఆనందంతో ఉక్కిరిబిక్కిరిచేస్తే, పరువు, మర్యాదలు గల కరణంగారి అమ్మాయి పేరు ఇలా పబ్లిక్అయితే నాన్న ఏమంటారోనని భయం ఇంకోపక్క ఊపేసింది. నాన్న ఏమీ అనలేదు.

కూతురి కథ ప్రచురితం అయిందని ఇతరులతో ఆనందంగానే చెప్పడాన్ని విని ఊపిరి పీల్చుకుంది. ప్రచురితం అయిన తన పేరును ఆ చివరి నుంచి ఈ చివరకు, ఈ చివరనుంచి ఆ చివరకు తడిమి తడిమి చూసుకుని ఆనందంతోతుమ్మెద అయిపోయింది. మరికొద్దిరోజులకు ఆంధ్రపత్రిక కార్యాలయంనుంచి అందుకున్న తొలి పారితోషికం ఆమెను నిలవనీయలేదు.

దాంతో నాన్నకు జరీపంచెలు కొనిపించి, అవికట్టుకున్న నాన్నను చూసి మురిసిపోయిన అలనాటి ఆ పదహారేళ్ళ పడుచు తను గొప్ప రచయిత్రిని కాగలనని కాని, కోట్లాదిమందికి కలల నవలా రాణిని కాగలనని కాని అనుకోలేదు. అలాంటి కలలు ఆమె కనలేదు.

పదిహేనురూపాయల పారితోషికాన్ని అందుకున్న ఆమె సాహితీవనాన్ని విస్తరించుకోగలనని కాని, సినీరంగంలో ఎందరో నిర్మాతలకు కథలు అందించి కోట్లకు పడగలెత్తించగలనని కాని అస్సలు ఊహించలేదు. ఇదీ ఆమె నవలా బీజాలకు సంక్షిప్త రూపం.

స్కూలు రోజుల్నుంచే పుస్తకాలు చదివే అలవాటుగల డెబ్బై, ఎనభై దశకాలనాటి పాఠకలోకాన్ని ఆమె తన సాహితీతోటలో విహరింపజేసింది.

ఎంతగా, ఎన్నిసార్లు చదివినా తనివి తీరని అక్షర దాహాన్ని సృష్టించిన రచయిత్రి ఆమె. ఆత్మగౌరవం, కొంచెం అహం, మరింత హుందాతనం-

జాలి, కరుణలను అస్సలు భరించలేనితత్వం ఆమె నాయికల ప్రథమ, ప్రధాన లక్షణాలైతే, ధనవంతుడు, ఆరడుగుల అందగాడు, పడవలాంటి కారులో దర్జాగాతిరుగుతూ, వీటన్నింటికీ అతీతంగా కొండంత ప్రేమను పన్నీటిజల్లులా కురిపించే ఆమెహీరోలు ఎందరికో కలల రాకుమారులు.

ఆమె రాసిన పుస్తకాల్లో డజనుకు పైగా సినిమాలు తీయగా, అన్నీ సూపర్ డూపర్ హిట్లే.

ఆనాడు యద్దనపూడి సులోచనారాణి నవలలు సీరియల్‌గా వచ్చే పత్రికలకోసం ఎప్పుడెప్పుడా అని ఆత్రుతపడేవారంటే అతిశయోక్తి కాదు.

ఆమె సీరియల్'సెక్రటరి' అచ్చులో ఓ అద్భుతంగా నిలిచిపోయింది. వెండితెరపై సునామీ సృష్టించింది. 1966లోని ఈ సంచలనానికి రెండేళ్ళనాడు స్వర్ణోత్సవ ఘనత లభించిందంటేనే ఎంతటి గొప్పతనమో తెలుస్తుంది. దాదాపు వంద ముద్రణలకు నోచుకుని, ఐదు లక్షల కాపీలు అమ్ముడుపోయిన 'సెక్రటరీ' ఓ మధుర జ్ఞాపకం.

రాజశేఖరం, జీవితల పాత్రలు ఎప్పటికీ సజీవం. 'మీనా' గురించి ఎంత చెప్పినా తక్కువే. ఓ నటిని- దర్శకురాలిని చేసిన నవల, 1973 నాటి 'మీనా' నవల, సినిమా, పాఠకులను, ప్రేక్షకుల్ని మైమరపింపజేశాయి.

రెండుభాగాలుగా వెలువడిన'మీనా' నవలనుఅభిమానులు ఇప్పటికీ ఎన్నెన్ని సార్లు మళ్ళీ మళ్ళీ చదివారో లెక్కలు కట్టడం చాలా కష్టం.

ఇక, 'జీవనతరంగాలు' సృష్టించిన అభిమాన అలలకు ఎల్లలు లేకపోయాయి. 'అగ్నిపూలు', 'ప్రేమలేఖలు', 'రాధాకృష్ణ', 'బంగారు కలలు', 'విచిత్ర బంధం'...ఇలా ఎన్నో సినిమాలు. 1965 నాటి 'మనుషులు మమతలు' సినిమా నుంచీ వెండితెరపై ఆమె పూయించిన వెన్నెల్లో మల్లికలు అనేకం!

ఆమె నవలలగురించి చెప్పుకోవాలంటే ఒకింత సాహసం కావాలి, ధైర్యం చేయాలి. అంతటి గొప్పతనం ఆమె సాహిత్యంలో మెలితిరిగిపోయింది. మాటలో స్పష్టత, ఖచ్చితమైన వైఖరి, దయ, కరుణ ఆమె తత్వాలు. తన ప్రచురణల విషయాల్లో పారితోషికం విషయంలో స్పష్టత ఆమెలో ఉండేదంటారు ఆమె సన్నిహితులు.

బుల్లితెరపైకూడా ఆమె నవలలు ధారావాహికంగా వెలువడి మరో కొత్త ఒరవడి సృష్టించాయి.

అందుకు ఒక్క 'రుతురాగాలు'ను ఉదాహరణగా చెప్పుకుంటే చాలు.

సామాజిక కార్యక్రమాలకోసం 'ఫౌండేషన్' స్థాపించిన దయామయి. కృష్ణాజిల్లా, మొవ్వమండలం, కాజలో 1940లో జన్మించిన ఆమె, పద్దెనిమిది సంవత్సరాల ప్రాయంలోనే భర్తవెంట హైదరాబాద్‌కు వెళ్ళిపోయింది.

ఆమెకు ఆ మహానగరం అంటేమహా ప్రీతి. అందుకేనేమో తన అక్షరాల్లో హైదరాబాద్‌వర్ణనలు కళ్ళకుకట్టినట్లుండేవి. ఎన్నో అవార్డులు పొందింది.

అయినా సరే తన గొప్పతనాన్ని ఏనాడూ పెదవిదాటనివ్వని నిరాడంబరి, స్నేహశీలి. 'రాసినవన్నీ అదృష్టంకొద్దీ మంచి పేరు తెచ్చిపెట్టాయంటూ'


తన విజయాన్ని సింపుల్‌గా తేల్చేసిన మానవి. ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాలు, అచ్చు మాధ్యమ ప్రాభవాన్ని తగ్గించాయన్నా, చదువరులు తగ్గిపోయారన్నా ఆమె ఒప్పుకునే వారు కాదు. 'ప్రతి పదేళ్ళకూ వచ్చే మార్పుల్లో భాగంఇది. అచ్చులో ఒకనాడు చదివితే స్క్రీన్‌పై ఇప్పుడు చదువుతున్నారు. అంతేతప్ప చదువరులు ఏనాటికీ కొరవడరు' అన్నది ఆమె అభిప్రాయం.

ఇది నిజం! భౌతికంగా ఆమె అదృశ్యం అయ్యారు. కాని, ఆమె వెదజల్లిన నవలా విత్తనాలు సాహితీవనంలో మహావృక్షాలుగా మిగిలాయి.

రంగురంగుల పువ్వులతో పరిమళిస్తున్నాయి, పరిమళిస్తూనే వుంటాయి. వాటి మధుర ఫలాల రుచులు మళ్ళీ మళ్ళీ నోరూరిస్తూనే వుంటాయి.

కాలం ఆమె సజీవరూపానికి సెలవు పలికినా, తన కాల్పనిక కథల కలల ప్రపంచం ఓ నిరంతర ప్రవాహం.

అమృతాలుచిలకరించే అక్షరాల జలపాతం!ఆమె నవలల్లో, కథల్లో, పాత్రల్లో ఎప్పటికీ యద్దనపూడి సులోచనారాణి సజీవమూర్తిగానే నిలుస్తారు.



సాహస కథల పోటీ

(ది కాంపిటీషన్ ఆఫ్ ఎడ్వెంచరస్ స్టోరీస్)

ఒక్కో కథకి ₹10 వేలు బహుమతి

అలా పది కథలకు లక్ష రూపాయల బహుమతులు

కత్తి పట్టి కదనరంగంలోకి దూకడమే కాదు, ఎక్కుపెట్టిన విల్లంబులతో మట్టు పెట్టడమే కాదు, శత్రులక్ష్యంవైపు టార్గెట్‌ను ఎయిమ్ చేయడమే కాదు... సాహసమంటే! అటువంటి సాహసంతోపాటు ఇంటా, బయటా, సమాజంలో, చేసే వృత్తిలో తీసుకునే నిర్ణయాలు సాహసంతో కూడినవై ఎందరికో మేలు జరిగితే అవిగో అవీ అసలుసిసలైన సాహస కథలు.
మీరు రాసే కథ ఎందరికో ఇన్‌స్పైర్ కావచ్చు. వారి జీవితాలను ప్రభావితం చేయొచ్చు.
'ధైర్యే సాహసే లక్ష్మీ' అనుకుని మాంచి ఓ సాహస కథ రాసి పంపండి. విజేతలు మీరే!

సాధారణ ప్రచురణకు తీసుకున్న ప్రతి కథకు ₹ 2,000

: నిబంధనలు :

మీ సాహస కథ, స్వాతి సపరివార పత్రికలో బొమ్మతో సహా, ప్రచురణలో రెండు పేజీలు మాత్రమే రావాలి. అనగా మీ వ్రాతప్రతి **ఆరు అరఠావులకు** మించకుండా ఉండాలి. కాగితానికి ఒకవైపున మాత్రమే రాయాలి. ప్రతి అరఠావుకు సుమారుగా ఇరవై ఐదు లైన్లు ఉండాలి.

1. సాహస కథల ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. ఈ పోటీ గడువు తేదీని పొడిగించేందుకుగానీ, పోటీని రద్దుచేసేందుకుగానీ, స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి.
2. అనువాదాలూ, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలను పంపవద్దు.
3. సాహస కథలు తమ స్వంతమే అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జతపరచాలి.
4. బహుమతియోగ్యం కానివాటిని సాధారణ ప్రచురణకు తీసుకునే హక్కు మాకుంది.
5. ప్రచురణార్హం కాని కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి. 'సాహస కథల పోటీ'కి అని కవరుమీద స్పష్టంగా రాయాలి.

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

సాహస కథలు మాకు చేరవలసిన ఆఖరు తేది : 30.6.2018

భానుప్రసాద్ కోసం ఫ్లాష్ కంపెనీ జీఎమ్ శ్రీనివాసరావు మూడురోజులుగా ఎదురు చూస్తున్నాడు. కరీమ్‌నగర్ బిజినెస్‌టూరు పైన వెళ్ళిన భానుప్రసాద్ రెండురోజుల్లో కార్పొరేట్ ఆఫీస్‌కి తిరిగిరావాలి.కాని వ్యవహారం ఇంకా పూర్తికాలేదంటూ మెసేజ్ పంపించి మరొకరోజు పొడిగించాడు.

యువకుడూ ఉత్సాహవంతుడు అయిన భాను ప్రసాద్‌కి అప్పుడప్పుడు ప్రకృతి శోభను తిలకించడమంటే మహా ఉబలాట. అంచేత అవకాశం దొరికినప్పుడల్లా అలా అలా కీకారణ్యాల్లోకి జారిపోతుంటాడు. కాని అప్పగించిన బాధ్యతల్ని విస్మరించి అలా ఉల్లాసానందాల కోసం దేవులాడే వ్యక్తికాదని శ్రీనివాసరావుకి బాగాతెలుసు. అందుకే అతణ్ణి హెడ్ క్వార్టర్సుకి వెంటనే చేరమని ఆదేశించలేదు.

మార్కులు పనితనానికే కాదు. అప్పుడప్పుడు మనిషిగుణసంపదనుకూడా పరిగణనలోకి తీసుకొని ఇవ్వాలి. ఈ అంశం జీవితానుభవం గల వాళ్ళకు తెలుసు. ఎట్టకేలకు మరునాడు భానుప్రసాద్ హెడ్ ఆఫీసు చేరాడు. ఫైలుతో లోలోన ఈల వేసుకుంటూ తిన్నగా జీఎమ్‌గదిలోకి ప్రవేశిస్తూ శుభోదయం చెప్తూ అన్నాడు "నాకు తెలుసు సార్ మీరు నా రాక కోసం వేగిరపాటుతో ఎదురుచూస్తుంటారని.

మేజర్ కాంట్రాక్ట్ కదూ. అందులో మొదటిసారి ఒక సౌత్ కొరియా కంపెనీ నుండి కాంట్రాక్ట్ చేజిక్కించుకున్నాం. మన కార్పొరేట్ బిజినెస్‌కి ప్రెస్టేజే కదా!" శ్రీనివాసరావు ఫైలు అందుకున్నాడు గాని, కంగ్రాట్స్ చెప్పలేదు. పరామర్శ చేయలేదు.

"నీతో ఓ ముఖ్యమైన విషయం మాట్లాడాల్సి ఉంది భానూ! నువ్వనుకున్నట్టు నేను ఇంత వేగిరపాటుతో నీకోసం ఎదురుచూస్తున్నది కాంట్రాక్ట్ పత్రాల కోసం మాత్రం కాదు"

కొన్నిక్షణాలు కనురెప్పలల్లార్చి "చెప్పండిసార్" అన్నాడు భానుప్రసాద్.

"ఇక్కడ కాదు. నాతో అలా రా!" అంటూ గది బయటకు వచ్చి లిఫ్టువైపు నడిచాడు. క్రిందకు చేరి ఎదురొచ్చిన డ్రైవర్‌ని తనతో రానవసరంలేదని కుడి చేతితో సంజ్ఞ చేస్తూ పోర్టికో నుండి కారు తీసి భాను ప్రసాద్‌ని ఎక్కించుకున్నాడు.


మరికొద్దిసేపట్లో కారు గార్డెన్ పార్కు రెస్టారెంట్ వద్ద ఆగింది. ఇద్దరూ దిగి గార్డెన్‌కి అలికిడి అంతగా లేని మూలన చోటు చూసుకుని కూర్చున్నారు.

దగ్గరికి వచ్చి నిల్చున్న బేరర్‌కి శాండ్‌విచ్‌లు స్ట్రాంగ్ కాఫీ ఆర్డర్ చేసి శ్రీనివాసరావు కాలయాపనకు తావివ్వకుండా ఆరంభించాడు-

"విషయానికి తిన్నగా వచ్చేద్దాం. మా బావమ్మర్ది అంటే మీ బాస్ గంగాధరం డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అంటే మా చెల్లెలు రామకళ్యాణి కూతురు మనోహరిని చూస్తున్నావు కదూ!"

భానుప్రసాద్ బదులుగా 'ఉ...' అన్నాడు.

"ఆ పిల్లతో మాకందరకూ పెద్ద చిక్కొచ్చిపడింది. ఎంత నచ్చచెప్పినా ఎన్ని మంచి సంబంధాలు తెచ్చినా



యవ్వనమనే నందనవనంలో



పెళ్ళి చేసుకోనంటుంది. ఇంటిల్లిపాదీ బెంబేలు పడిపోతున్నారనుకో. నా ఊహకు అందినంత మేర ఆ పిల్ల చదువుకున్న కాలేజీలోనో లేక అదే కాలేజీ హాస్టల్‌లోనో ఏదో జరిగి ఉంటుంది''

"అలా అయ్యుంటుందనడానికి ఏమైనా ఆధారం ఉందంటారా?'' అడిగాడు భానుప్రసాద్.

"ఆధారం అన్నది ఇప్పటికిప్పుడు లేదు. అదసలు నోరువిప్పి మాట్లాడితేనే కదా! ఐతే ఒకటి, చిన్నప్పటి నుంచి నాకు ఆ పిల్ల గురించి తెలుసు. తెలుసు కాబట్టి కొంతలో కొంత ఊహించగలను. ఎలాగంటే మనోహరి అలవికి మించిన రీతిన సెన్సిటివ్. చిన్న చిన్నపాటి అయిష్టాలనూ భరించలేదు. ఒకరోజు తప్పి శ్రుతిమించి రాగానపడిపోవచ్చు. అప్పుడు పరిస్థితి ఏమవుతుందో ఆలోచించండి''

"ఏమీకాదు. ఒకవేళ నువ్వనుకుంటున్నట్టు అటువంటిదిగాని జరిగితే ట్రోఫీనదే!'' ఆ మాటంటూ శాండ్‌విచ్‌లు గబగబా నములసాగాడు శ్రీనివాసరావు.

భానుప్రసాద్ తినలేదు. తేరిపార చూస్తూ కూర్చున్నాడు. గుండె గతుక్కుమన్న వాడు అప్పటికి చేయగలిగింది గుడ్లప్పగించి చూడటమే కదా!

అపర చాణక్యుడు శ్రీనివాసరావు రచించిన పథకంప్రకారం భానుప్రసాద్ ఇంట్లో వాళ్ళకు అదేదో దూరప్రాంతంలో జరగబోతున్న వ్యాపారప్రతినిధుల సమావేశానికి వెళ్తున్నానని, రావడానికి నెల రోజులు పైగానే పడుతుందని చెప్పి పెట్టే బేడా సర్దుకుని తిన్నగా మనోహరి వాళ్ళబంగళాకి చేరాడు.

పాంత్రంకి సుబ్రమణి

ఏమైందంటే సుమారు పదేళ్ళ ప్రాయమప్పుడు ఊరి నుండి వరసకు పెదబావయిన ఒక తను వచ్చి అది తెచ్చుకున్న మార్కులుచూసి మెచ్చుకుంటూ దాని కుడిచేతిని అందుకుని ముద్దుపెట్టుకున్నాడు.

ఎవ్వరూ ఎదురుచూడని విధంగా తిప్పికొట్టింది. ఎంతలా కొట్టిందంటే అతడి చెంప వాచిపోయిందనుకో'' భానుప్రసాద్ అంతా విని కాసేపు నిశ్శబ్దంగా ఉండిపోయి అన్నాడు "నేను ఊహించినది సబబయితే మీ మేనకోడలు ఈపాటికి కాలేజీ స్టడీస్ కట్ చేసి ఆక్రోశంతో ఊరుచేరుకుని ఉంటుంది!''

"యు ఆర్ రైట్! నీ గురించి భార్యాభర్తలిద్దరికీ చాలా రోజుల్నించి తెలుసు కాబట్టి నీపైన నమ్మకం ఉంది కాబట్టి కూతురి సమస్యను నీకప్పగించాలనుకుంటున్నారు'' అన్నాడు శ్రీనివాసరావు.

ఆ మాటకు భానుప్రసాద్ చిన్నగా నవ్వాడు.

"నేను ఏవోకొన్ని చలోక్తులు విసిరి మూడ్‌ని చెదరనివ్వకుండా నవ్వించి మాట్లాడగలనేగాని మరేమీ చేయలేను సార్. మీరు మొదట చేయాల్సింది మనోహరిని మనోతత్వ నిపుణుల వద్దకు...''

"కాదు. కాదంటే కాదు. నువ్వే మనోహరితో దగ్గరితనం పెంచుకుని దారికి తీసుకురావాలి. ఇది మా ఉమ్మడి నిర్ణయం''

"మీరు నా గోడు అర్థం చేసుకోవడంలేదు మేనేజర్ గారూ! మనోహరి నిజంగా మంచి సౌందర్యవతి. మంచి షేపూ రూపూ గల యవ్వనవతి.

అసలే నా జాతకం మేషజాతి. అందమైన ఆడదాని ముందు ఎప్పుడెలా ఉంటానో నాకే తెలియదు. మనోహరితో అలాఅలా పెంచుకునే చనువు దారి

అతడికి గంగాధరం దంపతుల పట్ల విశ్వాసం మెండు. ఆతడు ఫ్లాష్ కంపెనీలో చేరే టప్పటికి వయసు పందొమ్మిది. ఇంటి పరిస్థితుల వల్ల గ్రాడ్యుయేషన్ పూర్తిచేయలేకపోయాడు.

తన ఉద్యోగ నియామక పత్రాలు చూసి పిలిచింది మేడమ్. తనను సాయంత్రపు కళాశాలలో చేర్పించి ప్రతిరోజూ తను ఒక గంట ముందుగా వెళ్ళిపోయేందుకు వీలుగా స్పెషల్ పర్మిషన్ ఇప్పించ్చింది.

ఆ రీతిన తను క్రమక్రమంగా డిగ్రీ అందుకుని సేల్స్‌మెన్‌గా పైకి వెళ్ళి ఇప్పుడేమో సీనియర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా ఎదిగాడు. కారు కూడా కొనుక్కోగలిగాడు. ఆ కారులో తల్లినీ తండ్రినీ పుణ్యక్షేత్రాలకు తీసుకువెళ్ళగలుగుతున్నాడు.

అటువంటప్పుడు రామకళ్యాణిగారికి ఎంత చేస్తే ఋణం తీరుతుందని. ఏమో ఇప్పటికిప్పుడుచెప్పడం కష్టమేమోగాని, రేపు అవకాశం కలిసివస్తే తిన్నగా బూరెలగంపలో బోర్లాపడవచ్చునేమో!

శుక్రవారం. ఎదుటిగదిలోనుంచి ఉదయమే మంత్రోచ్చరణలతోపాటు గంటకూడా ఘణఘణమని మ్రోగడంవిని మనోహరి వీడియో గేమ్స్ చూడటంఆపి తన పడకగదినుంచి బైటకువచ్చి తెరచిఉన్న భానుప్రసాద్ గదిలోకి చూపు సారించింది.

కొద్దిసేపటికి పూజ ముగించి నుదుట కుంకుమ బొట్టుపెట్టుకుని లేచేటప్పటికి మనోహరి ఎదుట వచ్చి అడిగింది "ఇలా అడుగుతున్నందుకు క్షమించాలి. మీరెవరు మిమ్మల్ని ఇంతకుముందు చూసి



నట్లు లేదు" "చెప్తాను చెప్తాను. ముందు ప్రసాదం నోట్లో వేసుకోండి!" ఆమె అలాగే చేసింది.

"నేను మీ కంపెనీలోనే అంటే మేడమ్ రామ కళ్యాణ్ మిస్టర్ గంగాధరం వాళ్ళ వ్యాపార సంస్థలో పనిచేస్తున్నాను.

నన్ను న్యూయార్క్ బ్రాంచీకి పంపుతామంటున్నారు. అలా నేను యు.యస్.ఎ. వెళ్ళేముందు మీ మేనమామ శ్రీనివాసరావుగారి వద్ద పర్సనల్ ట్రైనింగు తీసుకోమన్నారు అమెరికన్ ఇంగ్లీషు యాసతో బాటు. భారీ ట్రైనింగే సుమండీ ఇంతకీ నాపేరు చెప్పనేలేదు భానుప్రసాద్"

అతడి భాగోతం అంతా విన్న తరువాత మనోహరి కొన్నిక్షణాలు తేరిపారచూసి బైటకు కదిలింది.

"నేను మా ఊరి గురించి చెప్పనేలేదండీ!" ఆమె షార్ప్‌గా వెనక్కి తిరిగి చూసి "నేనడగలేదుగా" అని కదలబోయింది.

"మరి చెప్పాల్సిన బాధ్యత నాకు ఉంది కదండీ!"

"మీరుగాని అధికప్రసంగం ఆపకపోతే మీరీగది ఖాళీ చేయాల్సి వస్తుంది కదండీ!" అంటూ గదిలోకి వెళ్ళిపోయింది మనోహరి.

అబ్బో అగ్గిబరాటా అనుకుంటూ డ్రెస్సప్ అవటానికి అద్దంముందుకి వెళ్ళేటప్పటికి శ్రీనివాసరావు కంఠం ఖంగునమ్రోగింది"

భలేబాగా నటించావోయ్! బళ్ళారి రాఘవవిస్తుపోతాడనుకో. నాడి బాగా పట్టుకున్నావు"

మొదట శుభోదయం పలికి "ఇంతకీ మీరేమంటున్నారో అర్థంకావడం లేదండీ!" అని అడిగాడు.

"అదేనోయ్! మనోహరికి భక్తిప్రపత్తులంటే అందునా దేవీపూజంటే ఇష్టమని బాగా తెలుసుకున్నావంటాను" అన్నాడు శ్రీనివాసరావు. అతడు రవ్వంతసేపు శ్రీనివాసరావుముఖంలోకి నిదానంగాచూస్తూండిపోయి "ఈ విషయంలో మీరునన్ను అపార్థం చేసుకుంటున్నారేమో! నేను మా ఇంట్లో రెండుపూటలా దైవప్రార్థన చేయడం అలవాటు" అన్నాడు భానుప్రసాద్. దానికి శ్రీనివాసరావు ఏమీఅనకుండా అతడి భుజంపైన ఓ చరుపు చరిచి-

"ఇటీజ్ ఓకే డ్రెస్సప్ అవు. హాలులో టిఫిన్ సిద్ధంగా ఉంది. తీసుకుని బయల్దేరుదాం" అంటూ గది నుండి బయటకు నడిచాడు.

వారం రోజుల తరువాత ఏమైందో ఏమో భానుప్రసాద్ రెండు రోజులు వరుసగా కనిపించలేదు. పూజా సమయంలో మ్రోగించే గంటకూడా వినిపించలేదు. మనోహరి గదినుండి బయటకు వచ్చిచూసింది. భానుప్రసాద్ గది బిగించి ఉంది.

ఏమైందీ న్యూయార్క్ తుంటరి ట్రైనీకి... అనుకుంటూ తల్లి కొనిచ్చిన కొత్త ఫిక్షన్ పుస్తకాలను ముందేసుకునికూర్చుంది. ఎంత వద్దనుకున్నా ఎంత కాదనుకున్నా కాలం తన గమనాన్ని ఉనికినీ తెలియజేస్తూనే ఉంటుంది. మూడవరోజు ఉదయం భానుప్రసాద్ గదినుండి పూజచేస్తున్న చిరుగంటలు ఘణఘణమని వినిపించాయి.

మనోహరి లేచి వెళ్ళలేదు. మరీ చనువు చూపించకూడదు. రోడ్ డెవిల్స్ ఇలానే చాలా మంది సౌమ్యంగా ప్రసన్నంగా వేషధారణ చూపిస్తూ దగ్గరవడానికి ప్రయత్నిస్తారు. అందులో ఇప్పటి జనరేషన్ యువత మరీను.

అప్పుడామెకు గది తలుపు తడుతున్న చప్పుడు వినిపించి ఆలోచనలనుండి తేరుకుంది.

కొంపదీసి ఆ తుంటరి భక్తాగ్రేసరుడు కాడు కదా... అనుకుంటూ తలుపు తీసింది.

ఇంకెవరు అతనే మరి. గొంతుని దృఢంగా మార్చుకుంటూ ఏం కావాలండి?" అని అడిగింది.

"నాకేమీ వద్దండి. మీకివి ఇవ్వాలని వచ్చాను" అంటూ సోలెడు పారిజాతాలు ఆమె దోసిట్లో పోశాడు.

"నాకెందుకూ ఇవి! ఇవి కావాలని నేనడగలేదుగా!"

అతడు వెంటనే బదులివ్వలేదు. భద్రంగా పువ్వుల్ని రెండుచేతుల్లో ఉంచుకుని తలుపు మూయబోయింది. కాని అతడు మూయనివ్వలేదు. "ఆగాలి ఒక్కక్షణం ఒకే ఒకక్షణం" అన్నాడు.

"ఎందుకూ..." అంటూ మనోహరి వెనక్కి తిరిగి చూసింది.

"మీ కనురెప్పపైన ఏదో పురుగు వాలినట్లుంది" అంటూ ఆమెముఖాన్ని కుడిచేతిలోకి తీసుకుని ఎడం చేతితో నల్లగా ఉన్న నలకను తీసివేస్తూ గొణిగాడు "దేవుడిచ్చిన ఇంతటి అందాన్ని అడవి కాచిన వెన్నెల చేస్తావా! అది నేను బేవార్సులాచూస్తూ ఊరుకుంటానా!" అన్నాడు.

రవ్వంతసేపు తరువాత కనురెప్పలు తెరుస్తూ అంది "మీరిప్పుడేదోఅన్నట్లున్నారు. ఏమన్నారు?"

"అబ్బే! ఏమీ అనలేదే!"

"లేదు మీరన్నారు. నేను విన్నాను"

"ఓ! అదా సంగతి. అది అనడం కాదండి. గొణగడం. ఎందుకూ అని మీరడగకముందు నేనే చెప్పేస్తాను. సౌరభాలుచిమ్మేఅందాలుచూస్తేనాకు తెలియకుండానే గొణుగుడు ఆరంభమవుతుంది. నాది మేషరాశి కదండీ పొంగుతో పొర్లుతాను"

"మీకు రానురాను పెంకితనం ఎక్కువైపోయింది. చిన్నప్పుడు మిమ్మల్ని మీ అమ్మానాన్నలు తోలు ఒలిచి మంచీమర్యాద నేర్పించలేదేమో!"

"ఇప్పుడా పని మీ చేతులార మీరు చేయవచ్చు కదండీ!" అన్నాడు భానుప్రసాద్.

"మీరు పెద్దపోస్టు కోసం న్యూయార్క్ వెళ్తున్నారన్న మాటేగాని సిగ్గులేకుండా పోతోంది" అంటూ లోపలకు వెళ్ళిపోయి తలుపేసుకుంది. అప్పుడు జి.ఎమ్. ప్రత్యక్షమయ్యాడు. ఆయనలా ప్రత్యక్షమవుతాడని భానుప్రసాద్ ముందే ఊహించాడు.

"అయ్యా భానుప్రసాదూ! కంపెనీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అంటే మా చెల్లి రామకళ్యాణి నీకొకమాట చెప్పమంది"

డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అన్నమాట వినగానే భానుప్రసాద్ ఎలర్ట్ అయ్యాడు. చెప్పమన్నాడు.

అతిగా ఆలోచించను

ఇటు వ్యక్తిగతంగానూ, అటు వృత్తిపరంగానూ సాహసాలు చేయడం అంటే రకుల్‌ప్రీత్‌సింగ్‌కు ఇష్టం అట. "మనం ఆశించిన పాత్రలే రావాలంటే ప్రతిసారీ కుదరదు. నచ్చిందనే అభిప్రాయం వస్తే చాలు. పాత్రలు, కథల విషయంలో అతిగా ఆలోచించను. ప్రేక్షకుల మదిలో చాలాకాలం గుర్తుండిపోయే పాత్రలు చెయ్యగలిగితే చాలు.

అటువంటి పాత్రలపైనే నా దృష్టంతా" అంటున్న రకుల్ ప్రీత్‌సింగ్ జయాపజయాలతో నిమిత్తం లేకుండా తనదైన బాణీలో సాగిపోతున్నది.



లౌకిక పార్టీలతో కలిసి మోడీని అధికారంలో నుండి దించే లక్ష్యంలో తొలి అడుగు కర్ణాటకలో పడింది.

-ఎ.కె.ఆంటోనీ, కాంగ్రెస్ నేత

"చెప్తాను కాని విషయం సీరియస్.

రేపు నీకూ మనోహారికి బిడ్డలు పుడితే మొదటి బిడ్డను కాదనకుండా మీ అత్తామామలకు అప్పగించాలి. ఆ బిడ్డ అక్కడే పెరగాలి. ఈజిట్ ఓకే!"

ఆ మాట విని ఆముదం తాగినట్టు ముఖం పెట్టాడు భానుప్రసాద్.

"భలే వారండీ మీరు! అసలు మీ మేనకోడలు లైన్‌లోకే రాందే బిడ్డలెలా పుడతారండీ బాబు! నన్ను సోమలింగం చేయకండి జి.ఎమ్. గారూ! బహుశా మీది లవ్ మ్యారేజీ కాదనుకుంటాను" అంటూ అతను తన గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆ రోజు సాయంత్రం పూజా పునస్కారాలు ముగించి త్వరత్వరగా దుస్తులు వేసుకుని వేగంగా నడవమ్మట వెళ్ళనారంభించాడు భానుప్రసాద్.

అప్పుడు వెనుకనుంచి "ఏమండోయ్!" అన్న గొంతు వినిపించి ఆగాడు. మనోహారి బిగువుగా పెదవులు బిగించుకుని దగ్గరకురాసాగింది. అతడు మెల్ల మెల్లగా అడుగులు వెనక్కి వేయసాగాడు.

"అదేమిటి నన్ను చూసి అలా జరిగిపోతున్నారు. భూతాన్ని చూస్తున్నట్టు" అంది మనోహారి.

అతడు మరింత దూరంగా జరిగి అన్నాడు "నా జాగ్రత్తలో నేనుండాలి కదండీ! ఎంతైనా మీరు మా బాస్ కూతురన్న వైనం మరచిపోవడం శ్రేయస్కరం అనిపించుకోదు కదండీ! సరే మొదట నన్నెందుకు పిలిచారో చెప్పండి"

"మరేమీలేదండి. ఎప్పుడుచూసినా నాకెదురై ఏదో ఒకటిచ్చిపోతుంటారుకదా, మీరేమీ అడగరా అని"

"మీరేమీ అనుకోకపోతేచెప్తానండి. అడగడం నాకు అలవాటు లేదండి. ఏదయినా కావాలని పిస్తే అడక్కుండానే లాక్కుంటాను"

"సరే దాని గురించి తర్వాత తేల్చుకుందాం. మొదట ఇది చెప్పండి. జాగ్రత్త కోసం తొలగిపోతున్నారన్నారే అదేమిటంట?" అని అడిగితే-



"అలా చేయడం మీ మంచికోసమేనండి. ఎందుకంటే నేను మీరనుకున్నంత అమాయకుణ్ణి కానండి. నాది మేష జాతకం"

"అంటే..." అన్నట్టు కనురెప్పల్ని రెపరెపలాడించింది మనోహారి.

"చెప్తే మీకు అర్థం కాదండి. కొన్ని చేసిచూపిస్తేనే బోధపడుతుందండి" అంటూ ఆమెను ఉన్నపళంగా దగ్గరకులాక్కుని చేతుల్ని నడుంచుట్టూపోనిచ్చి చీర తొలగించి ముందుకువంగి ఆమె నాభిపైన తమకంతో ముద్దుపెట్టుకున్నాడు.

పెట్టుకుని ముక్తాయింపుగా అన్నాడు "నేను ముందేచెప్పాను కదండీ నాకు అడిగి తీసుకోవడం అలవాటులేదని" అన్నాడు భానుప్రసాద్. ఆమె నివ్వెరపోయి నిశ్శబ్దంగా నిల్చుండిపోయింది.

"అన్యథా భావించకండి. కొందరికి కొన్ని అలవాట్లు అలానే ఉంటాయి మరి. ఓర్పులో భూదేవితో పోల్చబడ్డ స్త్రీలు భరించాలి మరి.

ఇదిగో ఇది చదవండి మేషరాశి గురించి రాసిన వైనం" అంటూ ఆమె చేతిలో కాగితం పెట్టి చకచకా నడిచి వెళ్ళిపో యాడు భానుప్రసాద్.

అతడు అలా నడవా నుండి మలుపు తిరిగేటప్పటికి వాళ్ళ జి.ఎమ్ శ్రీనివాసరావు ఎదురువచ్చాడు.

"ఏమో అనుకున్నానోయ్ నీగురించి. నాకు తెలిసిన కిటుకులు నీకు నేర్పాలనుకునేవాణ్ణి.

ఇప్పుడు చూసిన సంఘటనతర్వాత నేనే నీదగ్గర నేర్చుకోవాలేమో!"

"ఇదేపాటిదని రెండుమూడురోజుల్లో వసంత మండపాన్ని వలపుల పూదోటల్ని చూడబోతున్నారుగా!" అంటూ నవ్వేశాడు.

అక్కడ నడవమ్మట ఊపిరిబిగపట్టి నిల్చున్న మనోహారి పిల్ల తెమ్మెరలు సంబరపడుతుండగా భానుప్రసాద్ అందించిన కాగితం విప్పి చదవసాగింది. "మేషజాతకులు ఆపాదమస్తకం శృంగారస్వరూపులు. వీళ్ళకు శృంగారం పులివేటలాంటిది.

వేటాడటంలో పులి ఎంత ఆనందం పొందుతుందో అదే రీతిన అదే మోతాదున శయ్యానందం పొందుతారు. వాళ్ళకు సహజంగానే ఉన్న దేహదారుఢ్యం వల్ల మేషరాశి వారు నిర్భయ ప్రేమికులు.

ఒకసారి సమీపిస్తే రాత్రిని తెలవారనీయరు. ఐతే ఒకటి, వీళ్ళు కామంతోపాటు అంతర్గతంగా మానసిక బంధంకూడా బలంగా కోరుకుంటారు" ఆపైన చదవడంమాని కాగితాన్ని మడిచింది మనోహారి.

రాత్రి పదవుతుంది. వెన్నెల తెల్లముత్యాలు జల్లినట్టు కురుస్తోంది.

ఆమె హృదయాంతరాళానికి తెలుస్తుంది ఆ రోజు రాత్రి తన పడకగదిలో ఏదో జరగబోతుందని. దానికోసం తన శరీరం అదుపులేని రీతిన ఉవ్విళ్ళూరుతుందని. మరికాసేపటికి గదితలుపు తట్టిన చప్పుడైంది. ఆమె లేచి తెరవలేదు.

మగసిరి ఉన్నవాడు కాస్తంతైనా తెగింపు చూపించాలి. అప్పుడే ఆడదాని శృంగార జీవితం మనోరంజకంగా ఉంటుంది. మదనోత్సవంగా మారుతుంది. ఆమె ఎదురుచూసినట్లే తలుపు తెరుచుకుంది.

అది తెలుసుకుని ఆమె చప్పున కళ్ళు మూసుకుంది. దగ్గరకు వచ్చిన భానుప్రసాద్ బరువుగా ఊపిరి పీల్చుకున్నాడు. ఆమె నుదుట చెల్లాచెదురుగా ఉన్న ముంగురులను సవరించాడు. పిమ్మట ఆమె ఎర్రటి పెదవుల్ని గాఢంగా ముద్దుపెట్టుకుని పిమ్మట మరింత ఎర్రగా దానిమ్మపండులా ఉన్న ఆమె నాలికను తనలోకి లాక్కున్నాడు.

ఈసారి మనోహారి తహతహలాడుతూ పడకపైన మెలికలు తిరుగుతూ ఊపిరి బరువుగా వదుల్తోంది. తియ్యగా గునుస్తోంది. అతడంతటితో ఊరుకోలేదు. చీరను వదులుచేసి దానితోపాటు రవికెను కూడా విప్పి ఆత్రంగా ఢీకొట్టబోయే మేకపోతులా గుండెల్లోకి చొరబడ్డాడు.

కిటికీ గుండా వాయురిజమ్‌కి పాల్పడుతున్న చంద్రుడు ఇకపైన చూడలేనట్టు తాపం భరించలేనట్టు మబ్బుల తేరు పైకెక్కి తన తారకోసం ఏకాయెకిన బయలుదేరాడు.



అసలు మజా

సవాళ్ళను ఎదుర్కోవడంలోనే మజాగా ఉంటుందంటున్నది రాశీఖన్నా. ఇటువంటి సవాళ్ళు ఎదుర్కొన్నప్పుడే జీవితంలో ఎన్నో నేర్చుకోగలుగుతామన్నది ఆమె అభిప్రాయం.

"కలలు కనే పాత్రలు దక్కుతాయనుకోకూడదు. ఎప్పుడు, ఏ అవకాశం వస్తుందో ఊహించలేం.

అవకాశం వచ్చిన కథలకు వందశాతం న్యాయం చేస్తేచాలని అనుకుంటాను. మొదట్లో అసలు అవకాశంవస్తే చాలనుకునేదాన్ని. ఇప్పుడేమో నా ప్రతిభకు పరీక్షపెట్టే పాత్రలకోసం ఎదురుచూస్తున్నా" అంటూ నిజాయితీగా చెప్పింది రాశీఖన్నా.

అంతా రాజకీయమే

ఫ్లాప్ షో

కర్ణాటకలో అధికారంకోసం బి.జె.పి. వేసిన ఎత్తుగడ ఫ్లాప్ అయింది. అత్యధిక సీట్లు గెలుచుకున్న పార్టీగా అవతరించినా అధికారంలో ఉండేందుకు అవసరమైన మద్దతు సంపాదించలేకపోయింది.

గవర్నర్ ఇచ్చిన 14 రోజుల గడువును సుప్రీమ్ కోర్టు జోక్యం చేసుకుని రెండు రోజులకు తగ్గించి వుండకపోతే బి.జె.పి. షో ఎలా ఉండేదో! కోర్టు జోక్యంతో కర్ణాటకానికి తెరపడింది.

అయితే ఇప్పుడు కొత్తగా ఏర్పడుతున్న ప్రభుత్వం సక్సెసా! ఫ్లాపా! అనేది ప్రశ్న. అందరికన్నా తక్కువ సీట్లు సాధించిన జెడి(ఎస్) ముఖ్యమంత్రి పదవిని తీసుకుంటున్నది. వారికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది. గతంలో ఏనాడూ పూర్తికాలం మద్దతు కొనసాగించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి లేదు.

పొత్తుపెట్టుకున్న పార్టీతో పొత్తు సమయములో అంగీకరించిన అంశాలకు కట్టుబడి వున్న చరిత్ర జె.డి(ఎస్.)కి లేదు. ఫలితంగా అనుమానాలతో సంసారం సాగుతుందేమో జెడి(ఎస్), కాంగ్రెస్‌ల మధ్య. ఇక ఇప్పుడు ఇదికూడా ఫ్లాప్ అయితే కర్ణాటక ప్రజలకు దిక్కెవరు? ◆

లోపాయకారీ దోస్తీ

ఇటీవలి బెంగాల్ పంచాయతీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. బి.జె.పి. బాగా ఎడంగా రెండవ స్థానంలో నిలబడింది. బి.జె.పి. సాధించిన ఆ విజయం వెనక సి.పి.ఎమ్. ఉందన్న విషయమే అసలు రహస్యం.

సి.పి.ఎమ్. పలు దశాబ్దాల పాలనలో బెంగాల్ గ్రామ ప్రాంతాలలో బలమైన కార్యకర్తల కోటలను నిర్మించుకుంది. మమతాబెనర్జీ 2011లో అధికారంలోకి వచ్చినప్పటినుండి సి.పి.ఎమ్. కోటలను కొల్లగొట్టింది. తృణమూల్ కాంగ్రెస్ వ్యతిరేక ఓటులో అధికశాతం భారతీయ జనతా పార్టీవైపు మళ్ళింది. దీనితో సి.పి.ఎమ్.కి మనుగడ కష్టమవుతోంది.

ఈ నేపథ్యంలో వచ్చిన పంచాయతీ ఎన్నికలలో తాము గెలిచే అవకాశం లేనిచోట తృణమూల్‌కి వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వమన్న సందేశం కలకత్తానుండి గ్రామాలస్థాయికి వెళ్ళింది.

అయితే ఆ విషయం బయటకు చెప్పవద్దని, అది స్థానికముగా తీసుకున్న నిర్ణయంగా ప్రచారం చెయ్యమన్నది సిపిఎమ్ వారు క్యాడర్‌కి చెప్పిన మాట. ◆

చీలినా పర్వాలేదా

అధికార పార్టీలమీద ఎంతో కొంత వ్యతిరేకత ప్రజలలో ఉండితీరుతుంది. ఆ వ్యతిరేకత ఏ పార్టీని తనకు అనుకూలంగా మలచుకుంటే ఆ పార్టీ గెలుస్తుంది. అలాకాక రెండు శక్తివంతమైన పార్టీలు ప్రతిపక్షంలో ఉంటే, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను ఆ రెండు పార్టీలు చీల్చుకుంటే అధికార పార్టీ అధికారం నిలబెట్టుకునే అవకాశం ఎక్కువ.

ఇది ఇంతకాలం అధికార పార్టీలు వేసుకునే లెక్కలు.కాని ఇప్పుడు కర్ణాటక ఎన్నికలు ఆ లెక్కలు తప్పే అవకాశం లేకపోలేదని రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీలకు హెచ్చరికలు జారీ చేశాయి.

కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తన వ్యతిరేక ఓటును బి.జె.పి., జెడి(ఎస్) చీల్చుకుంటాయని ఆశపడింది. కాని చివరికి ఆ ఓట్లు చీలినా కాంగ్రెస్ గెలవలేదు. అధికశాతం ఓట్లు గెలుచుకున్నా సీట్లలో మాత్రం చతికిలపడింది.

కాంగ్రెస్ వ్యతిరేక ఓటు భారతీయ జనతా పార్టీలు, జెడి(ఎస్)ల్లో ఏ ఒక్క పార్టీకో కాక గెలిచే అభ్యర్థుల వైపు మళ్ళాయి. పార్టీలకు అతీతంగా ఓట్లు మళ్ళితే అధికారంలో ఉన్నవారి పని గోవిందా! అనేది కర్ణాటక రాష్ట్రంలోని కనపడని సందేశం. ◆

అంతర్గత ఢీ

త్వరలో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల్లో బి.జె.పి. తప్పనిసరిగా అధికారం కోల్పోయే రాష్ట్రంగా రాజస్థాన్‌ని చెపుతున్నారు పరిశీలకులు.

ఆ రాష్ట్రంలో వసుంధర రాజే నేతృత్వంలోని బి.జె.పి. ప్రభుత్వం వరసగా ఓటములు చవిచూస్తూ ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నది. అటువంటి రాష్ట్రంలో పార్టీని చక్కదిద్దాలని అమిత్‌షా అనుకుంటుంటే అంతర్గతంగా అతని ఆటలు సాగనివ్వను అంటున్నది ముఖ్యమంత్రి వసుంధర రాజే.

రాజస్థాన్‌కి బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షుడుగా ఏ పేరును అమిత్‌షా ప్రతిపాదించినా దానిని తిప్పికొడుతున్నది. తనకు వ్యతిరేకంగా వ్యవహరించేవారిని సహించేది లేదని ఆమె కరాకండీగా చెపుతోంది.

వసుంధర రాజే నేతృత్వంలో ఎన్నికలకు వెళితే ఓడిపోవటం ఖాయమని అంతర్గత నివేదికలు చెపుతున్నా ఆమెను తప్పించే సాహసం చెయ్యలేకపోతున్నది భారతీయ జనతా పార్టీ అధిష్ఠానం. మంత్రివర్గంలో మార్పులు అవసరమని, సంస్థాగతంగా పునర్నిర్మాణం జరపాలన్న అమిత్‌షా, పార్టీ లోపలివారితోనే పోరాటం చెయ్యాల్సివస్తున్నది. ఆ ఢీ పార్టీని రాజస్థాన్ ఎడారిలో ముంచుతుంది. ◆

దక్షిణ ప్రత్యేకం

కర్ణాటకలో కుమారస్వామి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చెయ్యటంతో దక్షిణ భారతదేశ ముఖచిత్రం మారిపోయింది. దక్షిణాదిన ఉన్న ముఖ్య రాష్ట్రాలలో ఏ ఒక్కదానిలో కూడా జాతీయపార్టీకి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కాదు.

కేరళ, తమిళనాడు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే పెత్తనం ప్రాంతీయ పార్టీలది. ఇప్పుడు ఆ వరసలో కర్ణాటక రాష్ట్రం కూడా చేరింది.

బహుశా స్వతంత్ర భారతదేశంలో ఒక ప్రాంతం పూర్తిగా జాతీయ పార్టీల ప్రాబల్యం నుండి బయటపడటం ఇంతగా జరగలేదేమో.

బి.జె.పి., కాంగ్రెస్‌ల ముఖ్యమంత్రులు లేని రాష్ట్రాల జాబితా పెరిగింది. అయితే అదంతా సముద్రతీరం వెంటవుండటం గమనించాల్సిన విషయం.

పశ్చిమ తీరంలో కర్ణాటక, కేరళ, తూర్పుతీరంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, పశ్చిమబెంగాల్ వరకు అన్నీ ప్రాంతీయ పార్టీల చేతిలోకి వెళ్ళాయి. ఇదంతా 2014 ఎన్నికల నుండి వచ్చిన మార్పు. దీనిని జాతీయ పార్టీలు ఎలాంటి సవాలుగా తీసుకుని కొత్త ఎత్తుగడలు వేస్తాయో చూడాలి. ◆

ఎవరి మాట విన్నట్లు

పొరుగు రాష్ట్రపు ఎన్నికల్లో అతి ఉత్సాహం ప్రదర్శించారు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు. ఒక ముఖ్యమంత్రి బి.జె.పి.ని ఓడించండని తెలుగు ప్రజలకు పిలుపునిస్తే, మరో ముఖ్యమంత్రి వెళ్ళి జె.డి(ఎస్)కి మద్దతు ఇవ్వమన్నాడు.

తాము వెళ్ళటమే కాక పార్టీ ఇతర శ్రేణులను, మంత్రులను చివరికి ఉద్యోగ సంఘాల నేతలను కూడా పంపించారు. చివరికి ఫలితాల్లో వారనుకున్నది ఏదీ జరగలేదు. బి.జె.పి.ని ఓడించటమంటే అది ఇప్పుడు నంబర్ ఒన్ పార్టీగా నిలిచింది.

జెడి(ఎస్)కి మద్దతు ప్రకటిస్తే అది కాస్తా మూడవ స్థానంలో నిలుచుంది. ఇద్దరు ముఖ్యమంత్రులకు గిట్టని కాంగ్రెస్, కర్ణాటకలో చక్రం తిప్పగల్గిన స్థితిలో ఉంది. మా ప్రాంతీయ మిత్రుడు అనుకున్న దేవెగౌడ వెళ్ళి కాంగ్రెస్‌తో చేతులు కలిపాడు.

కర్ణాటకలో అధికారం చేపట్టటంతో ఉత్సాహం వచ్చిన కాంగ్రెస్ తెలంగాణలో పోరాటం పెంచుతుంది. అధికారానికి కొన్ని సీట్లలో దూరమయిన భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తుంది. ఎవరి మాట ఎవరు విన్నట్లో తెలుగు ఓటర్లు చెప్పాలి మరి.

దైవ వృక్షం

చెట్లలో దైవ వృక్షాలు, ఆసుర (రాక్షసజాతికి చెందిన) వృక్షాలు అని రెండు విభాగాలున్నాయి. మారేడు, మామిడి, మర్రి, మేడి, జువ్వి, తులసి... వంటివన్నీ దేవతా వృక్షాలవుతుంటే, నిద్రగన్నేరు తుమ్మ, బ్రహ్మజెముడు... వంటివి ఆసుర వృక్షాలు.

ఈ దైవవృక్షాల్లో కూడా మరింత గొప్పదనం ఉన్న వృక్షాలెన్నో ఉండగా వాటన్నింటిలోకి కూడా గొప్పది జమ్మి. సాధారణంగా శ్మశానంలో ఉన్నచెట్టుని ఎవరూ పూజించరు- అసలు పూజించడానికే ఇష్టపడరు.

అయితే జమ్మిచెట్టు శ్మశానంలోని అపవిత్రతని కూడా తొలగించగల శక్తిగల వృక్షం. అందుకే దేవతలందరూ ఇచ్చిన అనేక అస్త్రాలని మూటగట్టి జమ్మిచెట్టు మీదనే ఉంచారు పాండవులు. ఆ జమ్మిచెట్టు శ్మశానంలో ఉన్నది కావడం విశేషం. ❒

ఆయన ఓ దైవం

సాయిబాబాని నీది ఏ కులం? అని అడిగితే 'దేవుడి కులం' అన్నాడు. ఏ మతం? అని అడిగితే 'కబీరు మతం' అని అన్నాడు. నీ సంప్రదాయం ఏది? అనడిగితే 'మసీదు'ని చూపించాడు.

మసీదులో తులసిమొక్కని పెంచడం, హైందవ ధర్మానికి అనుగుణంగా, అగ్నిహోత్రాన్ని (ధుని) నిత్యం చేస్తూండడం, అలాగే మహమ్మదీయ ధర్మానికి అనుగుణంగా వేషధారణ, అల్లాహ్ హో అక్బర్, అల్లాహ్ మాలిక్ అంటూ ఉండడం కన్పించాయి.

నీ పేరేమిటి? అని అడిగితే 'సాయి బాబా' అన్నాడు. తండ్రి పేరడిగితే 'సాయిబాబా' అనే చెప్పాడు.

దీని సారాంశం ఏమంటే సాయి కులాతీతుడు, మతాతీతుడు, ప్రత్యేక సంప్రదాయానికి చెందినవాడు కాడు అని. అలాటివాడినే కదా భగవంతుడనాలి! అందుకే ఆయన ఓ దైవం. ❒


కలిపురుషుడు

శ్రీకృష్ణుడు ఏ రోజున ఈ భూమి నుండి నిష్క్రమించాడో సరిగ్గా అదే రోజున కలిపురుషుడు ప్రవేశించాడు అదే భూభాగంలో. (యస్మిన్ కృష్ణోదివం యాతః తస్మిన్నేవ తదాహని...)

శ్రీకృష్ణుడు నిజంగా దీపంలాంటివాడు. దీపాన్ని తొలగించగానే అంధకారం (చీకటి) వ్యాపిస్తూంది. అంతవరకే అయ్యుంటే బాగానే ఉండేది.

ఐతే ఆ చీకటికి తోడుగా మరింత చీకటిలాటివాడైన కలిపురుషుడు ప్రవేశించాడు కలియుగంలో. దాంతో చిమ్మచీకటి అలుముకుంది.

అందుకే తల్లిదండ్రులు- భార్యాభర్తలు, అన్నదమ్ములు, అప్పచెల్లెళ్ళు... ఇలా అందరిలోనూ ద్వేషాలూ, భేదభావాలు ప్రవేశించాయి. ❒



సత్యాన్వేషణ

గోమాత స్తుతి

గావో మే మాతర స్సర్వా గావో మే పితర స్తథా॥
గావో మమాగ్ర తస్సంతు గావోమే సంతు పృష్ఠతః!
గావోమే పార్శ్వతస్సంతు గవాంబృందే
వసామ్యహమ్!!

గోవులన్నీ నా మాతృసమానము. పితృసమానము. అదేరీతిగా నా ముందుభాగమునందు, వెనుకభాగమునందు, ప్రక్కలందు గోవులు ఉండి పూజింపబడుగాక. ❒

యజ్ఞం

'ఏషవో౽ స్త్విష్టకామధుక్' అన్నాడు కృష్ణుడు గీతలో.

ప్రకృతిలో లభించే వస్తువులని అగ్నిహోత్రంలో ఆవునేతితో కలిపి మంత్రపూర్వకంగా వేస్తూఉండు. దేవతలమైన మాకు ఏ వస్తువు ఆవునేతితో తడపబడి కన్పిస్తుందో ఆ వస్తువు మీకు అవసరమని గ్రహించి వాటిని పుష్కలంగా అందిస్తామన్నాడు కృష్ణుడు.

అందుకే మనం తినే ధాన్యాన్ని, అన్నాన్ని, ఓషధీ ద్రవ్యాలని మేలుచేసే కొన్ని చెట్ల ఎండుకర్రలని యజ్ఞంలో వేస్తాం మంత్రపూర్వకంగా.

మాటలురాని బాలుడు తల్లి కొంగు పట్టుకుని తనకేది తినాలనుందో ఆ పదార్థాన్ని చూపించినట్టుగా దైవానికి కూడా మనం ఆ వస్తువులని యజ్ఞంలో వేస్తే వాటిని పుష్కలంగా ప్రసాదిస్తాడు. కామధేనువులా అడిగినవాటిని ఈయగలదు యజ్ఞం. ❒

కుక్కల రూపంలో

ఈ మాటని వింటుంటే ఎంత దారుణంగా ఉంది- కుక్కల రూపంలో శివుడుంటాడా! అనుకుంటాం.

'శ్వభ్యః శ్వపతి భ్యశ్చ వో నమః' అని రుద్రుణ్ణి స్తుతించే రుద్రసూక్తంలో నమకంలో కన్పించే మంత్రం ఇది.

కుక్క అనగానే తక్కువగాచూస్తాం. అది సరికాదు. శత్రువుని ఒక్కసారి వాసనచూపిస్తే, ఎంతకాలమైనా ఆ వాసనని గుర్తుంచుకోగల జాతికుక్కది. అందుకే తల్లి కుక్కపిల్లనీ,

ఎలుకనీ... ఇంకా తాము చంపవలసిన జాతుల్ని చూపించగానే ఆ జాతినే వాసనద్వారా గుర్తుంచుకుని చంపి తింటాయి కుక్కలు.

పులులూ, సింహాలు సమీపంలో ఉన్నాయని వాసన ద్వారా చెప్తాయి రేచుకుక్కలు. కొన్ని జాతుల కుక్కలు అమావాస్యకి వెనుక రోజున (కృష్ణచతుర్దశి) ఏమీ తినకుండా ఉపవాస నియమాన్ని పాటిస్తాయి కూడా.

అందుకే శంకరుడు వేదాలు నాలిగింటినీ కుక్కలరూపంతోతెస్తూ కన్పించాడు ఆదిశంకరులకి. ❒

భగవంతుని రూపమే

భగవంతుడైన కృష్ణునిచే గానం చేయబడింది కాబట్టి భగవద్గీత. నరనారాయణ అవతారాల్లో నరావతారమైన అర్జునుడు కూడా భగవంతుని రూపమే కాబట్టి భగవంతుని కొరకు చెప్పబడింది భగవద్గీత అవుతుంది.

భాగవతుల(భగవద్ భక్తులం)మైన మనకొరకు చెప్పబడింది కాబట్టి భగవద్గీత అవుతుంది. భగవంతుణ్ణి గురించిన విశేషాలన్నిటినీ గానం చేసినది కాబట్టి 'భగవద్గీత' అవుతుంది.

ఇలా భగవద్గీత అనే పదానికి అనేక అర్థాలు ఉన్నాయి. ❒

{ ధర్మం ఎక్కడ ఉంటే విజయం అక్కడ తప్పక వుంటుంది. }



Courtesy : MARY SAHILI

6 సెక్స్ ప్రాబ్లమ్స్

- జంటగా పరిష్కరించుకోవాలి
- సెక్స్ కబుర్లు జంటలకు అవసరం
- పరిజ్ఞాన లోపంతో సమస్యలు వస్తాయి
- అసౌకర్యం లేని ఆనందకర సంసారం

స్త్రీ పురుషసంబంధం చిత్రమైనది. ఆ బంధంలో సుఖం, కష్టం రెండూ వుంటాయి. అంతా సుఖంగానే సాగాలనుకోవటం అత్యాశ.ఎప్పుడు ఎటువంటిసమస్య ఎదురవుతుందో, ఆ సమస్యకు ఇరువురూ ఎలా స్పందిస్తారో ఊహకుఅందనివిషయం.

ఒకే తల్లి కడుపులోనుండి వచ్చిన ఇద్దరికీ ఒకలాంటి పోలికలు, ఒకే తరహా మనస్తత్వం వుండనప్పుడు, భిన్న కుటుంబాలలో పుట్టి, విభిన్న వాతావరణాలలో పెరిగి, ఒక వయసు వరకు ముక్కు, ముఖం తెలియని ఇద్దరు వివాహబంధంలోకి అడుగుపెడతారు.ఇక అక్కడనుండి వారి జీవితం గతంలో గడిపిన జీవితానికన్నా పూర్తిగా భిన్నమైనది.

కలిసి జీవితం పంచుకోవటంలో లైంగిక ఆనందానిది ముఖ్యపాత్ర. ఆ లైంగిక ఆనందం కాదనుకునేవారు అసలు వివాహం చేసుకోనక్కరలేదు. స్వలింగసంపర్కంలోకి దిగేవారందరిదీ మానసిక లోపమే. ప్రకృతిసహజత్వానికి వ్యతిరేకంగా చేసే కార్యమేదైనా ఆ తర్వాతి కాలంలో ఇబ్బంది పెడుతుంది. అన్నీ సవ్యంగా వున్నప్పుడుకూడా ప్రతి రాత్రీ ఒకలాంటి అనుభవమే పొందలేరు.

అన్ని జంటలదీ ఒకేలాంటి ఆనందకర అనుభవం కాదు. సంసారజీవితంలో ఒక్కొక్క రాత్రి మహా అద్భుతంగా గుర్తుండిపోవచ్చు. కొన్ని రోజులు చప్పగా, నీరసంగా, అసంతృప్తితో గడిచిపోతాయి. ఈ తేడాకు పరిష్కారం దంపతులలోనే వుంది.

సెక్స్‌కి సంబంధించిన విషయాలలో స్త్రీ, పురుషుల మధ్య సరైన ఆలోచన, అవగాహన లేకపోతే పలురకాల సమస్యలు తలెత్తుత్తాయి. సెక్స్‌పరమైన సందేహాలు మనసులో గూడుకట్టుకుని వున్నప్పుడు సెక్స్‌లో హుషారు తగ్గుతుంది. కాబట్టి సెక్స్‌పై చర్చ అవసరం. అన్ని సంసారాల్లో అవసరం.

అటువంటి అవసరం కలగటానికి కారణం స్త్రీ, పురుషులు పెరిగిన తీరు, వారు అందుకునే పరిజ్ఞానం. ఆ పరిజ్ఞానం అందించేవారిలో వున్న లోపాలు వంటివన్నీ పాత్ర వహిస్తాయి.

సాధారణంగా జంటలన్నింటిలో కనిపించే కొన్ని ముఖ్యమైన సెక్స్‌సమస్యలు,సందేహాలు పోతే సంసార జీవితం మధురంగా వుంటుందనేది సూచన.

సెక్స్ సంసిద్ధత

సెక్స్‌గురించి తెలుసుకోకుండా లేదా సెక్స్‌కున్న ప్రాధాన్యత అర్థంచేసుకోకుండా సెక్స్‌లోకి దిగటం ఒక పొరపాటు. సంసార జీవితంగురించి కలలు కనటం వేరు, దానిని తనివితీరా అందుకోవటం వేరు. అందుకే స్త్రీ, పురుష సంబంధాలలో మానసిక సంసిద్ధత అవసరం.

శారీరకంగా వయసు వచ్చింది కాబట్టి ఇక లైంగిక అనుభవంలోకి దిగవచ్చనుకుంటే పొరపడినట్లే. సెక్స్ ఎలా అనేది తెలుసుకుందామనుకుంటారు, సెక్స్ ఎందుకు! అనేది ఆలోచించరు. సెక్స్ కేవలం శరీరానికి సంబంధించినది కాదు. మనసు పాత్ర వుంటుంది.

మానసికంగా సెక్స్‌కి సిద్ధం అవటమంటే లైంగిక పరిజ్ఞానం సంపాదించటం, సెక్స్‌మీదున్న సందేహాలు తొలగించుకోవటం. అవి రెండూలేకుండా నేరుగా సెక్స్‌లోకిదిగటం చాలా ఇబ్బందికరమైనవిషయం. చాలామంది ఆడవారికి తమ శరీరంలోని అంగాలు, వాటి పాత్రగురించే సరిగ్గా తెలియదు.

గర్భం ఎందుకు వస్తుందో తెలియదంటారు. సెక్స్‌లో పాల్గొనే పద్ధతులు తెలియవు.

సెక్స్ గురించిన అనవసరపు భయాలు అనేకం. పెళ్ళి, సంసారం, పిల్లలు, కలలు కనేవారిలో కూడా సెక్స్ గురించి సరైన ఆలోచన వుండదు. ఇది ఆ తర్వాతి కాలంలో చాలా ఇబ్బందిపెడుతుంది. అందుకే సెక్స్ గురించిన పరిజ్ఞానం లేకుండా సెక్స్‌లోకి దిగటం అంత మంచిది కాదు.


లైంగిక అంగాలలో దేని పాత్ర ఏది,సెక్స్ ఆనందం తృప్తి ఇవ్వటంలో ఆ అంగాల పాత్రవంటివి తెలుసుకోవాలి. పురుషాంగ ప్రవేశంమీద చాలామంది ఆడవారికి భయం, సందేహం వుంటాయి. అవి కూడా అనవసరపు సందేహాలు.

ఎంతో సహజంగా జరగాల్సిన కలయికను అనవసరపు ఆందోళనలతో, అపరిపక్వ పరిజ్ఞానంతో పాడుచేసుకునేవారెందరో వున్నారు. జీవితకాలంలో భావప్రాప్తిని అనుభవించకుండా తల్లులు అవుతుం

టారు. ఇదంతా సెక్స్‌ని తగినరీతిలో అనుభవించేందుకు మానసికంగాసిద్ధంగాలేకపోవటమే.

అన్నిరకాలుగానసమాచారంఅందుబాటులోకి వచ్చాక ఇంకా సందేహాలు నిలిచి వుండటంలో అర్థంలేదు. తోటివారిమీద ఆధారపడటంకన్నా పుస్తకాలలో చదివి, వైద్యులను, ఆ యా రంగాల నిపుణులను సంప్రదించి సెక్స్ సందేహాలు తీర్చుకోవటం మెరుగైన విషయం.

అయినా మనసులోని భయాలు ఆ ప్రయత్నాల్ని చెయ్యనివ్వవు. సెక్స్ గురించి నోరువిప్పి మాట్లాడితేనే చిన్నచూపు చూస్తారన్న సందేహం చాలామందిది.దీనివలనకూడా సందేహాలతోనే సంసారం మొదలవుతుంది. ప్రేమికులు అయినా, దంపతులు అయినా సెక్స్ గురించి


Courtesy : WOMAN'S ERA

కోరికల్లో తేడాలు

కొందరిలో కోరికలు త్వరగా కలగవు. కొన్ని అంశాలు కోరికలను తెస్తాయి. మరికొన్ని కోరికలను చంపుతాయి. ఆ విషయంలోనూ దంపతులిద్దరూ మాట్లాడుకోవాలి.

శారీరక దుర్గంధమా! నోటి దుర్వాసనా! ఏ అంశం మీలో కోర్కెలను వెనక్కి నెడుతున్నాయి, ఆతడిని దగ్గరకు రానివ్వటంలేదు అనేది తెలియ చెప్పటంలో తప్పులేదు. ఆయనతో చికాకు తెప్పించే గడ్డం మొదలుకుని, అడ్డదిడ్డంగా పెరిగిన జుట్టు, రాత్రిపూట ధరించే దుస్తులవరకు ఏదైనా ఆడవారిని ఇబ్బందిపెట్టవచ్చు.

కాబట్టి తాము సరిగ్గా తయారవుతూ, అతను కోరిన పద్ధతిలో డ్రెస్ అవుతూ, అతన్ని మారమని అడగాలి. అటువంటి విషయం చెప్తే దానిని చక్కదిద్దుకుని, మీరందించే సుఖంకోసం సరిగ్గా తయారై రాని మగవాడుండడు.

మాట్లాడుకోవటం అవసరం. తామిద్దరికీ సంబంధించిన ఆర్థికఅంశాలు, తాము ఇష్టపడే వంటకాలు, ధరించే దుస్తులగురించిగంటలు గంటలు మాట్లాడటానికి ఎటువంటి మొహమాటాలు లేనప్పుడు సెక్స్‌గురించి మాట్లాడటంలో తప్పేంటి.

సెక్స్ చర్చ అవసరం

సెక్స్ కోర్కెలు కలుగుతున్న తీరు, ఆ సెక్స్‌నుండి తాను ఆశిస్తున్న సుఖం, తృప్తి గురించి భాగస్వామికి చెప్పటంలో తప్పు లేదు. ఇద్దరూ కలిసి పనిచేస్తేగాని అందుకోలేని అంశం సెక్స్.

కాబట్టి ఇద్దరూ ఆ విషయంలో ఏకాభిప్రాయం కలిగివుండటం అవసరం. సెక్స్ గురించి సరిగ్గా మాట్లాడుకోని జంటలు సెక్స్‌ని సరిగ్గా అనుభవించలేవు. దంపతులలో ఇద్దరిలో సెక్స్ కోర్కెలు ఒకే స్థాయిలో వుండాలని లేదు.

ఒకరికి తరచుగా సెక్స్ కోర్కెలు వుండి, రెండవ వారిలో అదేస్థాయి స్పందనలు లేనప్పుడు ఆ సంబంధంలో సమస్యలు వస్తాయి. ఆడవారిలో కలిగే చికాకు, వారు ప్రదర్శించే కోపం, అసహనం అంశాల వెనకున్నది వారిలో లోపించిన సెక్స్ సుఖం ఒక ముఖ్య కారణం అంటారు పరిశోధకులు.

జంటల్లో ఒడ్డుపొడుగు, రంగు, విద్యార్హత, ఉద్యోగం, జీతంవంటివి పెళ్ళికి ఆధారం అయినప్పుడు సెక్స్ విషయంలో తేడాలను భర్తీ చెయ్యటం పెద్దల చేతుల్లో లేదు. అది దంపతులు తమకు తాముగా పరిష్కరించుకోవాల్సిన విషయం.

తమ వయసునుబట్టి ఎంత తరచుగా సెక్స్‌లో పాల్గొనాలనుకుంటున్నది, దానికోసం వారు నిర్దేశించుకునే సమయం, ప్రదేశం వగైరాలన్నీ జంట తీసుకోవాల్సిన నిర్ణయం. ఆ విషయంలో ఏకాభిప్రాయానికి రాగలిగితే మిగిలిన దాంపత్య సమస్యలన్నీ ఇట్టే సర్దుకుంటాయి.ఇద్దరూకలిసి సెక్స్‌గురించి మాట్లాడుకునేస్థాయికి ఎదిగినప్పుడు సెక్స్ ప్రయోగాలు,

వివిధ రకాల భంగిమలు, వాటిని వెయ్యటంలో, ఆ భంగిమలో నుండి ఆనందం, తృప్తిపొందటం వంటివన్నీ ఆ తర్వాత వచ్చి తీరతాయి.

మానసికంగా వున్న సంశయాలు, ఆలోచనల అడ్డుగోడలు అధిగమించగలిగితే ఇక ఆపైన సెక్స్ ఆనందం అనంతం. జీవితాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతుంది సెక్స్ జీవితం.

సెక్స్ ఆరోగ్యం

శారీరక ఆరోగ్యం సెక్స్‌లో పాత్ర వహిస్తుంది. లైంగిక జీవితంమీద ప్రభావం చూపే ఆ ఆరోగ్యం విషయంలోనూ జాగ్రత్తలు అవసరం. లైంగికపరమైన ఆరోగ్యంగురించిన ఆలోచన చెయ్యాలి.

అది ప్రేమికులుగా వున్నవారైనా, దంపతులుగా మారినవారైనాసరే. జీవితం బిజీగా చేసుకుని సంసార జీవితానికి సమయం లేదంటే భాగస్వామికి అన్యాయం చేసినట్టే.

శారీరకఆరోగ్యం సరిగ్గా కాపాడుకోలేక చిన్న వయసులోనే బి.పి., షుగర్ జబ్బులు తెచ్చుకుని అంగస్తంభన సమస్యకు గురైతే సంసారంలో చిక్కులు తప్పవు. అసంతృప్తికి గురైన ఆడది చూపే ప్రతిస్పందనలు ఎలాగైనావుండవచ్చు.

స్త్రీ, పురుషులిద్దరూ తమ ఆహారం విషయంలో, శారీరకరూపం విషయంలో శ్రద్ధ వహించాలి. అవి చెడగొట్టుకుంటే పడకగది వాతావరణం మారిపోతుంది. శారీరక రూపం, అలంకరణ కున్న ప్రాముఖ్యత అర్థంచేసుకోవాలి.

చిన్నవయసులోనే కాదు, మధ్య, మళ్ళిన వయసుల్లో కూడా అలంకరణ ప్రాముఖ్యత తగ్గదు. పడకగది వాతావరణం మార్చటం, ఆకట్టుకునేలా తీర్చిదిద్దటం ఆమె చెయ్యాలి. అది ఆరోగ్యకర సెక్స్‌ని ప్రోత్సహిస్తుంది.

కండోమ్ సందేహం

ఎటువంటి సంబంధంలో అయినా అవసరాన్ని బట్టి కండోమ్ ధారణ మంచిదే. ఇది అవతలివారి మీద అనుమానంవల్ల చేసేది కాదు. తమని తాము పరిరక్షించుకునేందుకు చేసేపని. గర్భం కావాలనుకోనప్పుడు కండోమ్ ధరించి సెక్స్‌లో పాల్గొనటం మంచిది. ప్రేమికులుగా వున్న సమయంలో సెక్స్ అనుభవం పొందేవారికి ఇది మరింత అవసరం.

దీనివలన అవాంఛిత గర్భ ప్రమాదం వుండదు. ఆ భయం మనసులో లేనప్పుడు మరింత అధికంగా సెక్స్ ఆనందం, అనుభవం పొందగలుగుతారు. అనవసరపు లైంగిక అంటురోగాలనుండి రక్షణ లభిస్తుంది కండోమ్‌వల్ల. కండోమ్‌తో అసౌకర్యంగా సెక్స్ వుంటున్నదన్న భావం కొందరిలో వుంటుంది.

అది మానసిక సందేహమే కాని వాస్తవంలో కండోమ్ సెక్స్ తృప్తిని ఏమాత్రం తగ్గించదు. భాగస్వామికి నచ్చచెప్పి ధరింపచేయాలి.

అసౌకర్యం లేని సెక్స్‌ని ఏ అమ్మాయి అయినా కోరుకుంటుంది. సెక్స్ బాధాకరం కాదు. సెక్స్‌లో పాల్గొంటున్నప్పుడు ఎటువంటినొప్పి ఏర్పడినా, అసౌకర్యం అనిపించినా ఆ విషయం భరించనక్కరలేదు. నోరు తెరచి చెప్పటం అవసరం.

బాధకు కారణం కనుక్కొని దానిని చక్కదిద్దుకుని లైంగిక జీవితం కొనసాగించాలి.

స్త్రీ, పురుషుల అంగీకారంతో, ఇద్దరూ సమఉజ్జీలుగా పోటీపడి, ఒకరికోసం మరొకరుగా ఆ సమయంలో ప్రవర్తిస్తే సెక్స్ జీవితంలో సమస్యలే వుండవు. సమస్యలనుకున్నవాటిని మాట్లాడుకుని పరిష్కరించుకుంటే మరీ ఆనందకరమైన జీవితం అవుతుంది.

కె.ఆదిత్య

సీరియల్

హృదయం ఎక్కడున్నదీ...?



సీతూ వెంటనే అతని చేతిని పట్టుకుని, “బడ్డీ! యే క్యా హై రే?” అనడిగింది. అది ఒక్క వాక్యంలో చెప్పే విషయం కాదు. ఆమె ముఖంలోకి చూసే ఉద్దేశ్యం లేక చూపు తిప్పుకున్నాడు విష్ణు.

“ఓసారి క్యాంటీన్‌కి వెళదాం పద!” అంటూ అతని చెయ్యి అలాగే పట్టుకుని మెట్లపక్కనే ఉన్న ర్యాంప్ మీదినుంచి క్యాంటీన్‌లోకి తీసుకెళ్ళింది.తనే వెళ్ళి ఇద్దరికీ డిస్పోజబుల్ కప్పుల్లో టీ తీసుకుని వచ్చింది.

“డ్యూడ్! వాట్స్ రాంగ్?” అడిగింది.

డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి

అతను టీకప్పులోని టీవైపు చూస్తూ దండ గుచ్చినట్లు జరిగింది చెప్పాడు.

“ఒక చిన్న ప్రశ్న! అసలు యశుకి యాక్సిడెంట్ అయినట్టుగా అక్కడెక్కడో ఉన్నవాడికెలా తెలిసింది?” సూటిగా అతడ్నే చూస్తూ అడిగింది.

ఆ ప్రశ్నకి అతను నిరుత్తరుడయ్యాడు.

“నువ్వు తన చేతికి మొబైలిచ్చి బయటకు వెళ్ళగానే యశు వాడికి ఫోన్ చేసి చెప్పింది.” తను చూసినట్టే చెప్పిందామె. ఆమె యాక్సిడెంటయ్యి ఇంకా హాస్పిటల్ బెడ్ మీదుంది. ఒక చేతికి సెలైన్ తాలూకు నీడిల్ కూడా ఉంది.

అయినా ఈ సమయంలో కూడా వాడికి కాల్ చేసిందంటే ఆమెని ఏమనుకోవాలో అతనికి అర్థం కాలేదు.మనసులో చెలరేగుతున్న అల్లకల్లోలాన్ని కంట్రోల్ చేసుకోవటం చాలా కష్టంగా తోచింది. నీతూ చెప్పిన సింపుల్ లాజిక్‌కి అతనికి మతిపోయినంత పనయ్యింది. అంటే అంటే యశు వాడికి ఏ విషయమూ చెప్పకుండా ఉండలేని స్థితికి వచ్చిందా?

“డ్యూడ్! నువ్వు యశుని ఎంత ప్రేమించావో నాకిప్పుడు కొత్తగా చెప్పక్కర్లేదు. ఐ నో! ఐ థింక్ షి ఆల్సో నోస్! దానికే కాదు. ప్రపంచానికంతాతెల్సు! నీ ప్రేమలో ఏం మిస్సయ్యావో నీకర్థమయ్యిందా?”

“ప్రాణానికి ప్రాణంగా ప్రేమించాను. నా జీవిత సర్వస్వం ధారపోయటానికి సిద్ధంగా ఉన్నాను.

ఇంక నేనేం తక్కువ చేశాను?” సమాధానమే లేనివాడిలా చూశాడు విష్ణు.

“విష్ణూ! మనం నిజాయితీగా మాట్లాడుకుందాం! ఒక్క ప్రశ్నకు జవాబు చెప్పు! ఎందుకిలా ఆమే వాడి వెంటపడ్తోంది?” నీతూ అడిగింది. మొదటిసారిగా అతనిలో కూడా ఓ ప్రశ్న తలెత్తింది. అతనిపట్ల యశు ఎందుకింత ఆకర్షితురాలయ్యిందీ? “ఈ ప్రశ్నకు జవాబు తెలిస్తే నీ సందేహాలన్నీ తీరిపోతాయ్! ఆలోచించు విష్ణూ!

నీకు ట్రబుల్ షూటర్‌గా ఆఫీస్‌లో ఎంత మంచి పేరుందో నాకు తెల్సు! సమస్య మూలాల్లోకి వెళితేనే సమస్య అర్థమవుతుంది”

అతను సింగర్ కాబట్టా? కాదు. గంధర్వ్ ఒక్కడే సింగర్‌కాదు. ప్రపంచంలో ఇంకా చాలామంది మంచి సింగర్స్ ఉన్నారు. తనకన్నా యశుని ఎక్కువగా ప్రేమించాడా? కచ్చితంగా కాదు. మరింకేంటి?

“ఎనీ క్లూ?” నిస్పృహయంగా అడిగాడు.

“జవాబు నీకు తెల్సు! డ్యూడ్! చెప్పు! యశు వయొలిన్ బాగా ప్లే చేస్తుందని మనందరికీ తెలుసు కదా?” సూటిగా అడిగిందామె.

తెల్సన్నట్టుగా తలూపాడు.

“ఇదివరకటి సంగతి వదిలిపెట్టు! ఒక్కసారి ఆమె కొత్తవయొలిన్ తీసుకుని సీరియస్‌గా ప్రాక్టీస్‌చేయటం మొదలుపెట్టాక నువ్వెన్నిసార్లు ఆమె దగ్గర కూర్చుని విన్నావ్?” సూటిగా అడిగిందామె.

చాచి చెంపమీద కొట్టినట్టు ఫీలయ్యాడతను. గుర్తుచేసుకోవటానికి ప్రయత్నించాడతను.

‘ఒక్కటంటే ఒక్కసారి కూడా ఎదురుగా కూర్చుని ఆమె వయొలిన్ ప్లే చేస్తుండగా తనెందుకు విన్లేదు?’ మొదటిసారిగా తనను తానే ప్రశ్నించుకున్నాడు.

“డ్యూడ్! నువ్వు ఆమె సపోర్ట్ ఉంటే ప్రపంచాన్నంతా గెలుద్దామనుకున్నావ్! నీ స్వంత స్టార్టప్



కర్ణాటకలో ప్రజాస్వామ్యం గెలిచింది... సుప్రీమ్‌కోర్టు జోక్యం ప్రజాస్వామ్యాన్ని నిలిపింది. -రజినీకాంత్

కంపెనీ స్టార్ట్ చేద్దామనుకున్నావ్! ఎంతసేపూ ఆమె నీకు ఇన్‌స్పిరేషన్ ఇస్తుందని నువ్వు కంఫర్టబుల్‌గా ఉందామని చూసుకున్నావ్!

ఆమెది ఈ ప్రపంచం కాదేమో! ఆమె కోరుకునే సంగీత ప్రపంచం వేరుగా ఉందేమో?

కానీ డ్యూడ్! ఒక్కసారైనా ఆమె మనసేమిటో అర్థం చేసుకునే ప్రయత్నం చేశావా? ఆమెక్కూడా ఇన్నర్ కాలింగ్ ఒకటి ఉంటుంది. ఆమెకీ సెల్ఫ్‌గోల్స్ ఉంటాయని అర్థం చేసుకున్నావా?"

నీతూ అడుగుతూనే ఉంది. అతని కళ్ళకు కమ్మిన ఒక్కో పొరా తొలగిపోసాగింది.

ఇంతకాలం తను చూసిన యశు కాకుండా ఆమెలో కొత్త యశస్విని చూడసాగాడు. హాస్పిటల్ నుంచి తిరిగివచ్చాక ఆమె కోలుకున్న తర్వాత ముందుగా ఆమె వయొలిన్ ప్లే చేస్తుండగా చూడాలని విష్ణు అడిగాడు.

ఆమె సంతోషంగా ఒప్పుకుంది. ప్రాక్టీస్ మొదలు పెట్టడానికి ముందుగా నేలమీద చాపపరిచి ఆ చాప మీద కూర్చుంది. విష్ణు ఆశ్చర్యంగా చూసి, "ఎందుకలా కింద కూర్చుంటావ్? సోఫాలోనో, కుర్చీలోనో కూర్చోవచ్చు కదా?" అడిగాడతను.

"అది లలితకళా సరస్వతికి మనం చేసే ప్రార్థన! ఇలానే కూర్చుని సాధన చేయాలి" చెప్పింది.

వయొలిన్‌ని భక్తిగా కళ్ళకద్దుకుని వాయించడం మొదలుపెట్టింది. అతనికి ఆమె కమిట్‌మెంట్ అర్థమైంది. ఆ భంగిమలో కూర్చున్న ఆమెని



జరిగిన కథ 17

ఆఫీస్‌లో పని తొందరగా అయిపోవడంతో ఇంటికి వచ్చేస్తాడు విష్ణు. ఇంట్లోనుండి యశస్వికి ఫోన్ చేస్తాడు. ఇంటికి వచ్చిన యశస్వి తనతో గంధర్వ్ ఆల్బమ్ రిలీజ్ చేసిన విషయం చెప్పి ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ ప్రేమతో విష్ణుని కౌగలించుకుని 'గంధర్వ్' అనే మాటని ఉచ్చరిస్తుంది. అసలే అనుమానపడుతున్న విష్ణు గంధర్వ్ అనే మాట యశస్వి నోటినుండి వినేసరికి ఖిన్నుడై యధాలాపంగా ఈ విషయమై ఆమెని ప్రశ్నిస్తాడు. యధాలాపంగా 'గంధర్వ్' పేరు వచ్చిందేతప్ప తనకి చెడు ఉద్దేశం లేదని నమ్మపలుకుతుంది యశస్వి.

అన్ని సంగతుల్ని సమీక్షించుకున్న విష్ణు ఆ విషయాన్ని మర్చిపోతాడు. ఈలోగా ఒక వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది విష్ణుకి.

యాక్సిడెంట్ అయిన వ్యక్తి దగ్గరున్న సెల్‌లో మీ నెంబర్ ఉందనీ, ఆ వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పామని చెబుతాడు. ఇక చదవండి.

అతను మైమరచి చూశాడు. ముందుగా ప్రార్థనాగీతం పాడింది. తర్వాత 'పూచింది పూచింది పున్నాగ....' ప్లే చేసింది. వింటున్న విష్ణుకి మతిపోయినంత పనయ్యింది. "ఆసమ్!" అంటూ చప్పట్లు కొట్టాడు.

ఆ పొగడ్తలు అలవాటే అయినా "థ్యాంక్యూ!" అని ఆమె సిగ్గుపడిపోయింది. "ఎప్పట్నుంచి నేర్చుకున్నావ్ యశూ?" అడిగాడతను.

"ఇంతున్నప్పటినుంచి..." సోఫా హ్యాండ్ రెస్ట్ స్థాయిలో చేతినుంచి చెప్పింది.

"ఏ పాట అయినా ఇలా ప్లే చేయగలవా...?" అద్భుతం చూస్తున్నట్టు అడిగాడతను.

"ఒక్కసారి వింటే ఏ రాగమో అర్థమైతే... చాలా వరకు ప్లే చేయగలను!" వినయంగా చెప్పింది.

"యు ఆర్ రియల్లీ స్పెషల్!" చెప్పాడతను.

యశస్విని వయొలిన్ మీద "పిడికిట తలంబ్రాల పెళ్ళికూతురు" పాటను ప్లే చేస్తుంటే అతను అలా చూస్తుండిపోయాడు.

తరువాత ఆమె ఇంకొన్ని అన్నమాచార్య కీర్తనలు ప్రాక్టీస్ చేసింది. ఎవరో కాలింగ్‌బెల్ నొక్కారు. అతను అక్కడినుంచి లేచి వెళ్ళబోతుంటే ఆమె ఆగమన్నట్టుగా సైగ చేసింది.

అతను ఎందుకన్నట్టుగా చూసి ఆగిపోయాడు. ఆమె తన వయొలిన్ మీద ఆ కాలింగ్‌బెల్ శబ్దాన్ని యాజిటీజ్‌గా ప్లే చేసింది.

అతను విస్తుపోయాడు. తన తల్లి ఎంతో ఇష్టంగా అలా మ్యూజిక్ వచ్చేలా కాలింగ్ బెల్‌ని ఎంపిక చేయడం అతనికి గుర్తొచ్చింది.

ఒక్కసారిగా ఆమె ముందు మోకాళ్ళమీద కూర్చుని "ఇటీజ్ మార్వలస్! ఐ జస్ట్ కాంట్ బిలీవిట్! కమ్ ఎగెయిన్!" అడిగాడు.

ఆమె అందంగా నవ్వింది. ఈలోగా బయటి నుంచి బెల్లు మళ్ళీ నొక్కినట్టున్నారు. "స్టిల్ ఐ కాంట్ బిలీవ్ ఇట్!" చెప్పాడతను.

"నువ్వు నమ్మితీరాలి. ఈసారి బయట నుంచి బెల్ కొట్టారు. నువ్వెళ్ళి తలుపు తీసి చూడు!" నవ్విందామె.

విష్ణు వేగంగా వెళ్ళి బయట తలుపు తీశాడు. ఎదురుగా 'స్విగ్గీ' డెలివరీ బాయ్! అతని దగ్గర్నుంచి భోజనాన్ని తీసుకున్నాడు. తలుపువేసి లోపలికి వచ్చి ఆమె ఎదురుగా చాపమీద కూర్చున్నాడు.



ఆమె చుడీదార్‌లో ఉన్న సరస్వతీదేవిలా వయొలిన్‌ని వాయిస్తుంటే చూస్తూ నుంచున్న అతనికి మతిపోయినంత పనయ్యింది.

కెమేరా కంటికి అందని దృశ్యం, కెమేరా కంటికి చాలని దృశ్యం... తన కన్రెప్పలతోనే ఫోటో తీసి, ఆమె ప్రతిరూపాన్ని అలానే తన మదిలో ప్రతిష్ఠించుకోసాగాడు. తనవైపే అలా చూస్తూ కూర్చున్న అతడ్ని చూస్తూ ఆమె 'మధురమే ఈ క్షణం... మధురమే ఈ వీక్షణం...' పాటని చిరునవ్వుతో ప్లే చేసింది.

"ఆకలేస్తుందా?" అడిగాడు.

అవునన్నట్టుగా తలూపింది.

"భోం చేద్దాం"

ఆమె వయొలిన్ పక్కన పెట్టింది.

"నువ్వుండు" అని ఆమెకు చెప్పి, అతను లేచి వెళ్ళాడు. ఆమె వెళ్ళి డైనింగ్‌టేబుల్ దగ్గర కూర్చుంది. అతను ప్లేట్‌లో భోజనం కలిపి ఆమెకు తినిపిస్తూ తాను తిన్నాడు. ఆమె నోట్స్ ముందు పెట్టుకుని, మళ్ళీ వయొలిన్ తీసుకుంది.

తరువాత ప్లేట్లను తీసి సింక్‌లో వేసి ట్యాప్ తిప్పాడు. అతను తిరిగివచ్చాక ఆమె నీటి శబ్దాన్ని ప్లే చేసి వినిపించింది. "నువ్విలా ఏ శబ్దాన్నైనా ప్లే చేయగలవా?" ఇంకా ఆశ్చర్యంగా అడిగాడతను. ఆమె తలూపింది.

వాటర్ జార్‌లో నుంచి మంచి నీళ్ళు గ్లాస్‌లో పోసి ఆమెకి అందించాడు. ఆమె ఆ నీటి శబ్దాన్ని, ఆతర్వాత వాన నీటిశబ్దాన్ని కూడా ప్లే చేసి వినిపించింది. ఆమె వేళ్ళల్లో యంత్రాలు ఉన్నాయా అన్పిస్తోంది. ఆమె తనలోంచి బయటకు వచ్చి తనతో పాటు ఉన్న ఈ ప్రపంచంలోని అనేకానేక రాగాల్ని ఆవిష్కరిస్తోందా? అతను ముగ్ధుడైపోయాడు.

"ద్వారం వెంకటస్వామినాయుడు గారు మీకు బంధువులవుతారా?" అడిగాడతను.

ఆమె నవ్వింది. "వయొలిన్‌ని ఇంత బాగా వాయిస్తున్నావంటే ఖచ్చితంగా మీ ఇంట్లో ఎవరికో ఈ వాయిద్యపరికరంలో గొప్ప పాండిత్యం ఉండి ఉండాలి" చెప్పాడతను.

ఆమె తల అడ్డంగా ఊపింది. అలా ఆమె శ్రద్ధగా గంటల తరబడి ప్రాక్టీస్ చేస్తూ ఉండిపోయేది.

అతనికి చాలా అద్భుతంగా తోచింది. అతనలా అడుగుతూనే ఉన్నాడు. ఆమె ప్లే చేస్తూనే ఉంది. అలసటనేదే తెలీకుండా అలా ఆమె వయొలిన్ మీద ఒక పాట తర్వాత ఒక పాట వాయిస్తుండగానే అతను గమనించాడు.

ఆమె తననితాను అనేక రాగాలుగా ఆవిష్కరించుకుంటోందని అతనికి అకస్మాత్తుగా అర్థమయ్యింది... తనింతకాలం ఏం మిస్సయ్యాడో...

ఆమె నడిచి వెళ్తుంటే ఆమెతోపాటే ఒక వయొలిన్ తీగ కూడా నడిచివెళ్తోన్న ఫీలింగ్! ఆరోజునుంచి ఆమెని మరింత అపురూపంగా చూసుకోసాగాడు. నిద్రపోతున్నా తననే చూస్తూ కూర్చునేవాడు.

అన్నీ మర్చిపోయి అతని సమక్షంలో నిశ్చింతగా ఒక పసిపాపలా ముడుచుకుని పడుకునేది.

నిద్రనుంచి అప్పుడే లేచినా ముద్దమందారంలా ఉండేది. పరిచయైన తొలినాళ్ళల్లో ఒకరినొకరు అర్థం చేసుకోవటానికి పడ్డ శ్రమ కన్నా ఎక్కువ కష్టపడ్డారు...

అపరాధభావాన్ని పోగొట్టుకోవటానికి! అతనికి ప్రశాంతత లభించింది. ఈ ప్రశాంతతని శాశ్వతం చేసుకుందామనుకున్నాడు.

దేవకన్యలా మెరిసిపోతూన్న ఆమె సోఫాలో కూర్చుని ఉంది. అతను ఆ గదిలోకి వచ్చాడు.

అతని చేతిలో అందమైన గులాబీమొక్క ఆకులు తొడగటం మర్చిపోయి నేరుగా పూలు పూసిందా అన్నట్టు ఆ మొక్కనిండా చిన్నచిన్న ఎర్రగులాబీపూలు విరగ బూశాయ్.

....

....

....

ఆమె గుండె వేగంగా కొట్టుకుంది. ఇప్పుడు విష్ణు ఏం చెప్పబోతున్నాడు? అతను ఆ పూలమొక్కని ఆమె చేతికి అందించి "నన్ను పెళ్ళి చేసుకుంటావా యశస్వీ?" అనడిగాడు ప్రేమగా, ఆర్తిగా.

ఊహించని ఆ ప్రపోజల్‌కి ఆమె నోట మాట రాలేదు. ....

"ఈ వాదనంతా వద్దుగానీ ఫైనల్‌గా నువ్వేమంటావ్? చెప్పు! నీకు నేను కావాలా? అతను కావాలా?" ఆమెతో వాదన పెంచుకోలేక చివరగా అడిగేశాడు విష్ణు.

"నాకు ఇద్దరూ కావాలి. మీరిద్దరూ నా ప్రాణం!" ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయ్!

ఇద్దరూ ఒక్కసారిగా గతంలోంచి బయటకు వచ్చారు. "సరే యశూ! నాకు ఒక మాట చెప్పు! గంధర్వ్‌ని ఇంతగా ప్రేమిస్తున్నానని నాతో చెప్తున్నావ్ కదా మరి నన్ను ప్రేమిస్తున్నానని అతనితో చెప్పావా?" విష్ణు అడిగాడు.

చెప్పలేదు అన్నట్టుగా తల అడ్డంగా ఊపింది.

"నువ్వు డైరెక్ట్‌గా నన్ను, ఇన్‌డైరెక్ట్‌గా అతడ్ని మోసం చేస్తున్నావ్. నువ్వతనికి మన సంగతి చెప్పు!"

"తప్పకుండా చెప్తాను విష్ణూ! ఇంతవరకు అతనికి మన విషయం చెప్పకపోవటానికి కారణం ఒక్కటే. మా మధ్య అలాంటి సందర్భం రాలేదు"

"ఓకే! అలా చెప్పిన తర్వాతకూడా వాడు ఇంకొకడికి ప్రాణప్రదమైన అమ్మాయిని ప్రేమిస్తున్నానిచెప్పి, ట్రాప్ చేస్తున్నాడంటే వాడికంటే రాక్షసుడు ఇంకెవ్వరూ ఉండరు"

"ఎందుకు విష్ణూ? నీ గురించి గంధర్వ్ ఎప్పుడూ ఒక్క చిన్న నెగెటివ్ మాటకూడా మాట్లాడలేదు. నువ్వు మాత్రం ఒట్టి పుణ్యానికి గంధర్వ్ మీద ద్వేషం పెంచుకుంటున్నావ్? అతనేం చేశాడు?"

"నీ వల్లే! నీ వల్లే! నా కళ్ళముందుండి వాడితో మాట్లాడుతూఉంటావ్! వాడి కాల్ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తుంటావ్! వాడి కాల్ రాగానే నేలమీద కాలు నిలవదు. వద్దు! నీకు తెలీదు నేనెంత టార్చర్ అనుభవిస్తున్నానో? ఆ టార్చర్ పగవాడికి కూడా వద్దు!" అన్నాడు విష్ణు.

"నీకు నేనేం తక్కువచేశాను విష్ణూ?

ఇప్పుడే తెలియదు

బొద్దు సౌందర్యాల భామ అంజలి పరిశ్రమలోకి వచ్చి అప్పుడే పదకొండేళ్ళు దాటిపోతున్నది. తమిళ సినిమాలతో బిజీగావున్న అంజలి రజనీకాంత్‌తో కలిసి నటించనున్నదని అదేపనిగా వార్తలు వినపడుతున్నాయి. ఇదే విషయాన్ని అంజలిని అడిగితే కిసుక్కున నవ్వేసింది.

"రజనీకాంత్‌గారి సినిమాలో నేను నటించబోతున్నానన్న వార్తలు నా చెవిలోనూ పడ్డాయి. అయితే, ఈ విషయం గురించి నేను ఇప్పుడే ఏమీ మాట్లాడలేను. అధికారికంగా ప్రకటన వస్తేకాని,ఓ క్లారిటీ రాదు. ఇక నటుడు జై గురించి పదేపదే అడుగుతున్నారు. మేంఇద్దరం మంచి ఫ్రెండ్స్‌మి అంతే" అంటూ తేల్చేసింది అంజలి.



ఇంట్లో పెద్దలు పుస్తకాలు చదివితే పిల్లలకు పుస్తకాలు చదవటం అలవాటవుతుంది.

-భూమిక, నటి

నీకు టెక్ట్స్ చేయట్లేదా? కాల్ చేయట్లేదా? అస్సలు నేను నీతోనే కదా ఉంటున్నాను?" ఆశ్చర్యంగా, అమాయకంగా అడిగింది.

"మనిషి ఇక్కడ! మనస్సు అక్కడ! ఆ సంగతి నాకు నిముష నిముషమూ తెలుస్తూ ఉంటుంది. నీ మనస్సులో వాడుండటాన్ని నేను తట్టుకోలేకపోతున్నాను. వద్దు!ఆ నరకం అనుభవించినవాడికే తెలుస్తుంది. నువ్వు మొత్తంగా నాకే కావాలి!"


"నువ్వేం మాట్లాడుతున్నావో నాకర్థం కావట్లేదు. నేను రోజూ అమ్మతో నాన్నారితో మాట్లాడతాను. వాళ్ళకి ఎలా ఐ లవ్ యూ చెప్తానో నీకూ అలానే చెప్తున్నాను! ఇంకా అంతకన్నా ఏం కావాలి?" ఆమె అసహాయంగా అడిగింది.

'యే దిల్ మాంగే మోర్!' అతనూ అంతకన్నా అసహాయంగా మనస్సులో అనుకున్నాడు.

తల విదిలించి మనస్సులోకి ఒక తాజా ఆలోచనని తెచ్చుకుని, "ఇదుగో యశూ! ఇగోల్ని పక్కన పెట్టి, మనస్సు విప్పి మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యల్ని అయినా పరిష్కరించుకోవచ్చు అని నేను మనస్ఫూర్తిగా నమ్ముతాను.

అందరికీ అదే చెప్తాను. ఇప్పుడు నీకూ అదే చెప్తున్నాను. కమాన్ యశూ! నౌ లెటజ్ సార్ట్ ఇట్ అవుట్!" ఎంతో ఓపికతో చెప్పాడు.

"నీకెలా చెప్పాలో, ఇంకా ఏం చెప్పాలో నాకర్థం కావటంలేదు" రాబోతున్న చిరాకుని తగ్గించుకుంటూ



చెప్పింది. "యశూ! ప్రణాళికలు వేసుకుని, స్ట్రాటజిక్‌గా వర్క్‌చేసి ప్రేమలో పడం కదా? ఒక గొప్ప టైమ్‌రాగానే చాలామంది జీవితాల్లో ప్రేమ అసంకల్పితంగా, అనాయాసంగా దొరుకుతుంది.

కానీ అలా దొరికిన ప్రేమని జీవితాంతం నిలుపుకోవటానికి మన సంకల్పం మాత్రం చాలా బలంగా ఉండాలి. అలా నిలుపుకునే ప్రయత్నం ఇద్దరమూ చేయాలి!" అతనంత సీరియస్‌గా మాట్లాడుతుంటే ఆమెకేం చెప్పాలో అర్థం కాలేదు.

"యశూ! నేను సూపర్ మ్యాన్‌ని అని చెప్పటం లేదు. నాలో బలహీనతలు ఉండి ఉండొచ్చు! చెప్పు! నేన్నీకు ఎక్కడ నచ్చలేదు? నేన్నీకేం తక్కువచేశాను?" సూటిగా ప్రశ్నించాడు.

ఆమె విలవిల్లాడిపోయింది.

"విష్ణూ! నా జీవితంలోకి ఇంకో పురుషుడు వస్తే అది నీ లోపంకాదు. ప్లీజ్! బిలీవ్ మి! లిటరల్‌గా నాకు నీమీద ఏ కంప్లయింట్స్ లేవు! నో డౌట్! నువ్వు నన్ను చాలా బాగా చూసుకుంటావ్! యు ఆర్ సో కేరింగ్!" అనునయంగా చెప్పింది.

"థ్యాంక్యూ యశూ! కానీ ప్లీజ్ చెప్పు! అస్సలు నీకు ఇంకో ప్రేమ అవసరం ఎందుకొచ్చింది?"

"పదే పదే ఇదే ప్రశ్నడిగితే ఏం చెప్తాను విష్ణూ? నాకన్నా నువ్వు పెద్దవాడివి! ఎన్నో విషయాలు తెల్సినవాడివి! ఇది మాత్రం నీకెందుకు తెలీటంలేదు? ఈ ప్రపంచం చాలా పెద్దది!

ఒక వ్యక్తి ఈ లోకంలో సంతోషంగా బ్రతకాలంటే ఎంతోమందితో రిలేషన్‌షిప్స్ ఏర్పర్చుకుని, వారందరితో కలిసి బ్రతకాల్సివుంటుంది. ఇదొక జీవన ప్రవాహం! జీవితానికంతా కావాల్సిన ప్రేమ ఒకేవ్యక్తి దగ్గర ఎలా దొరుకుతుంది?" వీలైనంతగా మామూలుగా చెప్పటానికి ప్రయత్నించింది.

"యశూ! ఈ జనరల్ కేటగిరీ మాటలు, ఈ షుగర్ కోటెడ్ పిల్స్ నాకొద్దు! నేనేమడుగుతున్నానో నీకు తెల్సు! దానికి సూటిగా జవాబు చెప్పు!"

"విష్ణూ! దయచేసి అర్థం చేసుకో!" అంటూ అతని చేతిని తన చేతిలోకి తీసుకుంది.

"అదే ఎలా అర్థంచేసుకోను అని అడుగుతున్నాను"

"నీకు తెలీదు విష్ణూ! ఒక్కోసారి నా ప్రాణం గంధర్వ్ దగ్గర చిక్కుకుపోయినట్టు అనిపిస్తూ ఉంటుంది" ఎంతో ఆర్ద్రంగా చెప్పింది.

ఒక చువ్వని తీసుకుని నిప్పుల్లో ఎర్రగా కాల్చి, గుండెలో గుచ్చుతున్న బాధ! ఏది వినకూడదూ అనుకున్నాడో ఆ మాటల్ని ఆమె వెనకా ముందూ చూడకుండా మాట్లాడేస్తోంది.

ఏమడిగితే ఏం వినాల్సివస్తుందో? అన్న భయం ఒకపక్కన వెనక్కి లాగుతున్నా ఎలాగూ మొదలు పెట్టేశాను కదా? అనుకుని అడిగాడు.



కొత్త ఛాలెంజ్

సరదాగా సవాళ్ళు విసురుకుంటుంటారు నవతరం నాయికలు. లవ్లీ ఫేమ్ శాన్వి ఇప్పుడటువంటిదే ఓ కొత్తరకం ఛాలెంజ్ విసిరింది. అదే 'నో స్ట్రా ఛాలెంజ్'. ఏమిటిది కొత్తగా అనుకుంటున్నారా? కూల్‌డ్రింక్స్, కొబ్బరినీళ్ళు వంటివాటిని స్ట్రా లేకుండా తాగుతున్నదట.

"ఓ ఫ్రెండ్ కొబ్బరినీళ్ళను స్ట్రా వాడకుండా కిందపడకుండా తాగుచూద్దాం అని సవాల్‌చేసింది. అంతే-ఆ పని చేసేశాక ఇది మంచిదనిపించి సదరు వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశాను. అందరూ దీన్ని అనుసరిస్తే బావుంటుందని భావిస్తున్నాను. ప్లాస్టిక్ వినియోగానికి నేను వ్యతిరేకిని. క్రమంగా దాన్ని తగ్గిస్తే బావుంటుంది కదా" అంటోంది శాన్వి.

"యశూ! మా ఇద్దర్లో ఎవర్నో ఒకర్నే ఎంపికచేసుకోవాలంటే నువ్వు ఎవర్ని ఎంపికచేసుకుంటావ్?" గుండె చిక్కబట్టుకుని అడిగాడు విష్ణు.

"సారీ విష్ణూ! నేను ఈ ఇద్దర్లో ఏ ఒక్కర్నో మాత్రమే ఎంపికచేసుకోనూ లేను. తప్పనిసరిగా ఎవరో ఒకరిని వదులుకోనూ లేదు"

బాకు ఎక్కడ దిగితే ప్రాణం విలవిల్లాడిపోతుందో సరిగ్గా అక్కడేబాకుని దించుతోంది. అతని ముఖం ఒక్కసారిగా పాలిపోయింది.

అసలీ అమ్మాయ్ తన గురించి ఏమనుకుంటోంది? ఇలాంటి పరిస్థితి ఈ ప్రపంచంలో ఏ ప్రేమికుడికైనా వచ్చి ఉంటుందా? గాడ్! అతను నుదిటిమీద కొట్టుకున్నాడు.

"సారీ విష్ణూ! నువ్వెంత బాధపడుతున్నావో నేనర్థం చేసుకోగలను!" అనునయంగా అంది.

అప్పటిదాకా కోపావేశాల్ని నిగ్రహించుకున్నాడు కానీ ఇంక అతని వల్లకాలేదు. "లేదు. నువ్వర్థం చేసుకోలేదు. ఇక ముందు అర్థం చేసుకోలేవు కూడా! ఎందుకో తెల్సా? ఒక వ్యక్తిని అర్థంచేసుకోవాలంటే మనం వాళ్ళని ప్రేమించాలి!

నేను నిన్ను ప్రేమించాను కాబట్టి నిన్ను సంతోషపెడదామని నీ అభిమాన గాయకుడని అతడ్ని మన ఫంక్షన్‌కి ఇన్వయిట్ చేశాను.

నువ్వతనితో ఇంత ముందుకువెళ్తావని నాకు తెలీదు కాబట్టి అతని ప్రోగ్రామ్స్‌లో వయొలిన్ ప్లే చేయమని నేనే నిన్ను ఎంకరేజ్ చేశాను. ఇదంతా నా తప్పే కదా? చెప్పు యశూ!" గొంతు నిండా ఆవేదన!

"విష్ణూ! నేను కూడా నీ దగ్గర నిజాయితీగానే ఉన్నాను. నా మనస్సులో ఏం జరుగుతుందో నీకు తెలియాలి అనుకున్నాను. అందుకే నేనేదీ దాచి పెట్టలేదు. ఓపెన్‌గా డే వన్ నుంచి మా ఇద్దరి మధ్యా జరుగుతున్నదంతా నేన్నీకు చెప్తూనే ఉన్నాను..."

"నీకర్థమవుతుందా యశూ? ఇప్పుడు కూడా నేనే నిన్ను అర్థంచేసుకోవాలన్నట్టుగా నువ్వు మాట్లాడుతున్నావ్! ఎలా అర్థం చేసుకొమ్మంటావ్ చెప్పు! ఒక్కసారి నాప్లేస్‌లో ఉండి ఆలోచించు! నేను పడుతున్న నరకయాతనేమిటో, ఈ బాధేమిటో నీకర్థమవుతుంది.

నువ్వు తనతో అప్పటిదాకా ఉండి వస్తావ్! అలా ఉండి వచ్చిన నిన్ను తాకటానికి కూడా నాకు మనస్సు రాదు. మనస్ఫూర్తిగా నీ ఒంటి మీద చెయ్యి కూడా వెయ్యలేను.

నన్ను నేనే కౌన్సిల్ చేసుకుని, నాకు నేనే సర్దిచెప్పుకుని, తీరా నిన్ను దగ్గరకు తీసుకుంటే 'హా! గంధర్వ్!!' అంటూ నువ్వు అతని పేరే పలకరిస్తే నాకెలా ఉంటుందో ఆలోచించు!" కోపంతో అతని మొహం ఎర్రబడింది.

తానున్న పరిస్థితివల్లో, ఆవేశంగా, అప్పటివరకూ వేగంగా మాట్లాడటం వల్లో అతను ఇక ఒక్కమాట కూడా మాట్లాడలేకపోయాడు.

చాలాసార్లు మాటలు మన భావాల్ని పూర్తిగా చెప్పలేవు కదా?

'నిజమే! అతను నరకయాతన అనుభవిస్తున్నాడు. గంధర్వ్‌తో తన ప్రేమ విషయాన్ని అతనంత సులువుగా తీసుకోలేకపోతున్నాడు. మరీమరీ ఆలోచిస్తున్నాడు. కుమిలిపోతున్నాడు. కానీ తను ఇదంతా కావాలని అతడ్ని బాధపెట్టాలని చేయలేదు.

అతని వర్షన్‌లో అతనూ కరెక్టేనేమో! అతనడుగుతున్న ప్రశ్నలకు తన వద్ద జవాబు లేదు' అనుకుంటూ తలవంచుకుంది. ఎప్పుడూ ఉత్సాహంగా, ఎగిరి గంతేసి ఆకాశాన్ని అందుకోవాలీ అన్నట్టుగా ఉండే ఆ అమ్మాయ్ అలా తల దించుకోవటంతో అతనికి జాలివేసింది. ఆమె చందమామ కథలో శాపం తగిలిన రాకుమారిలా ఉంది.

"యశూ! నన్ను వదిలివెళ్ళిపోవుగా?" చివరగా అడిగాడు విష్ణు.

అతడ్ని గట్టిగా కౌగిలించుకుని, వీపు నిమిరింది యశస్వి.

నడకనేర్చుకున్న చిన్నపిల్లలు అలా నడుచుకుంటూ నడుచుకుంటూ ఎక్కడెక్కడికో వెళ్ళిపోకూడదని ఆ పిల్లల కాలికి ఒక సన్నని తాడు కట్టి, మరో కొసను మంచం కోడుకి కడతారు. ఆ పిల్లలు ఇంకెక్కడికీ వెళ్ళకుండా కనబడని ఆ చిన్నవలయంలో అక్కడక్కడే తిరుగుతుంటారు.

తన పరిస్థితి కూడా అలానే ఉందా? ఆమె ఆలోచించుకోసాగింది. విష్ణుని ప్రేమించటం మొదలుపెట్టినప్పటి నుంచి తన ఆలోచన, తన ప్రేమ, తన మనస్సు విష్ణుని దాటి వెళ్ళలేకపోతున్నాయా?

ఇంకా ఉంది

పర్సనల్ ఎజెండా

అనుప్రియా గోయెంకా



'పద్మావత్' సినిమాతో ఫామ్‌లోకి వచ్చింది అనుప్రియా గోయెంకా. కాన్పూర్‌లో పుట్టి, ఢిల్లీలో పెరిగిన అనుప్రియ లీడ్‌గా నటించిన 'మాయ' సినిమా ఇంకా విడుదల కాలేదు.

కోక్, గార్నియర్, స్టేఫ్రీ, కొటక్ మహేంద్ర, పెప్పర్ ఫ్రై, డాబర్‌వంటి కమర్షియల్స్‌లో మోడల్‌గా పరిచయం అయిన ముఖం.

'పద్మావత్' సినిమాలో రతన్‌సింగ్ తొలి భార్య రాణి నాగ్‌మతిగా నటించింది.

► **'పద్మావత్' అవకాశంతో:** సంజయ్‌లీలా భన్సాలీ సర్ దగ్గర పని నేర్చుకోగల అవకాశం లభించింది. ఆయనంటే నాకెప్పుడూ ఎంతో ఆరాధన. తన సినిమాలు అందమైన ఆర్ట్‌తో సాగుతాయి.

నటీనటులనుంచి ఆయన రాబట్టే ప్రతిభ అద్భుతంగా వుంటుంది. సంజయ్ సర్‌తో కలసి పని చేయడం ఎంతో బావుంది. ఎంతో నేర్చుకున్నాను

► **నటనకు ముందు :** నేను కార్పొరేట్ రంగంలో పనిచేశాను. నాకు పదిహేనేళ్ళ వయస్సులో నాన్న వ్యాపారంలో చేరా. కాని, సరిగ్గా చెయ్యలేకపోయాను. ఇంట్లోను, ఆఫీసులోనూ ఒకే రకమైన కబుర్లుంటాయని పించింది. దాంతో కాల్ సెంటర్‌లో కొద్దికాలం పని చేయాలని నిర్ణయించుకున్నాను.

రాత్రివేళ అక్కడ పనిచేసి, ఉదయం నాన్నతో కలసి పనిచేయాలనుకున్నాను

► **భవిష్యత్‌లో చేయాలనుకునే పాత్రలు :** నన్ను ఛాలెంజ్ చేసేవిగా వుండాలి.

అర్థవంతమైన స్క్రిప్టులలో బలమైన పాత్రలు చేయాలన్నది నా కోరిక. సామాజిక సందేశాన్ని ఇచ్చే సినిమాలు కూడా నాకు ఇష్టం

► **నా దృష్టిలో:** సినిమా అనేది చాలా ప్రభావవంతమైన మాధ్యమం. ప్రజలకు వినోదాన్ని అందించడంలో సినిమా గొప్ప సాధనం. ముఖ్యమైన చర్చలకు, ఎవేర్‌నెస్ సృష్టించడానికి మంచి వేదిక

► **నేను అనుసరించే బ్యూటీ టిప్ :** ఎక్కువ నీరు తాగడం.ఇది చాలా ముఖ్యమని భావిస్తా.అనేక ఆరోగ్య, చర్మసంబంధిత సమస్యలకు ఇది పరిష్కారం

► **ఖాళీగా ఉన్నప్పుడు :** మా కుటుంబంతో, స్నేహితులతో కబుర్లు చెప్పడానికి ఇష్టపడతాను. ఇంట్లో హాయిగా గడిపేస్తా.కాఫీ తాగుతూ, సంగీతం వింటూ, స్నేహితులతో మాట్లాడుతూవుంటా

► **ప్రస్తుతం నేను చేస్తున్న పని :** కొన్ని ప్రాజెక్టులు చర్చల దశలో వున్నాయి. నేను నటించిన 'మాయ' సినిమా ఈ ఏడాది విడుదలవుతుంది

మనసు గాయపడితే



Courtesy SANANDA

తనువుకెన్ని గాయాలైనా మాసిపోతాయి. మనసుకు ఒక్క గాయమైనా మాసిపోదంటారు. అందులో నిజం కొంతవరకే. తనువుకు తగిలిన గాయాలలో మాననివీ వుంటాయి. మనిషి ప్రాణాన్ని హరించివేసిన గాయాలుంటాయి.

మనసుకు అయిన గాయాలు మాసిపోకుండా వుండవు. అందించే చికిత్సను, ఆ చికిత్సను అందిస్తున్నవారి నైపుణ్యాన్నిబట్టే కాదు చికిత్సను అందుకుని కొత్త జీవితం ప్రారంభించాలన్న మనసు వుంటే అన్నీ త్వరగా సర్దుకుంటాయి. మనసు విరిగిపోవటం ఏ వయసులో అయినా జరగవచ్చు.

అలాగే ప్రేమ వైఫల్యం ఏ వయసులో అయినా అనుభవంలోకి రావచ్చు. సమస్య ఎవరివల్ల వచ్చిందనేది కాదు ప్రశ్న. ఆ మానసిక ఇబ్బంది నుండి ఎవరు, ఎంతత్వరగా బయటపడి కొత్త జీవితంలోకి అడుగు పెట్టారన్నదే ఆలోచించాల్సిన విషయం. ప్రేమ విఫలమైంది. జీవితాంతం తోడు వుంటామని బాసచేసిన వారు మధ్యలో వదిలేసి వెళ్ళిపోయారు.

ఆ అనుభవాలు చాలామందివి. ఆ సమయం వారి మనసులో ఏర్పడే సంఘర్షణ, మానసికంగా తగిలే దెబ్బలు, ఆ దెబ్బలవల్ల కలిగే బాధ వర్ణించటానికి వీలులేనిది. అలాగని ఆ దెబ్బలనే తలచుకుంటూ, ఆ బాధను పెంచుకుంటామంటే జీవితం ముందుకు వెళ్ళదు. ఎవరు వున్నా లేకున్నా, తోడు కరువైనా జీవితం కొనసాగించాల్సిందే. ఆ బాధలో నుండి బయటపడాలని వుంటుంది. సరైన మార్గం కనిపించదు. ఎవరైనా ఏదైనా సలహా ఇచ్చినా దానిని స్వీకరించగలిగిన మానసిక స్థితి వుండదు.

కొన్ని గాయాలు కాలంతో నయమవుతాయి. కాలంతో మాయం అవుతాయి కూడా. ఎప్పుడైనా, ఏ సమయంలో అయినా తిరిగి పాత అనుభవాలు గుర్తుకువచ్చి తిరిగి వ్యతిరేక ఆలోచనల్లోకి జారే ప్రమాదముంటుంది. గతం గుర్తుకురానంతగా జీవితాన్ని బిజీ చేసుకోవాలి. కనిపించని మానసిక గాయాలకు ఒక చక్కని పైపూతలను పూయాలి.

మనసులో ఏర్పడిన ఆ లోతును భర్తీ చేయటం అవసరం. అనుభవజ్ఞులు చెప్పిన మార్గాలు వున్నాయి. అయితే వాటిని స్వీకరించే మనసు వుండాలి.

నలుగురిలోకి

పాత గాయాలకు విరుగుడు కొత్త ఆనందం అన్నది సూత్రం. తగిలిన గాయంవల్ల చెక్కుకుపోయిన చర్మం స్థానంలో కొత్త చర్మం వస్తుంది. అది పాత చర్మంతో అరమరికలు చూపక కలిసిపోతుంది.

అది శరీరంలోని సహజ మరమ్మతు విధానం. ఆ మరమ్మతు సరిగ్గా జరగటానికి ఆయింట్‌మెంట్ ఇస్తారు.అదిపూస్తే వేగంగా గాయం మానుతుంది.

మనసు విషయంకూడా అంతే. మానసిక గాయాలకు మందులున్నాయి. మంచి ఆలోచనలు, కొత్త పద్ధతులే ఆ మందులు. వాటివల్ల గాయం త్వరగా మాని మనసు సాధారణ స్థితికి వస్తుంది. మానసిక గాయం తగలగానే ఒంటరివారమన్న బాధ పట్టుకుంటుంది. ఆ ఒంటరివారిమన్న భావం వదిలించుకుంటే జీవితం మారిపోతుంది.

స్నేహితులు, బంధువులు, కొత్త పరిచయస్తులు వీరంతా మానసిక గాయాలను మాన్పటంలో సహాయపడేవారే. అటువంటివారిని గుర్తించి సమయం గడిపితే మానసిక ఇబ్బందినుండి త్వరలో బయటపడతారు.

అలా బయటపడవేసే మూడు ముచ్చటైన మార్గాలున్నాయి. అవి అనుసరించటం ప్రారంభంలో కష్టంగా అనిపించినా సాధనతో చక్కని ఫలితాలందుకోగలరు.

సామాజిక కార్యక్రమాలు అనేకం జరుగుతుంటాయి. బంధువులు, మిత్రులు ఎవరో ఒకరు ఏదో ఒక కార్యక్రమం వారి ఇళ్ళలో నిర్వహిస్తుంటారు. అలా పెళ్ళి, పేరంటం, బారసాల...మరొకటి ఏ కార్యక్రమానికి రమ్మని ఆహ్వానం వచ్చినా తప్పనిసరిగా హాజరవటం అలవాటు చేసుకోవాలి.

దీనినే మనుషుల్లో పడటం, నలుగురిని కలవటం అంటారు. ఒంటరిగా వుండటంలో వున్న ఇబ్బంది పోవాలన్నా, మనసులోని బాధ మాయం కావాలన్నా కొత్త పరిచయాలు, సరికొత్త స్నేహాలు అవసరం.

ఒంటరితనం కోరితెచ్చుకున్నది కాదు. ఏవో కొన్ని కారణాలవల్ల అయినవారు దూరంగా జరిగివుండవచ్చు. అటువంటి అనుభవం బాధాకరమే. ఆ సమయంలో ఒక రకమైన కుంగుబాటు వస్తుంది.

ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. కోల్పోయిన ఆ ఆత్మస్థైర్యం తిరిగి పొందగలిగేది నలుగురితో కలవటంవలనే. ప్రతిఒక్కరూ నా గురించే అనుకుంటారు, అనుకుంటున్నారేమో అనే ఆలోచన వదలటం మంచిది. ఆ ఆలోచన ఎంత త్వరగా పోగొట్టుకుంటే అంత హాయిగా నవ్వగలుగుతారు.

నలుగురిలో కలిసిపోగలరు. ఫంక్షన్స్‌కి హాజరవటం వల్ల కొత్త స్నేహాలు ఏర్పడతాయి. పరిచయస్తులు పెరుగుతారు. వారి ప్రోత్సాహం, పార్టీలలో అందు

ఆనందం పంచేవారితో

మనుషులు రెండు రకాలు. ఒకరు ఆనందం పంచేవారు. మరొకరు ఆనందమంటే ఏమిటో తెలియనివారు. మనసులో బాధ కూడగట్టుకునివున్నప్పుడు ఆ రెండు రకాల మనుషులను గుర్తించి, ఎవరితో కలిసివుండటం అనేది తెలుసుకోవటం కష్టమే.

పైగా మనసులో బాధ పిండేస్తుంటే నవ్వులు చిందించటం సాధ్యమా! అనిపిస్తుంది. కాని మనుషుల్లో పాజిటివ్ దృక్పథం కలిగినవారు ఆనందంగా జీవిస్తారు.ఏ విషయంలోనూ వ్యతిరేకభావం వారిలో అంత సులభంగా కలగదు. హాయిగా నవ్వుతూ, నవ్విస్తూ గడిపేయగలుగుతారు.

అటువంటి ఆనందం పంచేవారు, నవ్వుతూ జీవితం సాగించేవారిచే ఎక్కువసమయం గడపటం అలవాటుచేసుకోవాలి. మంచిమాటలతో తమ చుట్టూ వున్నవారిని మనసారా నవ్వించగలుగుతారు. తాము నవ్వుతూ ఇతరులను నవ్వించటం గొప్పవరం. అటువంటి వరం పొందిన మనుషులను స్నేహానికి ఎంచుకోవాలి.

వారి కబుర్లలో విషయం లేకపోవచ్చు కాని మనసును తేలికపరచగలిగిన శక్తి వుంటుంది.

అది ఏ వయసువారైనాసరే. ఎటువంటి మొహమాటం అనవసరం. వారి చెంతకు చేరితే వారు చెప్పేమాటలు మనసులోని వెలితిని తొలగించి, కొత్త ఆలోచనలు, సరికొత్త దారి నిర్మాణానికి అవసరమైన ఉత్సాహం అందిస్తాయి.

మనసులో మార్పు మొదలైతే ఆ తర్వాత జరగాల్సినవి టకటకా జరుగుతాయి. కొత్త జీవితం కళ్ళ ముందు కనిపిస్తుంది. ◆

కునే హుషారు మీరు ఒంటరి కాదు అనే ధైర్యం ఇస్తుంది. ఒంటరిగా వుండటం వేరు.

ఒంటరితనం అనుభవించటం వేరు. ఆ విషయం ఎంత త్వరగా అర్థంచేసుకుంటే అంత త్వరగా పగిలిన హృదయపు గాయాలు మానతాయి.

కొత్త తోడు

ప్రేమ విఫలమవటం, సంసారం కూలటం అనేది మీతోనే ప్రారంభమవలేదు. జీవితంలోకి హఠాత్తుగా ఒంటరితనం రావటం ఇబ్బందికర విషయమేఅయినా అటువంటి అనుభవం మీ ఒక్కరికే కాదు. మీలాంటి వారు ఈ లోకంలో ఎందరో.

జీవితంలో హఠాత్తుగా అవరోధాలు ఎదురవటం చాలా సహజం. భౌతికంగా గాయాలు అయి శరీర భాగాలను కోల్పోయినవారెందరో వున్నారు.

చెయ్యి పోయి, కాలుపోయి కృత్రిమ అంగాలు అమర్చుకుని కొత్త జీవితం నెమ్మదిగా ప్రారంభించినవారెందరినో చూసి వుంటారు. వారికి ఎవరో ఒకరు చేయి అందించి, కొత్తఅడుగులు వేసేందుకు సహాయపడివుంటారు. అటువంటి సహాయం మానసిక బాధితులకు అందించేందుకు ఎందరోసిద్ధం. అలాంటివారిని సరిగ్గా గుర్తించి ఎంచుకోవటంలోనే కొత్త జీవితం మొదలవుతుంది.

ప్రేమ ఒకసారి విఫలమవగానే జీవితం అంతమవ్వదు. కడదాకా వెంట వుంటారనుకున్న తోడు మధ్యలో వెళ్ళిపోవచ్చు. కారణం ఏదైనా ఎడబాటు అనేది ఒకలాంటిదే. ఆ ఎడబాటు సమయంలో గత తోడు అనుభవాలను పదేపదే తలచుకుంటూ బతకాల్సిన సందర్భాలుంటాయి.ఆ తోడులోని చేదు అనుభవాలను మరచిపోయి కొత్తమార్గంలో అడుగుపెట్టాల్సిన అవసరం వుంటుంది. ఈ రెండవతరహా మనుషులు ఎంత త్వరగా తిరిగి తగిన జోడీని వెతుక్కుంటే జీవితం అంత బాగుంటుంది.

ఒకసారి ప్రేమలో విఫలమయ్యారు కాబట్టి ప్రేమ బూటకం అనుకోకూడదు. సంసారంలో వున్న తోడు దూరమైనంతమాత్రాన ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఇటువంటి చేదు అనుభవాలే వుంటాయని అనుకోకూడదు. 'విఫలం' ఒక చేదు అనుభవం. తప్పించుకునేందుకు వీలులేకుండాపోయిన అనుభవం. అంతమాత్రం చేత కొత్తప్రేమ, సరికొత్తసంసారంకూడా చేదుఅనుభవాన్నే మిగులుస్తాయనుకోవటం పొరపాటు.

జీవితంలో ఏర్పడిన శూన్యత తొలగిపోవాలంటే కొత్త తోడును ఆహ్వానించాల్సిందే. కొత్తగా చిగురించే ప్రేమ, జీవితం పంచుకునేందుకు వచ్చే కొత్త మనుషులతో వ్యక్తిగతం ఏర్పడిన వ్యతిరేక భావాలన్నీ పారద్రోలబడతాయి.

కోరుకున్న వెంటనే కొత్త తోడు వచ్చి పక్కన నిలబడే సందర్భాలు తక్కువగా వుంటాయి. దీని కోసం కొంత సమయం, ఆలోచనలు వెచ్చించాలి. ప్రయత్నంచేస్తే కొత్త అనుభవాలు కలగకుండా పోవు. మరోతోడు మజా తెస్తుంది.

మాటలు, చేతలు అన్నీ భిన్నంగానే వుంటాయి. నవ్యమైన జీవితం అందుబాటులోకి వస్తుంది.

గతంలో జరిగిన పొరపాట్లు, పునరావృతం కాకుండా జాగ్రత్తగా కాపాడుకుంటూ ముందుకు వెళ్ళగలుగుతారు. ఆశతోనిండిన జీవితం అందుబాటులోకి వస్తుంది.

ఈ లోకాన్ని నడిపించేది ఆశ. అటువంటి ఆశ అందుబాటులోకి తెచ్చినవారిని ఒడిసిపట్టుకుని కొత్తదారిలో అడుగులువేయటం ద్వారా సరికొత్త విహారం మొదలవుతుంది.

కె.మాలతి



Courtesy : UNISHKURI

ఎలా మార్చాలి

పిల్లలకు మంచి అలవాట్లు చేయాలని, క్రమశిక్షణగా ఉంచాలని ప్రతి తల్లీ-తండ్రీ భావిస్తారు.

పిల్లల్లో మంచి మార్పులు తేవాలంటే తిట్టి, కొట్టి, ఆంక్షలు విధించి ప్రయత్నించడంవలన ఫలితాలు ఉండవు. మార్పు వారంతట వారికి వచ్చేవిధంగా చూడాలి.

అవసరమయినప్పుడల్లా పిల్లల్ని ప్రశంసిస్తూ ప్రోత్సహిస్తుంటే చాలు. అలా అని అతిగా చెయ్యకూడదు. పొగడ్తలు, ప్రోత్సాహం నిర్మాణాత్మకంగా ఉండాలి.

ప్రతి పనినీ పెద్దలే చేస్తూ, పిల్లలకు ఏమీ చెప్పకపోతే వారిలో మార్పు రాదు. ఏంచేస్తే లాభం, ఏం చెయ్యకూడదువంటి విషయాలను సోదాహరణంగా వివరించాలి.

వారికి అవగతమయ్యే మార్గాన్ని అనుసరించాలి. పిల్లల్లో మార్పు అనేది అప్పటికప్పుడు ఒక్కసారిగా రాదు. క్రమంగా అలవరచాలి. వాటి ఫలితం వారి భవిష్యత్‌కి ఎంతో ఉపయోగపడుతుంది. ✦

అనుకూల వాతావరణం

ప్రీ టీనేజి పిల్లలు ఎక్కువసేపు టెలివిజన్‌కు అతుక్కుపోవడమో లేదా అమ్మానాన్నల నడుమ తరచూ గొడవలను చూస్తుండడమో జరుగుతుంటే-

ఈ అనుభవాలు ఈ వయస్సు పిల్లల మెదడు ఎదుగుదలపై పడి, ఎదిగినతరువాత ప్రతికూల ప్రభావాలు చూపుతాయని పిల్లల మానసిక శాస్త్రవేత్తలు వెలువరించిన తమ అధ్యయనాల్లో పేర్కొంటున్నారు.

ఈ వయస్సు పిల్లలున్న ఇళ్ళలో అనుకూల వాతావరణాన్ని వీలైనంత వరకు సృష్టించగలగాలి.

వారిలోని సరికొత్త నైపుణ్యాలకు సానపెట్టగల అవకాశాలను అందుబాటులో ఉంచాలి.

ప్రత్యేక అంశాలపై నిపుణత చిన్నతనంలోనే బైటపడుతుంది. ఇలాంటి చక్కని కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొనే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలలు ఆరోగ్యంగా సాగుతాయి. ✦



అనిల్

In the absence of willpower the most complete collection of virtues and talents is wholly worthless.

బొమ్మల పజిల్

ఈ అక్షరాల నుంచి ఎన్ని పదాలు గుర్తించగలరో ప్రయత్నించండి. ✦

C	H	A	L	K	E	B	C	T	S
D	R	A	O	B	T	O	L	E	D
N	S	O	O	P	O	O	A	A	N
E	D	H	L	E	N	K	S	C	E
W	N	C	B	N	C	R	S	H	I
F	E	S	U	S	I	O	R	E	R
R	I	K	S	S	L	O	M	O	F
D	E	S	A	I	O	R	K	L	D
P	A	C	K	G	W	E	M	O	H
K	C	A	B	N	M	E	N	T	S

దాగివున్న పదాలు : ASSIGNMENTS, NEW FRIENDS, PENCIL, CHALK BOARD, BACK PACK, NOTE BOOK, SCHOOL BUS, TEACHER, OLD FRIENDS, CLASSROOM, HOME WORK, DESK.

ఆటా పాటా కావాలి

పిల్లలకేం ఒత్తిడులు ఉంటాయి అనుకుంటే పొరపాటు. వారి ఒత్తిళ్ళు వారికీ ఉంటుంటాయి. ఇటువంటి వాటినుంచి బయటపడేందుకు వారికి శారీరక వ్యాయామాల అవసరం చాలా ఉంటుంది. ఆటలు పిల్లల మానసిక ఒత్తిడిని బాగా తగ్గిస్తాయి.

చదువుల తాలూకు తాకిళ్ళను తట్టుకోవాలంటే వారికి ఆటపాటలు అవసరం. సాయంవేళ సరదాగా తోటి పిల్లలతో ఆడుకోగల వాతావరణాన్ని తప్పనిసరిగా వారికి అందించాలి.

ఈ రోజులలోని పోటీ వాతావరణంలో వారికి ఆడుకునే సమయాన్ని అస్సలు ఇవ్వని తల్లిదండ్రులు తారసపడుతుంటారు.

ఆటలు ఆడుతుంటే టైమ్ వృథా అయిపోతుందంటూ పిల్లల్ని కోప్పడతారు. ఇది సరికాదు.

వారిని ఇతర కార్యకలాపాలవైపు ప్రోత్సహిస్తే, ఆ ఉత్సాహంతో చదువులోనూ ముందుంటారు. ✦

గవ్వలు ఎలా ఏర్పడతాయి?

సముద్రతీరాల్లోకి వెళ్ళినప్పుడు గవ్వలు ఏరుకోవడమంటే పిల్లలకు భలే ఇష్టం. ఇవి అనేక సైజుల్లో, అనేక రంగుల్లో లభిస్తాయి. అసలు ఇవి ఎలా ఏర్పడతాయి? నత్తజాతి జీవుల నుంచి గవ్వలు రూపొందుతాయి.

గవ్వలు కలిగివుండే జీవులను 'మొలస్క్' అంటారు. వీటి పరిమాణం పెరిగేకొద్దీ వాటిపై గల పెంకులు గట్టిపడ్తాయి. ఇవే గవ్వలు. 'మొలస్క్'లు సముద్రం నుంచి సున్నం సేకరించి, తమ పైభాగంలో నిల్వ చేసుకుంటాయి. అవి చనిపోయాక ఆ పెంకులు తేలుతూ ఒడ్డుకు చేరతాయి. ఆ పెంకులే మూడు పొరలుగల గవ్వలు. ✦

తేనెటీగల రోజు

బుల్లి తేనెటీగలన్నీ కలసి బోలెడంత తియ్యతియ్యని తేనెను సేకరించిపెడతాయి. అంతేకాదు, పూలలోని పుప్పొడిని గ్రహించి, ఇతర పూలకు అందిస్తూ పరపరాగ సంపర్కానికి సహకరిస్తాయి. వీటితోపాటు అడవి తేనెటీగలు, తుమ్మెదలు, సీతాకోకచిలుకలు ఎంతో సహకరిస్తుంటాయి. ఇవి లేకపోతే చాలా తోటలు నశించిపోయేవి.

ఇటువంటి తేనెటీగల్ని రసాయనాల నుంచి పరిరక్షించే నిమిత్తం ఈ ఏడాది మే నెల 20వ తేదీనుంచి ప్రపంచ తేనెటీగల దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి పిలుపు ఇచ్చింది. తేనెటీగల్ని ప్రతిఒక్కరూ కాపాడాలి. ఇందుకోసం ఇళ్ళదగ్గర పూల మొక్కలనూ పెంచుకుంటే మంచిది. ✦

కృతజ్ఞతా వైఖరి

ఎదుటివారు ఏమి బహూకరించినా వారికి వెంటనే కృతజ్ఞతలు చెప్పడాన్ని పిల్లలకు అలవాటు చేయాలి. జీవితంలోని చిన్న చిన్న సాయాలకు సైతం కృతజ్ఞతాపూరితంగా ఉండగల వైఖరిని వారికి అలవరచాలి.

తరచూ 'థాంక్యూ' అన్న పదాన్ని వాడేందుకు వారిని ప్రోత్సహించాలి. అది వారి భావిజీవితానికెంతో ప్రయోజనకరంగా ఉంటుంది. S



ఇంటియిరుకు

గణపతి భార్యా, బిడ్డలతో పట్నంలో స్థిరపడిన తర్వాత, అక్కడే ఒక మూడు గదుల ఇల్లు కట్టుకున్నాడు. ఇంట్లో అన్ని సదుపాయాలూ ఏర్పరచుకున్నాడు. ఉండటానికున్న మూడు గదులూకాక, ఒక వంటగదీ, స్నానాలగదీ వున్నవి.

గణపతి స్నేహితుడు వెంకటేశం పట్నం వచ్చాడు. అక్కడ అతడికి చిన్న ఉద్యోగం ఒకటి దొరికింది. అతను గణపతి ఇంటికివెళ్ళి, "పట్నంలో ఇళ్ళ అద్దెలు విపరీతంగా పెరిగిపోయినై, నాకువచ్చే జీతంతక్కువ. నువ్వు సరేనంటే నేనూ, నా భార్య రాధా కొంతకాలం పాటు మీ ఇంటనే వుంటాం" అన్నాడు.

'సరే'నన్నాడు గణపతి.

రాధ తన వంట తాను చేసుకునేది. ఆమె కొన్న పప్పులూవగైరా దాచటానికి గణపతి భార్య వంటింట్లో ఒక అర ఖాళీచేయవలసివచ్చింది. క్రమంగా గణపతి కుటుంబానికి ఇల్లు ఇరుకైనట్లు అనిపించసాగింది.

గణపతి భార్యతో ఏం మాట్లాడాలన్నా అవి వెంకటేశానికి వినబడతాయేమోనన్న భయంతో ఊరుకునేవాడు. ఎప్పుడైనా కొంతసేపు వెంకటేశం, భార్యా కలిసి ఎక్కడికైనా బయలుదేరి వెళితే, ఇంటిల్లిపాదీ ఆ కాసేపూ హాయిగా కబుర్లు చెప్పుకునేవారు.

ఇలా కొద్దినెలలు గడిచాక ఒకరోజున వెంకటేశం తను వెళ్ళిపోతానని గణపతికి చెప్పాడు.


"ఇంటికోసం చాలా రోజులునుంచి వెతుకుతున్నాను. ఇప్పటిగ్గాని చౌకలో ఇల్లు దొరికింది కాదు. ఈమధ్య నా జీతం కూడా కాస్త పెరిగింది. ఇవన్నీ కలిసిరాబట్టే వెళ్ళడం జరుగుతున్నది" అన్నాడు వెంకటేశం. ఆ రోజే వెంకటేశం భార్యతో ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు. వాళ్ళకిప్పుడు ఇల్లు విశాలంగా ఉండి హాయనిపించసాగింది.

ఈలోగా అదేపట్నంకి గణపతి మరొకస్నేహితుడు మంగయ్య వచ్చాడు. అతడికి భార్యా, నలుగురు పిల్లలు. వస్తూనే మంగయ్య గణపతి ఇంట్లో మకాం పెట్టి, "నేనిక్కడ మూడు సంవత్సరాలుంటాను. నీకు గుర్తున్నదో లేదో, మనం కలుసుకుని ఎంతో కాలం అయింది. కాబట్టి ఒక ఆరుమాసాలు నీ ఇంట్లో వుంటాను. నువ్వు వద్దన్నా మానను!" అన్నాడు.

గణపతి ఏమీ మాట్లాడలేదు. అతడి భార్యమాత్రం "ఆ వెళ్ళిపోయిన భార్యాభర్తలిద్దరుంటేనే మనకు ఇల్లు ఇరుకైంది. ఇప్పుడీయన నలుగురు పిల్లలతో దిగాడు. అంత్యనిష్ఠూరం కంటే, ఆది నిష్ఠూరం మేలన్నారు! ముందే కుదరదని చెప్పేయండి" అన్నది.

"అతను ఇంట్లో చేరేందుకు నా అనుమతి అడిగి వుంటే అలాగే చేద్దును. తనే వుంటానని మొరాయించుకుని కూర్చుంటే, నేనేం చేసేది? ఒక వారంరోజులు ఇస్తే ఇల్లెంతఇరుకో వాళ్ళకే తెలుస్తుందిలే. అలాతెలిసి రాకపోతే, అప్పుడే చెప్పొచ్చు" అన్నాడు గణపతి.

అతడు ఇలాంటి విషయాల్లో చాలా మొహమాటం మనిషి. ఇక కొద్దిమాసాలపాటు వీళ్ళ బాధ తప్పదనుకున్నది గణపతి భార్య. ఆమె వంటింటి గూట్లో ఒక అర ఖాళీచేసి మంగయ్య భార్యతో-



"వదినా, ఈ అర నువ్వువాడుకో" అన్నది.

మంగయ్య భార్య ఆశ్చర్యపోతూ "నాకు వేరే అర ఎందుకమ్మా, మనం కలిసేఉంటాంగదా" అన్నది.

ఆ సమయంలో మంగయ్య అక్కడికి వచ్చి గణపతిని కూడా పిలిచి, "ఒరే, నువ్వు ఆట్టే మొహమాటాలకు పోకు, మనం అన్నింట్లోనూ కలిసి ఉందాం. కలిసి వంట చేసుకుందాం, అయిన ఖర్చు సమంగా భరిద్దాం" అన్నాడు.

గణపతి ఆ మాటలకు ఆశ్చర్యపోయి అప్రయత్నంగా తల ఊపేశాడు. రోజా మంగయ్య భార్యా, గణపతి భార్యా ఒకరికొకరు తోడుగా వుండి వంటా, ఇంటిపనులన్నీ చేసుకునేవారు.

మంగయ్య పిల్లలూ, గణపతి పిల్లలూ ఎంతో స్నేహంగా ఉండేవారు. తెలియక వాళ్ళెప్పుడైనా దెబ్బలాడుకుంటే, మంగయ్య ఎంతో తెలివిగా వాళ్ళ గొడవలు పరిష్కరించేవాడు. ప్రతీ రాత్రీ మంగయ్య వాళ్ళను ఒకచోట చేర్చి కథలు చెప్పేవాడు.

మంగయ్య తన సమస్యలూ, కష్టసుఖాలూ గణపతికి చెప్పుకుని సలహాలడిగేవాడు.

గణపతి కష్ట సుఖాలడిగి తెలుసుకుని తనకు తోచిన సలహాలిచ్చేవాడు. ఇంట్లో ఏ వేడుక జరిగినా, అంతా కలిసి వినోదించేవారు. ఎవరిపిల్లల పుట్టినరోజు వచ్చినా ఇంటిల్లి పాదీ పండగ జరుపుకునేవారు. ఆ ఇల్లు తమది అనీ, అందులో మంగయ్య కుటుంబం పరాయిదనీ, గణపతికుటుంబం మరిచేపోయింది.

ఇలా ఆరునెల్లు గడిచాక ఒకరోజున మంగయ్య గణపతితో, "ఒరేయ్, ఇట్టే ఆర్నెల్లు గడిచిపోయాయి. ఇంతకాలం రోజులు సరదాగా గడిపేశాం.

ఇంకా ఎన్నాళ్ళని మీ ఇంట్లో ఉండేది? ఎక్కడైనా ఓ మంచి ఇల్లు చూసిపెట్టు" అన్నాడు.

"ఈ పట్నంలోవున్నన్నాళ్ళూ నువ్వు,మా ఇల్లు వదలడానికి వీల్లేదు. అసలు నువ్వీ పట్నం వదలడమే నాకిష్టంలేదు" అన్నాడు గణపతి.

"అలాగంటే ఎలా? చెల్లమ్మా, నువ్వే చెప్పు. మేము వుండడం వల్ల మీకు ఇల్లు ఇరుకైపోలేదూ?" అన్నాడు మంగయ్య గణపతి భార్యవంక చూస్తూ.

"ఏమో అన్నయ్యా! లోగడ వెంకటేశం అన్నాయన పెళ్ళాంతోపాటు ఇక్కడుండేవాడు. వాళ్ళిద్దరుంటేనే ఇల్లు ఎంతో ఇరుకనిపించింది.

కాని, మీరు ఇంతమంది వున్నా ఇల్లు ఇరుకనిపించడంలేదు సరికదా, ఇంటికి మీరే నిండు అనిపిస్తున్నది. మీరువెళితే ఇల్లు చిన్నబోతుంది. మీరు వెళ్ళడానికి నేనొప్పను" అన్నది గణపతి భార్య.

మంగయ్య సొంతిల్లు కట్టుకునేవరకూ గణపతి ఇంట్లోనే ఉండిపోయాడు. 'ఇల్లు ఇరుకవడం, ఇంటి వైశాల్యం మీద ఆధారపడదు.


అందులో ఉండే మనుషులే దాన్ని ఇరుకుగానూ, విశాలంగానూ మార్చగల'రన్న గొప్పసత్యాన్ని గణపతి ఈ అనుభవంద్వారా తెలుసుకున్నాడు.

వసుంధర



కామెడీ కథ

పతిసేవా వ్రతం



సింహప్రసాద్

ఇంట్లో అడుగు పెడుతూనే ఇంటినిండా ఇంతుల్ని చూసి అదిరిపడ్డాను. కొప్పులన్నీ ఒకచోట చేరాయంటే ఏదో కొంపముంచే వ్యవహారానికి బీజం పడుతున్నట్టే అన్పించింది.

గుండె లబలబలాడుతున్నా లెక్క చెయ్యకుండా ముఖానికి పెద్దమనిషి మాస్క్ తగిలించుకుని నా వరాలుని విష్ చేశాను-

"ఏమిటోయ్. మన కాలనీ మహిళలంతా కలిసి మీటింగ్ పెట్టారు. ఏదైనా ఎలక్షన్ వ్యవహారమా!"

"ఆహా. వీళ్ళంతా మా వాట్సాప్ గ్రూపు సభ్యులండీ. కొత్త వ్రతం చేయడానికి ఈ మధ్యే ఏర్పడింది. దాన్ని ఇదిగో వీరే కనుక్కున్నారు. అంచేత వీరే మా గుర్వీణి" లావుగా ఉన్న ఒకావిణ్ణి చూపిస్తూ అంది.

వింతగా చూశాను. "గుర్వీణి?"

"అయ్యప్ప భక్తులకు గురుస్వామిలాగా మా మహిళామణులకు వీరు గుర్వీణి. పెద్ద గురువు. మేమంతా సరికొత్త రకం వ్రతం చేయబోతున్నామండీ. దానిని వీరు దగ్గరుండి చేయిస్తారు. ఇప్పటిదాకా కొన్ని పదులమంది చేత ఆ వ్రతం చేయించారు. దాన్నివిశ్వ వ్యాప్తం చేయాలన్నది వీరి ఆశయం"

"ఆ వ్రతానికి చక్కని పేరు నిర్ణయించాం. పతి సేవావ్రతం" గుర్వీణి అంది ముందుకొచ్చి మంద హాసం చేస్తూ. "అంటే వరలక్ష్మీవ్రతంలాంటిదన్నమాట. గుడ్. మీరేం చేసినా మా కోసమే.

మా సుఖసంతోషాల కోసమే మా దీర్ఘాయుష్షు కోసమే కదా. గో ఎ హెడ్ వరాలూ!" కించిత్తు నాటకీయతని జోడించి మరీ పోజు కొట్టాను.

"విన్నారా విన్నారా. మావారు నా మాటెప్పుడూ కాదనరు. పతిసేవా వ్రతం చేయడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు" అందరికీ సంబరంగా చెప్పింది నా ఇల్లాలు.

అంతా ఆమెని అభినందనలతో ముంచెత్తుతోంటే నుదురు ముడివేసి చూస్తూండిపోయాను. ఇందులో అంతటి సీన్‌కి స్థానం ఎక్కడ వుందో నా బుర్రకి తోచడంలేదు. "వచ్చే ఆదివారం మీరు ఇంట్లోనే ఉంటారుకదా? బయటికెళ్ళాల్సిన పనిలేదుగా?"

తల అడ్డంగా ఊపాను.

"అయితే ఆవాళ ఆ వ్రతం చేసేస్తాను"

"ఓకే" నా వరాలుకి గొప్పగా వరం ఇచ్చేశాను.

"చూశారా చూశారా.మావారు నామాట కాదనరు" మళ్ళీ వాళ్ళకి అదో గొప్పగా చెప్పిందివరాలు.

వాళ్ళు ముసిముసి నవ్వులు చిందించారు. "నువ్వు లక్కీవి గనుకే ఇలాంటి పతి లభించారు. పతిసేవా వ్రతం చేశాక నువ్వంటే మీ ఆయన పడిచచ్చేంత లెవెల్‌కి వెళ్ళిపోవడం ఖాయం" అంది గుర్వీణి.

'పడిచావడం' అనే మాట పంటికింది రాయిలా తగిలింది. అయినా వెర్రిగా నవ్వాను. వ్రతం రోజున పేరంటానికి వస్తామని హామీ ఇచ్చి వెళ్ళిపోయారంతా. వీధి తలుపు వేస్తూనేవచ్చి మా ఆవిడ నన్ను చుట్టేసింది. "క్రితం జన్మలో ఎన్నో వేల వ్రతాలు చేసుంటా. అందుకే మీరు నా పతిగా లభించారు"

'నా గొప్పతనం నీకిప్పటికి తెలిసిందన్నమాట' అన్నట్టుగా చూసి కాలరూ తలా ఏకకాలంలో ఎగరేశాను. "రేపు ఆఫీసునుంచి వస్తూ అమీర్‌పేటలో ఆగి ఈ లిస్టు ప్రకారం అన్ని వస్తువులూ కొనుక్కురండి..." ఒక జిరాక్స్ తీసిన లిస్టు నా చేతిలో పెట్టింది.

"ఒకే. అక్కడి పూజా సామాగ్రి షాపుల్లో అన్నీ దొరుకుతాయిలే" అంటూ దాన్ని మడచి జేబులో పెట్టుకున్నాను. గబుక్కున నా మెడ చుట్టూ చేతులు వేసి వంచి నా బుగ్గమీద గాఢంగా ముద్దుపెట్టింది వరాలు.

ఏనుగెక్కినట్టు సంబరపడ్డాను. ఇలాంటి ముద్దులిస్తానంటే రోజూ ఎన్ని వ్రతాలు చెయ్యడానికయినా పర్మిషన్ ఇచ్చెయ్యడానికి నేను ఎవర్రెడీ!

"ఒక గంట పర్మిషన్ కావాలి సార్. పూజా ద్రవ్యాలు కొనాలి" మా బాస్‌నడిగాను.

ఆయన కళ్ళజోడు పైనుంచి చూసి, "ఇప్పుడేం పూజలున్నాయోయ్" అన్నారు.

"మా ఆవిడ 'పతిసేవా వ్రతం' చేస్తోంది సార్.." కించిత్తు గర్వంగానే చెప్పాను. 'అదృష్టవంతుడివి. మా ఆవిడ రోజూ తిట్ల దండకంతో నిద్రలేపడంతప్ప పాదపూజలు గట్రా చెయ్యదు' అన్లేదు. అన్నట్టుగా చూసి పెద్దగా నిట్టూర్చాడు. ఆపై 'అదృష్టవంతుడివి' అన్నట్టుగా చూసి 'ఓకే' అనేశారు.

గోల్డ్‌మెడల్ మెడలో వేయబడినట్టు రొమ్ము విరుచుకుంటూ బైటికొచ్చాను. ఆసరికే వార్త అందరికీ తెల్సిపోయింది. మా ఫ్యాన్‌వి పాముచెవులు!

"అదేం వ్రతం? అది చేస్తే ఏం ఫలితం వస్తుంది? అసలు దాన్ని ఎలా చెయ్యాలి? ఎంత ఖర్చు అవుతుంది?" అంటూ చుట్టుముట్టేశారు.

"నాకూ తెలీదు... సండే మా ఆవిడ చేస్తోంది. మండే మొత్తం కథని సవిస్తారంగా చెబుతాను..." అని నారద మహర్షిలా చెప్పి, అందరి ఈర్ష్యాసూయల

చూపుల్ని మూటగట్టుకున్నాను. అమీర్‌పేటలోని పూజాసామగ్రి షాపులోకి వెళ్ళాను. లిస్టు అందించి "ఇందులోనివన్నీ ప్యాక్ చేసెయ్యి" అన్నాను.

లిస్టునీ, నన్నూ ఎగాదిగా చూసి అన్నాడు "అన్నీ మా దగ్గర దొరకవు. ఉన్నవన్నీ ఇస్తాను"

"మరెక్కడ దొరుకుతాయి?"

"బట్టల షాపులోనూ, నగల షాపులోనూ!"

అతగాడు చప్పుడుగాకుండా కిసుక్కున నవ్వినట్టు అనిపించింది. గబుక్కున లిస్టు లాక్కుని చూశాను. నా కళ్ళు బైర్లుకమ్మాయి.

ఒక లేటెస్ట్ డిజైనర్ శారీ, పదకొండు జాకెట్ పీస్‌లు, బంగారు చెవికమ్మలు, పదకొండు వెండి కుంకుమ భరిణెలూ సదరు లిస్టులో ఉన్నాయి...! ముచ్చెమటలు పోశాయి. నోటి తడారిపోయింది.

గుండె దడదడలాడింది. వెంటనే వరాలుకి ఫోన్ చేశాను. "ఇందులో చీర, ఇంకేవో ఉన్నాయి వరాలూ. పొరపాటున ఎవరో లిస్టులో చేర్చినట్టున్నారు. ఇవన్నీ వ్రతానికి అవసరంలేదు కదా!"

"కావాల్సిందేనని మా గుర్విణి బల్లగుద్ది చెప్పారండీ. ఆవిడ ఇచ్చిన లిస్టే అది"

"మరి డిజైనర్ శారీ, గోల్డ్ చెవికమ్మలూ...!"

"అవి మీకు నామీదున్న ప్రేమకి సజీవచిహ్నాలు. వాటినిబట్టే మా వాట్సాప్ గ్రూపువాళ్ళు మీ ప్రేమని కొలుస్తారు. అందుచేత మంచివీ లేటెస్టువీ ఖరీదైనవీ తీసుకురండి" అంది. గుటకలు మింగాను. ఇందుకే కాబోలు నెలలో మొదటి ఆదివారం రోజున ఈ వ్రతాన్ని పెట్టుకున్నదీ! పసుపూ, కుంకుమ-

అగరొత్తులు సాంబ్రాణి వగైరా వగైరాలకి నాలుగొందలైతే చీర, చెవికమ్మలు, కుంకుమ భరిణెలకు 14000 అయ్యింది. సగం జీతం సమర్పయామి.

ఇంటికి వెళ్ళగానే సంచిలోంచి చీర తీసి ఒంటి చుట్టూ చుట్టుకుని నిలువుటద్దంలో రకరకాల యాంగిల్స్‌లో చూసుకుంది వరాలు.

ఆమె తీర్పుకోసం ఉత్కంఠగా చూస్తోంటే, ఎట్టకేలకు "ఫరవాలేదు. యబౌ యావరేజ్" అంది. ఆ భాగ్యానికే 'హమ్మయ్య' అనుకున్నాను.

రేటు ట్యాగ్ చూసి, "ఎంత డిస్కౌంటిచ్చారు?" అని అడిగింది వరాలు.

"ఇవ్వలేదు. ఇది డిస్కౌంట్ల సీజన్‌కాదుట"

ఆమె కళ్ళు మెరిశాయి. "అంటే ఆరువేల మూడు వందలన్నమాట. చాలా బావుందండీ. పార్టీవేర్‌కి ఎంతో బావుంటుంది. కొత్త డిజైన్. మీ సెలక్షన్ అదిరింది" అంది. తర్వాత బంగారు చెవికమ్మలు బయటికి తీసింది. రెండింటినీ రెండుచెవులమీదా పెట్టుకుని మురిసిపోతూ అడిగింది "ఎలా ఉన్నాయి?" అని.

"యమగా ఉన్నాయోయ్"

"కుంకుమ భరిణెలు బరువుగా ఉన్నాయి. ఇంతదాకా ఎవరూ ఇలాంటివి ఇవ్వలేదు. మనమే ఫస్ట్"

"నాకో డౌటు వరాలూ. వరలక్ష్మి రూపు, సత్యనారాయణస్వామి రూపులాంటివిగాక చెవిదిద్దులు కొనడం ఎందుకు?" అని అడిగాను.

"చెవి దుద్దుల మెరుపులే ఏ భార్య ముఖాన్నయినా మెరిపిస్తాయి కదండీ" అంది.

బుర్ర గోక్కున్నాను. మంచం ఎక్కుతోంటే అంది వరాలు-

"రేపు మీరూ, నేనూ చాలా నిష్ఠగా వుండాలి... ఉదయమే తల స్నానాలు చెయ్యాలి..." అని చెప్పింది.

"సరిగంగ స్నానాలా?" కళ్ళుచికిలించి నవ్వాను.

"కాదు. విడి గంగస్నానాలే. రేపు అంతా మీరు ఉపవాసం వుండాలి" అని.

నా నడినెత్తిమీదకి పిడుగు విసిరింది.

"నువ్వు వ్రతం చేస్తోంటే నేను ఉపవాసం వుండటమేమిటి?" అని అడిగాను.

"అదే దీని ప్రత్యేకతండీ. అందరి మొగుళ్ళూ ఉంటున్నారు" అని చెప్పింది.

"ఉంటే ఉండనియ్యిగాని నాకు ఎలా కుదుర్తుంది. అరగంటకో కప్పు కాఫీనీళ్ళు కడుపులో పడందే నా బండి నడవదు" నిర్మొహమాటంగా చెప్పేశాను.

"ఈ ఒక్కరోజు నా కోసం త్యాగం చేయలేరా? మీకు నామీదున్న ప్రేమను పబ్లిగ్గా చాటుకోలేరా?"



ఆంధ్ర ప్రజలను మోసం చేసిన బి.జె.పి., టి.డి.పి.లను రెండేళ్ళుగా ప్రశ్నిస్తున్నది మేమే.

-పవన్‌కళ్యాణ్, జనసేన నేత



"పోనీ ఒక పనిచేద్దాం. మన ఇంటిపక్కనే ఉన్న హోటల్లో చాటుగా తాగేసి వస్తుంటాను..." మధ్యే మార్గంగా ఆశగా అడిగాను.

"కుదరదు. అలాంటివి చేస్తే కళ్ళు పోతాయి..." అంటూ లెంపలేసుకుంది వరాలు.

"సరే సరే... నీకోసం రేపు ఒక్కరోజూ భరిస్తానులే. సాయంత్రం చంద్రుడిని చూసే దాకా నిరాహారంగా ఉండాలా?" అన్నాను.

"అప్పటిదాకా అక్కర్లేదు. పేరంటాళ్ళు అంతా వచ్చి వెళ్ళిపోగానే ప్రసాదాలు తినేయొచ్చు. ఇంకో సంగతి. రేపు మీరు పూర్తిగా మౌనవ్రతం పాటించాలి. నేనేం చెప్పినా తు.చ. తప్పకుండా పాటించాలి"

"నువ్వు గీసిన గీత ఎప్పుడు దాటాను చెప్పు?"

"రేపసలు నోరెత్తకూడదు"

"నోరు విప్పనే విప్పను. సరేనా? నువ్వు నా ఆరోగ్య ఐశ్వర్యాలూ ఆయుష్షూ కోరి వ్రతం చేస్తున్నప్పుడు ఒక్కరోజుకి నేను ఆ మాత్రం త్యాగం చేయలేనా చెప్పు!

ఆడవాళ్ళే కాదోయ్ మగాళ్ళూ త్యాగాలూ గట్రా చెయ్యగలరు" పోజు కొట్టాను.

"మావారు గ్రేట్... రేపు అంతా ఈ పాటే పాడాలి" అన్నది వరాలు.

"పాడటమే కాదు, వాళ్ళంతా అసూయతో కుళ్ళిపోయేలా ఉంటాను చూడు"

"మీకు మీరే సాటి. మళ్ళీ జన్మలోనూ మీకే భార్యనై మీ సేవ చేసుకుని తరిస్తాను"

ఉబ్బితబ్బిబ్బయ్యాను... కుడి చెయ్యెత్తి 'తథాస్తు' అని మనస్సులో అనుకున్నాను.

ఎన్నో ఎమోషన్లు

షార్ట్ ఫిల్మ్ 'శృంగార్దాన్'లో వేశ్య పాత్ర పోషిస్తున్న శ్రద్ధాదాస్ సదరు పాత్ర గురించి అదే పనిగా ఊదరగొట్టేస్తున్నది. "యువ వేశ్య సైబాకు, గుప్తాకు నడుమ ప్రేమ చిగురించే కథ ఇది. అతను వేశ్యా వృత్తిని వ్యతిరేకించే ఆదర్శాలుగల మధ్యవయస్కుడు.

ఈ పాత్రలో చేయడానికి ఎంతో ఉంది. పాత్రలో అనేక ఎమోషన్‌లు ప్రతిబింబించాల్సి వుంటుంది. నాలోని ప్రతిభను చూపగల గొప్ప అవకాశం ఇది. నేను ధరించాల్సిన దుస్తుల విషయంలో చాలా రీసెర్చ్ చేశాం" అని తెలిపింది శ్రద్ధాదాస్.

ఆ రాత్రి నిద్రపోలేదు. తీయని ఊహల ఊయల్లో ఊగుతూ ఉండిపోయాను. ఆనందపు కెరటాలమీద తేలియాడాను. మర్నాడు స్నానాలు చేశాం.

వరాలు కొత్త చీర కట్టుకుంది. 'వావ్' అనబోయి నోరునొక్కుకుని 'సూపర్' అని సైగచేశాను.

"బ్రూ కాఫీ కలిపి పట్రండి" సోఫాలో కూర్చుని టీపాయ్‌మీద కాళ్ళుపెట్టి పేపర్ తిరగేస్తూ అంది.

"గతుక్కుమన్నాను... ఇదేమిటి సీన్ రివర్స్ అయ్యిందనుకుంటూ, నోరుమూసుకుని కాఫీ కలిపి తెచ్చి ఇచ్చాను.

"ఫరవాలేదు. ఇంకో నాలుగుసార్లు పైకీ కిందకీ తిప్పి పోసివుంటే కాఫీ నురగ బాగా వచ్చేది. అలాగని చల్లారకూడదు. గుర్తుపెట్టుకోండి.

ఇంకాస్సేపట్లో నా పూజ మొదలౌతుంది. మధ్యలో నన్ను డిస్టర్బ్ చెయ్యొద్దు. నా కోసం అన్నం, పప్పు, రసం ఏదైనా ఒక వేపుడు చెయ్యండి. అదెక్కడుంది ఇదెక్కడుంది అని అడిగి నన్ను విసిగించొద్దు. ముందే ఏవి ఎక్కడున్నాయో సరిచూసుకోండి"

'ఇందులో వంట కార్యక్రమంకూడా ఉందా' అనుకుంటూ వెర్రినవ్వు నవ్వుతూ తలాడించాను.

వంటింట్లోకి వెళ్ళి అన్నీ సర్దుకుని, దేవుడిమీద భారం వేసి వంటకి ఉపక్రమించాను. కడుపులో ఎలుకలు రన్నింగ్ రేస్ పెట్టుకున్నాయి.

వరాలు చూడటంలేదుగనుక ఒక కప్పు కాఫీ గొంతులో పోసుకుందామా అని ప్రలోభపడ్డాను.

అంతలోనే 'నా క్షేమంకోసం వరాలు వ్రతం చేస్తోంటే ఒక్కరోజు ఉపవాసం ఉండలేనా?' అని



ప్రజాస్వామ్యానికి న్యాయ వ్యవస్థ తోడుగా నిలవటంతో ప్రజల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. -సిద్దరామయ్య
కర్ణాటక మాజీ సి.ఎమ్.

ప్రశ్నించుకున్నాను. ఉండగలనని నిరూపించుకోవాలని చిన్నపాటి ప్రతిజ్ఞ చేసుకుని పనిలో పడ్డాను.

వంట పూర్తయ్యేసరికి పదకొండయ్యింది.

"నాకు వడ్డించు..." వరాలు వచ్చి డైనింగ్ టేబుల్ మీద బైఠాయించింది. కంచంలో అరటి ఆకుపెట్టి అన్నీ వడ్డించాను. తృప్తిగా భోజనం చేసింది.

"గుడ్ రుచిగా వండావు" మెచ్చుకుంది.

ఎవరెస్టు ఎక్కినట్టు పొంగిపోయాను. ఎందుచేతనంటే మొగుడి వంటను ఏ భార్య అయినా పొగుడుతుందంటే నేను నమ్మను.

ఒక పుస్తకం తెచ్చి ఇచ్చి, "దీనిని చదువుతూ కూర్చోండి. ఆవలింతలు కూడా రానివ్వొద్దు సుమా. వ్రతభంగమవుతుంది" అని హెచ్చరించి గదిలోకి వెళ్ళిపోయింది వరాలు.

రెండు పేజీలు చదివేసరికే తెలిసిపోయింది. అది హిడింబి భీమసేనుల ప్రేమకథ. ఆకలీ, నిద్రనీ అణచుకుంటూ అది చదువుతూ కూర్చున్నాను. మధ్యలో ఏదో అనుమానం వచ్చి గదిలోకి తొంగిచూశాను. గాఢనిద్రలో ఉంది వరాలు! ఇదేం వ్రతమో అర్థం కాలేదు. మళ్ళీ వచ్చి పుస్తక పఠనంలో పడ్డాను. హిడింబి సాహసకృత్యాల్లో లీనమయ్యాను.

సాయంత్రానికి నిద్రలేచొచ్చింది వరాలు. నన్ను చూసి సంతృప్తిగా నవ్వింది. ముందుగా టీ కాచి

నా ఆహారం

ప్రస్తుతం టాక్ ఆఫ్ ది చిత్రసీమగా వున్న కీర్తి సురేష్‌కు అమ్మచేసిన కరకరలాడే దోసెలు, పులిహోర, ఆవకాయపచ్చడి అంటే చెవికోసుకుంటుందట.

"అన్నం పరబ్రహ్మ స్వరూపమని నమ్మే నేను కొంచెం కూడా వృధాచేయను. అన్నిరకాల కాయగూరలు తింటాను. బెండకాయ, దొండకాయ వేపుళ్ళంటే చాలా ఇష్టం.

పుట్టగొడుగులు, మొక్కజొన్నతో తయారు చేసే పదార్థాలంటే అమిత ఇష్టం. పెరుగన్నంలో మజ్జిగ మిరపకాయలు, కేరళ అప్పడం కలిపి తింటుంటే ఆ రుచే అద్భుతంగా ఉంటుంది.

'మహానటి' సినిమా షూటింగ్‌లో రాజేంద్రప్రసాద్‌గారి ఇంటినుంచి వచ్చే గోంగూర, ఆవకాయ పచ్చళ్ళ రుచి అమోఘం" అంటూ కాటుక కళ్ళను చక్రాల్లా తిప్పుతూ చెప్పింది.



ఇచ్చి, ఆపైన ఆరగింపు కోసం హల్వాచేసి పకోడీలు వేయమంది. పదకొండుమందికి సరిపోవాలని ఆర్డర్‌వేసింది. నుదురు కొట్టుకుంటూ ఆ పని ముగించాను.

గుర్విణీ, వాట్సాప్ బృంద మహిళలూ విలవిలమంటూ వచ్చారు.

ఫలహారాల్ని పళ్ళాల్లో పెట్టి నేను అందిస్తోంటే, వరాలు అందుకుని వాళ్ళకిచ్చింది.

చెమటలు కక్కుతోన్న నన్ను చూసి మహిళా బృందం, 'వావ్ గ్రేట్' అంటూ అరిచింది. తప్పట్లు కొట్టింది. ఎంతో సంతోషపడ్డాను.

ఆడవారి అభినందనలకి పొంగిపోని మగాడు మొత్తం ఈ భూప్రపంచంమీదే ఉండడుగా!

వాళ్ళంతా పకోడీలు నములుతూ బాతాఖానీలో పడ్డారు. మంచినీళ్ళు, ఆ పైన వేడివేడి టీ ఈసారి స్వయంగా నేనే అదించాను. తాంబూలం, రవికెల గుడ్డ, వెండి కుంకుమభరిణె వారికి నాచేత ఇప్పించింది వరాలు. వాళ్ళకి పాదాభివందనం చెయ్యమని అననందుకు ఎంతో సంతోషించాను.

"సుఖీభవ! ప్రతి ఏడాదీ ఇలాగే పతిసేవావ్రతం చేసి తరించు..." అని వరాలుని ఆశీర్వదించి వెళ్ళిపోయారంతా. అఫ్‌కోర్స్, వెళుతూ నన్నూ పిసరంత అభినందించారు.

వరాలు నా కాళ్ళకు దణ్ణం పెట్టుకుంది. "జన్మజన్మలకీ మీరే నా ప్రత్యక్ష పతిదేవులు" అంది.

"ఇహ ఇప్పుడు మీరు ప్రసాదం తినండి. మీకు ఇష్టమయిన కాఫీ కలుపుకోండి" ఎంతో ఉదారంగా వరం ఇచ్చింది వరాలు.

అపురూపురుమని మిగిలిపోయిన హల్వానీ, పకోడీ ముక్కల్నీ తిని లీటరు నీళ్ళూ, గ్లాసుడు కాఫీ తాగాను. అయినా కడుపు భగ్గున మండుతూనేవుంది.

'మాట్లాడొచ్చా' అని సైగచేశాను.

"వ్రతం నిర్విఘ్నంగా పూర్తయ్యింది. మా గుర్విణి మిమ్మల్నెంతగా మెచ్చుకున్నారో అదీ మాటల్లో చెప్పలేను" సంబరంగా చెప్పింది.

"నాదో చిన్న డౌటు. నీ వ్రతానికీ, నా ఉపవాసానికీ ఏమిటి లింకు?" తలగోక్కుంటూ అడిగాను.

"అదా, ఇల్లాలు తిన్నదో లేదో మగాళ్ళు పట్టించుకోరుకదా. వారి ఆకలి, అవిశ్రాంతశ్రమ, నీరసం వగైరా ఎలా ఉంటాయో మీకు తెలియాలని"

"అంటే అవి మాకు తెలియజెప్పేందుకేనా ఈ వ్రతం" అని అడిగాను.

"అప్పుడే కదా సతి విలువ, కష్టం, ప్రత్యేకత, త్యాగం, గొప్పతనం పతికి అర్థమయ్యేది!"

"ఐసీ. ఇప్పుడు నాకు పూర్తిగా జ్ఞానోదయమైంది వరాలూ. పతిసేవావ్రతం అంటే పతికి చేసే సేవకాదు, పతిచేత సేవ చేయించే వ్రతం!" వెర్రిగా నవ్వుతూ అన్నాను. చిద్విలాసంగా నవ్వింది వరాలు!

ఫర్ U

The problems and difficulties of life calls our attention, but we can rise above all anxiety concerning them.

వేసవి కూరగాయ

దోసకాయ కూరంటే బోర్ అనేవాళ్ళుఎక్కువ మంది తారసపడుతుంటారు. పిల్లలయితే మరీను.ఐతే దోసలో నీటిశాతం ఎక్కువగావుంటుంది కాబట్టి వేసవిలో తప్పనిసరిగా తినాల్సిన కూరగాయ. దోసలో దాదాపు ఎనభైరకాల పోషకాలుంటాయి.

నోట్లోకి ఆమ్లాలు చేరడం, ఛాతిలో మంట వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. పీచు ఎక్కువ కాబట్టి మల బద్ధకం సమస్య తలెత్తదు.

గ్యాస్‌ట్రబుల్ నుంచి కాపాడు తుంది. చర్మసంబంధిత వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లనుంచి కాపాడుతుంది. అనేక విటమిన్‌లు, ఖనిజాలు లభిస్తాయి.

క్యాన్సర్లనుంచి పరిరక్షించే గుణాలు కలిగివుంటుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్య రక్షణలో సహకరిస్తుంది. ◆

డి - విటమిన్

కొద్దిపాటి ఎండలోకి వెళ్ళాలన్నా చర్మం కమిలిపోతుందనుకునే వారు ఎక్కువమంది తారసపడుతుంటారు. దీనివలన శరీరానికి డి-విటమిన్ అందకుండా పోతున్నది. కొద్దిసేపు ఎండలో వుండడంవల్ల శరీరానికి కావాల్సిన విటమిన్-డి అందుతుంది.

ఎ.సి. గదుల్లోనే ఎక్కువ సమయం గడిపేస్తుండడంవలన ఈ విటమిన్ లోపించి, శారీరక నొప్పులు, చిరాకు, నీరసం, అలసటవంటి అనేక సమస్యలు తలెత్తుతున్నాయి.

వారంలో కనీసం నాలుగుసార్లయినా ఉదయం నీరెండలో ఇరవయినిమిషాల పాటైనా గడపడం మంచిది. జున్ను, పాలు, పుట్టగొడుగులు, గుడ్డుసొన, పెరుగు, ఆరెంజ్ జ్యూస్‌లలో కూడా కొంత 'డి' విటమిన్ లభిస్తుంది. ◆

ఆ సమస్య వదలాలంటే...

అనేకమంది ఎదుర్కొనే సమస్య మలబద్దకం. దీనివల్ల ఇతరత్రా అనేక సమస్యలూ తలెత్తుతాయి. నీరు సరిపోయినంత తాగకపోవడంవలన మలం గట్టిపడి ఇబ్బంది ఎదురవుతుంది.

అలాగే తక్కువ పీచు పదార్థాలు తీసుకోవడం వల్ల జీర్ణకోశంలో ఆహారం కదలిక సరిగ్గా లేక మల బద్ధకం వస్తుంది. ఈ సమస్య వదలాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి.

నిద్ర లేవగానే రెండు గ్లాసుల నీరు తాగుతుండాలి. ప్రతి భోజనానికీ అరగంట ముందు మంచి నీళ్ళు తాగాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో ఏదయినా పీచు అధికంగా వుండే పండు తింటుండాలి.

కాయగూరల సూప్‌లు తాగడం ఇంకా మంచిది. భోజనంలో కూరగాయల మోతాదు ఎక్కువగా వుండాలి. చిరుతిండ్ల సమయంలో పండ్లు, మొలకెత్తిన గింజలు తింటుండాలి. ప్రతిరోజూ భోజన వేళలు క్రమంతప్పకుండా వుండాలి. ◆

చలువ పండు

ఈ సీజన్‌లో కర్బూజపండు విరివిగా లభిస్తుంది. దోసజాతికి చెందిన కర్బూజను వేసవిలో ఎక్కువగా తింటూండాలి. శరీరానికి చలువ చేసే గుణం కలిగివుంటుంది. నీటిశాతం, ఖనిజ లవణాలూ ఎక్కువగావుంటాయి కాబట్టి డీ-హైడ్రేషన్ రాకుండా కాపాడుతుంది.

పీచుపదార్థాలవల్ల జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగ్గా వుంటుంది. పీచు ఎక్కువగా, తీపి తక్కువగా వుంటుంది కనుక డయాబెటిస్‌గలవారికి మంచి ఆహారం. విటమిన్ 'సి' ఎక్కువగా వుండి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇందులో ఐరన్, క్యాల్షియం, ఫాస్ఫరస్ కూడా లభిస్తాయి. ◆

రక్తపోటు పరీక్ష

రక్తపోటు పరీక్షలో ఖచ్చితమయిన రిపోర్టు రావాలంటే ముందస్తుగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తపోటును చూపించుకోవడానికి అరగంటముందు వ్యాయామాలు చేయడం, తినడం లేదా కెఫైన్ గల పానీయాలు తాగడం చెయ్యకూడదు.

పరీక్షకు ముందు మూత్రాశయాన్ని ఖాళీ చేయాలి. ముంజేతిని గుండె స్థాయికి దగ్గరగా, సమానంగా ఉండే ఉపరితలం సపోర్ట్‌తో వుంచాలి.

వెన్ను చక్కగా ఆనించి, సౌకర్యంగా ఉండే కుర్చీలో కూర్చోవాలి. పాదాలు నేలకు ఆనించాలి. కాలుమీద కాలు వేసుకుని కూర్చోవద్దు. టెస్ట్‌కు అయిదు నిముషాల ముందుగా ప్రశాంతంగా కూర్చోవడం అవసరం. ◆

భలే పండు

మన అందరికీ అందుబాటులో, చౌకగా, సీజన్‌లతో నిమిత్తం లేకుండా లభించే జామపండులో వ్యాధి నిరోధకశక్తి అత్యధికంగా వుంటుంది.

జామలో శక్తివంతమయిన యాంటీ ఆక్సిడెంట్లు వుంటాయి. అనేక రకాల క్యాన్సర్‌లను అడ్డుకోవడంలో ఉపకరిస్తుంది. జామలో పీచుపదార్థాలు, విటమిన్ సి, విటమిన్ ఎ లభిస్తాయి.

బి విటమిన్లుకూడా ఉంటాయికాబట్టి మెదడు చురుగ్గా వుంటుంది. రక్తంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, థైరాయిడ్ వ్యాధి నివారణలో ఉపకరిస్తుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం.



SEX AND సైకాలజీ

Sex is important to a relationship at any age



డా॥జి. సమరం

కె.కె. విశాఖపట్నం

మాకు ఒక అబ్బాయి ఉన్నాడు. అతనికి ఇరవై నాలుగు ఏళ్ళు వచ్చాయి. తెలివితేటలు చాలా తక్కువగా ఉన్నాయి. డాక్టర్‌కి చూపిస్తే అతనికి 'బుద్ధిమాంద్యం' ఉందన్నారు. బుద్ధిమాంద్యం ఉన్నవాళ్ళు పెళ్ళికి పనికివస్తారా?

బుద్ధిమాంద్యం అనేది మైల్డ్, మోడరేట్, సివియర్ అని మూడు తరగతులుగా ఉంటుంది. మైల్డ్, మోడరేట్ బుద్ధిమాంద్యం ఉన్నవాళ్ళు కౌన్సిలింగ్ ద్వారా సెక్స్‌కి పనికి వచ్చేటట్లు చేయవచ్చు.

సివియర్‌గా బుద్ధిమాంద్యం ఉన్నవాళ్ళకి సెక్స్ గురించి ఆలోచనలే రావు. ఇటువంటివాళ్ళు ఎంత కౌన్సిలింగ్ చేసినప్పటికీ సెక్స్‌కి పనికిరాకుండా అవుతారు. మీ అబ్బాయి విషయంలో బుద్ధిమాంద్యం స్థాయినిబట్టి పెళ్ళికి పనికిరావడం ఉంటుంది. డాక్టర్‌కి చూపించి తగిన సలహా పొందండి.

సి.ఎల్. చెన్నై

నా వయస్సు 18 సంవత్సరాలు. కాలేజీలో చదువుకుంటున్నాను. నా స్నేహితురాండ్రు ఎక్కువగా అబ్బాయిల కబుర్లు చెప్పుకుంటూ హుషారుగా ఉంటారు. నాకు ఆ కబుర్లమీద ఎటువంటి ఆసక్తి కలగదు.

నా స్నేహితురాండ్రులో కొందరు జననేంద్రియాలని స్టిమ్యులేట్ చేసుకుని సెక్సువల్ ప్లెజర్స్ కూడా పొందుతారని తెలిసింది. మరి నాకు అలా చేయాలని కూడా తెలియదు, అనిపించదు కూడా.

క్లైటోరిస్ అనేది యోనిదగ్గర ఉంటుందని, దాన్ని తాకితే ఎంతో థ్రిల్‌గా ఉంటుందని మా ఫ్రెండ్స్ చెప్పగా విన్నాను. నేను రాస్తున్న ఈ విషయాలన్నీ వింటూంటే మీకు నేను సెక్స్‌కి పనికిరానిదానిగా అనిపిస్తున్నానా? నేనుకూడా నా ఫ్రెండ్స్‌లాగానే రొమాంటిక్ ఫీలింగ్స్ పొందాలంటే ఏంచేయాలి?

క్లైటోరిస్ ఎక్కడ ఉంటుంది? దానిని ఉత్తేజపరిస్తే సెక్స్ నరాలు దెబ్బతింటాయా? పెళ్ళి అయిన తర్వాత సెక్స్‌కి పనికిరాకుండాపోవడం ఉంటుందా?

మీరు కూడా అందరు ఆడపిల్లలాంటివారే. కాని మీ కుటుంబ వాతావరణం, పెంపకంవల్ల మీలో సెక్స్ గురించి ఆలోచనలు పెంపొందకుండా అయ్యాయి. మీ వివాహ వయస్సు వచ్చింది కనుక తప్పకుండా మీకు రొమాంటిక్ ఫీలింగ్స్ కలగవలసిందే. లేని పక్షంలో మీలో ఫ్రిజిడిటీ చోటుచేసుకుంటుంది.

వయసు వచ్చిన ప్రతి ఒక్కరూ మనసుని శృంగారపరంగా ట్యూన్ చేయాలి. స్త్రీ జననేంద్రియాలగురించి అవగాహన కలిగించుకోండి. అన్నీ మీకు తెలుస్తాయి. జననేంద్రియాల ప్రేరణవలన సెక్స్ దెబ్బతినడం, పెళ్ళికి పనికిరాకపోవడం అనేది ఉండదు.

కె.కె. హైదరాబాద్

నాకు పెళ్ళి అయ్యి మూడు సంవత్సరాలైంది. రోజూ మద్యం తీసుకుంటాను. కనీసం మూడు పెగ్గులు తీసుకుంటేతప్ప నాకు కిక్ రాదు. మద్యం తీసుకుంటే నా అంత మగాడు ఇంకెవ్వడూ ఉండడు. సెక్స్‌లో ఎంతో చక్కగా పాల్గొంటాను.

ఒకటికి నాలుగుసార్లు సెక్స్ చేస్తాను. మద్యం తీసుకోకపోతే ఎండకి వడలిపోయిన తోటకూరకాడలా వేస్ట్‌గాడిగా మిగిలిపోతాను.

మొదట్లో నా వైఫ్ మద్యం తీసుకుంటే ఊరుకోను అనేది. అయినా ఆమె మాట కేర్ చేయలేదు.

స్పెయిన్‌లో 'సెక్స్' మంత్రిత్వ శాఖ

ప్రపంచ దేశాలలో ఒక్కొక్కరిది ఒకలాంటి సమస్య. పేదరికం ఒక దేశపు సమస్య అయితే జనాభా పెరుగుదల మరో దేశం సమస్య. కాని స్పెయిన్ దేశం సమస్యమాత్రం జనాభా పెరగకపోవటం. గడచిన పదేళ్ళలో స్పెయిన్ దేశంలో పిల్లల పుట్టుక 18 శాతం పడిపోయింది.

వయసు మళ్ళినవారు పెరుగుతున్నారు. పెళ్ళి చేసుకునేవారు తగ్గుతున్నారు. పెళ్ళిచేసుకున్నా పిల్లల్ని కనేవారు కన్పించటంలేదు. గత మూడుదశాబ్దాల కాలంలో సంతానం కలగకుండా సంసారం చేస్తున్న దంపతుల సమస్య గణనీయంగా పెరిగింది. 1977లో ఆ దంపతుల సంఖ్య 15 లక్షలుగా ఉంటే, ఇప్పుడు అది దాదాపు 45 లక్షలకు చేరింది.

పిల్లలు కావాలనుకునే ఆడవారి సంఖ్య తగ్గిపోతున్నది. ఐదారేళ్ళక్రితంవరకు తమకు ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనాలనివుందని చెప్పేవారు స్పెయిన్ ఆడవారు. కాని మూడేళ్ళక్రితం పిల్లలు కావాలనే ఆడవారి సంఖ్య పడిపోయింది.

ఇప్పుడు ఒన్ ఆర్ నిల్, అంటే ఒక్కరు లేదా అసలు వొద్దే వొద్దు అని అనే ఆడవారి సంఖ్య పెరిగింది. ఆడవారికే లేనప్పుడు మనకు ఎందుకు అని మగవారు ఊరుకుంటున్నారేమో తెలియదు. మగవారికి తండ్రి కావాలన్న కుతూహలం ఎందుకు ఉండటంలేదనే విషయంమీద పరిశోధన చేశారు.

ఆ సర్వేలో తేలిన విషయం అసలు స్పెయిన్‌లో ఆడ, మగకు సెక్స్‌కి సమయం లేకుండాపోయిందని తేలింది. ఇంటిపట్టున కలిసివుండలేనంత బిజీ అయిపోయింది జీవితం. పనిగంటలు పెరిగాయి. ఫలితంగా ఆలస్యంగా ఇంటికి వస్తున్నారు. పని ఒత్తిడి, అలసట కలిసి అసలు సెక్స్‌వైపు మనసు పోనివ్వటం లేదు. పైగా ఆలస్యంగా భోజనాలు చేస్తున్నారు.

అర్ధరాత్రి భోజనం, అలసటతో అంతా మంచం మీద ఒరిగిపోతున్నారు. ఐరోపా, అమెరికా ఖండాలలో సెక్స్‌ని హాయిగా అనుభవిస్తుంటారు. వారికి సెక్స్ స్వేచ్ఛ ఉంది. ఆంక్షలు లేని జీవితం. అటువంటి జీవితమే మాకు కావాలి అనుకునే ఆసియా ఖండ ప్రజలను ఈ సర్వే హెచ్చరించింది.

ఐరోపా ఖండంలోని సెక్స్ వాస్తవం ఇదీ అంటున్నది ఆ సర్వే. సెక్స్ సమయం లేని జీవితం అవుతున్నది. వయసులో ఉండగా ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే వారిలో సెక్స్ ఆనందం, తృప్తి.

ఆ తర్వాత అంతా సెక్స్ లేని జీవితమేనని సర్వే చేసినవారు తేల్చారు. పిల్లలను కనాలనే ఆలోచన రావడంలేదు. తొలిబిడ్డకు జన్మనిచ్చేసరికి ముప్పైఒకటవ ఏడులోకి అడుగు పెడుతున్నారు ఆడవారు. ఇది ఒక చిత్రమయిన సమస్య.

ఈ సమస్యకు పరిష్కారంగా స్పెయిన్ ప్రభుత్వం సెక్స్ మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసింది.

తొలిసారిగా ఆ శాఖను చేపట్టింది 'ఎడెల్మిరా బారేరియా' అనే మహిళ. ఇప్పుడు ఆమె అధ్వర్యంలో దంపతులు సెక్స్‌ని అనుభవించేందుకు అనువైన వాతావరణ నిర్మాణం, సెక్స్‌కి దంపతులను ప్రోత్సహించే పథకాల రూపకల్పన జరగబోతున్నది.

స్త్రీ, పురుషుల మనసులు సెక్స్‌మీదికి, అక్కడి నుండి సంతానంవైపుకు మళ్ళించి, స్పెయిన్‌లో తగ్గుతున్న జనాభాని పెంచాలి.

కొత్త తరం స్పెయిన్‌లో రావాలి. ప్రజలంతా ప్రతి రోజూ సెక్స్‌లో ఆనందం అనుభవించాలి.

అలా స్పెయిన్ జాతీయుల మనసును ఈ కొత్త మంత్రిత్వ శాఖ మార్చగలదా! ఆ శాఖను చేపట్టిన మహిళా మంత్రి ఆ బాధ్యతను ఎంత జాగ్రత్తగా నిర్వహిస్తుంది! అని ఎదురుచూస్తోంది స్పానిష్ జాతి. ◆


నేను మద్యం తీసుకోకపోతే సెక్స్ చేయలేను. దీంతో మా ఆవిడ నాకు సెక్స్ కావాలి, మీరు మద్యం తీసుకుంటారో, మరొకటి తీసుకుంటారో నాకు అవసరంలేదని అంటుంది. మద్యం ఆరోగ్యానికి మంచిది కాదని ఎందరో అంటారు కదా.

మరి నేను మద్యం మానేస్తే సెక్స్‌కి దూరం అయిపోవాలా? మా సంసారం ఏమైపోతుంది? మా ఆవిడ నన్ను ఒట్టి వేస్ట్‌ఫెలోగా లెక్కగట్టేస్తుందా? నన్ను ఏం చేయమంటారు? సలహా ఇవ్వండి.

ఆల్కహాల్ ఒక మోతాదువరకు సెక్స్‌లో కాస్త స్టామినాని పెంచుతుంది. ఇన్‌హిబిషన్స్‌ని తీసేయడంతో సెక్స్‌లో హుషారుగా పాల్గొనడం ఉంటుంది. ఎక్కువ కాలం ఆల్కహాల్ తీసుకుంటే ఆల్కహాల్ న్యూరోపతి డెవలప్ అయ్యి ఎంత కోరిక ఉన్నప్పటికీ సెక్స్‌లో డౌన్ అవడం ఉంటుంది.

అటువంటప్పుడు ఆల్కహాల్ తీసుకున్నప్పటికీ ఫలితం లేకుండా అవుతుంది.

మీ విషయంలో కొంతకాలంపాటు ఆల్కహాల్ మానేయడం చాలా అవసరం. ఆల్కహాల్ మానేసిన కొంత కాలానికి మళ్ళీ సెక్స్‌లో శక్తివంతంగా మారతారు. ఆల్కహాల్ మానకపోతే అంగస్తంభనలు లేకుండా అవుతాయి. చివరికి ఆరోగ్యం కూడా చెడుతుంది. అందుకని ఆల్కహాల్ మానేయండి, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోండి.



కె.ఎల్. శ్రీకాకుళం

మా ఆయనకు శీఘ్రస్ఖలనం సమస్య ఉంది. సెక్స్‌లోకి ఎంటర్‌కాగానే వీర్యం పడిపోతుంది. ఇక ఆపైన ఏమీ చేయలేడు. ఆయన సెక్స్‌లో పాల్గొంటే నా మనస్సు చిరాకుగా మారుతోంది. ఏదో బాధ నన్ను చంపుకు తినేస్తుంది. మా ఆయనకి శీఘ్రస్ఖలనం సమస్య నయం కావాలి లేదా నాకు సెక్స్ లేకుండా పోవాలి. మరి మీరే సలహా ఇవ్వండి?

మీరిద్దరూ డాక్టర్ దగ్గరకి వెళ్ళండి. శీఘ్రస్ఖలనం సమస్య పరిష్కారానికి స్టాప్ & స్టార్ట్ టెక్నిక్, స్క్వీజ్ టెక్నిక్ ఉన్నాయి. వాటిని 2-3 నెలలు ప్రాక్టీస్ చేయండి. వీటితోపాటు డేపాక్సిటిన్ 30 ఎమ్.జి. బిళ్ళలు శృంగారంలో పాల్గొనడానికి మూడుగంటల ముందు రోజూ ఒకటి మీవారు వేసుకోవాలి. దాదాపు మీ సమస్య పరిష్కారం అవుతుంది.

జె.ఎమ్. కడప

మేం ప్రతిరోజూ నిద్రపోయేముందు హస్తప్రయోగం చేస్తాం. హస్తప్రయోగం చేస్తేనే చక్కని నిద్ర వస్తుంది. లేకపోతే నిద్రపట్టదు. హస్తప్రయోగం చేయడంవల్ల సెక్స్‌కి పనికిరాకుండా పోతానా?

హస్తప్రయోగంవలన ఎటువంటి హానీ లేదు. సెక్స్‌లో పాల్గొన్నా, హస్తప్రయోగం చేసినా మెదడులో ఎండార్ఫిన్స్ అనే రసాయనికాలు విడుదలై చక్కని హాయిని కలిగిస్తాయి, నిద్ర పుట్టిస్తాయి.

అందువల్లే మీరు హస్తప్రయోగం చేసిన రోజు హాయిగా నిద్రపోతున్నారు. దీనిగురించి మీరు భయపడనవసరం లేదు.

పి.ఎమ్. విశాఖపట్నం

నాకు సెక్స్‌లో ఇంట్రెస్ట్ చాలా ఎక్కువ. సెక్స్‌ని బాగా ఎంజాయ్ చేయాలని ఉంటుంది. కాని సెక్స్‌లో పాల్గొన్న కొద్ది క్షణాలకే అంగం మెత్తబడిపోతుంది. చాలా సందర్భాలలో అలాగే జరుగుతుంది.

ఎందుకు ఇలా జరుగుతోందో నాకు తెలియడం లేదు. దీనివల్ల నాకు, మా ఆవిడకి చాలా అసంతృప్తి కలుగుతోంది. సెక్స్ పూర్తయ్యేవరకు అంగం చాలా స్ట్రాంగ్‌గా ఉండాలంటే ఏం చేయాలి?

మనస్సులో తెలియని కంగారు, భయం ఉన్నట్లయితే ఇలా జరిగేందుకు ఆస్కారం ఉంది. మీలో అటువంటి కంగారు, భయం లేకపోతే పురుషాంగంలోని ఎంజైమ్స్ లోపం కారణం కావచ్చు.

పురుషాంగంలో పి.డి.5 అనే ఎంజైమ్ ఒకటుంటుంది. ఇది అంగస్తంభనని దెబ్బతీస్తుంది.

సిలిడినాఫిల్, టాడాల్ఫిల్ వంటి మందులు పి.డి.5 ఎంజైమ్‌ని అరికడతాయి. అంగస్తంభన చక్కగా ఉండేటట్లు చేస్తాయి. మీరు సెక్స్‌లో పాల్గొనడానికి గంటముందు సిలిడినాఫిల్ లేదా టాడాల్ఫిల్ బిళ్ళలు వాడి చూడండి. మీకు సెక్స్ మధ్యలో అంగం మెత్తబడిపోయే ప్రాబ్లమ్ తొలగవచ్చు.

డా॥ జి.సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com

మనిషిలో మనిషి



పరిశీలించగా దాని గొంతులో నత్తగుల్ల అడ్డంపడి ఊపిరాడక అది మరణించినట్టు బోధపడింది. ముక్కు బాగా తెరిచి జాగ్రత్తగా నత్తగుల్లను బయటికి లాగేసింది. ఆలోచిస్తే గురుదేవుడు తనకు సరైన మార్గమే చూపించాడనిపించింది. కొంగ శరీరాన్ని పొందటమే కరెక్టనిపించింది.

ఏదో ఒక పక్షి శరీరంలో ప్రవేశించాలన్న ఆలోచనే ఇంతవరకు తట్టకపోవటం ఆశ్చర్యం అనిపించింది... గగనసీమలో ఎగురుకుంటూపోతే తనని అసలు ఆపేవాళ్ళే ఉండరు. అప్పుడు వీసాతో పనిలేదు. పాస్‌పోర్ట్ అక్కర్లేదు. ఆలోచిస్తే ఒక్క పైసా ఖర్చులేని అద్భుత ప్రయాణం.

నికరాగ్వా చేరుకోవడానికి తనకు ఇంతకన్నా మంచి సాధనం దొరకదు. అందుకే ఇక ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు.

చింపాంజీ శరీరాన్ని నదీ ప్రవాహంలోకి వదిలేస్తూ తను కొంగ శరీరంలోకి పరకాయ ప్రవేశం చేశాడు. చింపాంజీ శరీరం ప్రవాహంలో కొట్టుకుపోనారంభించింది. అది ఎక్కడో జలసమాధి అయిపోతుంది.

అదే సమయంలో చచ్చిన కొంగ నిటారుగా లేచి నిలబడింది. మెడచాపి రెక్కలు రెపరెపలాడించింది.



శ్వాస తీసుకోవటం ఆరంభించిన మరుక్షణం ఎగిరే ప్రయత్నం చేసింది.

బ్యాలన్స్ కుదరక కాసేపు తడబడింది చివరకు విజయవంతంగా ఎగరగలిగింది.

క్రమంగా పైపైకి ఎగురుతూ ఆ ప్రాంతంమీదే ఒక రౌండ్ కొట్టింది. ఎగువన చెట్లకొమ్మల వెంట తనను వెదుకుతూ వస్తున్న ఆడ చింపాంజీలు మూడింటినీ చూసి మనసులో నవ్వుకుంది.

క్రమంగా మబ్బుల దారికి మళ్ళేసరికి కొంగల గుంపు ఒకటి ఇంగ్లీషు అక్షరం 'వి' షేపులో నికరాగుహ దేశం దిశగా ఎగిరిపోతూండటం కన్పించింది. అంతే కొంగల్లో కొంగగా తనూ ఆ గుంపులో వినువీధిలో ప్రయాణం సాగించాడు కార్తికేయ.

డ్రగ్ మాఫియా కింగ్ పాబ్లో పతనమయిన రోజు. ఆ రోజు తెల్లవారేసరికి అటు నార్త్ అమెరికాలో ఇటు కొలంబియాలో అదో సంచలన వార్తగా ప్రకంపనలు సృష్టించింది.

ఆ ఉదయం ఏ న్యూస్ మేగజైన్ తిరగేసినా కొలంబియా అడవుల్లో చోటుచేసుకున్న ప్రేలుళ్ళు మారణకాండకు సంబంధించిన వార్తలే.

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు

జరిగిన కథ 29

దట్టమైన కొలంబియా అడవుల్లోని పాబ్లో స్థావరానికి పీటర్‌తోసహా బయలుదేరతాడు సాదూభాయ్ వేషంలో వున్న కార్తికేయ.

పాబ్లోని అతని అనుచరులందరినీ కాల్చిపారేస్తాడు కార్తికేయ. సాదూభాయ్ శరీరాన్ని వదిలేసి అక్కడ చచ్చిపడివున్న ఓ చింపాంజీ శరీరంలోకి ప్రవేశించి ఫైరింగ్ మొదలుపెట్టాడు కార్తికేయ. చింపాంజీలో ఉన్న కార్తికేయ సాదూభాయ్ శవాన్ని కాళ్ళుపట్టి లాక్కుంటూ గుహలోకి వెళ్తుంది. ఆ గుహలో ఆయుధ సామాగ్రి డంప్ వుంటుంది. అందులో రాకెట్ లాంచర్లు కూడా ఉండటంతో ఆశ్చర్యపోతాడు కార్తికేయ.

ఆ పెద్దగుహలో కనీసం 500 మంది నుండి 600 మందివరకు పనిచేస్తూవుంటారు. వాళ్ళందర్నీ మెషీన్‌గన్‌తో కవర్ చేస్తూ అక్కడ ఉన్న జీప్‌ని డ్రైవ్‌చేస్తూ చాలామందిని కాల్చేస్తాడు కార్తికేయ. ఇక జరగబోయేది చదవండి.



ఒక్కో వార్తా పత్రిక ఒక్కోవిధంగా చిత్రవిచిత్రమైన హెడ్ లైన్లతో చిలువలు పలవలు చేర్చి దాన్నో హాట్ న్యూస్‌గా మార్చేశాయి.

ఇక యూఎస్ఎలోని టి.వి. న్యూస్ ఛానళ్ళన్నీ ఆ రోజు తెల్లవారుజామునుంచే కొలంబియా వార్తల్ని ప్రసారం చేయటం ఆరంభించాయి.ఐతే అసలక్కడ ఏంజరిగిందనే విషయంలో ఒకదానికొకటి పొంతన లేని సమాచారం కొంత తికమకపెట్టినమాట నిజం.

కొన్ని పత్రికలు చింపాంజీని హైలైట్ చేస్తూ రాస్తే కొన్ని పత్రికలు సాదూభాయ్ గురించీ ప్రస్తావించాయి. టి.వి. న్యూస్ ఛానెళ్ళలో కూడా ఇదే పరిస్థితి.

సాదూభాయ్ ఎలా ఉంటాడో ఫోటో లభ్యంగాక పోవటం అతడి ప్రాధాన్యతని తగ్గించిందని చెప్పుకోవాలి. కాని చింపాంజీ వీరోచిత పోరాటం, బైక్ నడపటం సంబంధించి ఫోటోలు, వీడియో క్లిప్పింగులు లభ్యంగావటంతో దానికి పాపులారిటీ పెరిగిపోయింది. ఆ రోజు ఎక్కడ చూసినా పత్రికల్లోనూ చింపాంజీ దర్శనమిచ్చింది.

ఈ మొత్తం న్యూస్‌ని కలబోసి పరిశీలిస్తే కన్పించే సారాంశం ఒక్కటే. సాదూభాయ్ అనే డ్రగ్స్ ఏజెంట్ మాఫియా డాన్ పాబ్లోని కలవడానికి ఇండియానుంచి వచ్చాడు. డాన్‌కి రైట్‌హ్యాండ్‌గా చెప్పుకునే పీటర్ స్వయంగా సాదూభాయ్‌ని వెంటబెట్టుకుని అడవిలోకి తమ స్థావరానికి తీసుకువెళ్ళాడు.

కుశల ప్రశ్నలు స్నేహ వాతావరణంలో చర్చలు జరిపారు. అంతలోనే ఏమైందో తెలీదు. జర్మన్ మేడ్ లైట్ వెయిట్ మెషిన్‌గన్‌తో సాదూభాయ్ జరిపిన కాల్పుల్లో పాబ్లోతోబాటు పదిహేనుమంది అనుచరులు మరణించారు. మిగిలినవాళ్ళు జరిపిన కాల్పుల్లో సాదూభాయ్ మరణించాడు.

అదే సమయంలో అప్పటికి ఐదుగంటలక్రితం గ్యాంగ్‌వార్‌లో మరణించిన మూడు చింపాంజీ మగ కోతుల్లో ఒకటి విచిత్రంగా బతికింది. షెడ్‌లోకొచ్చింది. సాదూభాయ్ అసంపూర్ణంగా వదిలేసి చావగా మిగిలిన ఆపరేషన్‌ని తన భుజాలకెత్తుకుంది.

సాదూభాయ్ మెషీన్‌గన్ అందుకుని కాల్పులు జరుపుతూ కనిపించినవాళ్ళని ఊచకోత కోసింది. వీరవిహారం చేసింది. ఆయుధ గిడ్డంగివున్న డెన్‌కు నిప్పు పెట్టింది. అక్కడ్నుంచి బయల్దేరి దారిలో డాన్ రైట్ హ్యాండ్ పీటర్‌ని హతమార్చింది.

ఆయుధ గిడ్డంగి అంటుకోవటంతో అక్కడ భారీ విస్ఫోటనాలు జరిగి కొండ కుప్పకూలింది. శవాలు కూడా దొరకలేదు. దాదాపు అయిదు వందలకుపైగా డాన్ అనుచరుల్ని హతమార్చింది. బైక్‌మీద వెళ్ళి డ్రగ్స్ తయారీ యూనిట్స్‌ను తగలబెట్టి భారీ విధ్వంసం సృష్టించింది. మిలటరీ హెలికాప్టర్ రాకతో తన డ్యూటీ ముగిసిందనుకుందో ఏమో అది తన దారిన ఎటో అడవిలోకి వెళ్ళిపోయింది.

వెతికి చూద్దామన్నా చింపాంజీ జాడ తర్వాత తెలీలేదు. పోతే అక్కడ గాలింపు చర్యలతోపాటు మాదక ద్రవ్యాల తయారీకి వాడే ముడిసరుకును అందించే

పంట పొలాలను ధ్వంసం చేసే పనిలో మిలటరీదళాలు పోలీసు బృందాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

ఒకరోజు గడిస్తేగాని మరికొంత సమాచారంతెలిసే అవకాశం లేదు. మీడియా అందించిన పై సమాచారం చాలావరకు కరక్టే అయినా కొన్ని పత్రికలు టీవీ ఛానళ్ళు లేవనెత్తిన సరికొత్త ప్రశ్నలు పౌరుల్ని ఆలోచింపజేసేవిగా ఉన్నాయి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంతో అభివృద్ధిచెంది భూగోళమే ఒక కుగ్రామంగా మారిపోతున్న తరుణంలో ప్రపంచంలో ఏ మూల ఏం జరిగినా గ్లోబల్ వైడ్‌గా వెంటనే తెలిసిపోతున్న రోజులివి.

పేరుగల ఒక వ్యక్తి ఇండియా నుంచి అమెరికా వచ్చాడు. పీటర్‌తో కలిసి వెళ్ళి కొలంబియా డ్రగ్ మాఫియాకింగ్ పాబ్లోని కలిశాడు.

అతడితోబాటు కొందరు అనుచరుల్ని చంపి కాల్పుల్లో తనూ చనిపోయాడు. ఢిల్లీలో సాదూభాయ్, అమెరికా వచ్చిన సాదూభాయ్ ఇద్దరూ ఒక్కరేనా వేరువేరాన్నది ఇంకా నిర్ధారణ కాలేదు.

అయితే ఢిల్లీలో చనిపోయిన సాదూభాయ్ తిరిగి బ్రతికాడో లేదోగాని అలాంటి సంఘటనే ఇక్కడ కొలంబియాలోనూ చోటుచేసుకుంది.

చచ్చిన చింపాంజీ ఐదుగంటలతర్వాత బతికింది.

ద్వారా పీటర్ బిలియన్స్ సంపాదించాడు. ఇప్పుడు అవన్నీ తనవే. ఇక తనకి అడ్డేముంది అనుకుంది.

సాదూభాయ్ తమ ఇంట్లో వారం రోజులున్నాడు. అతడిమీద మోజుపడిందిగాని తన కోరిక తీర్చకుండానే వెళ్ళిపోయాడతను.


అయినా ముచ్చటపడి సాదూభాయ్‌కి తెలీకుండా అతడ్ని ఫోటోలు తీసి దాచుకుంది. ఆ ఫోటోలను పోలీసులకు అందజేస్తే మిస్టరీ వీడిపోతుంది.

ఇచ్చేద్దామనే అనుకుందికాని వెంటనే ఆప్రయత్నం విరమించుకుంది.... పోయినవాళ్ళు ఎలాగూ పోయారు. ఫోటోలు ఇచ్చి పోలీసులను ఇంటిదాకా

చిలిపి

చిన్నపిల్లలు 'కేరింతలు' కొడతారు దేనికి?
అమ్మానాన్నలు అరుచుకొంటుంటే, అవి పక్కింటివాళ్ళకు వినిపించకుండా!

మనుషులు పెరిగినా మనుషులు తీయించుకున్న ఫోటోలు పెరగవు ఎందుకని?
భోజనం పెట్టకుండా గోడకు వ్రేలాడదీస్తారుగనుక.



ఇండ్లలో అటకలెందుకు?
ఆడవాళ్ళ ఆస్తులు దాచుకొనేందుకు.

నాకు జలగండం ఉందిట?
భయపడకు, మనం వున్నది రాయలసీమగా.

వయసొచ్చిన అబ్బాయికి గడ్డం మీసాలొస్తాయి. మరి అమ్మాయికి?
ఓణీలు, చీరలూ.

గతించినదానికోసం ఎందుకు? భవిష్యత్తు గురించి ఆలోచించమని చెప్పినా విననివారెవరు?
చిత్రకారులు.

'మా తాతలు నేతులు త్రాగారు. మా మూతులు వాసన చూడండి' ఈ సామెత విన్నారా?
ఆ! మా ఊరి బోరింగ్ పైపులు చూస్తే ఈ సామెత గుర్తుకొస్తుంది.

కాబట్టి ఢిల్లీ గాంధీ ఆస్పత్రివద్ద జరిగిన సంఘటనల గురించి అమెరికాలోనూ తెలుసు.

ఇప్పుడు సమస్య ఏమంటే ఢిల్లీలో సాదూభాయ్ అనే స్మగ్లరు, డ్రగ్ మాఫియా లీడరు పోలీసు కస్టడీలో మరణించాడు. గాంధీ ఆస్పత్రి మార్చురీ విభాగం నుంచి అతడి శవం మాయమైంది.

అదే రాత్రి ఎయిర్ పోర్ట్‌లో అతను విమానం ఎక్కడం సి.సి. కెమెరాల్లో రికార్డ్ అయింది. మరణించిన పన్నెండు గంటల తర్వాత సాదూభాయ్ బ్రతికి ఆరాత్రే దేశంవదిలి పారిపోయాడన్నది పోలీసు వర్గాల ఆరోపణ. మార్చురీ నుంచి మాయమైన సాదూభాయ్ శవం, ఎయిర్‌పోర్ట్‌లో విమానం ఎక్కిన వ్యక్తి ఒక్కరేనా వేరు వేరా అన్నది ఇంత వరకు నిర్ధారణ కాలేదు.

ఇదలా ఉంచితే ఒక మనిషి మరణించిన పన్నెండుగంటలతరువాత బతికి తప్పించుకోవటం సాధ్యమా.... ఇది వైద్యశాస్త్రానికే సవాలుగా మారిన ప్రశ్న. ఇండియాలో పరిస్థితి అలా ఉంచితే - సాదూభాయ్ అనే

సాదూభాయ్ తలపెట్టిన కార్యాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేసి విధ్వంసం సృష్టించి వెళ్ళిపోయింది.

ఇందుకు మనవద్ద ఉన్న వీడియో క్లిప్పింగులు ఫోటోలే నిదర్శనం. అందుకే ఇది నమ్మితీరాల్సిన నిజం.ఇలా మీడియాలోవస్తున్న వార్తలతో అమెరికా అంతటా ఇదే చర్చ. ఇదిలా వుంటే -

అక్కడ న్యూ వ్యాలీలో పీటర్ భార్య లూసీ కూడా టి.వి వార్తల్ని చూస్తూనే ఉంది. తన భర్త పీటర్ మరణంతో ఆమె విచారంతో కుంగిపోవాలి. కానిఅందుకు భిన్నంగా చాలా ఖుషీగా ఉంది.

పీటర్‌లాంటి క్రిమినల్‌తో తెగతెంపులు చేసుకోవాలన్న ఆలోచనలో ఉండగా వాడే పోయాడు. పీడాపోయింది. డ్రగ్స్

అవినీతిలో కూరుకున్న మీడియాతో కలిసి పనిచేసి వాటిచేత మాటలు పడాల్సిన అవసరం లేదు. -డొనాల్డ్ ట్రంప్
అమెరికా అధ్యక్షుడు



రప్పించుకోడమంటే కొరికితో తల గోక్కోవటం లాంటిది. అవసరమా? అందుకే ఏమీ తెలీనట్టు మౌనంగా ఉండిపోయింది లూసీ.

ఇలా అమెరికాలో, కొలంబియాలో సంఘటనల మీద వాదోపవాదాలు చర్చలు విశ్లేషణలు జోరుగా సాగుతూంటే ఇవేమీ తనకు సంబంధంలేనట్టు ఈ గందరగోళానికి కారకుడైన కార్తికేయ మాత్రం వినువీధిలో కొంగల బారుతో కలిసి ప్రశాంతంగా నికరాగ్వా దేశం దిశగా ఎగిరిపోతున్నాడు.

స్వామి సత్యానంద పంపించిన హంతకులిద్దరూ మరునాడే పర్లాకిమిడి చేరుకున్నారు. ఒక హోటల్లో స్టే చేశారు. ఆ ఇద్దర్లో ఒకడి పేరు కపాలి. రెండోవాడి పేరు ఛెళియన్. ఇద్దరూ తమిళనాడుకు చెందినవాళ్ళయినా నాలుగు భాషలు ధారాళంగా మాట్లాడగలరు గొంతులు కోయటంలోనూ, గన్ షూటింగ్‌లోనూ ఎక్స్‌పర్ట్‌లు.

ఆ రోజు సూర్యప్రకాశవర్మ, కృష్ణశాస్త్రిలను చంపి కార్తికేయ కష్టాలకు కారకులు వీళ్ళే. గతంలో ప్యాలెస్ సెక్యూరిటీ

గార్డ్స్‌గా పనిచేసిన అనుభవంవుందికాబట్టి ప్యాలెస్ అనుపాన్లు ఇద్దరికీ బాగా తెలుసు.

వచ్చినరోజే బయటనుంచి ఒక రౌండ్ తిరిగి చూసొచ్చారు. రాకుమారి మంచానపడ్డప్పట్నుంచి కోటలో మరమ్మతు పనులు నిలిచిపోయాయి.

ప్రస్తుతం కోట నిర్మానుష్యంగా ఉంది. బహుశా తన ప్రాణాలు తీసే శత్రువులెవరనే ధీమా కావచ్చు. రాజావారు దీని గురించి పట్టించుకున్నట్టు లేదు.

కోట అరక్షిత స్థితిలోనే ఉంది. మిలటరీ ప్రొటెక్షన్ ప్యాలెస్ వరకే పరిమితమై ఉంది. టైట్ సెక్యూరిటీ. అనుమతి లేకుండా ప్యాలెస్‌లో అడుగుపెట్టడం సాధ్యం కాదు. పోతే ఇక రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్‌గారికి ఓ అలవాటుంది.

గతంలో పనిచేసినవాళ్ళుగాబట్టి తమకు ఆ విషయం బాగా తెలుసు. ప్రతి ఉదయం ఆరు నుంచి ఏడుగంటలమధ్య కోటకు, ప్యాలెస్‌కు మధ్యనున్న గార్డెన్‌లో రాజావారు మార్నింగ్‌వాక్ చేస్తారు.

గతంలో స్వామి సత్యానంద యువరాణీవారికి వైధవ్యయోగం తొలగించే తాంత్రిక క్రతువు నిర్వహించింది ఇక్కడే. కోట గవాక్షంనుంచి గురిచూసి గన్‌తో షూట్ చేస్తే ఒక్క బుల్లెట్ చాలు రాజావారి ప్రాణం తీయటానికి. వచ్చిన పని సులువుగానే ముగించి వెళ్ళిపోవచ్చనిపించినా అవతల ఉన్నది మిలటరీ క్యాంప్ గాబట్టి తొందరపడకూడదు.

ఇదే ఆలోచనతో మూడురోజులు క్షుణ్ణంగా పరిశీలించారు హంతకులు ఇద్దరూ. కపాలికన్నా ఛెలియన్ కాస్త తెలివైనవాడు. కాని షూట్ చేసేది కపాలి.

"ఏరా. మనం ఏంచేసినా మొదటి షాట్‌కే ప్రాణం పోవాలి. అది మిస్సైందంటే మనం రిస్క్‌లో పడతాం" అంటూ హెచ్చరించాడు.

"మిస్సవటమా. పిచ్చోడా, ఈ కపాలి గురిపెడితే మిస్సవటం అంటూ ఉండదు" అంటూ తేలిగ్గా నవ్వేశాడు కపాలి.

నిజమే. కపాలి గురిపెడితే తప్పదు. కాని ఇలాంటి సందర్భాల్లో ఎయిమ్‌కన్నా టైం గొప్పది.

కపాలి టైం బాగుంటే గురి తప్పదు. కాని రాజవారి టైం బాగుంటే గురి తప్పుతుంది. లేదా తనే తప్పించుకుంటాడు. కాబట్టి జయాపజయాలు నిర్ణయించేది టైం. మనిషి కేవలం నిమిత్రమాత్రుడుమాత్రమే.

రాజావారిని అంతంచేయటానికి మరునాడు ఉదయాన్నే వాళ్ళు ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. అంటే వాళ్ళు ఇద్దరూ పర్లాకిమిడి వచ్చిన నాలుగో రోజు ఉదయం.

ఈలోపల స్వామి సత్యానంద ఏం జరిగిందంటూ రోజుకు మూడుసార్లు ఫోన్ చేస్తూనేవున్నాడు. ఆ రోజు తెల్లవారుజామునే వాళ్ళిద్దరూ హోటల్ రూమ్ ఖాళీ చేసి బయటపడ్డారు.

లగేజీ అంటూ పెద్దగా ఏమీలేదు వాళ్ళదగ్గర. చెరో చిన్న ఎయిర్‌బ్యాగ్‌లు మాత్రమే ఉన్నాయి. వాటిలో చెరో జతబట్టలు గన్‌పార్ట్‌లు ఉన్నాయి. ఎవరూ చూడకముందే చీకట్లమాటున వాళ్ళిద్దరూ కోటలో ప్రవేశించారు.

పెన్‌టార్చ్‌తో దారిచూసుకుంటూ ధూళిదూసరితో నిండిన మెట్లవెంట కోట తూర్పుభాగం రెండో అంతస్థులోని ఒక గదికి చేరుకున్నారు.

చీకట్లలో నిలబడి ప్యాలెస్‌ను గార్డెన్‌ను పరిశీలించారు. అక్కడి నుంచి షూట్ చేయటం చాలా అనుకూలం అనిపించింది.



డైలాగ్ లేకుండా ముఖంలో ఎమోషన్స్ పలికించటం అరుదైన టాలెంట్.

-మేఘన గుల్జార్, నటి

అక్కడికి ప్యాలెస్ పశ్చిమభాగంతోపాటు గార్డెన్ చాలా స్పష్టంగా కన్పిస్తుంది.

ప్యాలెస్ రెండో అంతస్థునుండి దిగువన గార్డెన్‌లోకి మెట్లున్నాయి. అక్కడే కూర్చుని కాస్త వెలుగు వచ్చేవరకు వెయిట్ చేశారు. అయిదున్నరగంటలకి తుపాకీ పార్టులు తీసి చకచకా బిగించారు.

అసెంబిల్ చేయగానే అది మూడు అడుగుల పొడవున పవర్‌ఫుల్ షాట్‌గన్‌గా రెడీ అయింది. దానికి బైనాక్యులర్ బిగించగానే షూటింగ్‌కి సిద్ధమైంది. డబుల్ షాట్ గన్ అది. వరసగా ఒకటి తర్వాత ఒకటిగా రెండుసార్లు షూట్ చేయొచ్చు.

గన్ లోడ్‌చేసి రాజావారి రాకకోసం ఎదురు చూస్తూ కూర్చున్నారు. సరిగ్గా 6.10 నిమిషాలకు డోర్ తెరుచుకుని ప్యాలెస్ బాల్కనీలోకి వచ్చారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్.

కండువా భుజాన వేసుకుని మెట్లవైపు కదిలారు. కపాలి గన్‌గురిచేస్తూ రెడీగా ఉన్నాడు.బైనాక్యులర్‌లో రాజావారి తలకు గురిచూస్తున్నాడు.

"తొందరపడి షూట్ చేయకు. ఆయన్ని గార్డెన్‌లోకి రానీ" హెచ్చరించాడు ఛెలియన్.

"పని పూర్తిచేసుకుని తొందరగా వెళ్ళిపోవాలని లేదురా నీకు ఇడియట్. ఎక్కడైతే ఏమి. మొదటి షాట్‌కే పుచ్చెలేచిపోవాలి. అంతే" అంటూ బైనాక్యులర్‌లో గురిచూస్తూ రాజావారి తలకు ఎయిమ్ చేసి షూట్ చేశాడు కపాలి.

అది సైలెన్సర్ బిగించిన గన్.

బుల్లెట్ నిశ్శబ్దంగా గాలిని చీల్చుకుంటూ దూసుకెళ్ళింది. క్షణమాగితే చాలు. అది రాజావారి తలను ఛిద్రం చేసేదే. కాని అంతలోనే ఒక విచిత్రం జరిగింది. గాలితెర వీచి రాజావారి కండువా భుజం నుంచి జారి కిందపడింది.

దాన్నందుకోవాలని రాజావారు పక్కకి వంగారు. ఆయన వంగటం ఏమిటి వెంట్రుక వాసి దూరంలో ఆయన తలమీదుగా దూసుకువెళ్ళిన బుల్లెట్ అవతల ప్యాలెస్ కిటికీ అద్దాన్ని భళ్ళున పగలగొట్టడం ఏమిటి ఒకేసారి జరిగింది.

అదిరిపడి తలెత్తి చూసిన రాజావారికి తమ కోట గవాక్షంవద్ద రెండు తలలు కనిపించాయి. ఒకడి చేతిలో గన్ ఉంది. రెండోసారి షూట్ చేస్తున్నాడు.

అంతే - ప్రమాదం గ్రహిస్తూనే మెట్లపైనుంచి ఎగిరి కిందకు దూకి సురక్షితంగా స్టెయిర్‌కేస్ వెనక్కు తప్పుకున్నారు. రెండో బుల్లెట్ మెట్లను తాకింది. సేఫ్‌గా మెట్ల వెనక్కి తప్పుకున్న మరుక్షణం తన సెల్ నుంచి మిలటరీ మేజర్‌కి ఫోన్ చేసి ఉప్పందించారు



'ముద్ర' నచ్చింది

'ముద్ర' సినిమాతో తన కెరీర్ ముద్రలు మారిపోగలవని ఆశపడుతున్నది లావణ్య త్రిపాఠి. ఇప్పటిదాకా అంతగా హిట్లుకొట్టలేకపోయిన ఈ అందాల రాక్షసి ఈ సినిమాపట్ల చాలా ఆశలే పెట్టుకున్నట్లు ఉంది.

నిఖిల్ సిద్ధార్థ్‌తో కలసి నటించేందుకు 'ముద్ర' చిత్రానికి సంతకాలు చేసింది. ఇది తమిళ సినిమా రీమేక్.

"ఇంతకుముందు నేను పోషించిన పాత్రలకు ఇది భిన్నమైనది. అందుకే స్క్రిప్టు వినగానే సంతకాలు చేసేశా" అని చెప్పింది.

రాజావారు. విన్న మరుక్షణం చీమలబారులా మిలటరీవాళ్ళు కోటవైపు పరుగులు తీశారు.

రాజావారు బయటికి రాగానే కాల్చి చంపాలని తిరిగి గన్ లోడ్ చేస్తున్నాడు కపాలి. ముంచుకొస్తున్న ప్రమాదాన్ని వాడు గమనించలేదు. కాని చెళియన్‌కి పరిస్థితి అర్థమైపోయింది. తన మాట వినకుండా టార్గెట్ అనువుగానిచోట ఉండగా షూట్ చేసి విఫలమయ్యాడు కపాలి. మరో ప్రయత్నానికిప్పుడు అవకాశం లేదు. వెంటనే కోటలోంచి బయటపడాలి.

చెళియన్ హెచ్చరించాక గాని కపాలి మిలటరీ రాకను గమనించలేదు. చాలా సులువుగా పనిముగించుకుని వెళ్ళిపోవచ్చునుకున్నారు. టైం బ్యాడ్.ఊహించని విధంగా ఇప్పుడు రిస్క్‌లో పడిపోయారు.

మిలటరీ రౌండప్ చేయకముందే కోటలోంచి బయటపడాలి... కాలికొద్ది వచ్చిన దారినే కిందకు పరుగుతీశారు ఇద్దరూ. బట్ టూ లేట్. అప్పటికే అటు ఎంట్రన్స్‌ని కవర్ చేసేశారు పదిమంది జవాన్లు. వెనుతిరిగి మరో మార్గంవైపు దూసుకు వెళ్ళారు. అక్కడా జవాన్లు చేరిపోయారు.

కోటలో హంతకులు ఇద్దరూ అటూ ఇటూ పరుగులుతీసేలోపలే మిలటరీ కోట ప్రధాన మార్గాలన్నిటినీ కవర్ చేసేసింది. దాంతో దారులన్నీ మూసుకుపోయాయి. తాము ఆత్మహత్య చేసుకోవాలి లేదా మిలటరీకి లొంగిపోవాలి. మరో దారిలేదు.

కోటను కవర్ చేసిన మిలటరీ మరోక్షణమైతే లోన జొరబడి కాల్పులు జరిపి వాళ్ళిద్దర్నీ చంపేసి ఉండేది. కాని రాజావారు ఈ కోటను తమ వంశ చిహ్నంగా భద్రంగా ఉంచాలి అని కోరుకుంటున్నారు.

మరమ్మతులు కూడా కొంతమేరజరిపించారు. కాల్పులు జరిపితే కోట దెబ్బతింటుంది. కోటకు నష్టం వాటిల్లకూడదు. లోపలి ఇద్దర్నీ ప్రాణాలతో బంధించాలని రాజావారి ఆర్డర్. కాబట్టి మిలటరీ సంయమనంపాటిస్తోంది. లౌడ్ స్పీకర్లో మిలటరీ మేజర్ లోపలి హంతకుల్ని లొంగిపోవలసిందిగా హెచ్చరిస్తున్నాడు.

లోపల కపాలి, చెళియన్‌లు దిక్కుతోచక కూర్చునుంటే ఈ లోపల స్వామి సత్యానంద నుంచి ఏం జరిగిందంటూ ఫోన్. ఒక నిశ్చయానికి వచ్చేసి ఫోన్ లిఫ్ట్ చేశాడు కపాలి.

"క్షమించండి స్వామి. పని పూర్తికాలేదు. టార్గెట్ మిస్సయింది. మిలటరీ మమ్మల్ని చుట్టుముట్టింది. వేరే దారిలేక మేం లొంగిపోతున్నాం. మీపేరు బయటకు రాదు. మామీద విశ్వాసం ఉంచండి. ఇక ఫోన్ చేయొద్దు. మా సెల్‌ఫోన్‌లు నాశనం చేస్తున్నాం..." అంటూ లైన్ కట్ చేశాడు.

తర్వాత సెల్‌ఫోన్లు, సిమ్‌లను చితగ్గొట్టి నాశనం చేసి కోటలో తలో మూలకు విసిరేశారు.

చేతులు పైకెత్తి కోటలోంచి బయటకు వచ్చి మిలటరీకి లొంగిపోయారు.

పక్షి జీవనమే విలక్షణమైన జీవనం.

వాటి కూతలు వేరుగా ఉన్నట్టే ఒక్కో జాతి పక్షిది ఒక్కో విధమైన జీవన విధానం. ముఖ్యంగా కొంగల గురించి చెప్పుకోవాలి. ఇవి వలసజాతి పక్షులు. ప్రతి సంవత్సరం ఇవి ఆ యా కాలాల్లో ఆ యా ప్రాంతాలకే వలసపోతూవుంటాయి. ఒకే మార్గంలో ప్రయాణం చేస్తూంటాయి.

దారి తప్పటమంటూ ఉండదు. వాటి జ్ఞాపకశక్తి అమోఘం... కొంగల్లో అనేక రకాలు వున్నాయి. ఎక్కువగా ఇవి రష్యాలోని సైబీరియా ప్రాంతం నుంచి వేల కిలోమీటర్ల సుదూర ప్రాంతాలవరకు వలస వస్తుంటాయి. పగలంతా ఆహార అన్వేషణ, విశ్రాంతి. రాత్రిపూట వినువీధుల్లో ప్రయాణం. వలస సమయంలో ఇవి చాలా జాగ్రత్తలు తీసుకుంటాయి. కార్తికేయ చేరిన కొంగలగుంపు వినువీధిలో చాలా ప్రశాంతంగా ప్రయాణం చేస్తోంది. ఇప్పుడవి వెళుతోంది వలస కాదు. ఆహారాన్వేషణ.

కాళ్ళు వెనక్కిపెట్టి మెడ పొడవుగా చాపి విశాలమైన రెక్కలతో గాలిని వెనక్కి తోస్తూ,సుశిక్షితులైన సైనికుల్లా బారులుతీరి శరవేగంతో సాగిపోతున్నాయి. విమాన ప్రయాణంలో వినువీధిలో ఉన్నప్పుడు తను కిందికి భూమివైపు చూస్తూ చాలా థ్రిల్‌గా ఫీలయ్యేవాడు. ఇప్పుడు విమానం లేదు.

విమానం విండో లేదు. నేరుగా ఆకాశమార్గం నుంచే కిందకు చూస్తూ అద్భుతంగాఫీలవుతున్నాడు. కొండలు కోనలు నదులు అడవులు జనావాసాలు సిటీలు అన్నిటినీ దాటిపోతుంటే అదో వింత అనుభూతి. అంతా ఒక కలగా ఉంది.

సుమారు మధ్యాహ్న సమయానికి కొంగలన్నీ ఒక పెద్ద మడుగు ప్రాంతాన్ని చేరుకుని నేలకు వాలాయి. వాటితోపాటు కొంగరూపంలోని కార్తికేయా కిందికొచ్చాడు. తనకీ ఆకలివేస్తోంది.

పుట్టిన ప్రతి ప్రాణికీ ఒక జీవనశైలి ఆహారపు అలవాట్లు ఉంటాయి. శరీరానికి శక్తికావాలంటేతినాలి. కొంగజాతి పూర్తిగా మాంసాహారి.

చేపలు, నత్తలు, క్రిమికీటకాలు దాని ఆహారం. అది మనలాగా ఆహారమును నమిలి మింగలేదు. ముక్కుతో పట్టుకుని గుటుక్కున మింగేస్తుంది అంతే. కొంగ శరీరం ఆశించే ఆహారం ఇదే.

దేహం కొంగదేగాని అందులో ఆత్మ మనిషిది. కాబట్టి ఛీ ఛీ పాడు అలవాటు వచ్చి చేపలను పట్టి మింగటం ఏమిటి అని చీదరించుకుంటే పొట్ట కాలుతుందని కార్తికేయకు తెలుసు.తను నికరాగ్వా గుహ చేరటానికి శక్తి కావాలి. రెక్కల్లో బలం కావాలి.

అందుకే మిగిలిన గుంపుతో కలిసి నీటికయ్యలు, మడుగుల్లో తిరుగుతూ చేపల్ని పురుగుల్ని మింగక తప్పలేదు. సాయంత్రం నాలుగు గంటలవరకు దొరికిన ఆహారం కడుపునిండా మెక్కి తమ గూళ్ళకు తిరుగు ప్రయాణమయ్యాయి కొంగలు. అవి చీకటి పడేలోపల గూళ్ళకు చేరుకుంటాయి.

వాటితో వెనక్కి పోలేదుకాబట్టి కార్తికేయ పరకాయ ప్రవేశం చేసిన కొంగ ఒంటిగానే వినువీధిలోకి లేచి ముందుకు ప్రయాణం సాగించింది.

ఇంకా ఉంది

పిల్లలకోసం తల్లి చేసుకునే సర్దుబాట్లకు త్యాగాలనే పెద్ద మాట వాడటం అనవసరం.

-కాజోల్ దేవగణ్, నటి



ఖాళీగా ఉండలేను

పని ఎక్కువైతే ఎవరైనా అలసిపోయామని చెపుతుంటారు, కాని అనుపమా పరమేశ్వరన్‌మాత్రం ఖాళీగా వుంటే అలసిపోతుందట. ఎప్పుడూ ఏదో ఒక పని చేతిలో వుండాల్సిందేనట.

"ఏ పనీ చేయడానికి లేకపోతే కనీసం అల్లరైనా చేయాల్సిందే. నేను చిన్నప్పటినుంచీ ఇంతే. సెట్‌లోకి అడుగుపెట్టానంటే ఎవరో ఒకరితో ఏదో ఒకటి మాట్లాడుతూనేవుంటా. కుదురుగా ఒక దగ్గర కూర్చోమంటే నావల్లకాదు" అంటున్న అనుపమ ప్రస్తుతం షూటింగ్‌లతో వెరీ బిజీ.



వారఫలం

మే 31 నుండి జూన్ 6, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మేషం: అశ్విని, భరణి, కృత్తిక 1వ పా. ఖర్చులు కొన్ని అంచనాలకు మించిన ప్రయోజనములను దీర్ఘకాలికంగా ఇచ్చేవిగా ఉంటాయి. కుటుంబమున నిరుత్సాహములతో కూడిన వాతావరణమును ఎదుర్కోవలసిరావచ్చును. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములలో సామాన్య ఉత్సాహములు కొనసాగుతాయి. ఆధిపత్య ప్రదర్శనలకు దూరంగా ఉండండి. ప్రయాణములను సౌకర్యవంతంగా పూర్తిచేసుకోగలరు.నూతన పరిచయములుంటాయి. ఆది, సోమ, బుధ వారములు అనువైనవి.



వృషభం: కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2పా. ఈ వారంలో స్వల్ప అనారోగ్యభావములుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది. బంధుమిత్రుల శుభవార్తలు ఉంటాయి.గతంలో పూర్తి అయ్యిందనుకొన్న పనిని తిరిగి పునఃప్రారంభించవలసిరావచ్చును. వృత్తి, ఉద్యోగాలలో అధికారులతో సంయమనం అవసరం. ప్రముఖులతో సంప్రదింపులు, సమావేశములు ఉంటాయి. వివాహయత్నములు ఉపకరిస్తాయి. వీరికి గురు, శుక్ర, శని వారములందు అన్నిటా ఆలోచనలు అవసరం.



మిథునం: మృగశిర 3, 4పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా. మీ పనులను స్వయంగా నిర్వహించుకోవాలి. శత్రుభావములు ఉన్నవారి అలజడులు మనోచింతనలను పెంచగలవు. నిల్వమొత్తం చేతికందగలదు. నూతన వస్తు, సంపాదనలకు ప్రాధాన్యతనిస్తారు. చెల్లింపులను పూర్తిచేసుకోగలరు. భ్రాతృవర్గం నుండి కొన్ని ఒత్తిడులను ఎదుర్కోవలసిరావచ్చును. నూతనపనులను చేపట్టుటకు ఆలోచనలు అవసరం.ఆది, సోమ వారాలలో అన్నిటా ఆలోచనలతో వ్యవహరించుకోవాలి.



కర్కాటకం: పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. ఈ వారంలో మీ జీవనమార్గంలో విజయాలు నమోదుచేసుకొంటారు. కుటుంబ వ్యక్తుల తీరు కొంత నిరాశాజనకంగా ఉండగలదు.ఊహించుకొన్న ఆర్థిక మొత్తాలు అందుతాయి. విమర్శించినవారినుండి సహకారములు పొందుతారు. కొన్ని కఠినమైన నిర్ణయములు తీసుకొని అమలుచేయగలరు. ఇష్టకార్యసిద్ధి ఉండగలదు. వివాదాలలో లౌక్యంతో సాగండి. మంగళ, బుధ వారములందు అన్ని విషయాలలో తగు మెలకువలు అవసరం.



సింహం: మఘ, పూర్వఫల్గుని,ఉత్తరఫల్గుని 1వ పా. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలు అనుకూలంగా సాగుటయేకాక మీకంటూ ఇమేజ్‌ని ఏర్పరచగలవు. కుటుంబంలో ఉత్సాహాన్ని పంచుకోగలరు. ఒత్తిడులు ఉండకుండా చూసుకోండి. బంధు మిత్రుల సమాగమములు ఏర్పడతాయి.మంచి ఆలోచనలు చేస్తారు. సమిష్టి కృషి సిద్ధిస్తుంది. ఆరోగ్యం, ఆర్థికం అనుకూలం. జీవనోపాధులు సిద్ధిస్తాయి. వివాహ యత్నాలు కొనసాగుతాయి. వీరికి ఆది, సోమ, బుధ వారాలు అనువైనవి.



కన్య: ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. వ్యతిరేక భావములున్నవారిని అదుపులో ఉంచగలరు. మీ ఊహలను నిజం చేసుకోగలరు. మీ అవసరాలకు తగిన సహకారాలు అందుతాయి. స్థిరత్వమునకు మార్గములు ఏర్పడతాయి. కుటుంబసభ్యులతో ఉత్సాహాలు పంచుకోగలరు. కొన్ని నిర్ణయాలను సాహసంతో చేస్తారు. గతం కంటే మంచి భవిష్యత్ సిద్ధిస్తుంది. గురు, శుక్ర, శని వారములు అనువైనవి.



తుల: చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. ఈ వారంలో సందేహబుద్ధిని వీడి మీ యత్నములను వేగవంతం చేయండి. మనోధైర్యములు సిద్ధిస్తాయి. ఆర్థికంగా సామాన్యతలు కొనసాగుతాయి. కృషికి తగిన ఫలితములు అందుతాయి. బంధుమిత్రుల రాకపోకలు ఇచ్చిపుచ్చుకోవడాలు ఏర్పడతాయి. వ్యవహార ఒప్పందములను అమలుచేయగలుగుతారు. ఆరోగ్య విషయంలో మంచి మార్పులు గోచరించగలవు. కొన్ని మీకు అనుకూల నిర్ణయములు ఏర్పడతాయి. వీరికి ముఖ్యమైన పనులు చేపట్టుటకు గురు, శుక్ర, శని వారాలు అనువైనవి.



వృశ్చికం: విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ఆటంకములు ఎదురవుతున్నా అనుకూలతలను ఏర్పరచుకోగలరు. మీ నిర్ణయాలకు కుటుంబంనుండి వ్యతిరేకతలు ఏర్పడు సూచనలున్నాయి. రావలసినవాటికై చేయు యత్నములందు ఓరిమితో వ్యవహరించుకోండి. స్థిరాస్తులపై ఏర్పడిన అనిశ్చితస్థితులు తొలగుట, ఋణ సదుపాయయత్నములు అనుకూలించుట వంటివి ఉంటాయి. అన్నిటా జాప్యముచే కొంత చికాకుతనము తప్పదు. ఈ రాశివారికి శని, ఆది, సోమ వారాలు అనువైనవి.



ధనుస్సు: మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. ఈ వారంలో మీరు ఊహించుకొన్న పనులను అనుకూలింపచేసుకోగలరు.అనుమానంగా తోచిన వ్యవహారములను, వ్యక్తులను పక్కనపెట్టి వ్యవహరించుకోగలరు. అవసరాలకు తగినట్లు ఆదాయములు ఉంటాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములు సాధారణతలతో సాగుతాయి. కొందరు ఈర్ష్యాద్వేషాలను బయటపెట్టగలరు. మనోనిశ్చయములతో సాగండి. నవగ్రహారాధనలు ఉపకరిస్తాయి. ఈ రాశివారు ముఖ్యమైన పనులు చేపట్టుటకు గురు, శుక్ర, శని, బుధ వారాలు అనువైనవి.



మకరం: ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. కోపావేశములు, పరుషపదజాల ప్రయోగములు ఉండకుండా మెలకువలు అవసరం. ఆర్థిక విషయాలలో ప్రణాళికాబద్ధంగా సాగగలరు. పెట్టుబడులలో, వాగ్దానములందు తొందరపడకుండా మెలకువలు అవసరం. బాధ్యతలను ఇతరులకు అప్పగించకండి. భాగస్వామికి వస్తు-ఆభరణములు ఏర్పరచగలరు. ఇతరులు గౌరవించుటలేదను భావములకు దూరంగా ఉండండి. శని, ఆది, సోమ వారములు అనువైనవి.



కుంభం: ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. స్థిరమైన ఆలోచనలతో సాగాలి. ఇతరులనుండి సాయం ఆశించకండి. వృత్తి, ఉద్యోగాలలో నూతన బాధ్యతలను స్వీకరించగలరు. కుటుంబవ్యక్తులతో సమిష్టినిర్ణయములు ఉండేటట్లు చూసుకోండి. ఆశాజనకంగా ఫలితాలుండాలంటే గట్టి కృషి అవసరం. గతంలో మిమ్మల్ని ఇబ్బందులకు గురిచేసినవారు తారసపడగలరు. హుందాతనంగా వ్యవహరించుకోండి. గురు, శుక్ర, శని, బుధ వారములు అనువైనవి.



మీనం: పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. బాధ్యతలు మానసిక ప్రవృత్తి ఒకటి అవ్వగలవు. కొత్త పనులు చేపడతారు. ఋణదాతల ఒత్తిడి ఉన్నా అధిగమించుకోగలరు. దంపతుల మధ్య ఏకీభావములు ఏర్పడతాయి. ఊహించినవ్యక్తులకోసం నిరీక్షణలు తప్పవు. సంతానం నుండి ఏర్పడ్డ సమాచారం ఎక్కువ ఆలోచింపచేస్తుంది. వివాహ, ఉద్యోగ యత్నీకులు శతరుద్రీయమును పారాయణ చేసుకోండి. వీరికి గురు, శుక్ర, శని, ఆది వారములు అనువైనవి.

ఉపకారం పొందినవారు మరువకూడదు,
ఉపకారం చేసినవారు గుర్తుంచుకోకూడదు.

చేబిపోకాలని ఉంది!

"నీకు ఉద్యోగం వచ్చిందమ్మా!"కాలేజీనుండి అప్పుడే వచ్చిన నాకు అమ్మ సంతోషంగా చెప్పింది.నేను నిర్లిప్తంగా విన్నాను."నీకు సెంట్రల్ గవర్నమెంట్‌లో జాబ్ వచ్చిందే!" నాన్న గొప్పగా చెప్పాడు. నేను విననట్లు ఊరుకున్నాను.

"నీకు రైల్వేలో ఉద్యోగం వచ్చిందే! అంతకన్నా ఏం కావాలి?" అంతకుముందే పెళ్ళిచేసుకున్న అక్క ఆనందంగా అంది.వినకుండానే కాలేజీ నుండి వచ్చిన అలసట తీర్చుకోవడానికి టవల్ తీసుకొని బాత్ రూమ్‌వైపు దారితీశాను.

ఆ ఉద్యోగం నాకు వస్తుందని తెలుసు! ఉద్యోగం చేయాలని లేదు. హాయిగా చదువు కోవాలని వుంది. ఇంకా ఇంకా చదువుకోవాలి. ఉన్నతవిద్యనభ్యసించి ఉన్నతశిఖరాలనధిరోహించాలి నాన్నకది ఇష్టం లేదు.

సూర్యప్రసాదరావు

సెల్ : 98851 56844

నాన్న రైల్వేలో టర్నర్‌గా పనిచేస్తున్నాడు. రైల్వే క్వార్టర్స్ లోనే నివాసం. ఇంటి అద్దె లేదు. చాలీచాలని గదులు, అరకొర సౌకర్యాలు.

ఐటిఐ చదివిన క్లాస్ ఫోర్ ఎంప్లాయీస్ క్వార్టర్స్ ఎలా ఉండాలో అలాగే ఉన్నాయి.వాళ్ళ కాలనీ మధ్యనే జీవితం. రైల్వేలైన్లకు దగ్గర ఉండడంతో రైల్వే చప్పుళ్ళకు అలవాటుపడిపోయాం. లైన్ల పక్కనే కాలకృత్యాలు తీర్చుకోవడం అలవాటైపోయింది.

అమ్మానాన్నలకు మేమిద్దరమే ఆడపిల్లలం! ఇంటర్మీడియట్ కాగానే అక్కకు మంచి సంబంధం వచ్చింది. అప్పుచేసి దాని పెళ్ళిచేసి భారం తొలగించుకున్నాననుకున్నాడు. అప్పుల భారం నుండి బయట పడాలని తహతహలాడసాగాడు.

అక్కకన్నా నేను నాలుగేళ్ళు చిన్నదానిని. స్టేషన్ దగ్గరలో ఉన్న ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో చదవడం ప్రారంభించాను. అందులో స్కౌట్స్ అండ్ గైడ్స్ బాలికల విభాగముంది.

'ద బెస్ట్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకర్త'గా రాష్ట్రపతి నుండి మెడల్ అందుకొన్న ఆ సమయం మరువ రానిది... మరచిపోనిది!

ఆ అమృతపు చినుకులే నా జీవితానికి మార్గదర్శకాలైనాయి. ఇంతలో ఇంటర్ పూర్తయింది. మంచి మార్కులు సాధించడంతో రూపాయి ఖర్చులేకుండా డిగ్రీ చదివే అవకాశం లభించింది.

సరిగ్గా అప్పుడే రైల్వేలో గ్రేడ్ 'డి' ఉద్యోగాల కోసం అప్లికేషన్‌లు వచ్చాయి. పదవ తరగతి కనీస విద్యార్హతరైల్వేలో పనిచేసేవాళ్ళకు రిజర్వేషన్ ఉంది. అమ్మా నాన్న నన్ను అప్లై చేయమన్నారు. ససేమిరా చేయనన్నాను. అప్లికేషన్ పూర్తిచేయించి పట్టుకు వచ్చాడు. నేను సంతకం పెట్టనన్నాను.

"అమ్మా! నాకు అబ్బాయివైనా... అమ్మాయివైనా నువ్వే! అప్లికేషన్ పంపిద్దాం. ఉద్యోగం వచ్చినప్పుడు చూద్దాంలే!" నాన్న భరోసా ఇచ్చాడు.

అయిష్టంగానే సంతకం పెట్టాను. ఆ ఉద్యోగం వస్తుందని నాకు తెలుసు. నాకు పదవ తరగతిలో డిస్టింక్షన్ మార్కులొచ్చాయి. పైపెచ్చు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో విశిష్ట సేవాపతకం లభించింది.

ఉద్యోగం రాకూడదని పదేపదే భగవంతుడిని ప్రార్థించాను. ఆ విషయం తెలిసి నా క్లాస్‌మేట్ ఉచిత సలహా ఇచ్చింది.

"మన స్కౌట్స్‌మాస్టర్ జాతకాలు చూస్తారట. పుట్టినతేదీ సమయం చెబితే జాతకచక్రం గీసి జరగబోయే శుభాశుభాలు చెబుతారట. నువ్వూ చెప్పించుకోవే!"అంది. ఓ రోజు డ్రిల్ అయిపోయినతర్వాత ఇద్దరం ఆయన దగ్గరకు వెళ్ళాం.


నా క్లాస్‌మేట్ విషయం వివరించింది. ఆయన నా జన్మతేదీ వివరాలు అడిగి తీసుకున్నారు. రెండ్రోజుల తర్వాత విషయం చెబుతానన్నారు.

మూడురోజుల తర్వాత డ్రిల్ అయిపోయినతర్వాత ఆయనే పిలిచారు."మాస్టారూ! నా డిగ్రీ చదువు కొనసాగుతుందా?" ఆదుర్దాగా అడిగాను."నువ్వు డిగ్రీ చదువు పూర్తి చేయలేవు!"ఖచ్చితంగా చెప్పారు.

"పెద్దచదువు చదవాలని ఆశగా ఉంది మాస్టారూ!" అంటూ నా క్లాస్‌మేట్ వివరించింది.



₹10,000 బహుమతి కథ



"సునంద ఖచ్చితంగా పెద్ద చదువే చదువుతుంది. కానీ ఇప్పుడు కాదు. అంచెలంచెలుగా చదువు కొన సాగిస్తుంది" సాలోచనగా నావైపు చూసి అన్నారు.

"ఉద్యోగం రాదు గదా... మాస్టారూ!" మరింత ఆశగా అడిగాను.

"ఖచ్చితంగా వస్తుంది.నువ్వు జాయిన్ అవుతావు. ఇప్పుడే నీ జాతకంలో గురు మహర్దశ ప్రారంభమైంది. గురువు శుభాలని ఇస్తాడు. కష్టాలెన్ని ఉన్నా చివరకు అత్యున్నత దశకు తీసుకువెళ్తాడు.

ఈ దశ పదునాలుగు సంవత్సరాలవరకు ఉంటుంది. నువ్వు చాలా గొప్పదానివి అవుతావమ్మా... సునందా!" ఆశీర్వదించారు.

ఫ్రెషప్ అయివచ్చేసరికి అంతా స్నాక్స్, టీ తో సిద్ధంగా ఉన్నారు."చూడరా! సునందా!ఉద్యోగమే మిటో... పోస్టింగ్ ఎక్కడో!" నాన్న అన్నారు.

"ఎంత జీతమొస్తుందో... ముందు చెప్పమ్మా!" అమ్మ ఆదుర్దాగా అడిగింది."బోనస్‌లవీ ఉన్నాయో... లేదో" అక్క నసిగింది. అపాయింట్‌మెంట్ లెటర్ చదివి గుండె పగిలేలా ఏడ్చాను.

అపాయింట్‌మెంట్ అక్కడే ఇచ్చారు. ఉద్యోగం రైల్వే క్యాంటీన్‌లో చేయాలి.వేలాది పాత్రలు తోమాలి. క్యాంటీన్ పరిసరాలు శుభ్రం చేయాలి. తోటమాలి పని కూడా అదనంగా చేయాలి. ఎనిమిది గంటల డ్యూటీ ఉంటుంది.

డిగ్రీ చదివే నేను చేయాల్సిన పనులు అవి. ఉద్యోగం చేయనని భీష్మించి ఇంట్లోనే కూర్చున్నాను. మూడు రోజులు కాలేజీ మానేశాను. నేను ఉద్యోగంలో జాయిన్ అవడానికి పదిహేను రోజుల టైమ్ ఇచ్చారు. ఇంట్లోవాళ్ళు నాపై సత్యాగ్రహం ప్రారంభించారు. మానసికంగా, భౌతికంగా వేధించారు. గత్యంతరం లేక ఉద్యోగంలో జాయిన్ అయిపోయాను.

మొదటిరోజు వేలాది పాత్రలు తోముతున్నప్పుడు జాతకాన్ని తిట్టుకున్నాను. 'ఇదేనా... నా జాతకంలో ప్రారంభమైన గురుమహర్దశ'- కారుచీకటిలో కాంతి రేఖలా చిన్న ఉపకారం లభించింది.

నాకు తోడుగా పదవ తరగతి చదివిన రమ్య అనే మరో అమ్మాయి జాయిన్ అయింది. నాకంటే రెండేళ్ళు చిన్నది. ఆమె రోజూ మురికివాడల నుండి వస్తోంది. నన్ను 'అక్కా' అని పిలుస్తుంది. పనిలో చేదోడువాదోడుగా ఉంటుంది. చదువుకున్న దానినని అభిమానంగా, గౌరవంగా చూస్తోంది.

చిన్నప్పుడెప్పుడూ వినే ప్రబోధగీతం జ్ఞప్తికివచ్చింది. 'కష్టాలకోర్చుకున్ననే సుఖాలు దక్కునో... ఈ లోక మందు సోమరులై ఉండకూడదు. పవిత్రమయిన ఆశయాల మరువకూడదు'

సంవత్సరంపాటు లభించిన జీతంతో, బోనస్‌తో అక్క పెళ్ళికై నాన్న చేసిన అప్పుల్లో అధికశాతం తీర్చివేశాను. ఆర్థికంగా వెసులుబాటు కలిగింది.కొద్ది మొత్తాలను జమ చేయడం ప్రారంభించాను.

'నువ్వు బాగా చదువుతావు... అత్యున్నతస్థానం అందుకుంటావు' స్కౌట్ మాస్టర్ మాటలు వెంటాడ సాగాయి. అప్పుడే షిఫ్ట్ సిస్టమ్ వచ్చింది. ఆదివారాలు సెలవువచ్చేలా ప్లాన్ చేశాను.

మళ్ళీ చదువు కొనసాగించాను. మహిళా కళాశాలలో బియ్యే, సోషియాలజీ, సోషల్‌వర్క్‌లో అడ్మిషన్ సాధించి దూరవిద్యలో చదువు ప్రారంభించాను. అందులో కూడా ఫస్ట్ క్లాస్ సంపాదించాను.

సోషల్ స్టడీస్‌లో ఎమ్.ఎ. చేయడానికి అన్వేషణ ప్రారంభించాను. అప్పుడే తెలిసింది 'టిస్' అనే సంస్థ ఒకటి బాంబేలో ఉందని.

సామాజిక సంబంధాలపై అధ్యయనం చేయడానికి, పై చదువులు స్కాలర్‌షిప్‌పై చదవడానికి బాంబేలో 'టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ స్టడీస్ పేరుతో ఓ అంతర్జాతీయ విద్యాసంస్థ ఉందనీ... దాని పేరే 'టిస్' అనీ అందులో ప్రవేశంకోసం జాతీయ స్థాయిలో ఎంట్రన్స్‌టెస్ట్ రాయాలని అర్థమైంది.

అందులో అడ్మిషన్ కోసం అప్లికేషన్ పంపించాను. ఈలోపు నాతో క్యాంటీన్‌లో పనిచేసే రమ్య ఓ సహాయం అర్థించింది.

"అక్కా!నువ్వు చదువుకున్నావు గదా!మా మురికివాడలోని పిల్లలకు రాత్రిపూట చదువు చెప్పగలవా! నేను నీకు క్యాంటీన్‌లో సహాయం చేస్తాను"

నాకీ సలహా బాగుందనిపించింది.

వారానికి నాలుగురోజులు ఆ వాడలకు వెళ్ళేదాన్ని. అక్షరజ్ఞానం కలిగించేదానిని. ఆరోగ్యజ్ఞానం ఇచ్చే దానిని. అక్షరాలు నేర్చుకున్నవారికి పుస్తకజ్ఞానమివ్వాలి. అదే సమయంలో నాతోపాటు అర్ధాంతరంగా డిగ్రీ చదువు మానివేసి పార్ట్‌టైమ్ ఉద్యోం చేసుకుంటున్న నరేశ్ కలిశారు. దూరవిద్యలో సహవిద్యార్థి అయి నాడు. అతడికి విషయం వివరించి సహాయ సహకారాలు అందుకున్నాను.

మేము ముగ్గురం పొదుపు చేసిన డబ్బుతో తెలుగువాచకాలు కొన్నాము. కాపీరైటింగ్ పుస్తకాలు అందించాము. క్రమంగా ఆ వాడల్లో విజ్ఞానకాంతులు ఉదయించనారంభించాయి.

ఆరోగ్యరేఖలు విచ్చుకోసాగాయి. 'టిస్'లో ఎమ్.ఎ. చదవడానికి, స్కాలర్‌షిప్‌పై చదవడానికి సీటు రావడం ఒకవైపు ఆనందాన్నిస్తే... ఉద్యోగాన్ని వదులుకోవల్సిరావడం విషాదం మిగిల్చింది.

"నేను ఉద్యోగం మానేస్తున్నాను నాన్నా! బాంబే వెళ్ళి చదువుకోవాలి!" ఇంట్లో బాంబ్ పేల్చాను.

"నువ్వు ఉద్యోగం మానడానికి వీలులేదు!" నాన్న ఖచ్చితంగా అన్నాడు.

"నేను చదువుకోవడానికి వెళ్తున్నాను!" నిశ్చయంగా అన్నాను.

"అది చదువుకోవడానికి కాదమ్మా... బాంబే వెళ్తున్నదీ... ఎవరితోనో లేచిపోవాలని చూస్తోంది" అక్కనా నెత్తిన అభాండం వేసింది.



ఇంతలో చుట్టుపక్కల ఆడవారంతా పోగైనారు.

"నిజమేనమ్మా! ఎవరితోనో మీ అమ్మాయి తిరుగుతోంది!"

"అవన్నీ నిజమేనమ్మా! అన్ని విషయాలలో ఒక స్నేహితునిగా నాకు సహాయం చేస్తున్నాడు. చదువులో సాయపడుతున్నాడు. మురికివాడల అభివృద్ధికి తోడ్పడుతున్నాడు. అలాంటి మా స్నేహానికి కామం రంగు అద్దకండి!" కస్సుమన్నాను.

విషయం వివరిస్తూ కళ్ళనీళ్ళు పెట్టుకున్నా.

అయినా వాళ్ళకు కనికరం కలుగలేదు.

నా ముఖాన్నే వీధి తలుపులు వేసేశారు.

"పోవే! నీకు కావలసినవాళ్ళతో లేచిపోవే!" బయటకు గెంటేశారు. ఈసారి ప్రబోధగీతం మరో చరణం జ్ఞప్తికి వచ్చింది.

'గాఢాంధకారమలముకొన్న భీతి చెందకు...

సందేహపడక వెలుగుచూసి సాగు ముందుకు.

నిరాశలోన జీవితాన్ని క్రుంగదీయకు... క్రుంగదీయకు...

రెండు సంవత్సరాలు రెండు రోజుల్లా గడిచిపోయాయి. డిగ్రీ ప్రదానోత్సవ స్నాతకోత్సవ సభలో అమ్మానాన్నల ప్రక్కనే కూర్చున్నాను.

"మిస్ సునందను గోల్డ్‌మెడల్ అందుకోవడానికి వేదికమీదకు ఆహ్వానిస్తున్నాము"

ఆ స్వాగత వచనాలకు ఇహంలోకి వచ్చేశాను. వేదిక మెట్లు ఎక్కడం ప్రారంభించాను.

"ఎక్కడో ఆంధ్రప్రదేశ్‌లో మారుమూల రైల్వే కాలనీలో జన్మించి రైల్వేక్యాంటీన్‌లో వేలాది పాత్రలు తోముకుంటూ తెలుగు తప్పితే ధారాళంగా మాట్లాడ లేని మిస్ సునంద ఇక్కడకు వచ్చిన తరువాత చాలా తపనపడింది. కష్టపడింది. ఇంగ్లీష్ మాట్లాడటం అభ్యసించింది. మాటలు నేర్చింది.

వాక్యాలు అల్లుకొంది. స్పోకెన్ ఇంగ్లీష్‌లో ప్రవేశం



సారూప్యం ఉంది

నేల టిక్కెట్‌తో కెరీర్‌ను నింగికి ఎగిరింపజేసే ప్రయత్నంచేసింది మాళవిక శర్మ. సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చాక, సెట్స్‌లోని తొలి అనుభవాన్ని గుర్తుచేసుకున్నది.

"ఇది నా తొలి చిత్రం కావడంతో చాలా నెర్వస్‌గా ఫీలయ్యా. సరైన డిక్షన్‌కోసం, ఆ ప్రక్రియలో టెన్షన్ పడ్డాను. తర్వాత తెలుగు పాఠాలు నేర్చుకుంటూ మెరుగయ్యాను. భాష కొత్తదే అయినా శక్తివంచన లేకుండా కృషిచేసి విజయం సాధించాను. పాత్రకు, నా నిజతత్వానికి సారూప్యం ఉంది.

మేకప్ కనీసమాత్రంగా చేసుకుని, సినిమా అంతా పోనీటెల్ ధరించా. రవితేజ ఎనర్జీ లెవల్స్ అద్భుతం" అంటూ ఎగ్జయిటింగ్‌గా చెప్పింది.

జాతీయ రహదారుల నిర్మాణానికి నిధుల కొరత లేదు. సాంకేతికతతో సకాలంలో పూర్తిచెయ్యాలి.

-నితిన్ గడ్కరీ, కేంద్రమంత్రి

సంపాదించి ధారాళమైన ధార సాధించింది.

ఇంగ్లీష్ తప్పితే మాట్లాడలేని దేశం నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులతో కలిసిపోయింది. ఆమె చురుకుదనం, క్రమశిక్షణ, సమయపాలన, కర్తవ్య నిర్వహణ పట్ల దీక్ష ఆమెను విద్యార్థినాయికగా తీర్చిదిద్దింది. మురికివాడల ఉద్ధరణలో, ఆదివాసీల సామాజిక అభివృద్ధిలో ప్రధానపాత్ర వహించింది.

డెబ్బై అయిదేళ్ళ బాంబే 'టిస్' చరిత్రలోనే మొట్టమొదటి విద్యార్థినాయికగా రెండు సంవత్సరాలు రికార్డు సృష్టించి బంగారుపతకానికి అర్హత సాధించింది. నన్ను సభకు పరిచయం చేసిన ఆ సంస్థ డైరెక్టర్ అభినందనలు అమ్మానాన్నల కళ్ళవెంట ఆనందబాష్పాలు తెప్పించింది.

అమ్మానాన్నలు మనస్ఫూర్తిగా ఇంటికి ఆహ్వానించారు. "అమ్మా! నాకు ఉద్యోగం వచ్చిందే!" నెలరోజుల తరువాత నేనే ఆనందంగా అన్నాను.

"ఎక్కడమ్మా!" అమ్మానాన్నలు ఒక్కసారే సంతోషం వ్యక్తం చేశారు.

"ఆస్ట్రేలియాలో వజ్రపుగనులు త్రవ్వకం జరిగే ప్రాంతంలోనమ్మా!" అన్నాను.

"జీతం ఎంత వస్తుందమ్మా?" ఈసారి నాన్నే ఆత్రంగా అడిగారు.

"మన కరెన్సీలో సుమారు ఐదు లక్షల రూపాయలు నాన్నా... నెలకు!" అన్నాను. నాకంటే అమ్మానాన్నే ఎక్కువ సంతోషించారు.

"అక్కడ గనులలో పనిచేసేటువంటి కార్మికుల సంక్షేమం చూడాలమ్మా! వాళ్ళకు చదువు చెప్పాలి! పరిసరాల పరిశుభ్రత నేర్పాలి! ఎలా జీవించాలో తెలియనివాళ్ళకు ఎలా జీవించాలో నేర్పాలి!" చేయవలసిన పనులు చెప్పాను.

"మంచిదమ్మా! వెళ్ళిరా!" అమ్మానాన్న ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. స్కాట్ మాస్టర్ చెప్పిన గురుమహర్దశ జ్ఞాపకమొచ్చింది. ఉచ్ఛదశలోకి నా భవిష్యత్ వెళ్ళబోతోందని అర్థమైంది.

సంవత్సరం గడిచిపోయింది. అక్కడ పెద్దగా ఖర్చు లేకపోవడంతో భారీగా పొదుపుచేయగలిగాను. రెండవసంవత్సరం జరుగుతుండగా మనదేశంలోని మురికివాడల పిల్లలు జ్ఞాపకమొచ్చారు. కారణం రమ్య రాసిన మొదటి ఉత్తరం-

"అక్కా! ఇక్కడ మురికివాడల్లో పిల్లలు దుర్భరపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. పోషకాహార లోపంతో చాలామంది చనిపోతున్నారు. రోగాల బారినపడి ఎందరో అసువులు బాస్తున్నారు.

వాళ్ళకు కొద్దిపాటి సహాయం చేసే 'చేయూత'

సంస్థలో పనిచేస్తున్నాను. వాళ్ళకు ఏమైనా చేయాలక్కా! వాళ్ళను బ్రతికించుకోవాలి. నీకున్న చదువు, సేవాగుణం వాళ్ళనురక్షించగలుగుతాయి. ఆ సంస్థ నష్టాలలో నడుస్తోంది. నాయకత్వం వహించేవారు లేరు. ఆర్థికంగా ఆదుకునేవారు దొరకడంలేదు. నువ్వు మాత్రమే బాధ్యత తీసుకోగలవు!"

మొదటి ఉత్తరం పెద్దగా స్పందన కలిగించలేదు. నెలకోసారి ఆరునెలలపాటు రమ్య రాసిన ఉత్తరాలు స్పందన కలిగించాయి. దానికితోడు నరేశ్ పంపే ఈమెయిల్స్, మెసేజెస్ ప్రభావం చూపించాయి.

రెండవ సంవత్సరం పూర్తవుతుండగా ఆస్ట్రేలియాలో ఉద్యోగానికి రాజీనామా చేసి ఇండియా వచ్చేశాను. అప్పటికి ఆర్థికస్తోమత పెరిగింది. పెట్టుబడి పెట్టగల సామర్థ్యం కలిగింది. వ్యవహారదక్షత రెండింతలైంది.

మురికివాడలను అభివృద్ధి చేయగల ప్రణాళికడలను తయారుచేసుకోగలిగాను.

"ఇంకో రెండు సంవత్సరాలు ఉద్యోగం చేస్తేకోట్లు కూడబెట్టేదానివి కదమ్మా!" నాన్న అంటే,

అమ్మ మరో ఆశ వ్యక్తం చేసింది."అక్కడ కూడా నీకు మరో విశిష్ట సేవాపతకం లభించేది గదా!"

"లేదమ్మా! సంపాదించింది చాలు!అక్కడ వాళ్ళకు సేవ చేయడంకంటే ఇక్కడి మురికివాడల పిల్లలకు సేవచేయడం ముఖ్యమనిపించింది.

అందుకే ఇండియా వచ్చేశాను. నరేశ్, రమ్యల సహాయ సహకారాలున్నాయి" ధీమాగా అన్నాను.

"ఐతే ఆ నరేశ్‌గాడితో లేచిపోతున్నావని అందరూ అనరూ!" అక్క అక్కసుగా అంది.


"ఎవరేమనుకున్నా ఫరవాలేదక్కా! నా డబ్బు... నా ఇష్టం... ఉద్యోగం నా ఇష్టం! నేను అనుకున్నదే చేస్తాను! చేస్తాను!" ఖచ్చితంగా చెప్పాను.

అంతకుముందే కలిసిన స్కాట్ మాస్టర్ మాటలు ఉత్సాహం కలిగించాయి.

"నీ జాతకంలో గురుమహర్దశ అత్యున్నతస్థాయికి చేరుకునే సమయంఆసన్నమైంది.వెనుదిరిగిచూడకు. నువ్వు పెద్ద సమాజసేవకురాలివవుతావు. ఎందరికో ఆశ్రయం కల్పిస్తావు. ఎందరికో జీవనోపాధి చూపిస్తావు. గో ఎహెడ్!"ఆయన భుజం తట్టారు.

నేనేమీ గాలిలో దీపంపెట్టి 'దేవుడా.. నీదే భారం' అనడం లేదు. నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. మానవప్రయత్నం చేస్తున్నాను.

'చేయూత' సంస్థ యాజమాన్యం చేపట్టాను. నరేశ్, రమ్యలను భాగస్వామ్యులుగా చేసుకున్నాను.మా పట్టణం చుట్టుప్రక్కలనున్న మురికివాడలను చైతన్యపరిచే కార్యక్రమం ప్రారంభించాను. ఐదువందలమంది పిల్లలను దత్తతతీసుకున్నాం. వారికి పునరావాసం కల్పించాం.



ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్న భావన ప్రజలలో బలంగా వుంది.
-యశ్వంత్ సిన్హా, మాజీ కేంద్రమంత్రి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల పర్యవేక్షణలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాం. ఎందరో దాతలు తమ వంతు సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. సామాజిక స్పృహగల సినీతారలు సైతం ఎందరో మా 'చేయూత'కు గ్లామర్‌సహిత విరాళాల సేకరణకు చేయూతనిచ్చారు.

గొప్ప కోరిక

కోరికలకేం- ఎవరికైనా కొండెక్కి వుంటాయి. గౌరవం ఫేమ్, బాలీవుడ్ తార యామీగౌతమ్ అటువంటి కోరికలనే వెల్లడించింది.

ఎవరి బయోపిక్‌లో నటించాలని ఉందన్న ప్రశ్నకు మెరిసే కళ్ళతో జవాబిచ్చింది.

"ఆస్ట్రోనాట్ కల్పనా చావ్లా పాత్ర చేయాలని ఉంది. తన బయోపిక్ కనుక తీస్తే, అందులో నటించాలన్న కోరిక ఉంది. హీరోయిన్ మధుబాల బయోపిక్‌లోనూ నటించాలని ఉంది.

వాళ్ళిద్దరూ తమ తమ రంగాల్లో చూపిన ప్రతిభ ప్రభావం నాకెంతో స్ఫూర్తిగా, గొప్పగా కనపడుతుంది" అని చెప్పింది యామీగౌతమ్.



మా సామాజిక పునరుద్ధరణ కార్యక్రమాలకు ఫలితం లభించింది. ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించే అవకాశం వెదుక్కుంటూ వచ్చింది.

'అభివృద్ధి చెందే దేశాలలో మురికివాడల అభివృద్ధిలో మహిళల పాత్ర' నన్ను గుర్తించింది.అందులో ఉపన్యసించమని ఆహ్వానమందింది.

"ఎప్పుడు పెళ్ళిచేసుకుంటావమ్మా?" అమ్మ బ్రతిమలాడుతోంది. "నీ పెళ్ళెప్పుడవుతుందమ్మా?" నాన్న ఆశగా అంటున్నాడు.

'అమ్మా అమ్మా' అని పిలిచే... నా సంస్థలో ఉన్న అనాథపిల్లలను చూసిచిరునవ్వు నవ్వాను.అదే సమాధానమని భావించమన్నాను. ఆ రోజు ఐక్యరాజ్య సమితిలో ప్రాతినిధ్యం వహించబోయే మహిళలపై ప్రత్యేక కార్యక్రమం టీవీలో ప్రసారమౌతోంది.

అమ్మానాన్నలతోపాటు అందరూ ఆసక్తికరంగా చూస్తున్నాం. "అనగనగా... ఓ మురికివాడ! అందులో ఎందరో పిల్లలు. తల్లిలేనివారు, తండ్రి లేనివారు. తల్లీదండ్రీ లేనివారు కూడా ఉన్నారు. వాళ్ళలో ఈ ఇద్దరు పాపల వ్యధే ఈ కథ!"

ఇద్దరు పాపలు టీవీ స్క్రీన్‌పైకి వచ్చారు."వీళ్ళ నాన్న ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తలేని ఆ భార్యపిచ్చిదైంది. ఇద్దరు పాపలు తాతయ్య సంరక్షణలో పెరుగుతున్నారు.

మరి పెంపకం మలివయసులో ముసలాయనకు ప్రాణాంతకమైంది.

ఇంతలో ఓ యువతి అక్కడకు వచ్చింది. ముసలాయన విషయం వివరించాడు. పెద్దపాపకు ఐదేళ్ళు. చిన్నపాపకు మూడేళ్ళు. ఇద్దరూ ఆడపిల్లలే. ఇద్దరూ అనాథలే. ఇద్దరినీ చూసి ఆ యువతి అడిగింది. "నాతో వచ్చేస్తారా!" అని.

ఇద్దరు పిల్లలు ఆ యువతి చేయి పట్టుకువచ్చేశారు. ఆ ఇద్దరూ ఆమెకు... ఆ పెళ్ళికాని తల్లికి... ముద్దుల కూతుళ్ళు. వారితోపాటు ఐదువందల మందికి ఆమె... అమ్మకాని అమ్మ!

ఆమే ఐక్యరాజ్యసమితిలో మనదేశం తరపున ప్రసంగించబోయే మేడమ్ సునంద! చేయూత సంస్థ నిర్వాహక రథసారథి. ఆమెకు అభినందనలు... జేజేలు... హ్యాట్సాఫ్‌లు"

టీవీస్క్రీన్‌పై ఇద్దరు పాపలను చేతపట్టుకున్న 'నా ఫోటో' కనుకొలకుల్లో కమ్మని కన్నీటి బిందువులు రప్పించింది.టీవీ చూస్తున్నవాళ్ళంతా చప్పట్లుకొట్టారు. అభినందనల వర్షంలో నన్ను పూర్తిగా తడిపేశారు.

"అమ్మా! సునందా! ఎంత పెద్దదానివయ్యావమ్మా!" అమ్మ కళ్ళద్దుకొంది.

"లేచిపోవాలని ఉందమ్మా!" అని అకస్మాత్తుగా పెద్దగా నవ్వాను! "అవునమ్మా! లేచిపోవాలనివుంది!" అమ్మా నాన్న బిత్తరపోయారు. వాళ్ళు కూడా నాతో నా నవ్వుతో శృతికలిపారు. "మాకూ... నీతో లేచిపోవాలనివుందమ్మా!"వారి మాటలు నా హృదయంలో మకరంద బిందువులు చిందించాయి!

బహు దొడ్డ గుణం

జీవితంలో పలురకాల అనుభవాలు ఎదురవుతాయి. కోరి అందుకున్న అనుభవాలు కొన్ని. తప్పనిసరి పరిస్థితుల్లో ఎదుర్కొనేవి కొన్ని. అన్ని అనుభవాలు ఆనందం అందించవు. జీవితంలో పరిచయం అయినవారు, ఆప్తులుగా భావించినవారినుండి మేలుమాత్రమే కలుగుతుందని లేదు. కారణం ఏదైనా ఎవరో ఒకరితో ఏదో ఒక సందర్భంలో చేదు అనుభవాలు తప్పవు. ఆ అనుభవాలు మనసును గాయపరచకుండా వుండవు.

మనసుకు కలిగిన ఆ గాయం మానేలా చెయ్యటమా! లేక ఆ గాయాన్ని పదేపదే స్మరించుకుంటూ మరింత పెద్ద పుండులా మార్చుకోవటమా అనేది మన ఆలోచనలు, చేతలుబట్టి వుంటుంది. చేదు అనుభవాలు తోడపుట్టినవారినుండి మొదలై, కట్టుకున్నవారివరకు కొనసాగుతాయి.

మధ్యలో వచ్చే స్నేహితులు, తోటి ఉద్యోగస్తులు, ఇరుగుపొరుగులు...ఇలా సందర్భాన్నిబట్టి చేదు అనుభవాలు కలగవచ్చు. ఐతే ఆ చేదు అనుభవాలను మరచిపోగలరా! లేక ఆ అనుభవం ప్రతీకారం పడగ విప్పుతుందా అనేది ఆయా వ్యక్తుల మానసిక పరిస్థితి పెరిగిన కుటుంబ వాతావరణంబట్టి వుంటుంది.

ప్రతీకారం ప్రమాదం

మనసులో దాగున్న ఆ ప్రతీకార వాంఛను దాచుకోలేరు కొందరు. ఎప్పుడు బదులు తీర్చుకుందామా అని ఎదురుచూస్తుంటారు. ఇందుకు రక్తసంబంధీకులనూ వదిలిపెట్టరు. తోడబుట్టినవారితో మాట్లాడనివారు చాలామంది వున్నారు.

విడిపోయిన దంపతుల దృష్టిలో ప్రతీకారవాంఛ చాలా తీవ్రంగా వుంటుంది. అనుకోకుండా వారు తారసపడినా వీరి శారీరక స్పందన ప్రతీకారం దిశగా కదులుతుంది. ఇది దాచుకుందామనుకున్నా దాగని వ్యవహారం.

ప్రతీకారవాంఛ అంత మంచిది కాదు. అది వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంది. ప్రతీకారం కోసం తహతహలాడే మనసు తీవ్ర ఒత్తిడికి గురవుతుంది.

రక్తపోటు పెరుగుతుంది. ఒత్తిడి ప్రభావం వస్తుంది. గుండెజబ్బులకు దారితీస్తాయి. అంతులేని ప్రతీకారం గుండెపోటుకు గురి చేస్తుంది. అవే ఆలోచనలు ఆదుర్దా పెంచుతాయి. కొందరు డిప్రెషన్‌కి గురయి అతిగా తింటారు.

పొగ తాగటం, మత్తుపానీయాల అలవాటు వుంటే అవి అధికమవుతాయి. ప్రమాదాలలో ఇరుక్కుంటారు. కొత్త చెడు అలవాట్లు,స్నేహాలు వస్తాయి.

మానసిక, శారీరక అనారోగ్యాలను కోరి తెచ్చుకునే క్రోధం, కసి, ప్రతీకారం బదులుగా మనసును తేలికపరిచే క్షమాగుణం అలవరచుకోవటం మంచిది అంటారు మానసిక నిపుణులు.

అదంత సులభం కాదు

క్షమించటం అనేది చెప్పినంత సులభం కాదు. చేదు అనుభవానికి గురైన మనసుకు వెనువెంటనే క్షమిద్దామనే ఆలోచన రాదు.

ప్రతీకారం అనేది సహజ జీవగుణం. అయినా దానిని అధిగమించటం అవసరం. వెనువెంటనే క్షమించలేనివారిని కూడా కాలంతో క్షమించగలిగిన స్థాయికి మానసికంగా ఎదగాలి.

బాధ చాలా సహజం.అవతలివారు కావాలని చేసినదా లేక పొరపాటున చేసిన చర్యా అనేదానికి అతీతంగా బాధ, కోపం, కసి, ప్రతీకార భావనలు కలుగుతాయి. శారీరక గాయమైనా, మానసికంగా ఇబ్బందిపెట్టినా బాధ అనేది బాధే.

అయితే ఆ బాధమీదే దృష్టిపెట్టి వున్నందున సాధించేది పరిమితమే. పెంచుకున్నకొద్దీ బాధ పెరుగుతుంది. కాబట్టి ఏదో ఒక సమయంలో ఆ ఆలోచననుండి బయటపడే ప్రయత్నం చేయాలి. ఆ ప్రయత్నంలో భాగమే తనలో తాను సంభాషణ జరుపుకోవటం.

ఎందుకు జరిగింది, ఎలా జరిగింది అనేది విశ్లేషించటం. అంతర్ముఖులై ఆలోచిస్తే



Courtesy : VANITHA



క్షమించటం అంత కష్టం కాదు. మనసుకు తగిలిన గాయాలు మానాలంటే క్షమించటం అవసరం.

'నేను సాధారణ స్థితికి రావాలంటే అవతలి వ్యక్తిని మరచిపోవాలి, అతడి చర్యను తలచుకోకూడదు' అనే ఆలోచన స్థిరపడితే క్షమాగుణం అలవడుతుంది.

మనసులోని వ్యతిరేకభావన క్రమంగా వెనకడుగు వేస్తుంది. మండుతున్న వస్తువును తాకినప్పుడు వెను వెంటనే వదిలేయకపోతే చేతులను కాలుస్తుంది.

అలాంటిదే ప్రతీకారభావనకూడా అంటారు పెద్దలు. క్షమించటం ఆ వేడి వస్తువును వదిలేయటం వంటిది. తద్వారా చేతిని కాలకుండా చేసుకోవటం వంటిది.

ప్రేమభావం

గాయపరచిన మనసును, గాయమైన సంఘటనను మనసులో వున్నంతకాలం గుండె పిండేసినట్టుగా వుంటుంది. ఆ విషయం వదిలివేస్తున్న గుండె తేలిక పడుతుంది. క్షమించటమంటే ఓడిపోవటం కాదు.

క్షమించటం ద్వారా అవతలివారు చేసిన పనిని అంగీకరించినట్టు కాదు. వారి మాటలను, చర్యలను సమర్థించినట్టు కాదు. వారి ఆధిపత్యం కింద పనిచేసేందుకు సర్దుబాటు చేసుకోవటం కాదు.

క్షమించటమంటే రాజీపడటం కాదు. రాజీపడి వారితో సర్దుబాటు చేసుకుని బతకటం అంతకన్నా కాదు. క్షమించటమంటే ఉదారంగా వ్యవహరించటం. క్షమించటమంటే మరచిపోవటం.

క్షమించటమంటే తనమీద తను నమ్మకం పెంచుకోవటం. అవతలివారు గాయపరిచి లేదా దెబ్బతీసి అడ్డంకులు సృష్టించాలనుకున్నప్పుడు అటువంటి వాటిని అధిగమించి ముందుకు తీసుకువెళ్ళగలిగే సాధనం క్షమాగుణం.

క్షమించటంలో ప్రేమభావం వుంటుంది. క్షమాగుణంలో 'కరుణ' ప్రదర్శన వుంటుంది. ఆలోచనలను అదుపుచేసుకునే శక్తినిస్తుంది. క్షమాగుణం అనేది ఒక చికిత్సా విధానం. అవతలివారిని వదిలేసి మన బాగు మనం చూసుకోగలిగిన అవకాశం ఇస్తుంది క్షమ. అవతలివారిని క్షమించటము ద్వారా నైతికంగా పైచేయి ప్రదర్శించినవారవుతారు. ఒక్కసారిగా క్షమించటం అందరికీ చేతనవదు. గాంధీమహాత్ముడి స్థాయిలో వారికే ఆ క్షమాగుణ ప్రదర్శన సాధ్యమయింది.

తనను జైలుకు పంపి, ఎద్దేవా చేసిన తెల్లవారిని క్షమించినందునే వారితో సమాన స్థాయిలో కూర్చుని చర్చలు జరపగల్గాడు గాంధీ మహాత్ముడు. ఆయన బాటననుసరించినందునే తెల్లవారి జాత్యహంకారధోరణిని క్షమించి పాలన సాగించగలిగాడు నెల్సన్ మండేలా.

సామాన్యులమైన మనమంతా సాధనతోనే క్షమాగుణం అలవరచుకోగలం. మానసికంగా ఎంతో కష్టమయినది ప్రతీకారవాంఛ వదిలించుకోవటం. అది ధ్యానం, పెద్దలు, అనుభవజ్ఞుల సలహాద్వారానో అందుకోగల్గుతారు. ఋషులు, రాజగురువులు అటువంటి సలహాలతోనే రాజ్యాల మధ్య యుద్ధాలు జరగకుండా ఆపగలిగారు. మానసిక చికిత్సలో భాగంగా క్షమాగుణాన్ని ఉపయోగిస్తున్నారు పలుదశాబ్దాలుగా.

దీనినే 'కౌన్సిలింగ్' పేరుతో పోలీసులు రౌడీలకు, ముఠాలు కట్టేవారికి నిర్వహిస్తుంటారు. పగ పెంచుకోవటంవలన వచ్చే నష్టాలకన్నా, క్షమించటంవలన కలిగే లాభాలను వివరించి మానసిక ప్రశాంతతను తేగలుగుతున్నారు నిపుణులు. తద్వారా వారి శారీరక ఆరోగ్యాలు మెరుగుపడతాయి.

ఆరోగ్యంకోసం క్షమించాలి

మనసులో ప్రతీకార జ్వాలలు రగులుతున్నప్పుడు రోగులు చికిత్సకు అంత సులభంగా లొంగరు. శారీరక అనారోగ్యాలకు ఉపయోగించే మందుల ప్రభావం తక్కువగా వుంటున్నది.

మనసులోని కసి, ప్రతీకార భావాలు చికిత్సకు అడ్డంకి అవుతున్నాయి. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలైన గుండెజబ్బులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటివి తగ్గటంలో మనసు పాత్ర కీలకం.

మనసులో వ్యతిరేకభావనలు వదిలించుకున్నవారు త్వరగా కోలుకున్న వైనం క్యాన్సర్ రోగులమీద జరిపిన అధ్యయనంలో వెల్లడయింది.

గుండెజబ్బులకు చికిత్స తీసుకుంటున్నవారిలో క్షమాగుణం పెరిగితే రక్తప్రసరణ మెరుగవటం కనిపించింది. క్షమతో గుండెల్లో బరువు దిగిపోయింది. ఛాతిలో అసౌకర్యం, శ్వాసక్రియలో ఇబ్బందులు తగ్గిపోయాయి. ఒక్కసారిగా క్షమించగలిగినవారు గొప్ప అదృష్టవంతులు. ఒక్కరోజులో వ్యతిరేకభావనలను దూరం చేసుకోగలగటం అదృష్టం.

మిగిలినవారిలో వారాలు, నెలలు పడుతుంది. సంవత్సరాలు గడిచినా బాధను మరువలేక క్షమించలేక సతమతమయ్యేవారు వుంటారు. ఎంత కాలం తర్వాత అయినా సరే క్షమని మనసులో నింపుకున్నవారు మెరుగైన మనుషులవుతారు.

వయసు ఏదైనా, పరిస్థితులు ఎటువంటివైనా, అనుభవం ఎంత చేదుదైనా, గాయం తీవ్రమైనదైనా క్షమతో మనిషిలో మార్పు వస్తుంది. ఆ మార్పుకోసం ప్రయత్నిస్తే మనుషులు ఋషులవుతారు.

కె.సుదర్శన్



Courtesy : UNISHKURI

సీరియల్

సామ్రాట్ సముద్రగుప్త

సి. శివరామమూర్తి



లావినియాకెందుకనో దుఃఖం కమ్ముకుంది. ఆమె మొహంలో మేఘాలు వర్షించటం మొదలు పెట్టాయి. అంతే, ఒక్కసారిగా సముద్రగుప్తుడు లావినియాను తన అక్కున చేర్చుకున్నాడు.

ఇది వారి ప్రథమ సమాగమం.

సముద్రగుప్తుడి విశాల బాహువుల్లో గువ్వపిట్టలా ఒదిగిపోయిన లావినియాకు ఇన్ని సంవత్సరాల తర్వాత ఒక సాంత్వన, ఆ తర్వాత తీయని వెచ్చదనం.

అలా ఇద్దరూ ఉలుకూపలుకూ లేకుండా తీయని కౌగిలిలో ఉండిపోయారు. వారిద్దరి మధ్య కాలం సవ్వడి కాకుండా కరిగిపోతోంది.

లావినియాకు తోడుగా వెంటవచ్చిన సుకన్య వెనక్కి తిరిగి సౌగంధిని చెవిలో పడవేసింది, సముద్రుడు లావినియా పరిష్వంగ ఉదంతాన్ని.

సౌగంధినికి కూడా కచగుప్తుడు లావినియాను ప్రశంసించిన వైనం, లావినియా లోగడతనతో చెప్పి ఉన్నది. ఆ ప్రశంసను లావినియాలోని కలవరపాటును కూడా సౌగంధినికి ఏకరువు పెట్టింది సుకన్య.

సౌగంధినికి ఈ మధ్యనే నిశ్చయమయింది. 'సముద్రగుప్తుడు ఈ జీవితంలో తనకు దక్కడు.

అంతేకాదు లావినియా, సముద్రగుప్తుడు తనను వివాహమాడటానికి పెట్టిన షరతును కూడా లావినియా నోటవెంట విన్నది. అది సముద్రగుప్తుడు ఎప్పటికీ తన వాడై మసగాలని. ఇది శాశ్వతంగా సముద్రగుప్తుడితో తన బాంధవ్యం సమాధి అయిపోయే షరతు' సౌగంధిని ఆ రోజున ఒంటరిగా కూర్చొని ఏడుస్తోంది. ఇక తన శేష జీవితం. కేవలం ఒక పరిచారికలా వెళ్ళబోయటమే. తన అందంమీద తనకెంతో విశ్వాసం ఉండేది.

కానీ లావినియా వచ్చాక ఆమె ముందు తన సౌందర్యం, సూర్యుడి ముందు దివిటీలా నిస్తేజమైపోయింది.దీనికంతటికీ కారణం లావినియా! ఈ లావినియాను ఎలాగైనా అంతమొందించాలి. ఆమె జీవితాన్ని ఎలాగైనా అంతమొందించాలి.

ఆమె జీవితాన్ని ఎలాగైనా సరే దుఃఖానికి బలిచేయాలి. ఇదీ సౌగంధిని నిశ్చయం. సౌగంధినికి మెరుపు మెరిసింది.ఉత్తరక్షణమే అమలుపెట్టింది.

ఇక్కడ మహాదేవి ప్రాసాదంలో వీరిరువురి ప్రణయసన్నివేశాన్ని కచగుప్తుడి చెవులకు చేరవేసింది.

కచుడిలో తీరని కలవరం. అప్పటికప్పుడు సముద్రుడ్ని రమ్మనమని కబురుపెట్టాడు. కాబోయే సామ్రాట్ ఆజ్ఞ సముద్రుడికి ఆగ మేఘాల మీద చేరింది. ఇంతవరకు వారివురూ గాఢ పరిష్వంగంలోనే ఉన్నారు.

వారిద్దరిమధ్య మాటైనా లేదు. నింగీ నేలా ఒకదానిలో ఒకటి లయమయినట్లుగా ఒరిలో ఒకరు ఐక్యమైపోయారు. లావినియాకు ఇపుడు పూర్తి సాంత్వన లభించింది. ఆ క్షణంలోఆమె సర్వస్వమూ మరచిపోయింది.

జీవితమంతా ఈ తీయని ఒడిలోనే గడిపివేయాలనే ప్రణయావేశం నిలువునా కమ్ముకుంది.

సముద్రగుప్తుడికయితే కాలం ఈ



జరిగిన కథ

20

తనమీద హత్యాయత్నం చేయబోయినవ్యక్తి ఎవరో లావినియాచెప్పబోతుండగా ఏదో ఉపద్రవం వచ్చింది, త్వరగా రమ్మని సుకన్య రావడంతో ఆమెవెంట బయలుదేరతాడు సముద్రగుప్తుడు. తీరా వెళ్ళేసరికి అతన్ని, తండ్రిని ఇద్దరినీ బందీ చేస్తాడు కచగుప్తుడు.

సముద్రగుప్తుడ్ని అతడితండ్రిని కొద్దిసేపు బంధిస్తాడు కచగుప్తుడు. ఈ రహస్యం ప్రజలకు తెలియకూడదని ఆదేశిస్తాడు కచగుప్తుడు.

కాబోయే సామ్రాట్‌వి నీవే అని కచగుప్తుడితో చెపుతాడు సముద్రగుప్తుడు. కాపాలికుడు, కశ్యపుడు కూడా సముద్రగుప్తుడిని, అతని తండ్రిని బంధించిన సంగతితెలిసి కూడా ఏమీ ఎరగనట్టే 'ఆ జగన్మాత నిర్ణయంకూడా మీరే ఈ మహా సామ్రాజ్యానికి సామ్రాట్' అని చెపుతారు. నమ్మేసిన కచగుప్తుడు ఎంతో ఆనందించి మహారాణి ఆశీర్వాదం కోసం ఆమె అంతఃపురం వెళ్ళేసరికి మహారాణితో లావినియా సంభాషిస్తూ ఉంటుంది.

లావినియా అందాన్ని చూసి ఖిన్నుడైన కచగుప్తుడు 'నా కాబోయే పట్టపు మహారాణివి నీవే' అని లావినియాతో అనేసరికి మహారాణి ఆందోళనపడుతుంది.

ఇక జరగబోయేది చదవండి.

క్షణం వద్ద యుగయుగాలుగా స్థంభించిపోవాలని కోరుకుంటున్నాడు. ఈ తరుణంలో కచగుప్తుడినుంచి పిలుపు వచ్చింది. సముద్రగుప్తుడు ప్రియురాలి వద్ద సెలవు తీసుకున్నాడు.

"ఇదిగో... ఇపుడే ఇపుడే వచ్చి నీముందు వాలుతాను"

ఎందుకనో తెలియదు లావినియాలో కలవరం. 'ఈ సమయంలో కచగుప్తుడి నుంచి పిలుపువచ్చిందే! తామిద్దరమూ ఇక్కడ ఉన్న సమాచారం అతడ్ని చేరలేదుగదా!' లావినియా కళ్ళలో కన్నీళ్ళు ఉబికాయ్!

సముద్రగుప్తుడు ప్రియురాలి కపోలాలను మృదువుగా తుడిచి...

"భయం వద్దు లావినియా! నీకు నేనున్నాను" అన్నాడు.

లావినియా కళ్ళు మెరిసిపోయాయ్ ఆ మాటలకు. అంతవరకూ వారి పరిష్వంగనను మౌనంగా పరిశీలిస్తున్న జాక్ డాస్ పక్షులు ఒక్కసారిగావచ్చి వారిద్దరి చుట్టూ గిరికీలుకొట్టాయి. రెండు పక్షులు వెళ్ళి సముద్రుడి భుజాలమీద వాలాయ్!

సముద్రుడు ఆ రెండింటినీ చేతిలోకి తీసుకొని ప్రేమగా నిమిరి ముద్దాడాడు. "ఇదిగో మీమీద ఆన. మీ దంపతులపైన ఆన... మీరిరువురూ మా ఇరువుర్నీ ఆశీర్వదించండి"

జాక్‌డాస్ దంపతులకు నమస్కరించారు. మనసులో సముద్రుడు, లావినియాలు ఆ పక్షులకు వారిరువురి భావాలు ఏమి అర్థమయాయో కాని, ఆనందంతో కేరింతలు కొడుతున్నట్లుగా వారిద్దరి చుట్టూ మళ్ళీ గిరికీలుకొట్టాయి.

సముద్రుడు, లావినియావద్ద సెలవు పుచ్చుకొని ఆగమేఘాలమీద కచగుప్తుడి ప్రాసాదానికి చేరాడు. అయితే కాబోయే రాజా కచుడు ఆజ్ఞ ఇచ్చాడు "సముద్రా! ఇక నుండి నువ్వు లావినియాను కలవకూడదు"

సముద్రగుప్తుడికి ఆ మాటలు పిడుగుపాటు పడ్డట్టుగా అయింది.

ఒక్కసారిగా సోదరుడి అంతరంగం తేటతెల్లమయినట్లుగా అయింది.

అతడికి ప్రపంచమంతా శూన్యమయినట్లుగా అన్పించింది.

తల్లి కుమారదేవి ప్రాసాదానికి చేరుకున్న సముద్రుడికి ఇంతకుముందే కచుడు లావినియాను చూసిన వైనాన్ని తెలుసుకున్నాడు.

కుమారదేవి జరిగినదంతా సవిస్తరంగా చెప్పింది.

ఆ సరికే లావినియాను మరొక ప్రాసాదానికి పంపాడు కచుడు. ఆ ప్రాసాదానికిచుట్టూ పహారా ఏర్పాటయింది.

ఎవ్వరూ కచుడి అనుమతి లేనిదే లోపలకు ప్రవేశించరాదు.

ఒక్కసారిగా సముద్రగుప్తుడి మనసు కుప్పకూలిపోయింది.

కుమారదేవి పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా అయింది, ఇద్దరు కుమారులమధ్య. ఈలోగా మరోవార్త వచ్చింది. లావినియా ఆ ప్రాసాదంలో స్పృహ తప్పిపడిపోయిందట.

ఆమె పరిచర్యకు కచుడు సుకన్య, సౌగంధినిలను నియమించాడు.

మరోపక్క యువరాజు కచగుప్తుడి పట్టాభిషేకానికిసమస్త పరివారం జాగరణచేసి అన్నిఏర్పాట్లను చేస్తున్నారు.

ఇక్కడ సామ్రాట్ చంద్రగుప్తుడికి మహారాణి జరిగిన విషయాల వర్తమానాన్ని పంపింది. ఆ సమయంలో సామ్రాట్‌కి ఎదురుగా కాపాలికుడు, కశ్యపబ్రహ్మ కూర్చొనున్నారు.

కాపాలికుడు అంతకుముందే కచుడు భద్రకాళిఆలయంలో పూజలు జరిపినతర్వాత వారితోపాటే రాజధాని నగరానికి తరలివచ్చి ఉన్నాడుమర్నాడు జరగబోయే పట్టాభిషేకానికై.

సామ్రాట్ మొహంలో నీడలు. కశ్యపుడు "ప్రభూ! ఇపుడేం చేద్దాం..." సామ్రాట్ కాపాలికుడివైపు చూశాడు.

కాపాలికుడి మొహంలో ఎటువంటి ఆందోళనలేదు.కలవరంలేదు. "చంద్రగుప్తా! లావినియాలో ప్రతీకారవాంఛ చల్లారవలసియున్నది. అవునా!"

సామ్రాట్‌కు అర్థంకాలేదు.

"అవును చంద్రగుప్తా! ఇంద్రప్రస్థాధీశుడు నాగాయకుడ్ని సజీవంగా బంధించవలసి ఉన్నది" సామ్రాట్‌కు లావినియా సమస్త ఉదంతం లోగడనే మహారాణి కుమారదేవి నుండి విన్నాడు.

కాపాలికుడు మాటలకు సామ్రాట్ ఆలోచనలోపడ్డాడు.

కాపాలికుడు మళ్ళీ అన్నాడు -

"కచుడిలో ఆత్మవిశ్వాసం మెండు. రాజ్యవిస్తరణ ఆకాంక్ష ఉన్నవాడు. ఇంద్రప్రస్థాధీశుడు నాగాయకుడ్ని బంధించితేగల రాకుమారుడే లావినియాను పాణిగ్రహణం చేస్తాడు.

అవునా!" సామ్రాట్, కశ్యపులు

పాకిస్తాన్ సైన్యం పట్టుసాధిస్తున్న సమయంలో కార్గిల్ యుద్ధంనుండి తప్పుకోవాలని నవాజ్ షరీఫ్ ఆదేశాలు జారీ చేశారు. -పర్వేజ్ ముషారఫ్,
పాక్ మాజీ అధ్యక్షుడు



కాపాలికుడి మాటల్ని తు.చ. తప్పకుండా జాగ్రత్తగా వింటున్నారు.

"కాబోయే సామ్రాట్ ఈ రాజ్యాన్ని విస్తరిస్తాడు. అలాగే పంచవన్నెల రామచిలుక, జగదేకసుందరి లావినియాను వరిస్తాడు. రాజ్యం వీరభోజ్యమయినట్లే వనిత కూడా వీరభోజ్యమే అవుతుంది. ఇందులో అసహజమేముంది"

సామ్రాట్ కశ్యపులు ఒకరిమొహాలు ఒకరు చూసుకున్నారు.

"అవును చంద్రగుప్తా!" కాపాలికుడు అన్నాడు.

"నే చెప్పింది పూర్తి ధర్మబద్ధం" కశ్యపుడు నోరు విప్పాడు-

"లావినియా అపుడు కచుడి భోజ్యమయ్యే ప్రమాదంలో ఉన్నది. సముద్రగుప్త యువరాజు, లావినియాలమధ్య ప్రేమ పాశాన్ని తుంచినవాళ్ళమవుతాం.

వెంటనే కాపాలికుడు నవ్వాడు "అలా అని మహాకాళి సంకల్పిస్తే మనమెవ్వరము ఆపటానికి కశ్యపా!"

సామ్రాట్ "ఆ సంకల్పమేదో నీకే తెలియాలి కాపాలికా!"

కాపాలికుడు "అవును ఆ తల్లి నాకు గుప్పెట విప్పింది. కర్తవ్యాన్ని బోధించింది. నేచెప్పినట్టుగా చేయండి ఆ భద్రకాళి ఆజ్ఞగా"

"అలాగే కాపాలికా!" సామ్రాట్ అన్నాడు.

"నీయందు మా పరిపూర్ణ విశ్వాసాన్ని ఉంచుతున్నాం"

కాపాలికుడు వారిరువురికీ కర్తవ్యాన్నిబోధించటం మొదలుపెట్టాడు.

రావలసిన ఘడియలువచ్చాయి. ఆ రోజు సూర్యుడు తూర్పు తీరాన ఉదయిస్తున్న సమయంలో కచుడు పట్టాభిషిక్తుడయ్యాడు.

ఎంతో వైభవంగా, కోలాహలంగా జగరవలసిన పట్టాభిషేక సందర్భం కొంత పేలవంగా జరిగింది.

కారణం వ్యవధి అతి తక్కువ కావటమే. అందువల్ల అనేకమంది రాజబంధువులు, సామంతాధీశులు రాలేకపోవటం, అలాగే ఎంతో దూరాన ఉన్న ప్రజానీకం కూడా సమయానికి చేరుకోకపోవటంవల్ల.

రాజపురోహితుడు మైత్రేయుడి ఆధ్వర్యంలో వేదపండితుల వేదఘోషల మధ్య మంగళవాయిద్యాలు మ్రోగుతుండగా కచుడు శిరస్సుపైన తన కిరీటాన్ని అలంకరించాడు సామ్రాట్ చంద్రగుప్తుడు. చేతికి రాజదండాన్ని ఇచ్చాడు. కచుడి మనస్సు ఆనందడోలికల్లో ఊగిపోయింది.

తన జీవితాశయం నెరవేరింది. తను ఎదురుచూసిన అమృతఘడియలు తనముందు వాలాయ్!

తెరలుతెరలుగా అలలు అలలుగా కచుడిలో అణువణువునా ఆనందం.

కాపాలికుడు కచుడితో "యువరాజా! ఇప్పటికే ఎంతో ఆలస్యమయింది. ఈ దేశానికి పట్టమహిషికూడా ఎవరో నిర్ణయిస్తే బాగుంటుంది"

కచుడు వెంటనే అన్నాడు "లావినియా... కాపాలికా! అంతకుమించి అర్హులెవ్వరున్నారు" కచుడు కిదారుడి తనయ హేమమాల గురించి మరో నిర్ణయాన్ని అమలులో పెట్టాలని నిశ్చయించుకున్నాడు.

కశ్యపుడు "సామ్రాట్ కచగుప్తుడి నిర్ణయం మా అందరిశిరోధార్యం. ఈ సంకల్పం సామ్రాట్‌కేగాక, సామ్రాట్ మాతృశ్రీది కూడాను"

కచుడు తల ఊపాడు.

"అయితే లావినియా తన పాణిగ్రహణానికి ఒకచిన్న కోరికను కోరింది. కాబోయే పట్టమహిషి ముచ్చట తీర్చవలసిన బాధ్యత ఆమె పాణిగ్రహణాన్ని కోరుకునే వరుడికి ఎంతైనా ఉన్నదని సామ్రాట్‌కు విన్నవిస్తున్నాను"



మరో ట్రైల్

బుల్లితెరనుంచి వెండితెరపైకి వచ్చి మొదటి సినిమా 'ఉయ్యాలా జంపాలా'తో మంచి ఇమేజ్ పొందిన అవికాగోర్ ఓ అరడజను సినిమాలు చేసింది. కాని, అన్నీ పరాజయాలపాలు కావడంతో, అవకాశాలు అడుగంటిపోయాయి.

బాలీవుడ్‌లో ప్రయత్నించింది కాని, అక్కడ కూడా వర్కవుట్ కాలేదు. లాభం లేదనుకుంటూ టాలీవుడ్‌లో మరోసారి ట్రైచేసే ప్రయత్నాల్లో పడింది అవికాగోర్. ఓ లేడీ ఓరియంటెడ్ సినిమాలో ఈమెను తీసుకునే ఛాన్స్ ఉందట.

కచుడు "అవును. నేను విన్నాను మహామంత్రీ! ఇంద్రప్రస్థాధీశుడు నాగాయకుడ్ని బంధించితేవటం అవునా!" అన్నాడు.

కశ్యపుడు తల ఊపాడు.

"ఇక ఆలస్యం దేనికి కశ్యపా! ఈ స్వయంవర పరీక్షకు నేను సిద్ధమే!

నేనేకాదు నాతోపాటు ఎవరయినా ఈ పరీక్షలో నిరభ్యంతరంగా పాల్గొన వచ్చు" కశ్యపుడు సాలోచనగా సముద్రగుప్తుడివైపు చూశాడు.

సముద్రగుప్తుడు అలా తనలో తాను ఆలోచించుకుంటున్నాడు 'లావినియా లేని జీవితం మృత్యు సదృశ్యం తనకు. అంతేకాదు లావినియాకు లోగడ మాటిచ్చి ఉన్నాడు.

నాగాయకుడ్ని సజీవంగా తను బంధించి ఆమె పాదాలపైన పడ వేస్తానని' సముద్రగుప్తుడికి భవిష్యత్ శూన్యంగా అంధకారబంధురంగా కన్పిస్తోంది.

'లావినియాను పోగొట్టుకొని ఆత్మహత్యా సదృశమైన జీవితాన్ని పోగొట్టుకోవడంకంటే యుద్ధంలో మరణించి వీరస్వర్గాన్ని పొందటం మేలు'

ఇవీ సముద్రగుప్తుడి ఆలోచనలు.

కచుడు "ఈ అవకాశాన్ని ముందుగా నాకంటే చిన్నవాడయిన నా సోదరుడు సముద్రగుప్తుడికే ఇవ్వటానికి నిశ్చయించుకున్నాను" ఈ నిర్ణయం వెనుక కచుడిలోని కుత్సితానికి నివ్వెరపోయినవారు లేకపోలేదు.

"సముద్రుడు యుద్ధంచేస్తే ఆ యుద్ధంలో ఘోరంగా ఓడిపోవటమే కాకుండా మృత్యువును కూడా వరించగలడని అక్కడ వారి అంచనా!"

సముద్రుడు తన ఆసనం నుంచి లేచి కచుడి వైపు తిరిగి-

"సామ్రాట్! మీకు కృతజ్ఞుడిని. ఈ అవకాశాన్ని ముందుగా నేనే వినియోగించుకోగలను" అన్నాడు.

అక్కడ వున్న అనేకమందికి ఆ మాటలు పిడుగుపాటులా తోచాయ్! కన్నతల్లి మహారాణి హృదయం తనయుడి కోసం తల్లడిల్లిపోయింది.

కాపాలికుడు "శుభస్య శీఘ్రం సముద్రగుప్తా! వెంటనే నీ జైత్రయాత్రను ప్రారంభించు"

కచుడు మనసులో వికటాట్టహాసం చేశాడు 'జైత్రయాత్రట'. పైకి మాత్రం ప్రశాంతంగా అన్నాడు.

"సముద్రా! నీకు కావలసిన సైన్యాన్ని తీసుకొని రేపే దండయాత్రకు ప్రయాణంకా"

"ఆజ్ఞ సామ్రాట్!" సముద్రుడు వినయంగా తలవంచాడు.

ఐతే కచుడు సోదరుడు సముద్రగుప్తుడికోసమని తన అమూల్యమైన తన సైన్య సంపదను పణంగా పెట్టే తెలివితక్కువవాడు కాడు.

కొన్ని ఘడియలముందే తనకు అత్యంత సన్నిహితుడు, ఆంతరంగికుడని అనుకుంటున్న కశ్యపుడితో తన అంతరంగాన్ని విప్పి తన కుత్సిత ప్రణాళికను వివరించాడు.

అయితే కశ్యపుడు ఈసరికే సామ్రాట్‌కు, కాపాలికుడికి సన్నిహితుడన్న విషయం కచుడికి తెలియదు.

కచుడి ఆంతర్యం విన్న కశ్యపుడికి గుండె ఆగిపోయినట్లుగా అన్పించింది. 'ఎంతటి కుత్సితం...

ఎంతటి క్రౌర్యం... సముద్రుడి వల్ల తనకు అపకారం లేకపోయినా, అతడి సంతతివల్ల ఏ కారణంగానయినా తనకు ఎప్పుడయినా ముప్పురాకుండా ఉండాలంటే ఏకైక మార్గం సముద్రుడ్ని శాశ్వతంగా తొలగించుకోవటమే!

'అపార సైన్యాన్ని వెంటపంపి నాగాయకుడ్ని బంధించి తీసుకురమ్మనమని తన సేనానాయకులకు ఆజ్ఞ ఇస్తాడు.

సముద్రుడు అసమర్థుడవటం వల్ల యుద్ధంలో మరణం తప్పదు.

ఒకవేళ యుద్ధంలో సముద్రుడు మరణాన్ని తప్పించుకుంటే, వెన్నుపోటు పొడవమని తన ఆంతరంగిక సేనానాయకులకు ఉత్తర్వులు జారీచేస్తున్నానని కచుడు కశ్యపుడికి చెప్పాడు.

కశ్యపుడు తన నవనాడుల్లో శక్తిని కేంద్రీకరించుకోవటానికి విశ్వప్రయత్నంచేశాడు. 'రాజ్యం వీర భోజ్యమయినా, కచుడిలోని కుటిల కుత్సితానికి కశ్యపుడు క్రుంగిపోయాడు.

'ఇటువంటి వ్యక్తి రాజు అయితే ఈ రాజ్యమెలా నడుస్తుంది. ప్రజల క్షేమాన్ని ఎలా కాపాడగల్గుతాడు'

"సామ్రాట్! అద్భుతం. నిజంగా పరమాద్భుతం. ఇంతటి అమోఘమైన ఆలోచనలు, ఇంత అనుభవం ఉన్న నాకే తట్టలేదు.

మీలాంటి సమర్థులైన సామ్రాట్ నీడలో ఈదేశం మూడు పూలుఆరవై కాయలుగా పండిపోతుంది.

తక్షణమే కార్యాచరణ చేసి మీ పథకాన్ని అమలులో పెట్టండి.

కానీ మన పన్నాగాన్ని అత్యంత విశ్వసనీయంగా అమలుపెట్టగల సేనానాయకులు ఎవ్వరు?"

కచుడు పరిపూర్ణ విశ్వాసంతో జాబితాను కశ్యపుడికి వివరించాడు.

కశ్యపుడు పేరుపేరునా శ్రద్ధగా ఆలకించి మననం చేసుకున్నాడు.

"అయితే కచుడు ఒకప్రక్క తనను వశపరచుకొని, సైన్యంలోకూడా కీలక నాయకుల్ని ఇంతకాలమూ తనవైపుకు త్రిప్పుకున్నాడన్నమాట"

కచుడు వారందరికీ యుద్ధం పరిసమాప్తి అయ్యాక అధికార హోదాలను పెంచుతానని ప్రలోభపెట్టాడు.

వీరందరూ సామ్రాట్ చంద్రగుప్తుడి పరిపాలనలో అసంతృప్తిని పెంచుకున్న ఉపసేనా నాయకులు. కశ్యపుడు రహస్యంగా కచుడితో అన్నాడు-

"సామ్రాట్! మన పథకం మూడో కంటికి తెలియకూడదు. ఈ విషయం బయటకు పొక్కితే మనం శాశ్వతంగా చరిత్ర హీనులమవుతాము.

మనల్ని ఎవరూ క్షమించలేరు. మన మీద ప్రజలు విప్లవం జరిపినా


తెలుగుకు ఓకే

అతితక్కువ కాలంలో తెలుగులో 'కోట్ల'కు పడగలెత్తిన ఇలియానా హఠాత్తుగా బాలీవుడ్‌కు పెట్టేబేడా సర్దేసింది.

ఏవో రెండు, మూడు అవకాశాలతో పేరొచ్చినా, ఇక్కడి క్రేజ్‌ను అక్కడ కూడగట్టుకోలేకపోయింది. తిరిగి దక్షిణాదికి చేరడానికి ఎందుకో కాని, అంత ఇష్టం చూపలేదు.

ఇన్నాళ్ళకు మళ్ళీ తెలుగుచిత్రానికి బుర్ర గుండ్రంగా ఊపేసింది. 'అమర్ అక్బర్ ఆంటోనీ' సినిమాలో భారీ రెమ్యునరేషన్ ఆఫర్ చేయడంతో ఒప్పుకున్నదని టాక్.

తనతో స్నేహాన్ని కొనసాగిస్తున్న రవితేజ హీరోకావడం ఇందుకు ఓ కారణమన్న కబురూ లేకపోలేదు.





బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు పెట్టి చూడండి. బి.జె.పి. గెలుపు ఏమవుతుందో చూద్దాం.

-ఉద్ధవ్ ఠాక్రే, శివసేన నేత



ఆశ్చర్యపోనక్కరలేదు''

కచుడు వికటంగా నవ్వి -

"అంతవరకూ రానిస్తానా మహామంత్రీ! మన కార్యాన్ని గుట్టుచప్పుడు కాకుండా నిర్వర్తించిన సేనానాయకులకు బహుమతి ఏమిటో తెలుసా!"

"పెరిగిన సైన్యాధికారాలు, అధికార హోదాలు" కశ్యపుడు అన్నాడు.

"కాదు ఉరిత్రాడు. ఈ విషయం బయటకు పొక్కకుండా ఉండాలంటే వారందరూ శాశ్వతంగా సమాధి అయిపోవాలి" అన్నాడు. కశ్యపుడు అతి కష్టంమీద తమాయించుకున్నాడు.

'వారందరా' అంటే వారిలో తను కూడా ఉన్నాడు కదా! రేపు తనగతి వారిగతిలా పరిణమించదని ఏమిటి?"

ఎందుకనో కశ్యపుడికి తాను తన మృత్యుదూతతో సంభాషిస్తున్నానని అనిపించసాగింది.

అతడి వెన్నెముకలో చలి కదలటం ప్రారంభమయింది. ఎంతో కష్టం మీద తనను తాను తమాయించుకోవాల్సి వచ్చింది.

"అవశ్యం సామ్రాట్! అవశ్యం... మీ అద్భుత రాజనీతికి నా జోహార్లు. ఇకనుంచి మీ పాద సన్నిధిలో కూర్చొని రాజనీతిని నేర్చుకుంటాను" అన్నాడు.

కచుడు కశ్యపుడి మాటల్ని సంపూర్ణంగా విశ్వసించాడు.

సముద్ర గుప్తుడికి విధాత ఏర్పరచిన మార్గానికి సుగమమయ్యేందుకే కచుడు కశ్యపుడ్ని విశ్వసించటం జరిగింది.

కశ్యపుడు ఆ తర్వాత పులిబోనులోంచి బయటపడ్డ మేకలా బయటకు వచ్చాడు. కశ్యపుడికి ఒళ్ళంతా చెమటలు కమ్ముకున్నాయి.

గొంతు పెగలటంలేదు. తేరుకోవడానికి అనేక ఘడియలు పట్టింది.

ఆ తర్వాత నింపాదిగా ఆలోచించి కాపాలికుడి వద్దకు చేరాడు.

కాపాలికుడికి జరిగినదంతా సవిస్తరంగా చెప్పాడు. ఆ సేనానాయకుల పేర్లను పేరుపేరునా ఉటంకించాడు.

కాపాలికుడు కశ్యపుడు చెప్పినదెంతో శ్రద్ధగా ఆలకించాడు.

"ఆ తల్లి లీలను ఎవరు అర్థం చేసుకోగలరు?" అన్నాడు కాపాలికుడు.

"అంటే కాపాలికా?"

"అంటే ఇవన్నీ ఆ తల్లి సంకల్పాలే. నువ్వు కలవరపడవద్దు. ఈ విషయాన్ని సామ్రాట్‌తోగానీ, ఎవరితోగానీ చెప్పవద్దు" అన్నాడు కాపాలికుడు.

"అవును కాపాలికా! సామ్రాట్‌తో చెపితే సామ్రాట్ గుండె ఆగిపోయినా ఆశ్చర్యపోను. ఈ సమస్యను మనిద్దరమే పరిష్కరించాలి"

"ఆ పరిష్కారాన్ని ఆ జగన్మాతే సూచిస్తుంది కశ్యపా!"

"అయితే ఆ తల్లిని అడిగి కర్తవ్యాన్ని ప్రార్థించు కాపాలికా!" అన్నాడు.

కాపాలికుడు ధ్యానముద్రలోకి జారిపోయాడు.

అలా చాలాసేపు ఉండిపోయి చివరకు కాపాలికుడు కళ్ళుతెరిచాడు. కశ్యపుడు ఉత్కంఠతో ఎదురుచూశాడు.

కాపాలికుడిమొహంలో చీకటి -

"భద్రకాళీ నాతో కూడా లీలను సల్పుతోంది కశ్యపా!"

"......"

"ఆ తల్లి గుప్పెటను మూసివేసింది. నాకు ఎదురుగా అంధకారబంధురమే తప్ప ఏమీకన్పడటంలేదు. కళ్ళు మూసుకుంటే చిద్విలాసరూపిణి అయిన ఆ తల్లి రూపమే తప్ప, భవిష్యత్ జ్ఞానం కలగటంలేదు. ఇప్పుడేమిటి దారి?"

కశ్యపుడిలో తీరని ఆశాభంగం.

కాపాలికుడు "ఆ తల్లి మనకు మేధస్సు ఇచ్చింది.

ఆ మేధస్సును ప్రయత్నిస్తే ఆ పరిష్కారం అందుతుందేమో...! అందుకే తల్లి మౌనంగా ఉండిపోయింది"

"అదేమిటి కాపాలికా!"

"మనకు మనం సాధించుకోగలిగినవి, మానవ ప్రయత్నానికి లోబడే విషయాలు కొన్ని ఉంటాయి కశ్యపా! ఆ ప్రయత్నమే దైవం.

ఇక వేరే దైవాన్ని ప్రార్థించటం దేనికని ఆ జగన్మాత సంకల్పం"

"అలా అని ఆ కాళీమాత నీకు చెప్పిందా?"

"ఎన్నడూ చెప్పలేదు. కానీ గతంలో నా అనుభవైక విషయం"

కశ్యపుడికి కాపాలికుడి నిస్సహాయత అర్థమయింది.

"మరేం చేద్దాం?"

కాపాలికుడు "దైవం మీద భారం వేసి మంత్రాంగాన్ని నడుపు. నిజానికి మనలోని అంతఃప్రేరణలు ఆ దైవానివే అని విశ్వసించు"

కశ్యపుడు తన బుర్రకు పదును పెట్టాడు. అప్పటికప్పుడు సామ్రాట్ చంద్రగుప్తుడికి అత్యంత విశ్వసనీయులైన సేనానాయకుల జాబితాను తయారుచేశాడు.

వారికి అత్యంత రహస్యంగా వర్తమానాన్ని పంపాడు.వారందరూ అనన్యమైన రాజభక్తి. దేశభక్తి కలవారు.

ఆ సేనానాయకులు మహామంత్రి కశ్యపుడ్నిచేరారు.వారితో రహస్య సమాలోచనలు జరిపి కచుడు జరుపుతున్న కుట్రను వివరించాడు.

కచుడికౌటిల్యానికి వారందరూ విలవిలలాడిపోయారు.

అలాగే మహామంత్రి కశ్యపుడి భావాలతో ఏకీభవించారు.

"కచుడిలాంటిప్రవృత్తిగల సామ్రాట్ చేతిలో రాజ్యం అంధకారబంధురమవుతుంది. భవిష్యత్ శూన్యమవుతుంది. ఇది రాక్షస సామ్రాజ్యమే అవుతుంది"

"మరేం చేద్దాం!"

"సముద్రుడ్ని రక్షించాలి"

ఇంకా ఉంది

డేట్స్ కుదరలా

ఓ సినిమాలో నటిస్తున్నా, ఆ సినిమా నుంచి తప్పుకున్నా వాటి కబుర్లు, కారణాల అంచనాలకు హద్దులుండవు.

ఏవేవో ఊహాగానాలు వినిపిస్తూనేవుంటాయి. 'అమర్ అక్బర్ ఆంటోని' నుంచి అను ఇమ్మానుయేల్ వైదొలగడానికి గల కారణాల అల్లిక అలా అలా కొనసాగుతూనే వుండడంతో, ఆమె స్పందిస్తూ, వాటికి ఫుల్‌స్టాప్ పెట్టేసింది.

"యు.ఎస్‌లో చేయాల్సిన యాభైరోజుల షెడ్యూల్ కోసం నా డేట్స్ కుదరలేదు. శైలజారెడ్డి అల్లుడు సినిమా డేట్స్ క్లాష్ అయిన కారణంగా 'అమర్ అక్బర్ ఆంటోని' నుంచి తప్పుకోక తప్పలేదు. సదరు సినిమాలోని టీమ్‌లోనివారందరికీ ఆల్ ది బెస్ట్" అంటూ ట్వీట్ చేసింది.



లింగాయత్‌లకు మైనారిటీ హోదా అంశం లేవనెత్తి దెబ్బతిన్నాం. -వీరప్ప మొయిలీ,
కాంగ్రెస్ నేత

ప్రతీ వారం శ్రీ బాపు బొమ్మ







'సుగంధ' భరితం

భారతీయవంటకాల తయారీలో సుగంధదినుసులు సంప్రదాయంగా అంతర్గత భాగంగా వున్నాయి.పసుపు, కారం, వాము,లవంగాలు,బే ఆకు, మెంతులు, అవిసెగింజలు, వెల్లుల్లి, అల్లం, దాల్చిన చెక్క వంటి దినుసులను మనదేశంలో ప్రాచీనకాలం నుంచి ఉపయోగిస్తున్నారు.

పదార్థాల తయారీలో అంతర్భాగంగా వుండి, రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యాన్ని అందిస్తుంటాయి. వీటిలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-క్యాన్సర్ గుణాలుండి, ఇన్ఫెక్షన్లపై పోరాడుతుంటాయి. అంతేకాదు కొవ్వును కరిగించే 'థర్మోజెనిక్' గుణాలు కూడా వుంటాయి.దీనివల్ల బిఎంఆర్ రేట్ను మెరుగుపరచడంలో సాయపడుతుంది.

ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, సెలీనియం, ఐరన్, జింక్, క్యాల్షియంలకు కూడా ఇవి మంచి ఆధారం. పదార్థాల రుచిని పెంచుకునేందుకు, జిహ్వాకు సంతృప్తి కలిగించేందుకు ప్రాచీన కాలంలోని ప్రజలు ఇంట్లోనే తాజా సుగంధాలను తయారుచేసుకునే వారు. ఈ రోజుల్లో రెడీ టూ ఈట్ రెడీమేడ్ స్పైస్‌లు, గ్రేవీలు లభిస్తున్నాయి.

ప్యాక్డ్, రెడీమేడ్ పదార్థాల్లో అనేక కృత్రిమరంగులు, ప్రిజర్వేటివ్‌లు, ఎడిక్టివ్‌లు, రుచి, నిల్వకోసం ఉప్పు విరివిగా వాడుతున్నారు.

ఇటువంటి ప్యాకేజ్డ్ఉత్పత్తులను దీర్ఘకాలం వాడుతుంటే ఆరోగ్యం తీవ్రంగాప్రభావితం అవుతుంది. అందుకే తాజాగా పొడిచేసుకున్న సుగంధ దినుసులు, సాస్‌లను ఇంట్లోనేతయారుచేసుకుని, ఆరోగ్యంగా, పూర్తిస్థాయి భోజనాన్ని తయారుచేసుకోవాలి.



పసుపు :

దీనిలో 'కర్క్యుమిన్' అనే పదార్థం వుంటుంది. ప్రతిరోజూ దీనిని నెలపాటు తీసుకుంటుంటే డయేరియా, ఉదయంలో నొప్పితగ్గుతాయి.

నొప్పి నుంచి ఉపశమనాన్ని ఇవ్వడంలో,అలసటనుతగ్గించడంలో ఉపకరిస్తుంది. నొప్పినివారణ మందుల వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. కర్క్యుమిన్ కొవ్వు కణాల సంఖ్యను కూడా అణచివేయగల గుణం కలిగివుంటుంది. ఆర్థ్రైటిస్,ఎలర్జీలు, గుండె-జబ్బుల నివారణలోనూ కర్క్యుమిన్ ప్రయోజనకరమైనదని పరిశోధనల్లో గుర్తించారు.

ఇన్ఫ్లమేషన్, ఇన్ఫెక్షన్ల, దగ్గునుంచి ఉపశమనం కలిగించే గుణం కూడా దీనికి వుంటుంది.

పసుపు వాడుతుండడంవల్ల శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాడేశక్తిని ఇస్తుంది.

లవంగాలు

దీనిని యధాతథ రూపంలోనూ, నూనె రూపంలో కూడా ఉపయోగించుకోవచ్చు. లవంగనూనె అజీర్ణం, కడుపుబ్బరం, పంటినొప్పి చికిత్సల్లో ఉపకరిస్తుంది. ఉదరం ఇరిటేషన్ నుంచి కూడా పరిరక్షిస్తుంది.

వెల్లుల్లి

వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకుంటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్, మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యల్ని తగ్గించడంలో సహకరిస్తుంది.

యాంటీకార్సినోజెనిక్ గుణాలుండడంవల్ల క్యాన్సర్‌పై పోరాడడంలో వెల్లుల్లి సాయపడుతుంది.

అల్లం

దీనిలో అనేక ఉపశమన గుణాలున్నాయి. వికారం, ఆకలి మందగించడం, గర్భవతులకు ఉదయం వేళ వికారం వంటి జీర్ణసంబంధ సమస్యల చికిత్సలో ఉపయోగకరంగా వుంటుంది.

అల్లంముక్కను నేరుగా చప్పరించడం లేదా టీలో వేసుకునితాగడం వికారానికి చక్కని గృహచికిత్స.

దాల్చినచెక్క

దీనిలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు వుంటాయి. అలాగే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ-ఆక్సిడెంట్స్ వుంటాయి.

టైప్ 2 డయాబెటిస్‌గలవాళ్ళురోజుకు ఒక్కగ్రాము దాల్చినచెక్క తీసుకుంటుంటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో వుంటాయని, ఇన్సులిన్ విడుదల మెరుగవుతుందని, కొలెస్టరాల్‌స్థాయిలు, ట్రైగ్లిజరాయిడ్స్ తగ్గుతాయని పరిశోధనలు పేర్కొంటున్నాయి. ఫుడ్ఇన్ఫెక్షన్, డయేరియా, సాధారణజలుబులనుంచి దాల్చినచెక్కఉపశమనం కలిగిస్తుంది.

అవిసెగింజలు

గుండెజబ్బులు, డయాబెటిస్, స్ట్రోక్ నివారణలో అత్యధిక ప్రయోజనకారి.ఒమెగా-3 ఫ్యాటీయాసిడ్స్‌కు అవిసెగింజలు మంచి ఆధారం.

ఆర్టరీలను గట్టిపరచడంలో,ఆర్టరీలలో ప్లేక్ పేరుకోకుండా కాపాడడంలో ఉపకరిస్తాయి.



అవిసెగింజలు తినడంవలన శరీరాన్ని వివిధ క్యాన్సర్ల నుంచి రక్షించుకోవచ్చునని తాజాపరిశోధనలు సైతం పేర్కొంటున్నాయి. అవిసెగింజల్లోని 'లిగ్నాన్' పదార్థంవల్ల ఉపయోగాలుంటాయి.

హార్మోన్ మెటాబాలిజంలో ఉండే ఎంజైమ్లను బ్లాక్‌చేయడంద్వారా లిగ్నాన్ శరీరాన్ని క్యాన్సర్ల బారి నుంచి పరిరక్షిస్తుంది.

రెండు టేబుల్‌స్పూన్ల అవిసెగింజల్ని సెరల్స్, సూప్స్‌లో కలుపుకోవడంవల్ల మెనోపాజ్ దశ దాటిన వారికి ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది.

మెంతులు

భోజన సమయంలో మెంతిగింజలు తీసుకోవడంవల్ల భోజనంతర్వాత టైప్ 2 డయాబెటిస్ గలవారి చక్కెరస్థాయిలను నియంత్రిస్తుంది.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవడంలోనూ ఉపకరిస్తుంది. ట్రైగ్లిజరాయిడ్లను తగ్గించగలదు.

డయాబెటిస్, గుండె సంబంధిత జబ్బులుగల వారికి ప్రయోజనకారి. క్యాన్సర్, స్థూలకాయంగల వారికి ఎంతో ఉపయుక్తమైనవి.

ఎలా వాడాలి?

సుగంధ దినుసులను ఆహారంలో ఏ విధంగా వాడుకోవాలో మెళుకువలు తెలుసుకుంటే ప్రయోజనాలు ఎక్కువగా వుంటాయి.

- దగ్గు వుంటే రెండుగ్రాముల పసుపును ఒక గ్లాసు వేడిపాలలో కలుపుకుని రోజుకు రెండుసార్లు తాగాలి.పప్పు,కూరతాలింపులో పసుపుకలపాలి.
- టీలో చిన్న అల్లంముక్క వేసుకోవాలి. కూరలు, పప్పుల్లో సైతం అల్లం తురుము కొద్దిగా కలుపుకోవాలి. గ్రీన్‌టీ తయారుచేసుకునేటప్పుడుకొద్దిగా అల్లం వేసినా లేదా అల్లం టీ తయారుచేసుకుని తాగినా రుచిగా ఉండడం మాత్రమే కాదు అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ క్లియర్‌గా వుంటుంది.
- పాలు లేదా టీలో చక్కెరకు బదులుగా చిటికెడు దాల్చినచెక్క పొడి కలుపుకోవాలి. పూర్తిస్థాయి దాల్చిన చెక్కపొడిని కూరలు, పప్పులు, పలావ్, అన్నం తయారీల్లో కలుపుకుంటే రుచి, ప్రయోజనం రెండూ దక్కుతాయి.
- మెంతిగింజలను కూరలు,పప్పులో తాలింపు దినుసులతోపాటు వేసుకోవచ్చు. కొద్దిగా మెంతిపిండిని పరోటాల పిండిలో కలుపుకోవాలి. డయాబెటిస్‌గలవారు పొడిరూపంలో రోజుకు ఐదుగ్రాములు తీసుకుంటుంటే ప్రయోజనకరంగా వుంటుంది.

సమతౌల్య సాధన

అవసరాన్ని మించి వాడితే ఏదయినా అనర్థదాయకమే. అది ఎలాగో అవగాహనచేసుకోవాలి.

పసుపు : మరీ ఎక్కువగా తీసుకుంటుంటే గాల్ బ్లాడర్ సమస్యలొస్తాయి. కొందరికి ఉదరం అప్‌సెట్‌అయ్యే అవకాశాలుంటాయి.గ్యాస్ట్రో ఇసోఫాగల్ రిఫ్లక్స్ డిసీజ్‌ను ఎక్కువ చేయగలదు.

అధిక మోతాదులో పసుపు తీసుకోవడంవల్ల శరీరం ఐరన్‌ను గ్రహించడంకూడా ఇబ్బందిఅవుతుంది. బ్లడ్ క్లాటింగ్‌ను నెమ్మదింపజేయగలదు. కొన్నిరకాల మందులతో పాటు పసుపు తీసుకోకూడదు.


Courtesy : DIABETES HEALTH

- అల్లం మోతాదుకు మించి తీసుకుంటే రక్తస్రావం పెరుగుతుంది. కొన్నిరకాల మందుల వాడకంతో ఇది సరి కాదు. యాస్ప్రిన్, ఐబ్రూఫెన్, హెపరిన్, వార్ఫరిన్ వంటిమందులతో కలిపి తీసుకోకూడదు.

డయాబెటిస్ మందులను వాడేవాళ్ళు అల్లం ఎక్కువ మోతాదులో తీసుకున్నట్లయితే ఇతరత్రా ప్రభావాలుంటాయి. యాంటీ హైపర్‌టెన్సివ్ మందులు వాడేవాళ్ళు కూడా అల్లంను అతిగా తీసుకోవడం సరికాదు.

- దాల్చిన చెక్క మోతాదు మించి తీసుకుంటే తక్కువ బ్లడ్‌షుగర్ స్థాయిలకు దారితీస్తుంది. డయాబెటిస్ మందులువాడే వాళ్ళు దాల్చినచెక్క మోతాదు మించకూడదు.
- అవిసెగింజలను అన్నవాహికలో సమస్యగలవాళ్ళు వాడకపోవడం మంచిది. అలాగే అత్యధిక ట్రైగ్లిజరాయిడ్స్ స్థాయిలుగలవారు, తక్కువ రక్తపోటుగలవాళ్ళు వాడకపోవడం బెటర్.
- ఖాళీ కడుపుతో మెంతిగింజలను మోతాదుకు మించి వాడితే ఇబ్బందులెదురవుతాయి.

కొన్ని మందులు వాడేవాళ్ళు వైద్యసలహా లేకుండా వాడకూడదు. ఏదిఏమైనా తగు మోతాదు అనేది అత్యంత ముఖ్యం.

దైనందిన ఆహారంలో వీటివాడకాన్ని చక్కగా బ్యాలెన్స్ చేసుకోవాలి. ప్రయోజనాలున్నాయి కదా అని అవసరానికిమించి వాడకూడదు.

కొద్ది కొద్దిగా ఎక్కువసార్లు వాడుకోవచ్చు. ఏది ఆహారంలో భాగం చేసుకోవాలనుకున్నా, ఇతరత్రా ఆరోగ్యసమస్యలకు మందులువాడేవాళ్ళు ముందుగా డైటీషియన్‌ను సంప్రదించాల్సి వుంటుంది.

ఎమ్.సునంద

నేనెవరో తెలుసా!

భారతదేశం ఆధ్యాత్మిక దేశం. ఇందులో ఎందరో ఆధ్యాత్మిక చింతనలో జీవితాన్ని గడుపుతూ ప్రజలకు మార్గదర్శనం చేశారు. ఎటువంటి ప్రచారం కోరుకోక, సామాన్య ప్రజలకు దూరంగా, యోగులుగా, స్వాములుగా జీవితం గడిపినవారెందరో వున్నారు.

దేశంలోని ప్రతిప్రాంతంలో ఒక మహాపురుషుడు కనిపిస్తాడు. నేటికీ అలా ప్రజలందరికీ గుర్తున్న ఒక మహాపురుషుడు రామకృష్ణ పరమహంస. ఆయన స్పర్శతో తమకు కాళీమాత దర్శనం అయిందన్న వారెందరో వున్నారు.

భగవంతుని ఉనికిని ప్రశ్నిస్తూ వెళ్ళిన నరేంద్రుడిని తన మాటలతో, స్పర్శతో, మార్గదర్శనం చేసి స్వామి వివేకానందుడిగా ప్రపంచానికి అందించినవాడు రామకృష్ణ పరమహంస.

అటువంటి ఆ యోగిపుంగవుడు ఒకసారి కాశీ క్షేత్రంలోని విశ్వేశ్వరుని దర్శించేందుకు వెళ్ళాడు. కాని ఆయన కాశీవిశ్వేశ్వరుని మందిరం వైపుకు వెళ్ళక గంగాతీరంవైపు వెళ్ళటం ఆయన శిష్యులకు, మిగిలినవారికి ఆశ్చర్యం వేసింది.

అంతేకాదు ఆ గంగాతీరం వెంట తిరుగుతున్న ఒక భారీకాయపు సిద్ధుడు పాదాలచెంత కూర్చుండిపోయి తన్మయత్వం చెందాడు. 'ఆ సర్వేశ్వరుని దర్శించాను' అంటూ నమస్కరించాడు.

'నడిచే దేవుడు మన కళ్ళముందు కనిపిస్తుంటే ఇక వేరే దైవదర్శనం ఎందుకు' అంటూ శిష్యులను ఆశ్చర్యపరిచాడు. అంతేకాదు 'అసలు పరమహంస ఆయనే, నేను కాదు' అంటూ అందరితో చెప్పాడు. ఆయన దర్శనం చేసుకోవడం ఒక అదృష్టం.

'ఆయనతో కలిసి జీవించడం మీకు లభించిన వరం' అన్నారు. కాశీ జనమంతా ఆశ్చర్యపోయారు. 'ఆయన్ని తాము చాలాకాలంగా చూస్తున్నాం... కాని ఆయన 'పరమశివుని మానవరూపం' అని గమనించలేకపోయాం' అంటూ లెంపలు వేసుకున్నారు.

అది ఆ స్వామి విశిష్టత. ఆయన గురించి నేటికీ బెంగాలీయులు చాలా ఘనంగా చెప్పుకుంటారు. ఆ స్వామీజీ పటాన్ని తమ తమ ఇళ్ళల్లో పెట్టుకుంటారు. పూజా మందిరాలలో కూడా ఆ స్వామి చిత్రం కనిపిస్తుంది బెంగాలీ కుటుంబాలలో.

కాని ఆయన అసలు ప్రాంతంవారికి ఆయన గురించి సరిగా తెలియదు. అసలు అటువంటి ఒక గొప్పవ్యక్తి తమ ప్రాంతంనుండి వెళ్ళి కాశీలో అంత కాలం జీవించి గొప్ప మహిమలు ప్రదర్శించాడని తెలుసుకోరు. ఆ యోగిపురుషుడు ఆంధ్రుడు. ఉత్తరాంధ్రప్రాంతానికి చెందినవాడు.

ఆయన ఎప్పుడు పుట్టాడో స్పష్టంగా తెలియదు. ఎంతకాలం జీవించాడో కూడా తెలియదు. కాని వంద సంవత్సరాలపైన జీవించాడని చెపుతారు. ఒక కథనం ప్రకారం 187 సంవత్సరాలు బ్రతికాడు. అదంతా 16, 17వ శతాబ్దపు విషయాలు కాబట్టి దానిని గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చెప్పలేం.

అయితే ఆయన పుట్టింది ప్రస్తుత విజయనగరం జిల్లాలో. వారి కుటుంబం శివభక్తులు. తల్లి ఆయనను కాళీమాత సాధన చేయమని ప్రోత్సహించింది.. కాళీమంత్రాన్ని ఆమే స్వయంగా అందించింది.

తన జన్మభూమికి సమీపంలోవున్న కాళీ దేవాలయంలో ఆయన ఎక్కువసమయం ధ్యానంలో గడిపేవాడు. తల్లి కూడా మరణించినతర్వాత, ఆమెకు దహనసంస్కారాలు నిర్వహించి,

ఆమె చితిభస్మాన్ని తన శరీరానికి పూసుకుని కాళీసాధనను కొనసాగించాడు.సమీపంలో ఒక చిన్న ఆశ్రమం నిర్మించుకుని అక్కడ బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా నిత్యం కాళీ సాధనలోనే గడిపాడు. అలా 20 సంవత్సరాలు కాళీ మాత ఉపాసనలో వున్న ఆయనను పంజాబ్‌ప్రాంతం నుండి వచ్చిన ఒక యోగి కలిశాడు. 'భగీరథానంద' అనే ఆ యోగి ఈయనలోని ఉపాసనాదీక్షను గుర్తించి, సన్యాసదీక్ష ఇచ్చి గణపతి సరస్వతీ స్వామీజీగా పేరు మార్చి తనతో తీసుకువెళ్ళాడు. ఆ విధంగా ఆయన ముందుగా ప్రయాగ ఆ తర్వాత కాశీకి చేరాడు.

నాటినుండి ఆయన జీవితం కాశీక్షేత్రంతో ముడిపడింది. సన్యాసదీక్ష తీసుకున్న సమయంలో పెట్టిన పేరు మరుగునపడింది.

ఆయన తోటి యోగులంతా కలిసి ఆయనను కొత్తపేరుతో పిలవటం మొదలుపెట్టారు.

కాశీక్షేత్రం దేశవ్యాప్తంగా అన్నిప్రాంతాలవారినీ ఆకట్టుకుంటుంది. ఎందరో అక్కడికి చేరతారు. ఎవరెవరు ఏ ప్రాంతం నుండి వచ్చారో ఆ ప్రాంతానికి చెందినస్వామిగా పిలవటం అక్కడి పద్ధతి అయింది. ఆ విధంగా ఆయన కొత్తపేరు వచ్చి అదే స్థిరపడి చివరివరకు నిలిచింది.

కాశీక్షేత్రంలో గంగాతీరం వెంట వున్న స్నానఘట్టాలన్నింటిలో ఆయన తిరుగుతూ కనిపించేవాడు. ఒంటిమీద దుస్తులు వుండేవికావు. ఆయన దృష్టి మరెక్కడో దూరముగా నిలిచి వుండేది.పరిసరాలలో ఏమున్నది, ఎవరెవరు ఉన్నారు అనేదీ పట్టేది కాదు. అలా దిగంబరస్వామిగా కాశీక్షేత్రంలో తిరుగుతుంటే సాధారణ ప్రజలే కాదు ఇతర సాధువులు, యోగులు కూడా నమస్కారం పెట్టి తప్పుకునేవారు.

ఎవరితో ఎక్కువసేపు మాట్లాడటం జరిగేది కాదు. అసలు ఏం తింటున్నట్టు కనిపించేవాడు కాదు. ప్రత్యేకంగా తయారుచేసుకుని తినేవారు కాదు. భక్తులు ఎవరైనా ఆయనను గమనించి వెళ్ళి, ఏదైనా ఇచ్చి, భక్తితో నమస్కరిస్తే అందులో నుండి కొంచెం తీసుకుని, తిరిగి వారినే తీసుకువెళ్ళమనేవాడు. అదే మహాశివుని ప్రసాదంగా భక్తులు గ్రహించేవారు.

గంటల తరబడి గంగానదిలో ఈదుతుండేవారు. గంగానదిలో ఈదటం చాలామంది చేయవచ్చు. కాని ఆయన నీటిమీద తేలియాడుతుండేవారు. ఎన్నో గంటలసేపు నీటిమీద కాళ్ళు ముడిచి కూర్చుని అలా తేలియాడుతూ వుండేవారు. అది హఠయోగం. ఆయనకు పలురకాల యోగవిద్య వచ్చు.

భౌతిక అంశాలు ఏవీ ఆయన్ని ఏమీ చెయ్యలేవని రామకృష్ణులవారే చెప్పారు.ఎంతో పెద్ద వర్షంలో ఐనా ఆయన అలా నడుచుకుంటూ వెళ్ళేవారు. ఎండాకాలంలో కాశీలో ఉష్ణోగ్రత అధికం. పాదరక్షలు లేకుండా ఆ నదీతీరంలోని ఇసుకలో నడవటంకష్టం. కాని పరమహంస శరీరం మీద ఏమాత్రం ఆచ్ఛాదన లేకుండా ఎండకు వేడెక్కిన ఇసుకలో హాయిగా పవళించేవాడు. ఆయన శరీరం మీద ఉష్ణోగ్రత ప్రభావం ఏమాత్రం కన్పించేది కాదు.

ఆ తర్వాతికాలంలో ఆయన అసలు ఒక చోట యోగముద్రలో కదలకుండా కూర్చుండిపోయాడు. తిండి,నిద్ర అవసరంలేని అజాగరవిత్తి అది అన్నారు రామకృష్ణ పరమహంస.

ఆయననే పరమశివునిగా బిందెలతో గంగాజలం తెచ్చి అభిషేకం చేసేవారు.ఎన్ని నీళ్ళు కుమ్మరిస్తున్నా ఏమాత్రం చలనం వుండేది కాదు. ఆయన ప్రదర్శించిన ఇతర అనేక యోగవిద్యలను నాటి బ్రిటీష్ పాలకులు ప్రత్యక్షంగా చూసి ఇది 'మహాద్భుతం' అంటూ తమ రికార్డుల్లో రాసుకున్నారు.

గంగానదిలో మునిగి చాలాసమయం వుండే 'భూత విజయ విద్య ' గురించి పలువురు అధికారులు ప్రస్తావించారు.ఆయన వయసువిషయం నిర్ధారణచేయలేమన్నారు.

భారతీయ పరమహంసల్లో అత్యున్నతస్థాయికి చేరినవాడని కీర్తించబడినారు. ఇంతకీ...

1. ఆ మహాయోగి ఎవరు? 2. ఆయనకు తల్లిదండ్రులు పెట్టిన పేరేమిటి?

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు **ఇన్‌లాండ్ కవర్‌పై** రాసి స్వాతి చిరునామాకు 9 జూన్ 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

25.5.2018 సంచికలో ప్రచురించబడిన **'నేనెవరో తెలుసా!'** శీర్షిక సమాధానాలు:
1. కొవ్వలి లక్ష్మీనరసింహారావు 2. పల్లెపడుచు
₹ 500/- **బహుమతి పొందిన విజేత :**
కె.సుబ్బారెడ్డి, ఆడిటర్, # 14-15,
ఎల్.ఎన్.పురం, గొల్లమామిడాడ
తూర్పు గోదావరి జిల్లా
533 344

ఉషోదయానికి స్వాగతం

ఉదయాన్నే సూర్యుడు ఉదయించే సమయంలో నిద్రనుంచి మేల్కోవడం అన్నివిధాలా మంచిది. బ్రహ్మముహూర్తంలో నిద్రలేవడంవల్ల శక్తిస్థాయిలు పెరుగుతాయి. మంచి మూడ్స్ దక్కుతాయి. వర్కవుట్ అలవాట్లు మెరుగవుతాయి.

అదనపు, ప్రశాంతమైన స్వంతసమయం మిగులుతుంది. దీనివల్ల డిప్రెషన్ దూరం అవుతుంది. ఇలా చెప్పుకుంటూపోతే ఉదయాన్నే నిద్రలేవడంవల్ల కలిగే ప్రయోజనాలు అనేకం వుంటాయి.

అయితే, నేటి జీవనవిధానంలో ఉదయాన్నే నిద్రలేవడం చాలామందికి అతికష్టం అయిపోతున్నది. ఉదయం వేళ నిద్రలేవడానికి ఏవిధంగా మనను మనం సంసిద్ధం చేసుకోవాలో తెలుసుకుందాం.

వ్యక్తిగత సంసిద్ధత

ఉదయాన్నే మేల్కోవాలన్న విషయంలో ముందుగా కావాల్సింది మానసిక సంసిద్ధత. ఉదయాన్నే నిద్రలేచి, ఇష్టమైన పనులు నిర్వహిస్తున్నట్లు ఊహల్లో విహరించాలి. పొద్దుటే లేవడానికి ఇదో సింపుల్ టెక్నిక్.

ఆహారపు అలవాట్లు

సరిగ్గా నిద్రపోకపోతే అనారోగ్యకరమైన ఆహారానికి అలవాటుపడిపోతాం. ఇటువంటి ఆహారంవల్ల సరిగ్గా నిద్రపట్టదు. ఇదంతా ఓ వలయం మాదిరి కదులుతుంటుంది. ప్రతిరోజూ పగలు రెండుగంటలతర్వాత ఏం తింటున్నారో ఓ కన్నేసి ఉంచాలి.

కెఫైన్, భారీభోజనాలు,ఆల్కహాల్ వంటి వాటికి దూరంగావుండాలి. ప్రాసెసింగ్ పదార్థాలు తినవద్దు. రిలాక్సింగ్‌గా వుండేందుకు ఉపకరించే స్నాక్స్ తీసుకోవాలి.

చాలినంత నిద్ర

అర్ధరాత్రులు దాటేదాకా నిద్రపోకుండా వుంటే ఉదయంవేళ లేవడం కష్టం అయిపోతుంది. ప్రతిరోజూ తప్పనిసరిగా ఏడుగంటల నిద్ర అవసరం అవుతుంది.



ఇలా నిద్రపోవడంవల్ల శరీరం, మెదడు రెండూ సాంత్వన పొందుతాయి.

రాత్రివేళ ఆలస్యంగా నిద్రపోయి, ఉదయాన్నే లేవాలనుకుంటే వర్కవుట్ కాదు.

ఒకవేళ లేచినా చురుకుదనం, హుషారు వుండవు. పడుకునేవేళల్ని క్రమంగా, నెమ్మదిగా సరిచేసుకుంటూ,ఉదయాన్నే మేలుకోగలందుకు సిద్ధం కావాలి.

ప్రశాంతత

నిద్రించేముందు ప్రశాంతంగావుండాలి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయాన్ని గడుపుతూ, వృధా పుచ్చవద్దు.

మనస్సు, శరీరం రెండూ పూర్తి విశ్రాంతిగా వుండాలి. ప్రశాంత వాతావరణంలో నిద్రించాలి.గోరువెచ్చని నీటిస్నానం, మంచి సంగీతం సుఖనిద్రకు సహకరిస్తాయి.

స్ఫూర్తి

ఉదయాన్నే లేచినప్పుడు వ్యక్తిగతంగా ప్రశంసించుకోవాలి.ఇలా లేవడంమంచి విషయం అని పదేపదే మనస్సుకు చెప్పుకోవాలి. పాతఅలవాట్లకు స్వస్తిపలికి ఉషోదయానికి స్వాగతం చెప్పే ఏర్పాట్లు చేసుకోవాలి.

ఏది ఎగ్జయిట్ అనిపిస్తే, ఆ దిశగా అనుకూల వైఖరితో ప్రయత్నించాలి.

కొన్నాళ్ళు ప్రయత్నపూర్వకంగా లేస్తుంటే, అదే అలవాటయిపోతుంది.

సూర్యకాంతులు

పడకగదిలోకి సూర్యకాంతి పడేలా ఏర్పాటుచేసుకోవాలి. దీనివల్ల కొద్ది వెలుగు పడగానే సహజంగా మెలుకువ వచ్చేస్తుంది. కాంతి ఉద్దీప్తం చేస్తుంది.

శరీరాన్ని త్వరితంగా సమాయత్తం చేస్తుంది. కొన్నాళ్ళకు ఉదయాన్నే నిద్రలేచే తీరు అబ్బురపరుస్తుంది.

ఆ ఆనందానికి అలవాటుపడిన తర్వాత ఇక, వెనుతిరిగే ప్రసక్తే ఉండదు.

Courtesy : B+VE

Whats App



అద్దం కొత్తగా వచ్చిన రోజులు :
పొలంనుండి వస్తున్న సుబ్బయ్యకు దారిలో ఓ అద్దం ముక్క దొరికింది. అందులో వున్నది చనిపోయిన తండ్రి అనుకున్నాడు. ఆ అద్దం ముక్కను ఇంట్లో ఒకచోట దాచి, తండ్రితో అవీ ఇవీ కబుర్లు చెబుతుండేవాడు.
సుబ్బయ్య వ్యవహారం, భార్య వెంకమ్మకు అనుమానం కలిగించింది.
సుబ్బయ్య పొలం వెళ్ళాక చూస్తే అద్దంలో ముప్పై ఏళ్ళ అందమైన పడుచు కనిపించింది.
అంతే, భర్త ఎవరితోనో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఏడుస్తూ తన పక్కింటి కాంతమ్మతో మొరపెట్టుకుంది.
కాంతమ్మ చూసి "ఏమే. ఇంత ముసలిదానితో మీ ఆయన తిరగటమేమిటే. ఎవరన్నా వింటే నవ్విపోతారు" అంది.

జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం. ఆ ప్రయాణానికి పనికివచ్చే 'గూగుల్ యాప్స్' వుండవు. గమ్యం చేరటానికి మన దారులు మనమే వెతుక్కోవాలి.

ప్రతి మొగుడు ఒక సినిమాలాంటివాడు.
ఆ సినిమాకు నిర్మాత "కన్నతల్లి"
డైరెక్టర్ "కట్టుకున్న భార్య"

"దేవుడే కలిపాడు మనిద్దరిని" అన్నాడతను.
ఆమె కోపాన్ని సమీక్షిస్తూ-
"అవును, ఇద్దరి తిక్కా కుదిర్చాడు" అంది ఆమె కొంగు జాడిస్తూ.

అరకులోయలో పెట్టుబడుల సదస్సు జరుగుతోంది. అందులో పాల్గొన్న రఘుకి అందమయిన అమ్మాయి కనిపించింది.
వెంటనే ప్రేమలో పడిపోయాడు. తన ప్రేమను వ్యక్తంచేశాడు.
ఆమె డబ్బు వ్యవహారాల నిపుణురాలు కావటం వల్ల అతని బ్యాక్‌గ్రౌండ్ ఏమిటని అడిగింది.
రఘు : "నేను నేడు సామాన్యుడిని. కానీ కొన్ని నెలల తరువాత జబ్బుపడ్డ నా తండ్రి మరణిస్తాడు. అప్పుడు నేను మూడువందల కోట్ల ఆస్తికి ఏకైక వారసుడిని అవుతాను"

అమ్మాయికి విషయం నచ్చింది. వారిద్దరూ విజిటింగ్ కార్డులు మార్చుకున్నారు.
ఆ తరువాత ఒక నెలకి ఆ అందమైన అమ్మాయి రఘు ఇంటికి వచ్చింది సవతి తల్లిగా.
నీతి : పెట్టుబడుల పనితీరు మార్కెట్ హెచ్చు తగ్గులపై ఆధారపడివుంటుంది.
మీ కలలను నిజంచేసుకోండి. పొరపాటున కూడా ఇతరులకు అమ్మకండి.

నేడు, పెళ్ళైన మగాళ్ళు స్ప్లిట్ ఏసీ లాంటివాళ్ళు. బయట ఎంత గట్టిగా మాట్లాడినా ఇంటి లోపల మాత్రం నిశ్శబ్దంగా, కూల్‌గా, రిమోట్ కంట్రోల్ చేత నియంత్రించబడతాడు.

సుమతి : ఏమండీ! మన పెళ్ళిరోజు వస్తోందికదా. మరి మీకే గిఫ్ట్ కావాలి?
అరుణ్ : నేనంటే కాస్త గౌరవం, ప్రేమ ఉండి తీయగా మాట్లాడితే చాలే.
సుమతి : (కొంచెంసేపు ఆలోచించి), లేదులేండి, గిఫ్ట్ ఇస్తా. ఏం కావాలో చెప్పండి.

మన మెదడును దెబ్బతీసే చెడ్డ అలవాట్లు-
1. బ్రేక్‌ఫాస్ట్ తినకపోవటం, 2. ఆలస్యంగా నిద్రపోవటం, 3. ఎక్కువ చక్కెర తినటం, 4. ఉదయం పూట అతిగా నిద్రపోవటం, 5. టీ.వీ., మొబైల్, కంప్యూటర్ చూస్తూ భోజనం చేయటం, 6. యూరిన్‌ని ఎక్కువసేపు ఆపివుంచటం.

దయనీయమయిన మనవి :
"ఈ సమ్మర్‌లో భార్యను వెంటేసుకుని చల్లని ప్రదేశాలకు తిరిగితే తిరగండి. కాని, ఆ ఫోటోలు వాట్సాప్‌లో, ఫేస్‌బుక్‌లో పెట్టకండిరా బాబూ..! మీకు దండంపెడతా. తీసుకువెళ్ళలేని మాలాంటోళ్ళకి, ఇంటిదగ్గర వాచిపోతోంది.

సుధామయి కళ్యాణమండపం వచ్చిన అతిథులతో నిండిపోయింది. ఇంకా చాలక బయటకూడా నిలబడే పరిస్థితి. కార్డులు పంచింది 200మందికి. 500 మందివరకు వస్తారని అనుకున్నారు. కాని చూస్తే 1000 మంది దాటిపోయారు.
అది చూసి ఓ పెద్దమనిషి మైక్‌లో ఇలా చెప్పాడు-
"పెళ్ళికూతురి తరపువారంతా దయచేసి కుడివైపుకు రండి" అని.
కొందరు కుడివైపుకు కదిలారు.
"పెళ్ళికొడుకు తరుపువారు. దయచేసి ఎడమవైపుకు రండి" అన్నాడు.
కొందరు ఎడమవైపుకు చేరారు.
వెంటనే ఓ లావుపాటి దుడ్డుకర్రను తీసుకుని రెండుపక్కల చేరినవారిని ఎడాపెడా బాదటం మొదలుపెట్టాడు.
"ఎందుకు కొడుతున్నారు?" అది తప్పించుకోవటానికి ప్రయత్నిస్తూ కొందరడిగారు.
"ఎందుకంటే ఇది రిటైర్మెంట్ పార్టీ"
బాదుడు మళ్ళీ మొదలు.

ఓ పెళ్ళిలో కాంతమ్మను పూజారిగారు పలకరించారు-
"కాంతమ్మా! బాగున్నావా? ఆరేళ్ళక్రితం మీ పెళ్ళి చేయించింది నేనే. పిల్లలేరి?"
"ఇంకా పిల్లల్లేరు పంతులుగారూ, ఏం పూజ చేయాలో చెప్పండి" అంది కాంతమ్మ.
"అలాగా, నేను వచ్చే నెలలో మన్మథ నగరం వెళుతున్నాను. అక్కడి గుడిలో మీ తరపున దీపం పెడతాను. మీకు పిల్లలు పుడతారు" అన్నాడు పూజారి.
"మర్చిపోకండి పంతులుగారూ" అంటూ వినయంగా నమస్కరించింది కాంతమ్మ.
మళ్ళీ నాలుగేళ్ళ తరువాత కాంతమ్మను చూశారు పూజారిగారు.
"అమ్మా! పిల్లలు పుట్టారా?"
"పుట్టారండి. మొదటి కాన్పులో కవలలు పుట్టారు. రెండో కాన్పులో ముగ్గురు పుట్టారు. ఆ తరువాత రెండు కాన్పుల్లో ఒక పాప, ఇద్దరు బాబులు" పుట్టారు.
"చాలా సంతోషమమ్మా. ఇంతకీ నీ మొగుడెక్కడ?" అడిగాడు పూజారి.
"మన్మథ నగరం వెళ్ళాడండి"
"ఎందుకు?"
"మీరు వెలిగించిన దీపం ఆర్పటానికి వెళ్ళారు" అంది కాంతమ్మ. ◆



Courtesy : CHITRALEKHA

హ్యాపీగా విమానయానం

సెలవుల్లో ఎంచక్కా విమానయానంచేస్తూ ఇష్టమైన ప్రదేశాలకువెళ్ళి ఎంజాయ్‌చేయాలంటే ఎవరికైనా మహా సరదాగా వుంటుంది. కొద్దిరోజుల పాటు ఎటువంటి చీకూ, చింతా, బాదరబందీలు లేకుండా హాయిగా గడిపేయవచ్చు.

అయితే, విమానం ఎక్కడానికిముందు తినే పదార్థాలపై కన్నేయాలి. ప్రాసెస్డ్ పదార్థాలు, చికెన్‌వేపుళ్ళు, ఎగ్‌పఫ్‌లువంటి నూనెపదార్థాలు తినవద్దు.

బీర్‌క్యాన్లు, శీతలపానీయాలు కూడా దూరంగా ఉంచాల్సినవే. ఈ పదార్థాలుగాలిలోకి ఎగిరాక గుండె మంటకు,అజీర్ణానికిదారితీసి అసౌకర్యంకల్గిస్తాయి.

విమానంలో చాలా అసౌకర్యంగా వుంటుంది. విమానంలోనిప్రెజర్, ఉష్ణోగ్రతలహెచ్చుతగ్గులు శారీరక హెచ్చుతగ్గులతో సరిపోలలేవు. కాబట్టిప్రయాణం సౌఖ్యంగా సాగాలంటే, విమానం ఎక్కడానికి ముందుగానేఆహారంపట్ల తగినజాగ్రత్తలు తీసుకోవాలి.

సరైన ఆహార ప్రణాళిక విమానంలో ఎటువంటి అసౌకర్యం ఎదురుకాకుండా పరిరక్షిస్తుంది.

» సోడియం పదార్థాలు

తక్కువ సోడియంగల పదార్థాలు తినడంవల్ల విమాన ప్రయాణంలో అసౌకర్యాలు కనీసమాత్రంగా వుంటాయి. పిజ్జాలు, వేపుళ్ళు, బర్గర్లు, ఇతర ప్రాసెస్డ్ పదార్థాలను విమానయానానికి ముందు భోజనంలో తీసుకోవద్దు. ఈ పదార్థాల్లో వుండే సోడియం ఆరోగ్యానికి భంగం కలిగిస్తుంది.

సోడియం అత్యధికంగా వుండే పదార్థాలు శారీరక నీటి నిల్వకు కారణం అయి, కడుపుబ్బరానికి, కాళ్ళు వాయడానికి దారితీస్తుంది.

యాపిల్స్, పియర్స్, అనాస, పుచ్చ వంటి పండ్లు, క్యారెట్లు, మొక్కజొన్న, పుట్టగొడుగులు వంటి కూరగాయలు తినాలి. ఛీజ్, ఇతరడెయిరీ ఉత్పత్తులు కూడా వద్దు. ఇవి శారీరకవ్యవస్థలో ఎక్కువసేపు ఉండిపోయి, సులువుగా జీర్ణంకావు. కడుపుబ్బరం, గ్యాస్ సమస్యలు తలెత్తుతాయి.

» ప్రొటీన్ పదార్థాలు

చికెన్, ఉడకబెట్టిన గుడ్లు, టునా వంటి చేపల్లో ప్రొటీన్ అత్యధికంగా లభిస్తుంది. ఈ పదార్థాలు



శరీరానికి తగినంత శక్తిని అందిస్తాయి. లీన్ ప్రొటీన్ కావాలనుకున్నప్పుడు గ్రిల్డ్‌ఫిష్‌లేదా చికెన్‌లేదామీట్ ఎంచుకోవడంవల్ల ఎక్కువ నూనె వేపుళ్ళకు దూరంగా వుండవచ్చు.నూనెలో బాగా వేయించిన చికెన్ లేదా మీట్‌ల బదులు వీటిని ఎంచుకోవాలి. ఎక్కువసేపు కడుపు నిండినట్లుండాలంటే విమానం ఎక్కడానికి ముందు లీన్ ప్రొటీన్ పదార్థాలు ఎంచుకోవాలి.

» నట్స్

ఉప్పు కలిపి వేయించిన వేరుశనగపప్పులకు టెంప్ట్ అయినా లేదా కుకీలు కావాలనుకున్నా వీటి స్థానే ఉప్పులేని బాదంపప్పులు, గుమ్మడిగింజలు, వాల్‌నట్స్, వేరుశనగపప్పు ఎంచుకోవాలి. నట్స్ శక్తికి మంచి ఆధారం. ఆరోగ్యవంతమైన ఫ్యాట్లు, ప్రొటీన్లు, పీచు కలిగివుంటాయి. ఈ స్నాక్స్ ఆకలిని దూరంగా వుంచి, శక్తిని ఇవ్వడంలో తిరుగులేనివి.

» ప్రోబయోటిక్

విమానం ఎక్కడానికి ముందు స్వీట్ ట్రీట్స్ ఇచ్చుకోవాలంటే ఫ్రూట్ యోగర్ట్ తిరుగులేనిది. పెరుగు సహజ ప్రోబయోటిక్. ఉదరాన్ని హానికర బ్యాక్టీరియా నుంచి కాపాడుతుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదరం ఆరోగ్యంగా వుండాలంటే చిన్న కప్పు పెరుగుతింటే చాలు.

» హెర్బల్ పానీయాలు

ఓ కప్పు టీ లేదా కాఫీ విమానంలో తాజాగా, చురుగ్గా ఉంచుతుందని భావిస్తుంటారు. అయితే ఈ పానీయాలు డై యూరెటిక్స్. శరీరం నుంచి నీటిని డ్రెయిన్ చేస్తుంటాయి.

కాబట్టి వీటిస్థానే హెర్బల్ టీలు తాగితే శరీరం హైడ్రేట్ అవుతుంది. కెఫైన్ ఈ హెర్బల్ పానీయాల్లో వుండదు. శక్తివంతంగావుండి, చురుగ్గావుంటారు.

» సిట్రస్ పండ్లు

రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ఉత్తమమార్గం ఆరెంజ్‌వంటి సిట్రస్‌పండ్లను వీలయినంత ఎక్కువగా తీసుకోవడం.

సిట్రస్ పండ్లు శరీరాన్ని హైడ్రేట్ చేస్తాయి. రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా యాంటీబ్యాక్టీరియల్ గుణాలు కలిగి వుంటాయి. ఇతరత్రా అనేక పరిరక్షణా ప్రయోజనాలు దక్కుతాయి. విటమిన్ 'సి'కి, ఇతర అనేకపోషకాలకు ముఖ్యంగా ఫోలేట్, పొటాషియం, థియామిన్, నియాసిన్, విటమిన్ బి6లకు మంచి ఆధారం.

» శీతలపానీయాలు, ఆల్కహాల్

విమానం ఎక్కడానికి ముందు నిమ్మసోడా లేదా ఆల్కహాల్ తాగకూడదు. శీతల పానీయాలు కడుపుబ్బరానికి దారితీస్తాయి.

గ్యాస్ట్రిక్ సమస్యలకు కారణం అవుతాయి. అతిగా ఆల్కహాల్ తీసుకోవడంవల్ల డీహైడ్రేషన్ అవకాశాలుంటాయి. గ్యాస్ట్రిక్ సమస్యలకు, అజీర్ణానికి కారణమయ్యే పదార్థాలు తినవద్దు. తేలిగ్గా తినాలి. అవి ఆరోగ్యదాయకం కావాలి. విమానంలో ఏదీ అతిగా తినవద్దు. ప్రయాణాన్ని సుఖప్రదంగా చేసుకోవాలంటే ఆహారపానీయ నియమాలు పాటించితీరాలి.

అమ్మతనం ఓ రివార్డు



పూర్తిస్థాయి నటి, పూర్తిస్థాయి అమ్మ- రెండు పాత్రలనూ సమర్థవంతంగా పోషించే అలనాటి బాపుబొమ్మ స్నేహ. పెళ్ళయింది, అమ్మ అయింది. అయినా ఆమెలో తరగని అందాలతోపాటు నటనపట్ల ఇష్టమూ అనంతంగానే ఉంది.

ఫొటోషూట్‌లలో ఆమెలోని సునిశిత అందాలు ఎంతగా తొంగిచూస్తుంటాయో,అమ్మగా నిండుతనం,హుందాతనమూ అంతగానే పరిమళిస్తున్నాయి. కెరీర్‌ను, వ్యక్తిగతాన్ని సమంగా ఎంజాయ్‌చేస్తున్నానంటూనవ్వులుకురిపించే స్నేహను ఎంతచూసినా తనివి తీరదు. కొడుకుతో పెనవేసుకుపోయిన జీవితాన్ని అందంగా వర్ణించింది.

అబ్బురపరిచిన వార్త

గర్భందాల్చిన వార్త నిజానికి స్నేహను అబ్బురపరిచింది. అప్పుడు షూటింగ్‌లో ఉందట. పెళ్ళయి మూడేళ్ళయింది. కొన్నాళ్ళు పిల్లలు వద్దనుకున్నాం. దగ్గరివారంతా మినీ స్నేహనో లేదా మినీ ప్రసన్ననో ఎప్పుడు చూస్తామని అడిగేవాళ్ళు.

మాకూ ఐడియాఉంది. కానిఅంతగా ప్లాన్ చేసుకోలేదు. నేనో సినిమా కోసం పనిలో వుండగా తెలిసింది.

ప్రతిరోజూ అభ్యాసమే

"అమ్మతనం అన్నది నాకు ప్రతిదీ అన్నట్లు ఉంది. నా చేతిలో మరో జీవితం ఉన్నట్లు ఫీలయ్యా. ఆస్పత్రినుంచి ఇంటివరకు అనుభవం అంతా కొత్తది. గర్భందాల్చాకగాని తెలియలేదు.

కాని, ఇదెంత పెద్దఉద్యోగమో అని. తర్వాత అనుభవం అయింది. కొన్నిసార్లు ఎంతో అలసట, కొన్నిసార్లు సరదాలు- మొత్తంమీద ఇదో రివార్డువంటిది. నిద్రలేవడం, తినడం, నిద్రపోవడం, బిడ్డతో నడవడంవంటివన్నీ అబ్బురపరిచే అనుభవాలు.

ఇదంతా ఓ అభ్యాసఅనుభవం.మరో జీవిపట్ల నాబాధ్యత. ఈ విషయంభయపెట్టినా అద్భుతంగా వుంటుంది"

కావాలని కోరుకున్నా

తన కొడుకు విహాన్ ప్రపంచాన్ని చూడడానికి ముందు సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాన్నే కోరుకున్నానని చెప్పింది. సహజ ప్రసవంకోసం దాదాపు సగంరోజు హాస్పిటల్‌లో వేచి చూసింది."దాదాపు పన్నెండుగంటలు పురిటినొప్పుల్ని అనుభవించాను.

చివరకు అక్కడేవున్న ప్రసన్న, నేను 'సి'కి నిర్ణయం తీసుకున్నాం.

నా వెన్ను చాలా సున్నితం కావడంతో సాధారణ ప్రసవానికి సహకరించలేదు. ఆపరేషన్ తప్పలేదు. ఒకటిన్నర రోజులు లేవలేదు.

మొదట్లో భయం

"మొదట్లో ఈ అనుభవాలన్నీ భయపెట్టాయి. తర్వాత ఆహ్లాదంగా మారాయి. మొదట్లో ఎన్నో సందేహాలు, భయాలు, గందరగోళం.



ఇప్పుడు చాలా చాలా క్లారిటీ వుంది. నా బిడ్డ ఎదుగుదలను ఎంజాయ్ చేస్తున్నాను, పరిశీలిస్తున్నాను. ఇప్పుడు నేను కొత్తగా తల్లయ్యేవారికి సలహాలు ఇవ్వగల దశలో ఉన్నాను"

ప్రసన్న కూల్ డాడ్

"ప్రసన్న నిజంగా చాలా ప్రసన్నమైన తండ్రి. మేం ముగ్గురం హాల్లో కూర్చుంటే నా కళ్ళన్నీ విహాన్ చుట్టూనే తిరుగుతుంటాయి.

తనేం చేస్తున్నాడు, దేంతో ఆడుతున్నాడు, పడతాడేమో, దెబ్బలు తగిలించుకుంటాడేమో అన్న ఆందోళనలతో నిరంతరం పర్యవేక్షిస్తుంటా.

కాని, ప్రసన్న కూల్‌గా వుంటాడు. ప్రసన్న పెంపకవిధానంలో కొంతైనా అలవరచుకోవాలన్నది నా కోరిక"


ఇంటి ఆహారమే

ఆహారం విషయానికి వస్తే స్నేహ, ప్రసన్నలు భోజనప్రియులే. ఇక, కొడుకు విహాన్ డైట్ విషయంలో అమిత జాగ్రత్తలు వహిస్తుంటారు.









Courtesy: JFW

"మా వంటకాలను నేను బాగా చెయ్యగలను. మా అమ్మ దగ్గరనుంచి కొన్ని నేర్చుకున్నాను.

ప్రసన్నకూడా ప్రయోగాలు చేస్తూ, చాలా త్వరగా రుచికరమైన వంటకాలు తయారుచేస్తాడు. వంట విషయంలో తనది స్వంతప్రయోగం"

కలసి గడపడం

కొడుకు విహాన్‌తో కలసి ఎలా గడుపుతుందంటే చక్కని వివరణ ఇచ్చింది. "ప్రతివిషయంలో మా నడుమ బాంధవ్యం ఉంటుంది. ప్రస్తుతంతనకు బొమ్మలతో ఆడుకోవడం ఇష్టం.

ప్రస్తుత ఫేవరేట్స్ సూపర్ హీరోలు. బ్లాక్స్‌తో ఆడుకుంటాం. కలసి ఏదో ఒకటి చేస్తూ వుంటాం. స్క్రీన్‌పైన మా ఇద్దరినీ చూపిస్తుంటాం.

నా సినిమాల్ని టీవీలో చూపిస్తే, స్క్రీన్ వైపు చూసి అమ్మ, అమ్మ అని అరుస్తుంటాడు. స్క్రీన్‌ను టచ్‌చేసి అమ్మలాగా వుంది అంటుంటాడు. ఇదంతా నిజంగా మధురక్షణమే"

వదల్లేను

"సపోర్టింగ్‌గా ఉండే ఆప్తులున్నారు. కానీ, విహాన్‌ను నేను వదల్లేను. షూట్స్‌కు వెళ్ళేటప్పుడు నాతో తీసుకువెళ్తుంటా. నేను షూటింగ్‌కు వెళ్ళినప్పుడు అతను ఇంట్లోవుంటే, బాగానే ఉంటాడని తెలిసినా ఏంచేస్తున్నాడోనని ఆందోళన పడుతుంటాను.

నేను పనిలో ఉన్నప్పుడు ఏదైనా అవసరం అయితే సిబ్బంది సహకరిస్తుంటారు. ఈ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఇంట్లో, బయటా సహకరించేవాళ్ళున్నారు. మా కెరీర్లు సజావుగా సాగిస్తూనే, ప్రసన్న, నేను ఇంట్లో విహాన్‌తో ఎక్కువ సమయాన్ని గడుపుతుంటాం"

మంచి భవిష్యత్

"ప్రతి చిత్రంతోనూ సెలబ్రిటీ స్థాయి ప్రస్క్రూటినీ జరుగుతుంది. మన దేశంలో తారలకు పెళ్ళయ్యాక ప్రొఫెషనల్ అంచనాలు మారుతుంటాయి.

అయితే, ఎటువంటి మంచి అవకాశాలు అందిపుచ్చుకున్నామన్న దానిపైన కెరీర్, మన భవిష్యత్ ఆధారపడి వుంటుందనేది నా నమ్మకం.

మంచి స్క్రిప్టులు ఎంచుకుంటే వ్యక్తిగత, వృత్తిపర జీవితాలు సమంగా సాగుతాయి. సినీ పరిశ్రమ తీరు మారింది. అనేక మహిళాప్రాధాన్య సినిమాలు నిర్మిస్తున్నారు.

పెళ్ళయిందన్న కారణంగా వెనుకంజవేయడం లేదు. ఈ విషయంలో భవిష్యత్ నిజంగా బావుంటుంది" అంటూ వివరించింది స్నేహ.

అయినపూరి సుజాత

సీరియల్

ఇప్పుడు ఈ అమ్మాయిని ఇలానే వదిలిపెడితే తన ప్లానులన్నీ చెడిపోయే అవకాశం ఉంది. అందుకే ఇన్‌స్పెక్టర్ లక్ష్మికి కనపడేలా హోటల్ బయటకు నడిచాడతను. తన కళ్ళముందే హోటల్ బయటకు వెళ్ళిపోతున్న అవినాష్‌ని చూసి ఉలిక్కిపడింది లక్ష్మి.

మరో ఆలోచనలేకుండా ఆమె అతన్ని అనుసరించసాగింది. అతన్ని ఒక పక్క అనుసరిస్తూనే దగ్గర్లో పోలీసులు ఉంటారేమో వారికి అతనిఉనికి తెలపాలని అనుకుంది. కానీ, ఆమెకు పోలీసులెవరూ దగ్గర్లో కనపడలేదు.

వేట

పుట్టగంటి గోపీకృష్ణ



అవినాష్ వెళ్ళి ఒక ట్యాక్సీ డ్రైవర్‌తో మాట్లాడుతున్నాడు. అతన్ని ఎలా అయినా పోలీసులు వచ్చే వరకు ఆపాలని అతని దగ్గరకు నడిచింది లక్ష్మి.

"ఎక్కడకి ఇంత హడావుడిగా పారిపోతున్నావ్?" అంది అతన్ని ఉద్దేశించి.

ఆమెనుచూసి నవ్వాడుఅవినాష్. అతను ఎందుకు నవ్వుతున్నాడో ఆమెకు అర్థమయ్యేలోపు ఊహించనంత వేగంగా ఆమెను ట్యాక్సీలోకి నెట్టి తను కూడా లోపలకు వచ్చి "పోనియ్.." అన్నాడు డ్రైవర్‌తో.

అసలు ఏం జరుగుతుందో అర్థంకాని డ్రైవర్ కొంతసేపు తటపటాయించాడు.

"ఇది మా ఫ్యామిలీ మ్యాటర్. డోంట్ వర్రీ. పోనియ్" అన్నాడు అవినాష్. ఆ మాటతో డ్రైవర్ ట్యాక్సీని ముందుకు పోనిచ్చాడు.

"నన్ను వదులు..."అంటూ గింజుకోబోయింది.

ఆమె చేతిని వదిలి-

"ఎందుకు గింజుకుంటావ్? నువ్వు చేయబోయేది ఎలానూ నన్ను అనుసరించటమేగా? దానికి మరో ట్యాక్సీ వెతకాలి, సమయానికి అది దొరకాలి, పైగా డబ్బుకూడా వృథా కదా. అందుకని నిన్ను కూడా నాతోనే తీసుకువెళ్తున్నాను..." చెప్పాడతను.

"ఎక్కడకి తీసుకువెళ్తున్నావ్?"

"కిఫిరే అనే ఊరిపేరు నువ్వు ఎప్పుడన్నా విన్నావా?" అని అడిగాడు అవినాష్.

తల అడ్డంగా ఊపింది లక్ష్మి.

"నాలుగువందల యాభై కిలోమీటర్లదూరంలో ఉంటుంది ఆ ఊరు. చిన్న ఊరు. చాలా బాగుంటుంది. అక్కడకు వెళ్తున్నాం"

"నన్ను చంపి పారెయ్యటానికి అంతదూరం తీసు

జరిగిన కథ (11)

సుమిత్‌బోస్‌ని తన స్థావరానికి వచ్చేయమని కోరతాడు లిమ్బెన్.

తమ తోటి నేరస్థులైన పూరన్‌సింగ్, కుట్టి ఇద్దరూ అనుమానాస్పద స్థితిలో మరణించేసరికి తదుపరి తామే హతులవుతామని ఆ ఇద్దరూ ఒక నిర్ణయానికి వస్తారు.

లిమ్బెన్‌వుండే నాగాలాండ్ అటవీ ప్రాంతానికి చేరతాడు సుమిత్‌బోస్.

'RAW'లో పనిచేసే కుమార్‌కి ఫోన్‌చేసి సుమిత్‌బోస్, లిమ్బెన్‌లఫోన్‌లు ఎక్కడవున్నాయో కనుక్కోమని చెపుతాడు అవినాష్.

ఈలోగా అవినాష్‌కి ఎస్సైలక్ష్మి ఫోన్‌చేస్తుంది. ఫోన్ డిస్‌కనెక్ట్ అవటంతో అవినాష్‌కి తను వెంబడిస్తున్నట్లు అర్థమై ఉంటుందని తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది లక్ష్మి.

హోటల్‌రూమ్‌లో నుండి బయటకొస్తుండగా కింద రిసెప్షన్‌దగ్గర లక్ష్మి కనబడుతుంది అవినాష్‌కి. ఈలోగా 'RAW' అసిస్టెంట్ కుమార్ ఫోన్‌చేసి మీరు అడిగిన ఫోన్ నెంబర్లు 'దీయాపూర్'ని సూచిస్తున్నాయని అవినాష్‌కి చెబుతాడు. ఆ తర్వాత జరగబోయేది చదవండి.



కెళ్ళటం ఎందుకు?" కళ్ళలో భయం కనపడు తుంటే అంది ఆమె.

ఈసారి అవినాష్ పెద్దగా నవ్వాడు. "నువ్వను కుంటున్నట్లు నేను హంతకుడిని కాదు"

"నా దగ్గర రుజువులు ఉన్నాయి"

"కళ్ళకి కనిపించిందంతా నిజంకాదు. ఒక ఉదాహరణ చెప్తాను విను. ఒక సైనికుడు ఉన్నాడు. డ్యూటీలో భాగంగా దేశ సరిహద్దుల్లో పది మందిని చంపాడు. అతనికి సైన్యం పతకం ఇచ్చి గౌరవించింది. తరువాత సెలవులకు ఇంటికి వచ్చాడతను.

అప్పుడు ఇంట్లో దొంగదూరి అందరి మీదా దాడి చేశాడు. ఆ సైనికుడు దొంగని చంపాడు. అప్పుడు అదే సైనికుడి మీద ప్రభుత్వం కేసు పెట్టింది ఎందుకలా చేసిందంటావ్"

"సైనికుడిగా అతను తన డ్యూటీ తను చేశాడు. దొంగని చంపటానికి అతనికి ఏ హక్కూ లేదు"

"నేనూ అలానే నాకు అప్పచెప్పిన ఒక బాధ్యత నెరవేరుస్తున్నాను"

"మనుషుల్ని చంపమని ఏ ప్రభుత్వంచెప్తుంది?"

"లక్ష్మీ నీకుతెలియని విషయాలు చాలా ఉన్నాయి. అవన్నీ ఇప్పుడు నీకు చెప్పలేను. నేను నువ్వను కుంటున్నట్లు హంతకుడిని కాదు.

అలా అయితే ఇలా నన్ను వెంబడించి విసిగిస్తున్న నిన్ను ఇప్పటివరకు ఎందుకు ప్రాణాలతో ఉంచుతాను? ఆలోచించు" అన్నాడు అవినాష్.

అతని మాటల్లో రీజనింగ్ కనిపించింది ఆమెకు.

హైవే 155 మీద ప్రయాణిస్తున్న ట్యాక్సీ మధ్యాహ్నానికి 'కిఫిరే' ఊరు చేరింది. అది అవటానికి చిన్న ఊరే కానీ టూరిస్ట్ ప్లేస్ కావటంతో హోటళ్ళు బానే ఉన్నాయి.

"పద..." అన్నాడు అవినాష్ హోటల్ ముందు ఆగిన ట్యాక్సీ నుండి కిందకు దిగి.

ఉన్న మనిషి ఉన్నట్లు బయలుదేరి రావటంతో ఆమెదగ్గర డబ్బు కాదు కదా సామాను కూడా ఏమీ లేదు. తనే రెండు రూములు బుక్‌చేసిన అవినాష్,

"డోంట్ వర్రీ! అన్నీ ఇక్కడే కొనుక్కోవచ్చు.." అన్నాడు. తరువాత ఎవరి గదిలోకి వారు వెళ్తాం అనుకుంది లక్ష్మి. కానీ ఆమెతోపాటు ఆమె గదిలోకి వచ్చాడు అవినాష్.

"ఇదేమిటి?" అంది ఆమె కోపంగా.

"అంత కోపం ఎందుకు? ఇప్పుడే వెళ్ళిపోతాను. ఒక చిన్న పని చేసి వెళ్ళిపోతాను..." అంటూ గదిలోని ల్యాండ్‌లైన్ ఫోన్ వైర్ పీకి జేబులో పెట్టుకుంటూ ఆ ఫోను వాడటం కుదరదని నిర్ధారించుకుని, "నీ సెల్ ఫోన్ ఇటివ్వు..." అన్నాడు ఆమెతో.

"నో..." అంది ఆమె తల అడ్డంగా ఊపుతూ.

"ఆర్గ్యూచెయ్యకు. నేను ఒక మిషన్‌మీద ఉన్నాను. నీ అనుమానాలతో నా మిషన్ పాడు చేస్తే, నాకంటే దేశానికి ఎక్కువ నష్టం. దాన్ని నేను సహించను" అంటూ ఆమె చేతిలోని సెల్‌ఫోన్ లాక్కున్నాడు.

"నేను నీ గది బయట తాళం వేసుకువెళ్తాను.



సరిగ్గా ఆరుగంటలకు వస్తాను. రెడీగా ఉంటే బయటకు వెళ్దాం..."

"దిసీజ్ టూ మచ్..."

ఆమె నిరసన పట్టించుకోకుండా, "నీకు అవకాశం ఇచ్చి మరో పొరపాటు చేయను..." అంటూ అవినాష్ బయటకు వెళ్ళిపోయాడు.

ఆ తరువాత గది బయట తాళం వేస్తున్న శబ్దం వచ్చింది. "షిట్" అనుకుంటూ ఆమె మంచానికి అడ్డంగా పడిపోయింది.

అవినాష్ మాటలు ఎంత వరకు నమ్మవచ్చు? అతని సోఫిస్టికేటెడ్ ప్రవర్తన, మాటలుచూస్తుంటే.. అతను చెప్పింది నమ్మాలని అనిపిస్తోంది.

కానీ ఒక అనుమానం ఆమెను వేధిస్తోంది. అది ఎలాంటి కారణమయినా అవుగాక, ఏ ప్రభుత్వం తన పౌరులను చంపమని తన కమాండోలను పంపుతుంది?

అది చట్టానికీ, న్యాయ సూత్రాలకీ విరుద్ధం కాదా? అలా ఆలోచిస్తే అతని మాటలు నమ్మాలనిపించటం లేదు.

మరోవైపు తను అతన్ని పోలీసులకు పట్టించాలని చూస్తుందని తెలిసీ, తనకి అపకారం చేయని అతని ప్రవర్తన చూస్తే అతను నిజాయితీపరుడని అనిపిస్తోంది. అయినా ఇపుడు తను ఏమి చేయటానికి వీలు లేకుండా చేశాడు.

కనీసం అతనితో ఉంటే అతను ఏమి చెయ్యబోతున్నాడో తెలుసుకోవచ్చు.... అనుకుంది ఆమె.

చెప్పినట్లు సాయంత్రం ఆరింటికి వచ్చాడు అవినాష్. బయట బజారులో ఇద్దరికీ అత్యవసరంగా కావలసిన కొన్ని వస్తువులు, రెండు జతల బట్టలు కొనుక్కున్నారు.

ఆసక్తి లేదు

దక్షిణాదినుంచి బాలీవుడ్‌కు వెళ్ళాలని ఎవరైనా కలలు కంటారు. అటునుంచి హాలీవుడ్ అంటే ఎగిరి గంతేసేటంతటి క్రేజ్. అవకాశాలు వచ్చాయా, వస్తాయా,రావాఅన్న సంగతుల్ని పక్కనపెడితే తన కసలు హాలీవుడ్ ఆసక్తే లేదంటున్నది తాప్సీ.

అలా అని వెదుక్కుంటూ వచ్చే అవకాశాన్ని మాత్రం చేజార్చుకోదట. "హాలీవుడ్‌లో అవకాశం వస్తే నటించడానికి ఓకే కాని, ఆ అవకాశంకోసం మాత్రం నేను ప్రయత్నాలు చెయ్యలేను.

నాకిక్కడ మంచి అవకాశాలున్నాయి. వాటిని కాదనుకుని, హాలీవుడ్ అవకాశాలకోసం అర్రులు చాచలేను" అంటున్నది తాప్సీ.

రెస్టారెంట్లో డిన్నర్ చేసి తిరిగి వచ్చారు.

ఆమె గదిలోకి వెళ్తుంటే, "రేపు ఉదయం వరకు నీకు ఈ శిక్ష తప్పదు.." అన్నాడతను చేతిలోని తాళాన్ని రెడీగా పట్టుకుని.

"రేపు ఉదయం తరువాత..."

"నేను ఉదయాన్నే బయటకు వెళ్తాను. ఆ తరువాత నువ్వు నా గురించి ఎవరికి ఏం చెప్పినా ఇబ్బంది లేదు. నన్ను ఎవరూ పట్టుకోలేరు"

"నువ్వు ఒక కండిషన్‌కి ఒప్పుకుంటే, నీకు ఈ తాళం వేసే బాధ ఉండదు..." కనుబొమలు ముడిచి ఆమెవైపు చూశాడు అవినాష్.

"నన్ను నీతోరానిస్తే, నువ్వు చెప్పే మాటల్లో ఎంత నిజంఉందో నేనే కనుక్కుంటాను"

"ఇంపాజిబుల్"

"అయితే నువ్వు దీమాపూర్ హోటల్లో చేసింది నేను చేయలేనా?" అని అంది లక్ష్మి.

"ఏమిటి?"

"ఫైర్ యాక్సిడెంట్"

అతనికి ఏం చెప్పాలో అర్థం కాలేదు. "నేను వెళ్ళే ప్రదేశానికి నువ్వు రాలేవు"

"నువ్వు తీసుకువెళ్ళగలవు..." కాన్ఫిడెంట్‌గా చెప్పింది ఆమె.

ఆమె కళ్ళలోకి ఒకసారి దీర్ఘంగా చూసి, "నీ ప్రాణాలు పోవచ్చు..." అన్నాడు.

"పరవాలేదు"

"కష్టపడలేక తరువాత నన్ను తిట్టుకోకూడదు"

"ఆ అవసరం రాదు"

"సరే... నీకంత ఉత్సాహంగా ఉంటే అలానేవద్దువు. కానీ, ఈలోపు అనవసరపు సాహసాలు చేయకు" అంటూ వెళ్ళిపోయాడు అవినాష్.

తెల్లారి పదిగంటల సమయంలో అవినాష్, లక్ష్మి ఇద్దరూ కిఫిరే ఊరి బయట ఉన్న ఒక పర్వతం పైభాగానికి చేరుకున్నారు.

"మనకి కావలసిన వ్యక్తులు అత్యంత దట్టమయిన అడవుల్లో నివాసం ఉంటున్నారు.

అక్కడకు త్వరగా వెళ్ళాలంటే ఏరియల్ రూటే ఏకైకమార్గం" చెప్పాడు అవినాష్.

"ఏరియల్ రూటంటే ఇక్కడ హెలికాప్టర్ సర్వీసు ఉందా?" అడిగింది లక్ష్మి.

"నువ్వే చూస్తావుగా..." అంటూ దారిలో ఒక ఏ.టి.ఎమ్ దగ్గర ఆగి డబ్బు డ్రా చేశాడు అవినాష్.

ఒక్కసారిగా పెద్ద మొత్తంలో వచ్చిన డబ్బుచూసి, "ఏ.టి.ఎమ్. నుండి అంత డబ్బు ఎలా వచ్చింది?" ఆశ్చర్యంగా అడిగింది లక్ష్మి.

"ఇది ప్రత్యేకమయిన కార్డ్. దీనికి ఏ లిమిటూ ఉండదు..." చెప్పాడు అవినాష్.

ఆ పర్వతాగ్రం ఒక టూరిస్ట్ ప్రదేశం. ఎడ్వంచరస్ స్పోర్ట్స్ ఇష్టపడేవాళ్ళు అక్కడకు వస్తుంటారు. హాంగ్ గ్లైడింగ్ చేయటానికి అవసరమయిన సౌకర్యాలు అక్కడ ఉన్నాయి. కొత్తవారికి గ్లైడింగ్ నేర్పే ఇన్‌స్ట్రక్టర్లు, బాగా వచ్చినవారికి ఎక్విప్‌మెంట్ అద్దెకు ఇచ్చే సంస్థలు కూడా అక్కడ ఉన్నాయి.

ఒక మోటార్ జడ్ గ్లైడర్ అద్దెకు తీసుకున్నాడు అవినాష్. "దీనిలో అయితే ఇద్దరు వెళ్ళవచ్చు" లక్ష్మికి చెప్పాడతను.

అందుకుగానూ లక్ష రూపాయలు అడ్వాన్స్ అడిగారు వారు.

బేరం చేయకుండా వారు అడిగినంత ఇచ్చాడు. ఆ తరువాత గ్లైడింగ్‌కు సిద్ధమయి, "ఎక్కు" అన్నాడు అవినాష్. సన్నటి అల్యూమినియం ఫ్రేము మీద బిగించిన ఒక తొట్టెలాంటి దాంట్లోకి ఎక్కి గాల్లోకి ఎగరటం అంటే వెన్నులో నుండి వణుకు వచ్చింది లక్ష్మికి.

"ఇప్పటికయినా మించిపోయింది లేదు, కావాలంటే హోటల్‌కి



పాకిస్తాన్ నుండి చిత్తశుద్ధితో కూడిన శాంతి ప్రతిపాదనలు వస్తే భారత్ పరిశీలిస్తుంది.
-నిర్మలా సీతారామన్, కేంద్రమంత్రి

వెళ్ళు" అన్నాడు అవినాష్.

ఆ మాటలకు లక్ష్మి అహం దెబ్బతింది. "అక్కర్లేదు. నేనూ వస్తాను" అంటూ ఎక్కి అతను చూపించిన చోట కూర్చుంది.

ఆమెను బెల్టుల ద్వారా సీటుకు బిగించి, తను కూడా సర్దుకుని గ్లైడింగ్ ఉన్న మోటర్ స్టార్ట్ చేశాడు. గ్లైడర్ ముందుకు కదిలింది.

పర్వతాగ్రాన చదునుగా ఉన్న ప్రదేశంలో వేగం పుంజుకుని ముందుకు దూకింది గ్లైడర్.

గ్లైడర్ కింద ఉన్న భూమి తరిగిపోయి అతి లోతయిన లోయ ఎదురుగా సమీపిస్తోంది.

మరికొన్ని క్షణాల్లో గ్లైడర్ ఇక లోయలో పడిపోతుందనుకుంటే లక్ష్మి చెయ్యి గ్లైడర్ మీద బిగుసుకుంది. గ్లైడర్ పర్వతంమీద నుండి లోయలోకి జారిపోయింది. కెవ్వుమని లక్ష్మి నోటినుండి కేక బయటకు వచ్చింది. అయితే ఇంతలోనే గ్లైడర్ సర్దుకుని తిరిగి గాలిలోకి లేచి ఎత్తు అందుకుని ముందుకు దూసుకెళ్ళింది.

ఏ అడ్డూలేనివాతావరణంలోగాలివేగంగాతగులుతోంది. శరీరానికి చలిని తట్టుకునేదుస్తులు, తలకి హెల్మెట్ ఉన్నా చలికి వణుకువస్తోంది.

పైనుండి చూస్తుంటే అడవులతో నిండిన పర్వత ప్రాంతం మరింత అందంగా కనిపిస్తోంది.

"ఎటు చూసినా ఒకేలా కనిపిస్తోంది. మనం ఎటు వెళ్ళాలో నీకు ఎలా తెలుస్తుంది?" అడిగింది లక్ష్మి.

చేతికి వాచీలా కట్టుకున్న ఒక పరికరాన్ని చూపించాడు. దానిలో తాము వెళ్తున్న ప్రదేశం అక్షాంశం. రేఖాంశం వివరాలు తెలుస్తున్నాయి. "దీనిని బట్టి మనం వెళ్ళవలసిన ప్రదేశానికి ఎటు వెళ్ళాలో తెలుస్తుంది..." చెప్పాడతను.

ఆ తరువాత వారి ప్రయాణం దాదాపు గంటసేపు సాగింది. "మనం గమ్యానికి దగ్గరకు వస్తున్నాం" చెప్పాడు అవినాష్.

అక్కడ ఆ గ్లైడర్ ఎక్కడ దింపుతాడో ఆమెకి అర్థం కాలేదు. అయితే కొద్దికొద్దిగా కిందకు దిగుతున్నకొద్దీ... ఒక పర్వతం. దానిమీద చదునుగా ఉన్న ప్రదేశం కనిపించింది. దిగదలచుకున్న ప్రదేశానికి దూరంగా ఉన్నపుడే మోటర్ ఆపి గ్లైడర్ ఉనికి ఎవరికీ తెలియకుండా చేశాడతను.

ఆ తరువాత జాగ్రత్తగా బ్యాలెన్స్ చేస్తూ పర్వతం మీద ఉన్న ప్రదేశంలో దాన్ని దింపాడు. గ్లైడర్ ఒక పక్కకి లాగి చెట్టు గుబురుల మధ్య దాచారు.

ఆ తరువాత కొండ అంచుకు వెళ్ళి కిందకు చూశాడు అవినాష్. కొండ కింద గూడెం స్పష్టంగా కనిపిస్తోంది. గూడెం అంటే మరీ పాతకాలంలోలా లేదు. కొన్ని పక్కా ఇళ్ళు కూడా ఉన్నాయి.

వాటితో పాటు రేకుల ఇళ్ళు, బొమ్మల్లా ఉన్న గుడిసెలు ఉన్నాయి. ఇళ్ళ మధ్య పందులు స్వేచ్ఛగా తిరుగుతున్నాయి.

ఆ ఇళ్ళ మధ్య దారులు, గూడెం చుట్టూ ఉన్న ఫెన్సింగ్, గుడిసెల మధ్య రకరకాల అలంకరణలు చేసిన ఒక గిరిజనదేవత విగ్రహం కనిపిస్తున్నాయి.

అక్కడక్కడా ఆడవాళ్ళు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటూ కనిపించారు.

మగవాళ్ళు చాలా తక్కువగా ఉన్నారు.

"మనకి కావలసినవాళ్ళు ఇక్కడే ఉన్నారని తెలుసుకోవటం ఎలా?" అడిగింది లక్ష్మి.

"ఆపకుండా అబ్జర్వేషన్ చేయటం ద్వారా..." రెండు బైనాక్యులర్స్ తీసి చెప్పాడు అవినాష్.

నిన్ను ఇష్టపడేవాళ్ళని వాడుకోవద్దు. నీ అవసరం వున్నవాళ్ళని తప్పించుకుని తిరగొద్దు. నిన్ను నమ్మినవాళ్ళను మోసం చేయొద్దు. నిన్ను గుర్తుంచుకునేవాళ్ళను మరిచిపోవద్దు.

ఇద్దరూ చెరొక బైనాక్యులర్స్ చేతిలోకి తీసుకుని కింద ఉన్న గూడేన్ని అబ్జర్వ్ చేయటంలో మునిగిపోయారు.

లిమ్బెన్‌తోపాటు రెండు రోజుల క్రితం అక్కడకు వచ్చాడు సుమిత్ బోస్.

పుట్టినప్పటినుండి నగరాల్లో పెరిగిన అతనికి ఈ వాతావరణం కొత్తకొత్తగా ఉంది. అక్కడ ఇళ్ళకి కరెంటు సౌకర్యం లేదు. ఈ మధ్యే పెట్టిన సోలార్ లైట్లు కొందరి ఇళ్ళలో కనిపిస్తున్నాయి. టి.వి. లేదు. ట్రాన్సిస్టర్లు మాత్రం చాలామంది ఇళ్ళలో ఉన్నాయి. మొబైళ్ళయితే పనిచేసే పరిస్థితే లేదు.

మామూలుగానే దేశానికి తూర్పున ఉండబట్టి త్వరగా చీకటిపడిపోతుంది.

ఈ గూడెం చుట్టూ పర్వతాలు ఉండటంతో మరింత త్వరగా చీకటి పడుతోంది. ఇలాంటి లైఫ్ లేని ప్రదేశంలో ఒక్కరోజు ఉండేటప్పటికి సుమిత్ బోస్‌కి బోర్ కొట్టింది.

లిమ్బెన్ తండ్రి సుజో మొహంలో కొడుకు వచ్చిన ఆనందం కంటే ఇంత అర్జంటుగా ఎందుకు వచ్చాడా అన్న ఆందోళన కనిపిస్తోంది.

పైగా తనతోపాటు ఎప్పుడూ లేనిది ఒక స్నేహితుడిని ఇంత దూరం తీసుకురావటం అతని అనుమానాలను మరింత పెంచుతోంది.

కొడుకును అడిగినా అతను తేలిగ్గా తీసిపారేశాడు తప్ప, సమాధానం చెప్పలేదు.

"అసలు ఇక్కడ మనుషులు ఎలా బ్రతుకుతారో అర్థం కావటం లేదు..." అన్నాడు సుమిత్ బోస్, లిమ్బెన్‌తో.

"ఇది ఇలాంటి ప్రదేశం కాబట్టి ఇక్కడకు తీసుకు వచ్చాను. నువ్వు అనుకుంటున్నట్లు మనల్ని చంపటానికి ఎవరో ప్రయత్నిస్తున్నట్లయితే మనం దాక్కోవటానికి దీన్ని మించిన స్థలం ఎక్కడా ఉండదు" చెప్పాడు లిమ్బెన్.

"రాడనుకుంటున్న ఆ వ్యక్తి ఇక్కడకు వస్తే మనకి రక్షణ ఏమిటి?"

"మా వాళ్ళకి ఇంకేమి వచ్చినా రాకపోయినా యుద్ధ విద్యలు బాగా వచ్చు. విల్లు పట్టుకున్నారంటే ఒక్కడు కూడా గురి తప్పడు"

ప్రతి ఇంటి ఆవరణలోనూ నిలువుగా పాతిన వెదురుబొంగులకు వేలాడదీసిన ఎండుకొబ్బరి కాయుల్లాంటివి కనిపించాయి.

"ఏమిటవి?" అడిగాడు సుమిత్ బోస్.

ఒకసారి అతని మొహంలోకి నవ్వుతూ చూసి



ఆలోచనలు పెద్దవే

పిన్నవయస్సులోనే పెద్ద విజయాలు స్వంతం చేసుకున్న అలియాభట్‌ను వయస్సుగురించి కదిలిస్తే, అనుభవమే అసలైన వయస్సును నిర్ణయిస్తుందని ఆరిందా మాదిరి ఆన్సర్ ఇచ్చింది.

"నా వయస్సు చిన్నదే కావచ్చు. కాని మా అమ్మానాన్నలు నన్నెప్పుడూ చిన్నపిల్లగా చూడరు. పరిపక్వతగల అమ్మాయిగానే పరిగణిస్తారు.

నా దృష్టిలో వయస్సు అనేది ఓ సంఖ్యమాత్రమే. నా ఆలోచనలు పాతికేళ్ళ అమ్మాయిమాదిరి వుండవు. ఏదైనా జీవన విధానాన్నిబట్టే ఎదుగుదల వుంటుందని భావిస్తుంటాను" అని చెప్పింది.



"భయపడనంటే చెప్తాను..." అన్నాడు లిమ్బ్సెన్.

"ఇందులో భయపడేది ఏముంది?"

"అవి మనుషుల తలలు"

"వ్వాట్..."అదిరిపడుతూ అన్నాడు సుమిత్.

"అవును. నువ్వు సరిగ్గానే విన్నావు. హెడ్ హంటింగ్ అనే మాటను ఇంతకుముందు విన్నావో లేదో తెలియదు. ప్రపంచంలో కొన్ని తెగల్లో బలంగా ఉంది ఈ ఆచారం.

మన దేశంలో ఈ ప్రాంతంలోని ఆటవికుల్లో కొన్నాళ్ళక్రితం వరకు... అంటే దీన్ని నిషేధించే వరకు ఈ ఆచారం ఉండేది.

ఒక తెగమీద మరొకరుదాడులు చేసుకునేవారు. మనిషి ఆత్మ అతని తలలోనే ఉంటుందని భావించటంతో ఎదుటిమనిషిని చంపినపుడు అతని తలను ప్రిజర్వ్‌చేసి ఇంట్లో పెట్టుకోవటంద్వారా వారి శక్తి తమకు లభిస్తుందని నమ్మేవారు.

అందుకే చంపినవారి తలలను ఇలా ఇంటి ముందు డెకరేటివ్ పీసుల్లా వేలాడదీస్తారు"

"ఇప్పుడు కూడా ఉందా ఈ ఆచారం?"

"ఇప్పుడు ఆ ఆచారం లేదు. చదువులు పెరిగాయి. నాగరికత పెరిగింది. కానీ.. అలా అని పూర్తిగా లేకుండా పోయిందని కూడా చెప్పలేము.

ఈమధ్య కొంతమంది తమ పిల్లలను చదువుకోవటానికి బయటకు పంపుతున్నారు.

అలా బయటకు వెళ్ళినపుడు అందరితో కలిసినట్లే మిగిలిన తెగలవారితో కూడా కలుస్తున్నారు.

కానీ తిరిగి ఇక్కడకు వస్తే మాత్రం వేరే తెగలవారితో కలవరు"

మరుసటి రోజు ఇద్దరూ చుట్టుపక్కల పరిసరాలు గమనిస్తూ అడవి లోపలికి నడుస్తున్నారు.

కొత్త ఇమేజ్

దాదాపు రెండేళ్ళక్రితం 'బ్రహ్మోత్సవం'లో తళుక్కుమన్న ప్రణీత హలో గురు ప్రేమకోసమే'లో మళ్ళీ తన చక్రాల్లాంటి కళ్ళు తిప్పనున్నది.

తాను ఇంతకుముందు పోషించిన సంప్రదాయబద్ధమైన తెలుగమ్మాయి పాత్రలకు ఇది మార్పుగా వుంటుందంటున్నది. "నేను ఇప్పటిదాకా సంప్రదాయదుస్తులు ధరించే పాత్రలనే పోషించాను.

ఎక్కువగా చీరలు, ఆభరణాల బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు చెయ్యడమే దీనికి కారణం కావచ్చునేమో. నేను కన్నడ అమ్మాయిని అయినప్పటికీ ఎవర్ని కలిసినా వాళ్ళు నాతో తెలుగులోనే మాట్లాడడం మొదలుపెడతారు. కాని, ఈ సినిమాలోని పాత్ర నా ఇమేజ్‌ను మార్చుతుంది.

గ్లామరస్ వస్త్రధారణలో అర్బన్ సిటీ యువతిగా నన్ను చూస్తారు. ఇది ఇంతకుముందు పోషించని కొత్త అవతారం" అంటూ పెద్ద కళ్ళను మరింత విస్ఫార్చి చెప్పుకొచ్చింది ప్రణీత.

"ఇక్కడ మనుషులు ఎలా బ్రతుకుతారు? వీళ్ళకి కావలసిన డబ్బు ఎక్కడ నుండి వస్తుంది?" లిమ్బ్సెన్‌ని అడిగాడు సుమిత్ బోస్.

"ఇక్కడ కొన్ని రోజులు ఉండి, వీరి జీవన విధానం గమనిస్తే... మనిషి బ్రతకటానికి డబ్బు అనేది అవసరమే లేదని నీకు అర్థమవుతుంది.

ఇదంతా సామూహిక జీవనం. అడవిలో దొరికే వస్తువులు అప్పుడప్పుడూ అమ్ముకోవటంద్వారా కొన్ని కనీస అవసరాలు తీరతాయి. అంతకంటే వీరికి డబ్బుతో పనే ఉండదు"

"స్ట్రేంజ్..."అన్నాడు సుమిత్‌బోస్. అలా మాట్లాడుకుంటూ ముందుకు నడుస్తున్నవారు నీటిశబ్దం వినిపించి ఆగిపోయారు.

నీరు ఉరవడిగా ప్రవహిస్తున్నట్లు హోరుమన్న శబ్దం వినిపిస్తోంది. తీగలూ, కొమ్మలూ తప్పించుకుంటూ ఆ శబ్దం వినిపిస్తున్న వైపు నడిచారు వారు.

ఎదురుగా ఒక చిన్న జలపాతం నుండి పడుతున్న నీటిధార నుండి వస్తున్న శబ్దం అది.

ఆ జలపాతంకంటే దానికింద స్నానాలు చేస్తున్న యువతులను చూసిన సుమిత్ బోస్ ఎక్కడి వాడు అక్కడ ఆగిపోయాడు. ఇంకో మనిషి అక్కడ ఉంటాడనే ఊహేలేనట్లు ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రవర్తిస్తూ ఒకరితో ఒకరు ఏవో విషయాలు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు.

హఠాత్తుగా ఎదురుగా వచ్చిన వ్యక్తులను చూసి వారి నవ్వులు ఆగిపోయాయి.

లిమ్బ్సెన్ వారితో వారి భాషలో మాట్లాడటం మొదలుపెట్టాక వారి భయం కొద్దిగా తగ్గింది.

ఈలోపు సుమిత్ బోస్ తన ఫోన్ నుండి ఆ యువతులను రకరకాల కోణాల్లో ఫోటోలు తీస్తున్నాడు. ఆ యువతులతో మాట్లాడుతున్న లిమ్బ్సెన్ అది గమనించలేదు.

అతని ఆహార్యం వేరుగా ఉన్నా లిమ్బ్సెన్ కూడా తమలాంటి లోకల్ తెగవాడేనని తెలిసి ఆ యువతులు ఊపిరి పీల్చుకున్నారు.

ఇంతలో సుమిత్ బోస్ ఏదో ఘనకార్యం చేసినట్లు తను ఫోనులో తీసిన ఫోటోలు వారికి చూపించటానికి ముందుకు వచ్చాడు.

అతని ప్రయత్నం గమనించిన లిమ్బ్సెన్ వారించేలోపే ఒక యువతి అతను చూపించిన ఫోటో చూసింది. ఆ అమ్మాయి మొహంలో రంగులు మారాయి. అది చూసి మరో అమ్మాయి కూడా అదేమిటో చూసింది. ఈలోపు ఫోనులో మరో ఫోటో చూపించాడు సుమిత్ బోస్. ఆ అమ్మాయి తన ఫోటో అక్కడ ఉండటం చూసి నోటికి చెయ్యి అడ్డుపెట్టుకుంది.

వారి భయాన్ని ఆశ్చర్యంగా భావించిన సుమిత్ బోస్ తను తీసిన మిగిలిన ఫోటోలు కూడా చూపించబోయాడు. అయితే ఈసారి అతని ప్రయత్నాన్ని పట్టించుకోకుండా పరుగెత్తుతున్నట్లు అక్కడ నుండి వెళ్ళిపోయారు ఆ యువతులు.

"ఏమయింది? ఎందుకలా వాళ్ళు పరుగెత్తారు?" అడిగాడు సుమిత్ బోస్.

"కొంప ముంచావ్. నువ్వు ఫోటోలు ఎందుకు తీశావ్?" కోపంగా అన్నాడు లిమ్బ్సెన్.

"ఏం? తీయకూడదా?"

"తీయకూడదు. ఫోటో తీయటం ద్వారా వారి ఆత్మని నువ్వు బంధించావని భావిస్తారు ఇక్కడివారు. తీస్తేతీశావ్, వారికి చూపించటం ఎందుకు? ఇప్పుడు వాళ్ళు వెనక్కివెళ్ళి వాళ్ళ తెగ పెద్దలతో చెప్తే ఇదో పెద్ద గొడవ అవుతుంది" అన్నాడు లిమ్బ్సెన్.

"మరేం చేద్దాం?"

"ముందు ఇంటికి వెళ్దాం..." అనిఅంటూ వెంటనేఇద్దరూ వెనక్కి నడిచారు. **ఇంకా ఉంది**



శాశ్వత రాజకీయ నాయకులు వుండరు. ప్రజల మనసులను గెలిచినవారే తిరిగి ఎన్నికవుతారు.

-కె.టి.ఆర్., తెలంగాణ మంత్రి

హెల్త్ బిట్స్



వారం మించి వద్దు

ఇంటిలో అత్యధికంగా సూక్ష్మజీవులు వుండేచోటు 'వంట ఇల్లు' అనే విషయం చాలామంది గుర్తించారు. వంట ఇల్లు, వంట ఇంటి పాత్రల అపరిశుభ్రతే ఇంట్లోని అనారోగ్యాలకు మూలం.

వంట ఇంటిలో స్టౌ, స్టౌ పెట్టుకునే గట్టువంటివి తుడిచేందుకు ఏదో ఒక గుడ్డ లేదా స్పాంజ్ వంటిది పెట్టుకుంటారు. అటువంటి ఆ తుడిచే వస్తువుల్లో 300కిపైగా సూక్ష్మజీవులు చేరుతుంటాయి. వీటిలో ప్రమాదకర బ్యాక్టీరియాలు వున్నాయి.

ఆ సూక్ష్మజీవులవల్లనే వంట ఇంటిలో పనిచేసే వయసు మళ్ళిన మహిళలు అనారోగ్యానికి గురవుతుంటారు. వంట ఇంటిలో వాడే తుడుపుగుడ్డ లేదా స్పాంజ్‌ని వేడినీళ్ళలో ముంచినా, ఎండలో పెట్టినా కొంతవరకే తగ్గుతాయి.

ఆ గుడ్డల్లోని, స్పాంజ్‌లో సూక్ష్మజీవులు అతివేగంగా సంఖ్యను పెంచుకుంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఆ స్పాంజ్ లేదా గుడ్డలను వారానికి మించి వాడకుండా మార్చుకోవటమే మంచిది. ◆

ఆపరేషన్‌కి తొందరొద్దు

పురుషులలో వచ్చే సమస్య ప్రోస్టేట్ గ్రంధి సమస్య. ఆ గ్రంధికి క్యాన్సర్ అనే అనుమానం కలగగానే ఆపరేషన్ టేబుల్ ఎక్కమంటారు వైద్యులు. ప్రోస్టేట్ గ్రంధి తొలగిస్తారు.

గత ఇరవై సంవత్సరాలుగా అందుబాటులో వున్న సమాచారం ప్రకారం ప్రోస్టేట్ గ్రంధి క్యాన్సర్‌కి భయపడి దాని తొలగింపు ఆపరేషన్ చేయించుకున్నవారే ముందుగా చనిపోతున్నారు.

ఆపరేషన్‌కి భయపడిగాని, మరో కారణంచేతగాని ప్రోస్టేట్ గ్రంధి తొలగించుకోక, ఆ ఇబ్బందిని భరించినవారు ఎక్కువ కాలం జీవిస్తున్నారు.

ప్రోస్టేట్ గ్రంధి సమస్యకన్నా దాని తొలగింపు ఆపరేషన్‌తో వచ్చే ఇన్ఫెక్షన్స్, మూత్రవిసర్జన సమస్య, అంగస్తంభన సమస్యలు వారి ప్రాణాలను హరిస్తున్నాయి. తక్కువ వయసులో ప్రోస్టేట్ గ్రంధి సమస్య వస్తే దాని తొలగింపు సమస్య అవదు కాని వయసు మళ్ళినవారిలో ఆ గ్రంధి తొలగింపుతో వారి ప్రాణాలకే ముప్పు తెస్తున్నది.


Courtesy : HEALTH

అందుకే ప్రోస్టేట్ గ్రంధి సమస్యలతో సతమతమయ్యేవారు ఆపరేషన్‌ని తమ చిట్టచివరి అంశంగా మాత్రమే అంగీకరించాలి. ప్రాణాలమీద ఆశ వున్నవారు ఆపరేషన్‌కి తొందరపడవద్దు. ◆

చెపితే వస్తాయి

సాధారణంగా వైద్యులు రోగిని పరీక్షించి తగిన మందులు రాసిస్తుంటారు. కొన్ని సందర్భాలలో మందులు ఇస్తూ వాటివల్ల కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశముంటుందని హెచ్చరిస్తారు.

ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయో, వాటి లక్షణాలు ఎలా వుంటాయి, శరీరం ఎలా స్పందిస్తుంది అనేది వివరించి చెపుతారు. అలా వైద్యులు కొందరు చెప్పకుండా కూడా అటువంటి మందులు ఇవ్వవచ్చు.

అలా ఆసుపత్రికి వచ్చిన రోగుల్లో ఎవరికైతే సైడ్ ఎఫెక్ట్స్‌గురించి వైద్యులు వివరిస్తారో ఆ రోగులలో



సరిగ్గా ఆ సైడ్ ఎఫెక్ట్స్ రావటం గమనించారు.

వైద్యుడు చెప్పినట్లుగానే వచ్చాయి అంటారు. అది నిజంగా మానసిక స్థితివల్ల వచ్చే ఇబ్బందన్నది భావన. ఎందుకంటే సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలియని రోగులు, హాయిగా వున్నారు మరి. ఇది ప్రతిష్ఠాత్మక పత్రిక 'లాన్సెట్' అనే పత్రికలో వచ్చిన పరిశోధనాత్మక ప్రచురణలో చెప్పిన విషయం. ◆

గర్భంతో చక్కెరలు

కడుపుతో వున్న అమ్మాయిని పుట్టింటివాళ్ళు చాలా జాగ్రత్తగా చూసుకుంటారు. ఎటువంటి ఆహారం ఇవ్వాలి, ఏది ఇవ్వకూడదు పెద్దవాళ్ళు దగ్గరుండి మరీ చూస్తారు.అదంతా అర్థంలేనిదని, ఏదైనా మామూలుగా తినవచ్చునని ఇంతకాలం చెప్పిన అల్లోపతీ వైద్యశాస్త్రం- లేదు లేదు గర్భిణి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనంటున్నారు.

కడుపులో బిడ్డ పెరుగుతున్నప్పుడు చక్కెరలు తగ్గించాలి.పంచదార, స్వీట్స్ తక్కువగా తింటే ఆరోగ్యంతో వున్న బిడ్డను కంటారు.



సుగర్ ఎక్కువగా తీసుకున్న గర్భిణులు తమ పిల్లలు ఏడవ సంవత్సరంకల్లా ఎలర్జీకి, ఆస్మాకి గురికావటం గమనించగలరు. చిన్నవయసులోనే పిల్లలకు పలురకాల ఎలర్జీ సమస్యలను పెంచుతాయి చక్కెరలు.ముఖ్యంగా శ్వాసనాళ ఇబ్బందులు, ఊపిరితిత్తుల ఇబ్బందిని తెస్తాయన్నది హెచ్చరిక.

కదిలే బొమ్మల కబుర్లు

Review

నేలటికెట్... అది కూడా ఎక్కువే

పూర్వం రోజుల్లో సినిమా తెరలు కాస్త కిందకు వుండేవి. పైగా 35 ఎమ్ఎమ్ సినిమాలు. నేలలో మఠం వేసుకుని సినిమా చూసినా పెద్దగా ఇబ్బంది వుండేది కాదు. కానీ ఇప్పుడు 70 ఎమ్ఎమ్ తెరలు, అది కూడా అంత ఎత్తున వుంటుంది. దాంతో నేలటికెట్ కొనుక్కుంటే, మెడనొప్పి పుట్టి తలతిరిగే ప్రమాదం వుంది.

ఐమాక్స్ తెరను నేల టికెట్‌తో చూడడానికి, 'నేల టికెట్' సినిమాచూడడానికి పెద్దగా తేడాలేదు. ఎందుకంటే సినిమా కథనం అలాంటిది. ఆ కథనం ఎలా వుందంటే... అనగనగా ఓ రాజు, ఏడుగురు కొడుకులు, వేటకు వెళ్దామని బయల్దేరి, దారిలో మల్టీప్లెక్స్ కనిపిస్తే, సరే సినిమా చూద్దామనుకుని-

తీరా లోపలకువెళ్ళాక గేమ్‌జోన్ కనిపిస్తే, ఆట్లాడేసుకుంటారనుకుని, అక్కడ కారు, బైక్ చూశాక, దీనికన్నా రేసులాడుకుందామని బయటకు వెళ్ళి, ఎండ ఎక్కువగావుందని చెప్పి ఇంటికెళ్ళిపోదామనుకుంటే, అడ్రస్ మరిచిపోయారంట. ఇలాగే వుంటుంది 'నేలటికెట్' సినిమా కథ కూడా.

సింపుల్‌గా లైన్ చెప్పాలంటే, అనాథఅయివుండి, చేరదీసి పెంచిన పెద్దాయననే హత్యచేసి, అందలం ఎక్కి, ఆ తరువాత ఆ తప్పు కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని తప్పులుచేసే వ్యక్తి ఆటకట్టించిన మరోఅనాథ కథ. కానీ కథనం ఇంత సింపుల్‌గా వుండదు.

అనాథల పాలిటి పెన్నిధి అయిన ఆనందభూపతి (శరత్ బాబు)ను ఆయన పెంచిన ఆదిత్యభూపతి (జగపతిబాబు) హత్యచేస్తాడు. ఆస్తి మొత్తం అనాథలకు రాసిచ్చేసే ఆలోచనను ఆనందభూపతి చేయడమే అందుకు కారణం. ఇదిలా వుంటే రిపోర్టర్‌గా పనిచేసే కౌముది (కౌముది) ఆదిత్య భూపతే, హత్య చేయించాడు అనడానికి కొన్ని ఆధారాలు పసిగడుతుంది. దీంతో ఆమెను దారుణంగా కొట్టి కోమాలోకి నెట్టేస్తారు. ఆపై హోమ్‌మినిస్టర్‌గా ఆదిత్య భూపతి అరాచకాలు కొనసాగుతుంటాయి.

ఇదిలా వుంటే విశాఖలో అనాథగా పెరిగిన నేల టికెట్(రవితేజ) దొంగసాక్ష్యాలు చెబుతూ బతికేస్తుంటాడు. అలాంటివాడికి ఓ సిఐ (జయప్రకాష్‌రెడ్డి)తో సమస్య వచ్చి, కొన్నాళ్ళు దూరంగా వుండాలని హైదరాబాద్ వస్తాడు.

అక్కడ అనుకోకుండా ఆదిత్య భూపతితో ఘర్షణకు దిగుతాడు. అక్కడనుంచి అనాథలు, వృద్ధులు, ఇలా రకరకాల జనం అంతా 'నేలటికెట్'కు దగ్గరవుతుంటారు. ఆదిత్యభూపతితో గొడవ ముదిరిపోతూ వుంటుంది. ఇలా ముదిరి ముదిరి చివరకు ఏమైందన్నది మిగిలిన సినిమా.

'నేలటికెట్' సినిమా దాని చిత్తానికి అది నడుస్తుంది. ఏ పాత్ర ఎందుకు వస్తుందో? రామాయణంలో ఎన్ని పిడకలవేటలు సాగుతాయో? లెక్కా జమా వుండదు. నిజానికి సినిమాలో మంచి పాయింట్లు ఒకటి, రెండు వున్నాయి.

ఓ అనాథ తన చుట్టూ జనం, మధ్యలో తను వుండాలని కోరుకోవడం. బంధుత్వం కలిపి ఎవరు పిలిచినా ఎంత సాయానికైనా తెగించడం- ఇదీ హీరో క్యారెక్టరైజేషన్. దాని చుట్టూ మాంచి కథ అల్లుకుని వుంటే బాగుండేది. కానీ అలా జరగలేదు.



కల తీరింది

'భాగీ 2' తర్వాత దిశాపటాని దశ తిరిగినట్లే కనపడుతున్నది. ఇప్పుడు తాజాగా సల్మాన్‌ఖాన్ సినిమా 'భరత్'లో నటించే ఛాన్స్ దక్కించుకున్నది. సల్మాన్‌ఖాన్, ప్రియాంకచోప్రా జంటగా నటిస్తున్న పీరియాడికల్ సినిమా ఇది.

"'భరత్' బృందంలో భాగం అవుతున్నందుకు ఎగ్జయిటింగ్‌గా ఉంది. సల్మాన్‌ఖాన్‌తో కలసి పని చేయాలన్న నా కల నెరవేరినట్లయింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా. దర్శకుడు ఆలీ జాఫర్ పనంటే నాకెంతోఅభిమానం" అని చెప్పింది. ◆



ఎంత ప్రేమిస్తే అంత లాభం

సినిమాలో తన పని నటనే అయినా, పెట్టుబడులు పెట్టకపోయినా తన ప్రాణంపెట్టి మరీ పనిచేస్తానంటున్నది శ్రీమతి సమంత.

"ఇటీవల మంచి పాత్రలను ఎంచుకోగలుగుతున్నాను. అనుకోని అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. నిజంగానే నాకు కాలం కలసివస్తున్నట్లుంది. నా పాత్రను ఎంతగా ప్రేమిస్తే అవి అంత బాగా రూపుదిద్దుకుంటాయన్నది నా నమ్మకం.

దర్శకుల ఆలోచనలకు దగ్గరగా వెళ్ళేందుకు శక్తి వంచనలేకుండా ప్రయత్నిస్తుంటాను.

'రంగస్థలం' చిత్రానికి శారీరకంగా శ్రమిస్తే, 'మహానటి'కి మానసికంగా కష్టపడ్డాను" అంటూ తనదైన మార్కు నవ్వులు విసిరింది. ◆



దాంతో సినిమా నడక దాని చిత్తానికి వచ్చినట్లు సాగింది. సినిమా ఎంత దారుణంగా అఘోరించిందిఅంటే, ఇంకామరో ముప్పైనిమిషాల సినిమా వుండగా, ఇంకా ఏంచేస్తా డబ్బా. ఏం చూపిస్తా డబ్బా దర్శకుడు అనిపిస్తుంది. అంతలో మరో కొత్తవిషయం తెరపైకి వస్తుంది. దాంతో రెడ్డొచ్చె మొదలాడు అన్నట్లు తయారవుతుంది వ్యవహారం. ఇక అప్పటిదాకా సాగినది అంతా మరిచిపోయి, కొత్తసీన్లు చూడడం ఆరంభించాలి.

ఇకక్లైమాక్స్ అయితే వుంటుంది, నా సామిరంగా. అదో అద్భుతం. చెప్పనలవి కాదు. చూసి ఆనందించాల్సిందే. ఇలాంటి సినిమాలో హీరో రవితేజను చూస్తే, అయ్యో అనిపిస్తుంది. హీరోయిన్ మాళవికశర్మ ఏమిటో అన్నట్లు వుంది. జగపతిబాబు అరుపులు ఎక్కువ, నటన తక్కువ. లెక్కకు మిక్కిలి కమెడియన్లు వున్నారు కానీ కామెడీనే లేదు.

సినిమాలో సినిమాటోగ్రఫీ, సంగీతం లాంటి సాంకేతిక సొగసులు కూడా అంతంతమాత్రం.

ప్లస్‌పాయింట్స్...
అవేంటో... ఎలా వుంటాయో?

మైనస్‌పాయింట్స్...
సినిమా నిండా అవేగా

పంచ్‌లైన్
నేల నాకించేశాడు (సినిమాలో డైలాగే) ◆

ఒకదాంట్లో చాలా విషయాలు చొప్పించే ప్రయత్నం చేయబోయి రచయిత కమ్ దర్శకుడు కళ్యాణ్ కృష్ణ బొక్కబోర్లాపడ్డాడు.

స్క్రిప్ట్ తను చేతిలో లేకుండా చేసుకున్నట్లుగా ఏదేదో రాశాడు. ఏదేదో తీశాడు. ఏదేదో చేశాడు.

రవితేజ సినిమా అంటే మిగిలిన విషయాలు ఎలా వున్నా, ఫన్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు తేడా వుండదు. కానీ చిత్రంగా 'నేలటికెట్' సినిమాలో ఆ విషయంలో కూడా దర్శకుడు ఫెయిల్ అయ్యాడు.

కథానాయకుడి చుట్టూపెట్టిన కమెడియన్లు కానీ, ఆ కామెడీ ఎపిసోడ్‌లు కానీ అన్నీ కాలం చెల్లినట్లు అనిపిస్తాయి తప్ప, నవ్వులు పూయించలేదు.

ఆలీ, బ్రహ్మానందం, పృథ్వీలాంటివాళ్ళను తెరపై చూస్తుంటే ఎప్పటికాలం సినిమా చూస్తున్నామా? అన్న అనుమానం కలుగుతుంది.

తొలి సన్నివేశంనుంచి చివరి సన్నివేశం వరకు ఎక్కడా కొత్తదనం అన్నది కలికంలోకి కూడా కనిపించదు. పోనీ రవితేజ హీరో కాబట్టి ఇలాగే వుంటుంది అని సరిపెట్టుకుందామన్నా,

అతగాడి సినిమాల్లో కనిపించే జోష్ కానీ, స్పీడ్ కానీ, హడావుడి కానీ అస్సలు కనిపించదు.

పైగా దర్శకుడు ఏ సీన్‌కు ఆ సీన్‌ను బాగా రావాలని చూసుకున్నట్లు కనిపిస్తుంది, అనిపిస్తుంది తప్ప, టోటల్‌గా సినిమా ఎలా వస్తోంది, సీన్‌కు సీన్‌కు మ్యాచ్ అవుతోందా లేదా, టోటల్‌గా మిస్ మ్యాచ్‌గా వుందా? అన్నది అస్సలు పట్టించుకోలేదు.

చీరంటే ఇష్టం

తన అందచందాలను వీక్షించాలంటే చీరే బెటర్ ఛాయిస్ అంటున్నది కొలంబో కోకిల జాక్వెలిన్ ఫెర్నాండెజ్.

ఒక్కో సినిమాను చేసుకుంటూ వస్తున్న జాక్వెలిన్ బాలీవుడ్‌లో బాగా పాపులర్ అయిపోయింది. సల్మాన్‌తో కలసి చేసిన 'రేస్ 3' రెడీ అయింది. ఈ మధ్య సోనమ్‌కపూర్ పెళ్ళి వేడుకలకు చీరలో ముస్తాబయి వచ్చి, అందరినీ ఆకర్షించింది.

"నాకు ఇష్టమైన దుస్తుల్లో చీరది తొలిస్థానం. చీరలో కనిపించగల ఏ అవకాశాన్నీ మిస్ కాను. చీరకట్టు అవకాశాలు వస్తే వెంటనే అంగీకరిస్తా" అంటున్నది. జాక్వెలిన్ ఫెర్నాండెజ్. ◆




వెడ్డింగ్ షాపింగ్?

ఎవర్‌గ్రీన్ హీరోయిన్ త్రిష పెళ్ళికి రెడీ అవుతుందన్నది టాక్. ఇప్పటికే ముప్పై ఐదేళ్ళ వయస్సులోకి అడుగుపెట్టిన త్రిష ఇక పెళ్ళి వాయిదాలు వేయడం సరికాదన్న ఆలోచనలోపడ్డట్లు సూచనలు కనపడుతున్నాయి.

అదేపనిగా భారీ షాపింగ్‌లు చేసేస్తున్నది. ఇందుకోసం విదేశాలకు సైతం వెళ్ళివచ్చింది.

'ఎందుకో' అని అడిగితే తనయితే మాట దాటేస్తున్నది కాని, ఇదంతా వెడ్డింగ్ షాపింగేనంటున్నారు ఆమె సన్నిహితులు.


ఓ వ్యాపారవేత్తతో సన్నిహితంగా వుంటుందంటూ అదేపనిగా వార్తలువినపడుతున్నా వాళ్ళమ్మ కాదు కాదంటూ ఖండిస్తూ వస్తున్నది. ప్రస్తుతం చేతిలో ఆరుసినిమాలున్నాయి. వాటిలో మూడింటి షూటింగులు ముగిశాయి. ఇవన్నీ పూర్తయ్యేనాటికి త్రిష పెళ్ళిపీటలు ఎక్కుతుందా? ◆



రెండుగంటలకు ఓసారి

తెలుగునాట 'నేనొక్కడినే', హిందీలో హీరో పంతిలతో చిత్రసీమలోకి అడుగుపెట్టిన పొడగరి కృతీ సనన్‌కు వంట చేయడం, క్రికెట్ చూడడం అంటే చాలా ఇష్టం అట. మెడిటేషన్ చేయడం అంటే మరీమరీ ఇష్టం అంటున్న కృతి తన ఇష్టాలగురించి ఏకరువుపెట్టింది.

"గుడ్లు, చాక్లెట్లు, కేకులు, కస్టర్డ్, హల్వా కనపడ్డాయంటే మరో ఆలోచన లేకుండా లాగించేస్తుంటా. రెండుగంటలకు ఒకసారి ఏదోఒకటి తినడం నాకు అలవాటు. కథక్ బాగా చేస్తాను. హృతిక్ రోషన్ నా అభిమాని" అంటూ చెప్పుకొచ్చింది. ◆





భలే బేరం

పారితోషికం విషయంలో హీరోయిన్లా ఏమాత్రం రాజీపడడంలేదు. ఒకటో, రెండో హిట్స్ ఖాతాలో పడ్డాయంటే రేటును టాప్ లెవల్‌కు తీసుకువెళ్ళిపోతున్నారు.


'భరత్ అనే నేను'లో అరకోటి పారితోషికానికి పనిచేసిన కైరా అద్వాని తన తదుపరి సినిమాకు ఏకంగా డబుల్ చేసేసిందట.

అంతే కాదు- కాన్సెప్ట్ నచ్చలేదన్న కారణంతో కొన్ని సినిమాలకు 'నో' చెప్పిందట కూడా. సినీ విజయానికి తనుకారణం కాకపోయినా,హిట్‌తో భలే లాభపడిపోతున్నది కైరా.

ఎంతైనా అదృష్టవంతురాలే! ◆

ఎలా ఆడుతున్నాయి?

- 'మహానటి' స్లో అండ్ స్టడీ హిట్‌గా మిగిలింది.థియేటర్లు జనాలతో కళకళలాడుతున్నాయి. ఈ మధ్య కాలంలో మరో 'శంకరాభరణం' అన్నంత పేరువచ్చింది. వరల్డ్‌వైడ్‌గా టోటల్ రన్‌లో నలభై కోట్ల వరకు వసూలుచేసే అవకాశం వుంది.
- 'మెహబూబా' ఆశించిన మేరకు విజయం సాధించలేకపోయింది. 'మహానటి' సినిమా నీడలో 'మెహబూబా' మెరవలేకపోయింది.
- 'రంగస్థలం', 'భరత్ అనే నేను' సినిమాలు ఇంకా షేర్ సాధిస్తూనేవున్నాయి. 'రంగస్థలం' యాభై రోజులు దాటేసింది. 125 కోట్లకు పైగా వరల్డ్ వైడ్ షేర్ సాధించింది.



విలియమ్ వర్డ్స్ వర్త్
(1770-1850)

చివరి రోజుల్లో...

ఆంగ్ల సాహిత్యంలోని రొమాంటిక్ కవులలో ముఖ్యుడైనవాడు విలియమ్ వర్డ్స్‌వర్త్. ఒక రకంగా బ్రిటన్‌లో రొమాంటిక్ కాలాన్ని సాహిత్యంలో ప్రారంభించడంలో ఆద్యుడు.

1770లో పుట్టిన వర్డ్స్ వర్త్ తన 28వ ఏటకల్లా తోటికవితో కలిసి ప్రచురించిన లిరికల్ బల్లాడ్స్‌తో ఇంగ్లీష్ సాహిత్యంలో రొమాంటిక్ కాలాన్ని ఆరంభించాడు. కవులు సాధారణంగా తమ సొంతలోకంలో మునిగితేలుతుంటారని, వారికి ఇతర అంశాలు అంతగా పట్టవన్నది నమ్మకం.

తమ చుట్టూ ఏం జరుగుతున్నదో పట్టనంతగా కొత్తలోకంలో, తనకంటూ ప్రత్యేకంగా నిర్మించుకున్నలోకంలో విహరించేవాడు కవి అనుకుంటే వర్డ్స్ వర్త్ కవే గాని, కవిగా చెప్పుకునే అంశాలకు భిన్నంగా ఈ లోకంలో జరుగుతున్న రాజకీయ, సామాజిక మార్పులన్నింటిని గమనిస్తూ, అందుకు తన శైలిలో స్పందించేవాడు.

అందుకే ఒక దశలో బ్రిటీష్ ప్రభుత్వం ఆయన్ని విదేశీ గూఢచారిగా భావించి ఆయనమీద పోలీసు నిఘా కూడా ఏర్పాటుచేసింది. వర్డ్స్‌వర్త్ తన 8వఏట తల్లిని కోల్పోయాడు. తండ్రి మరణం ఆయన 13వ ఏట జరిగింది. ఒకరకంగా అనాథ అయ్యాడు.

తోడబుట్టిన మరో నలుగురు వున్నప్పటికీ, తాత, మామయ్యల ఇంట్లో ఇమడలేకపోయాడు.

కాని చదువులో బ్రిలియంట్ అనిపించుకోలేదు కాని, చదువుకునే వయసులోనే కవితలు అల్లటం మొదలుపెట్టాడు. తన 17వ ఏటనే తొలి కవితలు ప్రచురితమయింది. ఇరవై ఒకటో సంవత్సరంలో గ్రాడ్యుయేట్ అయ్యాడు.

ఫ్రాన్స్‌తో విప్లవం సాగుతున్న రోజుల్లో ఆ దేశం వెళ్ళాడు వర్డ్స్‌వర్త్. ఫ్రాన్స్ రాజరికపు అంతం చూసి ఆనందించటంతోపాటుగా ఒక ఫ్రెంచ్ వనితతో ప్రేమలో పడ్డాడు. అక్కడే దాదాపుగా రెండేళ్ళ సమయంలో కాపురం చేసి తండ్రి అయ్యాడు.

కాని ఆమెను వివాహం చేసుకోలేదు. ఈలోగా ఫ్రాన్స్, బ్రిటన్ సంబంధాలు దెబ్బతినటం, ఫ్రాన్స్ విప్లవం దాడి తప్పెందన్న భావన వర్డ్స్‌వర్త్‌ని బ్రిటన్‌కి రప్పించింది. తన ప్రియురాలిని, ఆమె కన్న కూతురిని దాదాపుగా పదేళ్ళపాటు చూడలేకపోయాడు.

పరిస్థితులు చక్కబడిన తర్వాత తిరిగి ఫ్రాన్స్‌కి వెళ్ళినా అది తాను ప్రేమించిన, తన బిడ్డకు జన్మనిచ్చిన ఎనెట్టీని పెళ్ళాడేందుకు కాదు. బ్రిటన్‌కి తిరిగి వచ్చి తాను ప్రేమలో పడిన మేరీని పెళ్ళాడబోతున్న విషయం చెప్పటానికే. ఆ తర్వాత కవిగా తాను స్థిరపడగలనన్న నమ్మకం కలిగింది.

తన ఫ్రెంచ్ కూతురికి ప్రతి నెలా కొంత డబ్బు అందే ఏర్పాటుచేశాడు. తన బాల్య స్నేహితురాలు మేరీని వివాహమాడి ఐదుగురు బిడ్డలకు తండ్రి అయ్యాడు.వర్డ్స్‌వర్త్ ఎప్పుడూ సీరియస్‌గా,ఏవో ఆలోచనల్లో మునిగితేలుతుండేవాడు. ఆయన్ని పలకరించాలన్నా చాలామందికి సందేహంగా వుండేది. బాగా చెప్పదగినది, అందునా ఆయనకు తెలియని కొత్త విషయం చెప్పగలిగినవారితోనే వర్డ్స్‌వర్త్ మాట్లాడతాడేమోనన్న అభిప్రాయం వుండేది.

> **ఒకప్పుడు మతం విషయంలో తీవ్రమైన అభిప్రాయాలు కలిగివుండేవాడు వర్డ్స్‌వర్త్. మతంకోసం రక్తం చిందిస్తా, ప్రాణాలు సమర్పిస్తా అనే దశనుండి ఆయన మతం కోసం మరీ అంత మూర్ఖంగా వ్యవహరించనక్కరలేదన్న ఆలోచనలో మార్పు వచ్చింది.**

కాని ఎంత కవి అయినా ఆయన సామాన్య మానవుడే. ఆయనలోనూ మంచి, చెడు ఉన్నాయి. తనకు బాగా నచ్చినవారితో మనసును కదిలించేవారితో హాయిగా నవ్వుతూ,తుళ్ళుతూ సమయం గడిపేవాడు. కవిత్వం రాయనికాలంలో కులాశాజీవితం సాగించేవాడు.కవిగా ఉన్నతమైన గుర్తింపువచ్చింది వర్డ్స్‌వర్త్‌కి. ఆదాయం కూడా బాగుండేది.

ప్రభుత్వం ఆయనకు 1842లో 300 పౌండ్ల పెన్షన్ ప్రకటించింది.సాటికవులు మనసుకవిగా కీర్తించారు. విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్స్ ఇచ్చాయి.

ఒకప్పుడు మతం విషయంలో తీవ్రమైన అభిప్రాయాలు కలిగి వుండేవాడు వర్డ్స్‌వర్త్. మతం కోసం రక్తం చిందిస్తా, ప్రాణాలు సమర్పిస్తా అనే దశనుండి ఆయన మతం కోసం మరీ అంత మూర్ఖంగా వ్యవహరించనక్కరలేదన్న ఆలోచనలో మార్పు వచ్చింది. ఆయన ఫ్రాన్స్ తరఫున గూఢచర్యం జరుపుతున్నాడన్న అనుమానం ప్రభుత్వంలో తొలిగిపోయింది.

ఆ నేపథ్యంలో 1843లో బ్రిటన్ ప్రభుత్వం వర్డ్స్‌వర్త్‌ని ఆస్థానకవిగా నియమించే నిర్ణయం తీసుకుంది. ఆస్థానకవి అంటే ప్రభుత్వానికి అనుకూలంగా కవిగా, వ్యక్తిగా వ్యవహరించాల్సివుంటుందని, ఆ వయసులో తనకు అటువంటి అవసరంలేదని ప్రభుత్వ 'ఆఫర్'ని కాదన్నాడు. కాని 73 ఏళ్ళ వయసున్న కవి వర్డ్స్‌వర్త్‌ని వెతుక్కుంటూ బ్రిటీష్ ప్రధాని వచ్చాడు.

ప్రభుత్వానికి అనుకూలంగా ఏ పని చెయ్యనక్కరలేదు అనే హామీని ఇచ్చి, ఆయనను ఒప్పించాడు.

వర్డ్స్‌వర్త్ వంటి కవి తమ రాజ ఆస్థానకవిగా వుండటం బ్రిటీష్‌రాణికి గౌరవంగా భావిస్తున్నదని ప్రధానిఇచ్చిన హామీతో బ్రిటన్ ఆస్థానకవి స్థానంలో కూర్చున్నాడు. అది ఒక హోదా. ఒక గౌరవం.

వర్డ్స్ వర్త్ ఆ హోదాని, సౌకర్యాలను పెద్దగా ఆనందించింది లేదు. తండ్రి మనసు తట్టుకోలేని ఘటన 1847లో జరిగింది. ఆయన ఎంతగానో ఇష్టపడిన కూతురు డోరా మరణించింది.

తన వయసు 77, కూతురు వయసు 42. తన కన్నా 35 ఏళ్ళు చిన్నది మరణించటం ఏమిటి! ఆ మరణం నాకు రావచ్చు గదా అనే ఆలోచన, బాధ వర్డ్స్‌వర్త్‌ని కుంగుబాటుకు గురిచేసింది.

కూతురు మరణంతో వర్డ్స్‌వర్త్‌లోని కవి చనిపోయాడు. కలం పట్టడం ఆగిపోయింది.

1847 తర్వాత కొత్తగా ఏమీ రాయలేదు.జీవితం మీద ఆసక్తి తగ్గిపోయిందేమో. కూతురు తలపులలో ఎక్కువ సమయం గడిపేవాడు. విషాదం నుండి కవిత్వం వస్తుందంటారు.

కాని వర్డ్స్‌వర్త్ రొమాంటిక్ కవి. జీవితం హాయిగా గడపటం ఆయనకు నచ్చినది. హాయిగా గడిచిపోతుందని అనుకున్నాడు. కాని మరో రకంగా జరిగింది. మన చేతిలో లేదని తెలిసినా తట్టుకోలేని బాధ ఆ పెద్ద వయసులో అనారోగ్యానికి గురిచేసింది.

వర్డ్స్‌వర్త్‌కి ప్లూరసీ వ్యాధి వచ్చింది. శ్వాసకోశానికి సంబంధించిన ఇబ్బంది. ఊపిరితిత్తుల లోపలిపొరలో వాపు. అక్కడి శ్లేష్మపొరలో వచ్చిన మార్పుతో ఊపిరి పీల్చటం కష్టంగా వుండేది.

ఛాతీలో నొప్పి. అది మరీ తీవ్రమైన నొప్పి కాదు. కాని తెలియని అసౌకర్యం. ఆ అనారోగ్యంతోనే తన 80వ ఏట మరణించాడు. వార్ధక్యంలో వచ్చే సమస్యలే ఆయన మరణానికి కారణమయ్యాయి.

వర్డ్స్‌వర్త్ మరణం తర్వాత ఆయన జీవితం వల్లించిన కవిత్వం 'ప్రెల్యూడ్' పేరుతో ప్రచురించింది.

నాడు ఆ కవితా సంకలనాన్ని ఎవరూ అంతగా పట్టించుకోకపోయినా ఆ తర్వాతికాలంలో దానికి విశిష్టస్థానం ఇచ్చింది సాహిత్యలోకం.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్న-సమాధానం

➤ జి.ఎస్.శ్రీనివాసరావు, విజయనగరం
సముద్రం 'ఉప్పొంగుతుంది' ఎందుకు?
సముద్రంలో ఉండేది 'ఉప్పు' కాబట్టి.

➤ కె.సుబ్బారెడ్డి, గొల్లలమామిడాడ
'చెప్పుడు' మాటలు ఎందుకు వినకూడదు?
అందులో 'చెడు' ఉంది కనుక.

➤ కె.వి.ఎస్.ఎస్.ఎల్.ఎన్.నగేష్, విశాఖపట్నం
గాలిలో బతుకులు?
పైలట్లవి.

➤ ఆర్.ప్రశాంతి, విజయనగరం
ప్రభుత్వాలు 'దిగి' వచ్చేదెప్పుడు?
ప్రజలు రోడ్లు 'ఎక్కి'నప్పుడు.

➤ ఆర్.ప్రశాంతి, విజయనగరం
లంచన్‌గా అందేది?
'స్వాతి' పారితోషికం.

➤ డి.వి.చంద్రశేఖర్, కర్నూలు
ఖరీదైన కష్టం?
వేసవిలో ఫంక్షన్స్‌కి మగవారు సూట్లు, ఆడవారు పట్టుచీరలు, నగలు ధరించడం.

➤ బి.మున్నీబాయి, గుత్తికొండ
బాలింత చెవుల్లో దూదెందుకు పెడతారు?
మొగుడొచ్చి పిలిచినా అప్పుడే వెళ్ళొద్దని.

➤ ఎమ్.కృష్ణ, కాకినాడ
స్టేజిపై నటిస్తే చప్పట్లు, జీవితంలో నటిస్తే?
ఇక్కట్లు.


ఉత్తమ ప్రశ్నకు ₹ 500
ప్రతి ప్రశ్నకు ₹ 300 బహుమతి

➤ పి.యోబు, ముదునూరు
ఆరేసుకోబోయి పారేసుకున్నానంటే ప్రమాదం. ఏమిటవి?
ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, పాన్ కార్డు.

➤ బి.మాన్‌సింగ్ నాయక్, కారంపూడి
'ఫూర్ ఫెలో' అని ప్రేయసి చిలిపిగా అంటే ఉలిక్కిపడేదెవరు?
ధనవంతుడైన ప్రియుడు.

➤ కె.హెచ్.రామకృష్ణారెడ్డి, బెంగళూరు
ఆసుపత్రిలో పేషెంట్లు?
లోపల ఉండకుండా బయట ఉండాలనుకునే వారు.

ఈ కార్టూన్ మీదే



B హ్యాపీ

రెడ్ ఎఫ్ఎమ్ రేడియోలో

యాంకర్ : హాయ్ అండీ, ఎక్కడనుండీ మాట్లాడుతున్నారు?
కాలర్ : విజయవాడనుండి.
యాంకర్ : ఏ ఏరియా నుండి కాల్ చేస్తున్నారు?
కాలర్ : సూర్యారావుపేటనుండి
యాంకర్ : ఏ వీధి?
కాలర్ : నందనంవారి వీధి
యాంకర్ : నాదీ ఆ వీధేనండి. అక్కడ ఏ అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు?
కాలర్ : కళ్యాణి అపార్ట్‌మెంట్స్
యాంకర్ : నాదీ అదే అపార్ట్‌మెంట్, మీరే ఫ్లాట్‌లో ఉంటారు?
కాలర్ : 307
యాంకర్ : 307 నా అపార్ట్‌మెంట్, ఇంతకీ మీరు ఎవరు?
కాలర్ : నేను నీ మొగుడ్నే దొంగమొహందానా? ఇంతకీ తాళాలెక్కడ పెట్టిచచ్చావు?

కొత్తగా పెళ్ళయిన జంట రాజీవ్‌గాంధీ పార్క్‌కి వెళ్ళారు. అలా గడ్డి వెతుక్కుంటూ నడుస్తుంటే, ఓ కుక్క హఠాత్తుగా మీదపడి కరవబోయింది.

కొత్త పెళ్ళాంకదా, ఆమెకు ఏమీ జరగకూడదని రెండు చేతులతో భార్యను పైకెత్తి పట్టుకున్నాడు భర్త. ఆ కుక్క వెంటపడి వెంటపడి భర్తను కండ లూడేట్టు దొరికినచోటల్లా కొరికి, చివరికి తుప్పల్లోకి పారిపోయింది.

అప్పుడు భర్త భార్యను కిందకు దించి ఆ కళ్ళలోకి మెచ్చుకోలుకోసం ఆశగా వెతికాడు.

భార్య అరవటం మొదలుపెట్టింది.

భర్త మొహం కత్తివాటుకు నెత్తురు చుక్కలేకుండా పాలిపోయింది. ఇంతకీ భార్య ఏమందో తెలుసా?

"ఇంతవరకు కుక్కలమీద బిస్కెట్లు, రాళ్ళు, కర్రలు విసిరేసేవాళ్ళనే చూశాను. కానీ, నా జీవితంలో మొదటిసారి పెళ్ళాన్ని కుక్కమీద విసరాలని ట్రై చేసేవాడిని ఇప్పుడే చూశా"

నీతి : భర్తను భార్యకంటే ఎక్కువగా ఎవరూ అపార్థం చేసుకోలేరు.

సావిత్రి : "ఏమండీ! నేను మీకోసం గత అయిదేళ్ళ నుండీ ఏ వ్రతాలు, పూజలు చేయటంలేదు. అయినా మీరు ఎలా బాగుంటున్నారు?
భర్త : అంతా నా మంచివల్లనే పిచ్చిదానా?
సావిత్రి : అదేంకాదు, మీకోసం ఇంకెవరో వ్రతాలు, పూజలు చేస్తున్నారు. అందుకే బాగుంటున్నారు. అదెవత్తో చెప్పండి.

ఒక వ్యక్తిపై పగను పెంచుకోవటమంటే, మనం విషం తాగి ఎదుటివారు చావాలనుకోవటం.

అందుకే ఇతరుల తప్పులు క్షమించండి. మర్చిపోండి. జీవితం సంతోషంగా సాగించండి.